ఈనాడు



విజయవాడ 6-10-2024 ఆదివారం సిటీ సంపుటి 51 . సంచిక 57

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 8-00 పేజీలు 26+28 www.eenadu.net

Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru



(c) eenadu


BAJAJ ELECTRONICS
LG Life's Good.
Light up this Diwali with exciting offers on the LG Objet Collection with MoodUP Refrigerator Series and let your mood set the vibe.
CELEBRATION OFFERS
INSTANT CASHBACK UP TO ₹45,000*
FIXED EMI Starting from ₹9999
0 DOWN PAYMENT
FREE 8 PIECE BOROSIL GLASS LOCK KIT Worth ₹5000
SAMSUNG
Bespoke AI™ Festival
28th Sept - 5th Nov, 24
Upgrade to AI - Powered French Door & Side by Side refrigerators and enjoy amazing Offers
20% CASHBACK ₹20,000*
EMI Starting ₹3990/-*
20 Year Warranty**
Haier
VICTORIES START WITH rama, CELEBRATION STARTS WITH HAIER
OPEN 1 DOOR TOMORE WITH 3-DOOR CONVERTIMAX SIDE BY SIDE REFRIGERATOR
EXCITING OFFERS
20% INSTANT DISCOUNT
18 MONTHS
0 DOWN PAYMENT
2 Years Complete Warranty on Product
10 Years on Compressor
BOSCH Invented for life
India's only* flexible refrigerator for its diverse needs.
₹6,000* Instant discount on selected models.
Fixed EMI ₹2,501*
EASY EMI* 8/0 | 10/2 and 12/4
0
Whirlpool
Dhamaal OFFER
OFFERS AVAILABLE
0* DOWN PAYMENT
UP TO 15% CASHBACK* WITH
LOW COST EMI*
REFRIGERATOR
RANGE STARTS FROM
₹12,490/-*
LG | SAMSUNG
Haier | Whirlpool | BOSCH
SPLIT AC RANGE STARTS FROM ₹29,990/-*
ATTRACTIVE CASHBACK*
NO COST EMI*
INSTALLATION FREE*
LG LLOYD DAIKIN BLUE STAR SAMSUNG Haier O GENERAL
LG
India Celebration
Light up this Diwali by bringing home the New Form of Laundry with exciting offers on LG WashTower.
CELEBRATION OFFERS
CASHBACK UP TO 20%*
Max up to ₹12000/-*
(Applicable on 10 kg and Above Select Models)
SAMSUNG
Bespoke AI™ Festival
28th Sept - 5th Nov, 24
NEW ARRIVAL
No load too big
Bespoke AI™ Laundry now available in 12kg.
WW12DB8B54GBTL
MRP ₹ 74990
Special Offer Price ₹ 59000
20% cashback of up to ₹8,000*
EMI Starting @ ₹ 2490*
20 years warranty* on Digital Inverter Motor
Haier
DISCOVER THE FUTURE OF LAUNDRY with AI DBT
WASHING ASSURANCE 30-DAY MONEYBACK GUARANTEE
EXCITING OFFERS
0 DOWN PAYMENT
FIXED EMI STARTING ₹994*
20% CASH BACK
5 YEARS WARRANTY
iPhone
iPhone 13 (128 GB) MRP ₹49,900/- EFFECTIVE PRICE ₹22,900/-* per day EMI ₹34
iPhone 15 (128 GB) MRP ₹69,900/- EFFECTIVE PRICE ₹26,500/-* per day EMI ₹42
iPhone 16 (128 GB) MRP ₹79,900/- EFFECTIVE PRICE ₹36,900/-* per day EMI ₹57
iPhone 16 Plus (128 GB) MRP ₹89,900/- EFFECTIVE PRICE ₹46,900/-* per day EMI ₹71
No Cost EMI Available for 24 Months
Cashback is on SBI card
SAMSUNG
Galaxy Fold6 12GB + 256GB MRP ₹1,64,999/- EFFECTIVE PRICE ₹1,52,499/-*
S24 Ultra 12GB + 256GB MRP ₹1,29,999/- EFFECTIVE PRICE ₹1,09,999/-*
A55 5G 8GB + 256GB MRP ₹42,999/- EFFECTIVE PRICE ₹36,999/-*
Galaxy Flip6 12GB + 256GB MRP ₹1,09,999/- EFFECTIVE PRICE ₹98,999/-*
S24 8GB + 128GB MRP ₹79,999/- EFFECTIVE PRICE ₹59,999/-*
A35 5G 8GB + 128GB MRP ₹30,999/- EFFECTIVE PRICE ₹25,999/-*
Samsung Care+ @ 999/-*
vivo
V40e AVAILABLE NOW 8GB + 128GB MRP ₹33,999/- EFFECTIVE PRICE ₹26,100/-*
Y28s 4GB + 128GB MRP ₹17,999/- EFFECTIVE PRICE ₹12,499/-*
Effective Price Includes Cashback & Offers*
oppo
F27 5G 8GB + 128GB MRP ₹27,999/- EFFECTIVE PRICE ₹18,900/-*
A3 Pro 5G 8GB + 128GB MRP ₹20,999/- EFFECTIVE PRICE ₹16,499/-*
Effective Price Includes Cashback & Offers*
mi
Redmi Note 13 5G 6GB + 128GB MRP ₹20,999/- EFFECTIVE PRICE ₹14,999/-*
Redmi 13 C 5G 4GB + 128GB MRP ₹13,999/- EFFECTIVE PRICE ₹10,499/-*
*Effective Price Includes Cashback & Offers
OnePlus Nord CE4 8GB + 128GB RANGE STARTS FROM ₹21,499/-*
OnePlus Nord CE4 Lite 8GB + 256GB RANGE STARTS FROM ₹19,999/-*
*inclusive of bank discount and offers
WIDEST RANGE OF LAPTOPS
ASUS VIVOBOOK 15 MRP ₹44,990 OFFER PRICE ₹32,990* EMI - ₹3,666
DELL INSPIRON 3530 MRP ₹74,397 OFFER PRICE ₹58,490* EMI - ₹6,499
FREE BAG*
Get ₹5,990 worth Accessories @ ₹1,990 only
1 EMI FREE*
0 DOWN PAYMENT*
HP Fest-O-Mania OFFER
Lenovo SLIM 5 83DA0043IN MRP ₹1,11,890 OFFER PRICE ₹83,490* EMI - ₹6,958
GAMING LAPTOP
VICTUS FA1332TX MRP ₹1,18,668 OFFER PRICE ₹99,990* EMI - ₹6,666
Mac Book Air 256GB EFFECTIVE PRICE ₹60,000* Per Day EMI ₹89
Mac Book Air 256GB EFFECTIVE PRICE ₹72,000* Per Day EMI ₹112
No Cost EMI Available for 24 Months
విజయవాడ: వినాయక థియేటర్ దగ్గర, బందరు రోడ్, గుణదల | మీనాక్షి టవర్స్, ఏలూరు రోడ్, సూర్యారావు పేట |
71-2-9, మోహన్ దాస్ థియేటర్ ప్రక్కన, వెంకటేశ్వరపురం, పటమట | మచిలీపట్నం: ఓల్డ్ D. No. 11/313, సిరి ఎస్టేట్, చెమ్మన్నగిరి పేట
గిఫ్ట్ కార్డ్స్, కార్పొరేట్ బుకింగ్‌లు లేదా బల్క్ ఆర్డర్ల కోసం, దయచేసి మాకు ఈమెయిల్ చేయండి corporatesales@bajajelectronics.in

సోనోవిజన్‌లో దసరా స్క్రాచ్ కార్డ్ స్కీమ్

సోనోవిజన్ స్క్రాచ్ కార్డ్ స్కీమ్ అందరిని ఆకట్టుకుంటోంది. మాములు డిస్కౌంట్‌తో పాటు కార్డ్ స్క్రాచ్ చేయగా మినిమం 6%, చాలా మందికి మరింత ఎక్కువ ఎమౌంట్ రావడంపై కొనుగోలుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈనాడు

విజయవాడ 6-10-2024 ఆదివారం సిటీ సంపుటి 51 . సంచిక 57

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 8-00 పేజీలు 26+28 www.eenadu.net

Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

సోనోవిజన్‌లో కొనుగోలుదారుల సందడి

దసరాకు సోనోవిజన్ అందించే డిస్కౌంట్ సేల్‌ను ఈ సంవత్సరం ప్రజలు అనూహ్యంగా ఆదరిస్తున్నారు. అన్ని పెద్ద కంపెనీల నుండి ఎల్.ఇ.డి, వాషింగ్ మెషిన్స్, రిఫ్రిజిరేటర్స్, ఎ.సి, మొబైల్స్ & ల్యాప్‌టాప్స్ మరియు గృహోపకరణములు అత్యంత విస్తృతశ్రేణిలో లభిస్తున్నాయి. ముఖ్యంగా సోనోవిజన్ స్పెషల్ క్యాష్‌బ్యాక్ ఆఫర్స్‌లో 20% వరకు లభించడం ఈ సంవత్సరం ప్రత్యేకత.

అమ్మల గన్నయమ్మ, ముగురమ్మల మూలపుటమ్మ, చాల పెద్దమ్మ సురారులమ్మ కడుపాఱడి బుచ్చినయమ్మ,
దన్నులో నమ్మిన వేల్పుటమ్మల మనమ్ముల నుండెడియమ్మ, దుర్గమాయమ్మ కృతాబ్ది ఇచ్చుత మహత్వ కవిత్వ పటుత్వ సంపదల్



దసరా శుభాకాంక్షలతో...

సోనోవిజన్ దసరా సేల్

మీరెంతగానో అభిమానించి ఆదరించిన స్క్రాచ్ కార్డ్ స్కీమ్

ప్రతి ₹ 2000/- కొనుగోలుతో స్క్రాచ్ కార్డ్ పొందండి
₹100/- నుండి ₹1,00,000/-
వరకు తక్షణ నగదు బహుమతి అందుకోండి. (సెలక్టెడ్ మోడల్స్ పై)

BAJAJ FINSERV	HDB FINANCIAL SERVICES	IDFC FIRST Bank	HDFC BANK	
Upto 10000/- క్యాష్ బ్యాక్	Upto 21000/- క్యాష్ బ్యాక్	Upto 22500/- క్యాష్ బ్యాక్	Upto 10000/- క్యాష్ బ్యాక్	Upto 22.5% క్యాష్ బ్యాక్
1EMI Free	1EMI Free	1EMI Free	1EMI Free	
క్రెడిట్ కార్డ్ హోల్డర్స్‌కు, బజాజ్ ఫైనాన్స్ కొనుగోలుదారులకు పేపర్ ఫైనాన్స్‌పై. షరతులు వర్తిస్తాయి.	క్రెడిట్ కార్డ్ హోల్డర్స్‌కు మరియు HDB పేపర్ ఫైనాన్స్ కొనుగోలుదారులకు. షరతులు వర్తిస్తాయి.	క్రెడిట్ కార్డ్ హోల్డర్స్‌కు మరియు IDFC పేపర్ ఫైనాన్స్ కొనుగోలుదారులకు. షరతులు వర్తిస్తాయి.	HDFC పేపర్ ఫైనాన్స్ కొనుగోలుదారులకు. సెలెక్టెడ్ మోడల్స్. షరతులు వర్తిస్తాయి.	క్రెడిట్ కార్డ్ EMI కొనుగోలుపై సెలెక్టెడ్ మోడల్స్. షరతులు వర్తిస్తాయి.



Life's Good Offers*

Win Dream Home Package EVERY DAY

Grab Assured Gifts Upto 51 CRORES

Up to 26%* CASHBACK Max ₹26000* ON SELECT CREDIT / DEBIT CARDS

1 EMI FREE* (On Select Paper Finance)

FIXED EMI Starting from ₹999*

UP TO 30% OFF ON LG SOUNDBAR* (With Select 4K TVs)

OLED CIRCLE Get benefits up to ₹50000*

LG BEST Care · LG 24 x 7 CUSTOMER CARE 08069379999 www.lg.com/in/support · LG WhatsApp No. 9711709999 · LG Service India Mobile App Available at Google Play · www.facebook.com/lgindiapage/ · www.twitter.com/LGIndia · To know more about LG, visit www.lg.com/in For Corporate/Institutional enquiries, please write to corp.enquiries@lge.com · 24x7 NOW SHOP AT LG BRAND STORE www.lgbrandstore.com/in · LG Greencycle · Life's Good.

Regd. Office: LG Electronics India Pvt. Ltd., A-24/6, Mohan Cooperative Industrial Estate, Mathura Road, New Delhi-110044 CIN No. U32107DL1997PTC220109

అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో అందరి అభిమానం పొందిన షోరూం సోనోవిజన్

మా నూతన షోరూంలు సందర్శించండి	విజయవాడ, కానూరు, యం.జి.రోడ్. 8712600536, 8712600537.	శ్రీనగర్ కాలని, రింగ్ రోడ్డు, విజయవాడ. 8712600531, 32, 33	మచిలీపట్నం, కోనేరు సెంటర్, మునిసిపల్ పార్క్ ఎదురు. 7331149379, 80, 81	కనకదుర్గమ్మ వారధి దగ్గర, తాడేపల్లి. 7331149366, 367, 368	
విజయవాడ, విజయప్లాజా, ఏలూరు రోడ్, విజయవాడ 9154281648, 649, 650.	విజయవాడ, ఏలూరు రోడ్, రామమందిరం దగ్గర. 9440804182, 9246666202	విజయవాడ, ప్రియదర్శిని థియేటర్ బిల్డింగ్, అరండల్‌పేట. 9246666664, 9100991701, 9440804184	విజయవాడ, యం.జి.రోడ్, ఆల్ ఇండియా రేడియో ఎదురు. 9246666203, 9154281640		
విజయవాడ, పటమట, మోహన్‌దాస్ థియేటర్ దగ్గర. 9246661616, 9100991702	విజయవాడ, కంట్రోల్ రూమ్ దగ్గర, యం.జి.రోడ్ 9440804183, 9246666209	గొల్లపూడి, ఆంధ్రహాస్పిటల్ బిల్డింగ్. 8333924930, 9154281628	ఎనికేపాడు, ఏలూరు రోడ్. 9100991703, 9154281626	పోరంకి, మెయిన్ రోడ్ సెంటర్. 9154281645, 46, 47	గుడివాడ, ఏలూరు రోడ్. 9154281178, 79

(c) eenadu

దసరా శుభాకాంక్షలతో...

సోనోవిజన్ దసరా సేల్



LG

Life's Good.



CELEBRATION OFFERS

CASHBACK UP TO 15%* (On Select Refrigerators up to ₹15000)

FIXED EMI Starting from ₹2999*

FREE* 8 PIECE BOROSIL GLASS LOCK KIT Worth ₹5000 (On Select Models of LG Refrigerators)

FREE* MINI REFRIGERATOR worth up to ₹11999* (On Purchase of InstaView Side-by-Side Refrigerators GL-X257ABS3 & GL-X257AMC3)

CASHBACK UP TO 10%* (On select Refrigerators up to ₹2500)

FIXED EMI Starting from ₹888*

0* DOWN PAYMENT (Rest in EMIs) (On select Models)

Exciting Offers On
LG Refrigerators and Washing Machines



Win LG Dream Home Package
EVERY DAY



(Side-by-Side Refrigerator, Front Load Washing Machine, Microwave Oven, Water Purifier, Air Conditioner & OLED)

Grab Assured Gifts
Up to ₹ 51 CRORES

To participate, send an SMS <"First Name" "Last Name" GTM Code> to 7835073507



CELEBRATION OFFERS

CASHBACK UP TO 22.5%* Max Up To ₹13500 (Applicable on 10 kg and Above Select Models)

FIXED EMI STARTING FROM ₹3999* (Applicable on Select Machines)

AI DD | Steam | LG ThinQ | 6 MOTION DD | TurboWash

T & C Apply

LG BEST Care | LG 24 x 7 CUSTOMER CARE 08069379999 www.lg.com/in/support | LG WhatsApp No. 9711709999 | LG Service India Mobile App Available at Google Play | www.facebook.com/lgindiapage/ | www.twitter.com/LGIndia | To know more about LG, visit www.lg.com/in For Corporate/Institutional enquiries, please write to corp.enquiries@lge.com | 24x7 NOW SHOP AT LG BRAND STORE www.lgbrandstore.com/in | LG Greencycle

Regd. Office: LG Electronics India Pvt. Ltd., A-24/6, Mohan Cooperative Industrial Estate, Mathura Road, New Delhi-110044 CIN No. U32107DL1997PTC220109

*T&C Apply. Images are for illustration, actual product may vary. For more information, kindly visit www.lg.com/in

You can take EMI with finance anywhere, wherever you are
No local address proof required

Special Offers On Mobiles & Laptops
AMAZON PAY Upto 2000/- CASH BACK Selected Bank Cards, Conditions Apply

అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో అందరి అభిమానం పొందిన షోరూం సోనోవిజన్

విశాఖపట్నం
- డైమండ్‌పార్క్ - 1 ద్వారకా నగర్, వైజాగ్ 8333924946
- డైమండ్‌పార్క్ - 2 ద్వారకా నగర్, వైజాగ్ 9246667474, 8333924929
- ద్వారకానగర్ 2వ లైన్, పోలక్స్‌స్కూల్ ఎదురు, వైజాగ్. 8712635857, 858, 859.
- శ్రీకన్య థియేటర్ ఎదురు, గాజువాక 9246667575, 9154281127
- న్యూ గాజువాక జంక్షన్, గాజువాక. 9440804187, 9100991705
- న్యూ సుకన్య థియేటర్, గోపాలపట్నం 9100991704, 9154281129
- భారత్ పెట్రోల్ బంక్ ఎదురు, గోపాలపట్నం. 8712635833
- కార్‌షెడ్ జంక్షన్, మధురవాడ. 9246666214, 9390006613

తూర్పు గోదావరి
- కోటిపల్లి బస్టాండ్, రాజమండ్రి. 9246662288, 9246666212
- జె.యన్.రోడ్, రాజమండ్రి. 9100991700, 9154281119
- సాయికృష్ణ థియేటర్, ఇన్నస్‌పేట, రాజమండ్రి. 9154281197, 98, 99
- రామయ్య స్ట్రీట్, కాకినాడ. 9246665511, 9246666201
- యన్.సి.సి.బోట్ క్లబ్ ఎదురు, సర్పవరం జంక్షన్, కాకినాడ. 7331149376, 77, 78

శ్రీ పొట్టి శ్రీరాముల జిల్లా
- చెన్నయ్ బస్టాండ్ దగ్గర, నెల్లూరు. 9246666206, 9154279913
- ముత్తుకూరు గేట్, మిని బైపాస్ రోడ్, నెల్లూరు.- 8712600519, 20, 21

పశ్చిమ గోదావరి
- జువ్వల పాలెం రోడ్, భీమవరం. 8333924936, 9154281175
- బడేటి పార్క్ ఎదురు, ఏలూరు. 9246666205, 9154281172
- అశోక్ నగర్, ఏలూరు. 9390006620, 9154281112
- అంబికాదేవి టెంపుల్, సత్రంపాడు, ఏలూరు - 8712635838, 839
- పైడిపర్రు రోడ్, తణుకు. 8333924938, 9154281115

తాడేపల్లిగూడెం
- గొల్లగూడెం సెంటర్, తాడేపల్లిగూడెం. 8712635854, 55, 56

విజయనగరం
- 3 లాంతర్ల సెంటర్, 9246666208, 9390006630
- ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్. 8712600523, 8712600535

శ్రీకాకుళం
- రామలక్ష్మణ్ జంక్షన్, జి.టి.రోడ్, శ్రీకాకుళం. - 9154281140, 41

విజయవాడ ఎన్.టి.ఆర్. జిల్లా, కృష్ణా జిల్లా.
- రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ. 9440804182, 9246666202
- కంట్రోల్ రూమ్ దగ్గర, యం.జి.రోడ్, విజయవాడ. 9440804183, 9246666209
- ఆల్ ఇండియా రేడియో ఎదురు, యం.జి.రోడ్, విజయవాడ. 9246666203, 9154281640
- మోహన్‌దాస్ థియేటర్ దగ్గర, పటమట, విజయవాడ. 9246661616, 9100991702
- శ్రీనగర్ కాలని, రింగ్ రోడ్, విజయవాడ. 8712600531, 532, 533
- విజయప్లాజా (విజయటాకీస్) ఏలూరు రోడ్, విజయవాడ. 9154281648, 649, 650.
- ప్రియదర్శిని థియేటర్ బిల్డింగ్, అరండల్‌పేట, విజయవాడ. 9100991701, 9246666664
- ఎనికేపాడు, విజయవాడ. 9100991703, 9154281626
- ఆంధ్రహాస్పిటల్ బిల్డింగ్, గొల్లపూడి, విజయవాడ. 8333924930, 9154281628
- కానూరు, యం.జి.రోడ్, విజయవాడ. 8712600536, 8712600537
- మెయిన్ రోడ్ సెంటర్, పోరంకి 9154281645, 46, 47

గుడివాడ
- ఏలూరు రోడ్, గుడివాడ. 9100991708, 9154281178, 79

మచిలీపట్నం
- మునిసిపల్ పార్క్ ఎదురు, రామనాయుడుపేట, కోనేరు సెంటర్, మచిలీపట్నం - 7331149379, 80, 81

గుంటూరు జిల్లా
- జిన్నాటవర్ సెంటర్, గుంటూరు. 9154279910, 9440804185
- లక్ష్మీపురం, మెయిన్ రోడ్, గుంటూరు. 9246667373, 9154867822, 23, 24
- లక్ష్మీపురం, గుంటూరు. 9246666204, 9154279905
- బ్రాడిపేట్, గుంటూరు. 9246666215, 9100991706
- రత్నాటాకీస్ దగ్గర, తెనాలి. 8333924937, 9154279903
- టౌన్ చర్చ్ ఎదురు, బోస్ రోడ్, తెనాలి. 9246666211, 9154279901
- మునిసిపల్ ఆఫీస్ ఎదురు, రేపల్లె. 9390006609, 9154281200
- కనకదుర్గమ్మ వారధి దగ్గర, తాడేపల్లి - 7331149366, 367, 368

ఒంగోలు
- బాపూజి మార్కెట్, ఒంగోలు. 9246666329, 9154279918

రాయలసీమ
- న్యూ బాలాజి కాలని, ఎయిర్ బైపాస్ రోడ్, తిరుపతి - 7331149370, 371, 372
- అలిపిరి రోడ్, లీలామహల్ జంక్షన్, తిరుపతి - 9100991707, 9154279918
- నేతాజి రోడ్, తిరుపతి. 9440804186, 9154279916
- ఎగ్జిబిషన్ గ్రౌండ్ ఎదురు, పార్క్ రోడ్, కర్నూలు - 9154281642, 43,
- అమ్మా హాస్పిటల్ సెంటర్, సి-క్యాంప్ ఆఫీస్, కర్నూలు - 8333924947, 48
- హెచ్.పి.పెట్రోల్ బంక్ ప్రక్కన, సుభాష్ రోడ్, అనంతపురం - 9154281191, 92
- రాజీవ్ గాంధి పార్క్ రోడ్, యన్.ఆర్.రాజీవ్ పార్క్ కడప - 9154281194, 96
- పలమనేరు రోడ్, దర్గా ఎదురు, చిత్తూరు. 8712600528, 8712600530
- తపోవనం స్కూల్ ఎదురు, వెల్లూరు రోడ్డు, చిత్తూరు. 8712635836, 46, 47
- టి.టి.డి. కళ్యాణ మండపం ఎదురు, శ్రీనివాస నగర్ నంద్యాల - 8712600525, 526, 527

ఖమ్మం
- కస్బాబజార్, ఖమ్మం. 9246666319, 9154281634
- వైరా రోడ్, ఖమ్మం. 9100991709, 9154281635
- పర్ణశాల ఎదురు, వైరారోడ్, ఖమ్మం. 8333924931, 9154281637, 38


కొత్తగూడెం
- కొత్తగూడెం, భద్రాచలం రోడ్. 9154867825, 26, 27

మా నూతన షోరూం సందర్శించండి మహబూబ్‌నగర్
- గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర, మెట్టుగడ్డ - 8712635851, 52, 53

మా నూతన షోరూం సందర్శించండి మిర్యాలగూడ
- ఆర్&బి సాగర్ రోడ్, వైష్ణవిగ్రాండ్ దగ్గర 8712635848

హైదరాబాద్
- పంజాగుట్ట, హైదరాబాద్. 9246663535, 9440804181
- మెట్రోస్టేషన్ దగ్గర, కూకట్‌పల్లి. 9154281180, 9154281181
- హైదర్ నగర్, హైదరాబాద్. 7331149363, 364, 365
- మలక్‌పేట్, హైదరాబాద్. 8333924932 / 933
- ఎల్.బి.నగర్, డి-మార్ట్ ఎదురు. 8333924943, 9154281188

కరీంనగర్
- వి. పార్క్ ఎదురుగా, జగిత్యాల రోడ్ 8712635843, 44, 45
- వేములవాడ రోడ్, మంకమ్మతోట 8712635841, 42



ఈనాడు



విజయవాడ 6-10-2024 ఆదివారం సిటీ సంపుటి 51 . సంచిక 57
THE LARGEST CIRCULATED TELUGU DAILY
రూ. 8-00 పేజీలు 26+28
www.eenadu.net
Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

బెంగాల్‌లో మరో దారుణం

అనుమానాస్పద స్థితిలో 10 ఏళ్ల బాలిక మృతి

అత్యాచారానికి గురై ఉండొచ్చని అనుమానం

ఆరని పశ్చిమాసియా అగ్గి!

ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఘర్షణ మొదలై రేపటికి ఏడాది

ఆర్టీసీని లాభాల్లోకి తీసుకురావడమే ధ్యేయం

సంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కొనకళ్ల నారాయణరావు

మరో నాలుగు కార్పొరేషన్ల ఛైర్మన్లు కూడా..

లోపలి పేజీల్లో

తిరుమలకు పూర్వవైభవం తెస్తాం

- ప్రసాదాలు బాగాలేవని ఆందోళనలు చేసినా గతంలో ఎవరూ పట్టించుకోలేదు
- ఇప్పుడు పరిస్థితి మెరుగైందని భక్తులు చెబుతున్నారు
- తిరుపతి ఐఐటీ సహకారంతో నాణ్యత పరీక్షలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు

ఈనాడు – తిరుపతి



తిరుమలలో వకుళమాత కేంద్రీకృత వంటశాలను ప్రారంభించిన అనంతరం అన్నప్రసాదం తయారీకి శ్రీకారం చుడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

తిరుమల దివ్యక్షేత్రానికి పూర్వ వైభవం తెచ్చేందుకు అన్ని చర్యలూ చేపడుతున్నట్లు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. ప్రసాదం రుచిపై భక్తులు గతంలో అనేక సందర్భాల్లో ఆందోళనలు చేసినా పాలకులు పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఇక్కడ పరిశుభ్రత, అధికారుల ఆలోచనా విధానంలో.. ప్రసాదాల రుచి, నాణ్యతలో మార్పు రావడంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. కల్తీని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. తితిదే పేరు తలిస్తే ఏడుకొండలవాడి వైభవం, ఆధ్యాత్మికత మాత్రమే చర్చకు రావాలన్నారు. రెండో రోజు తిరుమల పర్యటనలో భాగంగా శనివారం శ్రీపద్మావతి అతిథిగృహంలో తితిదే అధికారులతో చంద్రబాబు సమీక్షించారు. 'ప్రసాదాల నాణ్యతలో ఎక్కడా రాజీ పడం. ముడిసరకుల సేకరణలో అన్ని జాగ్రత్తలూ తీసుకుంటాం. శ్రీవారి లడ్డూ ప్రసాదానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇదే తరహాలో తయారు చేయాలని ఎంతో మంది ప్రయత్నించి, విఫలమయ్యారు. అది స్వామి మహిమ. లడ్డూకు పేటెంట్ హక్కు ఉంది. వడకు ఒక ప్రత్యేకత ఉంది. లడ్డూ ప్రసాదం, అన్నప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు చెబుతున్నారు. ఇది ఎల్లప్పుడూ, పూర్తిగా కొనసాగించాలి. ఇంకా మెరుగుపడేలా చర్యలు చేపట్టాలి. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండాలి. వీటిని పరీక్షించేందుకు తిరుపతి ఐఐటీ సహకారం తీసుకుంటాం' అని పేర్కొన్నారు.

'అధికారులు తితిదే సేవలపై భక్తుల స్పందన తీసుకొని, నమోదు చేయాలి. వచ్చిన ప్రతి భక్తునికీ తన అనుభవాలపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలి. వారి సూచనలకు అనుగుణంగా తితిదే అధికారులు పనిచేయాలి. రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో ఇలా భక్తుల అభిప్రాయాలు తీసుకునే విధానం తేవాలి' అంటూ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డికి సీఎం సూచించారు.

వకుళమాత కేంద్రీకృత వంటశాల ప్రారంభం

అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమలలో వకుళమాత కేంద్రీకృత వంటశాలను ప్రారంభించారు. 'ఈ వంటశాల ద్వారా 1.25 లక్షల మందికి అన్న ప్రసాదం తయారు చేయొచ్చు. 30 నిమిషాల వ్యవధిలో ఒక వంటకం (మిగతా 10లో)

తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలి

'తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలి. ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా అలంకరణ ఉండాలి. ఆర్భాటం, అనవసర వ్యయం కాకుండా భక్తిభావం ప్రతిఫలించేలా చర్యలు చేపట్టాలి. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలి. కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదు. ప్రశాంతతకు ఎక్కడా భంగం కలగకూడదు. ఏ విషయంలోనూ రాజీ పడొద్దు' అని చంద్రబాబు అధికారులకు సూచించారు. 'తిరుమలలో అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతానికి పైగా పెంచాలి. అటవీ సంరక్షణతోపాటు అడవుల విస్తీర్ణం పెంచేందుకు వచ్చే ఐదేళ్లు ప్రణాళికతో పనిచేయాలి. భవిష్యత్తు నీటి అవసరాలకు తగినట్లు జాగ్రత్తలు తీసుకోవాలి' అని ఆదేశించారు.



శ్రీఅన్నపూర్ణాదేవిగా బెజవాడ దుర్గమ్మ


విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీఅన్నపూర్ణాదేవిగా దుర్గమ్మ దర్శనమిచ్చారు. సకల ప్రాణికోటి ఆకలి తీర్చే అన్నపూర్ణను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఉత్సవాల్లో భాగంగా నిత్యం సాయంత్రం వేళలో ప్రకాశం బ్యారేజీకి ఎగువన దుర్గాఘాట్‌లో నదీ హారతిని కనులపండువగా నిర్వహిస్తున్నారు. – ఈనాడు, అమరావతి


హరియాణాలో హస్తం.. కశ్మీర్‌లో హంగ్!

ఎగ్జిట్‌పోల్స్ అంచనా

దిల్లీ, చండీగఢ్: హరియాణా శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఎగ్జిట్‌పోల్స్ అంచనా వేశాయి. జమ్మూకశ్మీర్‌లో బొటాబొటిగా కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి గట్టెక్కవచ్చని, లేదంటే హంగ్ ఏర్పడుతుందని అవి లెక్కగట్టాయి. శనివారం సాయంత్రం హరియాణా పోలింగ్ ముగిసిన వెంటనే వివిధ సంస్థలు తమ నివేదికలను విడుదల చేశాయి. హరియాణా విషయంలో దాదాపు అన్ని మీడియా సంస్థలూ కాంగ్రెస్సే విజేత అని తేల్చాయి. వరసగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలన్న భాజపా ఆశలు అక్కడ నెరవేరే అవకాశాల్లేవని అంచనాకు వచ్చాయి. 90 సీట్లున్న జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో నామినేటెడ్ ఎమ్మెల్యేల నియామకంతో మెజారిటీ మార్కు 48కి చేరనుంది. ఒకవేళ ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యంరాని పరిస్థితి తలెత్తితే నామినేటెడ్ ఎమ్మెల్యేలు కీలకం (మిగతా 6లో)

హరియాణాలో 61% దాటిన పోలింగ్ 6లో





మహారాష్ట్రలోని వాశిం జిల్లాలో బంజారా విరాసత్ మ్యూజియం ప్రారంభం సందర్భంగా ఢంకా వాయిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ

కాంగ్రెస్‌ని నడిపేది అర్బన్ నక్సల్స్

ఆ పార్టీది ప్రమాదకర ఎజెండా

మహారాష్ట్రలో విరుచుకుపడ్డ మోదీ 10లో

3 రోజులు.. 60 ప్రశ్నలు



- 'అంతిమ లబ్ధిదారు' వివరాలు రాబట్టేందుకు ఏసీబీ ప్రయత్నం
- విచారణకు పూర్తిస్థాయిలో సహకరించని గనుల వెంకటరెడ్డి
- ఇసుక కుంభకోణం సూత్రధారుల పేర్ల వెల్లడికీ నిరాకరణ
- ముగిసిన ఏసీబీ కస్టడీ

ఈనాడు – అమరావతి


ఇసుక కుంభకోణం కేసులో అరెస్టైన గనుల శాఖ పూర్వ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డిని మూడు రోజుల పాటు విచారించిన ఏసీబీ అధికారులు. . దాదాపు 60 ప్రశ్నలు సంధించారు. జయప్రకాశ్ పవర్ వెంచర్స్ లిమిటెడ్ (జేపీవీఎల్), జీసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రా సంస్థలకు వేల కోట్ల రూపాయల మేర అనుచిత లబ్ధి కలిగించడం వెనుకున్న 'అంతిమ లబ్ధిదారు' వివరాలు రాబట్టేందుకు అనేక అంశాలపై ప్రశ్నలు అడిగారు. ఈ కుంభకోణంలో రూ.2,600 కోట్ల మేర దోచుకున్నట్లు ప్రాథమికంగా తేల్చిన ఏసీబీ.. దీనికి మూలం ఎక్కడుంది? సూత్రధారులెవరు? అనే దానిపైనే ప్రధానంగా ప్రశ్నించింది. ఎవరి ఆదేశాల మేరకు ఈ అక్రమాలకు పాల్పడ్డారో కూపీ లాగేందుకు యత్నించింది. వెంకటరెడ్డి మాత్రం పూర్తిస్థాయిలో విచారణకు సహకరించలేదు. 'ఉన్నత స్థాయి' ఆదేశాల మేరకు వ్యవహరించాననే చెప్పుకొచ్చారు. కొన్ని ప్రశ్నలకే సమాధానమిచ్చి, మరికొన్నింటిని దాటవేశారు. ఇంకొన్నింటికి నర్మగర్భంగా జవాబిచ్చారు. శనివారం సాయంత్రం 5 గంటలకు ఆయన మూడు రోజుల కస్టడీ ముగియడంతో, జ్యుడిషియల్ రిమాండ్ కోసం విజయవాడ జైల్లో అప్పగించేశారు. ఈ మూడు రోజుల విచారణలో వెల్లడించిన అంశాలు, వాటి ఆధారంగా రూపొందించిన వాంగ్మూల పత్రాలపై ఆయన సంతకాలు తీసుకున్నారు.

నిందితుల జాబితాలోకి 'కీలక వ్యక్తులు'!

జేపీవీఎల్, జీసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రా, వాటి ప్రతినిధులు, మరికొందరు వ్యక్తులతో కలిసి వెంకటరెడ్డి నేరపూరిత కుట్రకు పాల్పడ్డారని గుర్తించిన ఏసీబీ, దీన్ని తెరవెనక నడిపించిన ప్రధాన వ్యక్తులెవరో గుట్టు తేల్చే పనిలో ఉంది. వెంకటరెడ్డి నేరుగా ఎవరి పేర్లూ చెప్పనప్పటికీ, ఏసీబీ అధికారులు (మిగతా 10లో)

కల్తీ నెయ్యి సరఫరాలో బడా మాఫియా!

- పథకం ప్రకారమే ఆ మూడు డెయిరీల కుమ్మక్కు
- ఏఆర్ డెయిరీకి ఆర్డర్ వస్తే.. భోలేబాబా నుంచి సరఫరా
- అప్పటి పాలకమండలి నిర్లక్ష్యం వల్లే ఇంత అనర్థం
- టెండరు నిబంధనలు మార్చేసి.. ఉత్తరాది డెయిరీలకు అవకాశాలు
- మన డెయిరీలకు గిట్టుబాటు కాని ధరలకు.. అవి ఎలా సరఫరా చేస్తాయి?
- ఆ మాత్రం ఆలోచన కూడా అప్పటి ఛైర్మన్‌కు లేదా?



ఈనాడు, అమరావతి: తిరుమలలో శ్రీవారికి నివేదించే ప్రసాదాలు, లడ్డూల తయారీకి 10 లక్షల కిలోల ఆవు నెయ్యి సరఫరాకు కాంట్రాక్ట్ దక్కించుకున్న తమిళనాడులోని దిండిగల్‌కి చెందిన ఏఆర్ డెయిరీ అడుగడుగునా నిబంధనల్ని ఉల్లంఘించి, కల్తీ నెయ్యి సరఫరా చేయడం వెనుక అంతర్‌రాష్ట్ర కల్తీ నెయ్యి మాఫియా ఉందన్న అనుమానాలు బలపడుతున్నాయి.

తిరుపతికి 2,300 కి.మీ. దూరంలోని రూర్కీలో ఉన్న భోలేబాబా డెయిరీ నుంచి తిరుపతి సమీపంలోని వైష్ణవి డెయిరీ కిలో రూ.355 చొప్పున నెయ్యి కొనుగోలు చేయడం, దాన్ని దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీకి కిలో రూ.318.57 చొప్పున విక్రయించడం.. ఏఆర్ డెయిరీ ఆ నెయ్యిని కిలో రూ.319.80 చొప్పున తితిదేకి సరఫరా చేయడం.. ఆ అనుమానాలన్నింటినీ బలపరుస్తున్నాయి. రూర్కీలో కిలో రూ.355కి కొన్న నెయ్యిని వేల కి.మీ.రవాణా ఖర్చులు కూడా భరించి, తితిదేకి కిలో రూ.319.80కి విక్రయించారంటేనే భారీగా కల్తీ జరిగిందని ఆరో తరగతి పిల్లాడినడిగినా చెప్పేస్తాడు! అప్పటి తితిదే పాలక మండలి ఛైర్మన్‌కు మాత్రం ఆ అనుమానం రాలేదంటే ఎంత గొప్పగా పర్యవేక్షించారో తెలుస్తోంది. పైగా భోలేబాబా డెయిరీలో డైరెక్టర్లుగా ఉన్న విపిన్ జైన్, పొమిల్ జైన్‌లు.. వైష్ణవి డెయిరీలోనూ డైరెక్టర్లు కావడం, తితిదేకి నెయ్యి సరఫరా కాంట్రాక్ట్‌ను ఏఆర్ డెయిరీ దక్కించుకోవడానికి మూడు నాలుగు నెలల ముందే వారు వైష్ణవి డెయిరీలో డైరెక్టర్లుగా చేరడాన్ని బట్టి చూస్తే.. ఇది ముమ్మాటికీ పథకం ప్రకారం జరిగిన కుంభకోణమని అర్థమవుతోంది. పైగా భోలేబాబా, వైష్ణవి డెయిరీలు గత ప్రభుత్వ హయాంలో తితిదేకి కొన్ని వేల కిలోల నెయ్యి సరఫరా చేశాయి. కొన్ని కోట్ల రూపాయల నెయ్యి కాంట్రాక్ట్ ఇచ్చేటప్పుడు.. ఆ డెయిరీల సామర్థ్యమేంటి? ఎవరి యాజమాన్యంలో నడుస్తున్నాయి? గత చరిత్ర వంటి అంశాల్ని క్షుణ్నంగా పరిశీలించాల్సిన బాధ్యత తితిదే పాలకమండలిపై లేదా? గత ప్రభుత్వ హయాంలో ప్రముఖులకు దర్శనాలు చేయించడం, దాన్ని ఉపయోగించుకుని పనులు చేయించుకోవడానికే పరిమితమైన అప్పటి ఛైర్మన్, మెజారిటీ పాలకవర్గ సభ్యులు.. శ్రీవారి ప్రసాదాలకు సరఫరా అయ్యే సరకుల నాణ్యతను (మిగతా 6లో)



డ్రోన్‌తో మందుల సరఫరా విజయవంతం

10 నిమిషాల్లోనే 15 కి.మీ. ప్రయాణం

విశ్రాంతి వేళ.. విరుచుకుపడిన మృత్యువు

బలగాల రాకను పసిగట్టలేక పోయిన మావోయిస్టులు

ఎన్‌కౌంటర్‌లో 31 మంది మృతితో భారీ నష్టం


లోపలి పేజీల్లో

స్వింగ్‌ల్లో కింగ్ ఎవరు?

అమెరికా అధ్యక్ష ఎన్నికను మలుపు తిప్పగల 7 రాష్ట్రాలు

వాటిలో సర్వశక్తులూ ఒడ్డుతున్న ట్రంప్, హారిస్







అమెరికా అధ్యక్ష ఎన్నిక దగ్గరపడుతున్న కొద్దీ... అభ్యర్థులతో పాటు అందరి దృష్టీ కొన్ని రాష్ట్రాలపై కేంద్రీకృతమైంది! అవే స్వింగ్ రాష్ట్రాలు! తటస్థ ఓటర్లతో అధ్యక్ష ఎన్నికను ప్రభావితం చేయగల రాష్ట్రాలు కావటమే వీటి ప్రత్యేకత! అంటే అధ్యక్ష ఎన్నికను మలుపు తిప్పగల సామర్థ్యమున్న రాష్ట్రాలని అర్థం! అందుకే డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్, రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌లిద్దరూ... స్వింగ్ రాష్ట్రాలను గెల్చుకోవటానికి సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. 2020లో ఏడు రాష్ట్రాలకుగాను ఆరింట జో బైడెన్ పైచేయి సాధించి 306–232 ఓట్ల తేడాతో అధ్యక్ష పీఠం అధిష్ఠించారు. ఒక్క నార్త్ కరోలినాలో మాత్రమే అప్పుడు ట్రంప్ ఆధిక్యంలో నిలిచారు. ఈసారి స్వింగ్ రాష్ట్రాల్లో ట్రంప్, హారిస్ మధ్య పోరు పోటాపోటీగా ఉందంటున్నారు. అమెరికాలో ఓటర్ల రాజకీయ అనుబంధం బహిరంగం! అంటే చాలామంది తాము ఏ పార్టీకి మద్దతిస్తామో ముందే వెల్లడించేస్తారు. రిపబ్లికన్లుగా, డెమోక్రాట్లుగా గుర్తింపు పొందుతారు కూడా! తద్వారా ఏయే రాష్ట్రాల్లో రిపబ్లికన్లకు, డెమోక్రాట్లకు మద్దతుందనేది దాదాపుగా తెలిసిపోతుంది (అలాగే ఓటు వేయాలని నియమం ఏమీ లేదు.) అయితే కొన్ని రాష్ట్రాల్లో ప్రజలు మాత్రం పార్టీల సిద్ధాంతాలకు కట్టుబడకుండా తటస్థంగా ఉంటారు. ఏ పార్టీకీ గుడ్డిగా మొగ్గు చూపరు. ఇవే ఎన్నికలో కీలకంగా పరిణమించి... ఫలితాలను మార్చేస్తుంటాయి. వీటినే స్వింగ్ రాష్ట్రాలుగా పరిగణిస్తారు.



...వివరాలు 6లో

ఈసారి ఎన్నికల్లో పెన్సిల్వేనియా, అరిజోనా, జార్జియా, మిషిగన్, నెవడా, నార్త్ కరోలినా, విస్కాన్సిన్‌లను స్వింగ్ రాష్ట్రాలుగా భావిస్తున్నారు.

(c) eenadu



RAMRAJ COTTON SHOWROOMS

GUNTUR : MAIN ROAD, NEAR HOTEL SANKARA VILAS SIGNAL | VISHWASUBHA COMPLEX, LAKSHMI PURAM MAIN ROAD | NELLORE : TRUNK ROAD, REVENUE WARD NO.16-1 | VIJAYAWADA : GOVERNORPET, BESANT ROAD
LABBIPET : M.G.ROAD (BANDAR ROAD) | GAYATHIRI NAGAR : PINNAMANENI POLYCLINIC ROAD | BHAVANIPURAM : SWATHI ROAD NEAR ICICI BANK | TENALI : BOSE ROAD, KOTHAPET | TADEPALLIGUDEM : NEAR RTC BUS STAND, BESIDE VENKATESWARA SWAMY TEMPLE | TANUKU : KAPPALA VENKANNA CENTER, GROUND AND FIRST FLOOR | BHIMAVARAM : OPP. CHAMBER OF COMMERCE, NEAR MAVULLAMMA TEMPLE
ELURU : NEAR KARRA VANTHENA, BESIDE SUBHAM GRAND, G.N.T. ROAD | VIJAYAWADA AIRPORT : 7, DOMESTIC SECURITY HOLD AREA, NH16, GANNAVARAM
ONGOLE : KURNOOL ROAD, OPP POWER HOUSE & REVENUE WARD NO : 26, TRUNK ROAD.

FOR ENQUIRIES : FRANCHISEE : +91 97511 47147 | DISTRIBUTOR : +91 90477 25147 | CORPORATE ORDERS : +91 95140 68147

Available @ Ramraj Showrooms & All leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in

వైకాపా పాపాలతో రెవెన్యూ ఉద్యోగులకు ఉచ్చు

- నిషిద్ధ భూముల అక్రమాలు వెలుగులోకి
- వైఎస్సార్ జిల్లాలో 15 మందికి నోటీసులు
- ఇతర జిల్లాల్లోనూ సిబ్బందిపై చర్యలు?

ఈనాడు-అమరావతి, ఈనాడు-కడప: నిషిద్ధ జాబితాలో ఉన్న భూములను అనుభవిస్తున్న వారికి యాజమాన్య హక్కులు (ఫ్రీహోల్డ్) కల్పించే పేరుతో జగన్ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడ్డ రెవెన్యూ అధికారులపై చర్యలు మొదలయ్యాయి. నాటి వైకాపా ప్రభుత్వ పెద్దల ఒత్తిళ్లకు తలొగ్గి, నిబంధనలు అతిక్రమించి మరీ నిషిద్ధ జాబితా నుంచి భూములు తప్పించిన సిబ్బందికి ఉచ్చు బిగుసుకుంటోంది. ప్రభుత్వ, ప్రైవేట్, చుక్కల భూములు, కోర్టు ఆదేశాల మేరకు నిషిద్ధ జాబితాలో చేర్చిన వాటిని కూడా వైకాపా నేతల మెప్పు కోసం రెవెన్యూ సిబ్బంది 22ఏ (నిషిద్ధ జాబితా) నుంచి తప్పించారు. ఈ నెల 1న ఫ్రీహోల్డ్ భూముల పరిశీలన పురోగతిపై రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్లతో సమీక్షించగా, ఎన్నో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. తదుపరి చర్యల్లో భాగంగా వైఎస్సార్ జిల్లా మైదుకూరు మండలంలో 576 ఎకరాల భూములను అక్రమంగా నిషిద్ధ జాబితా నుంచి తొలగించిన ఉదంతంపై తహసీల్దార్‌తో సహా 15 మంది సిబ్బందికి జిల్లా అధికారులు సంజాయిషీ నోటీసులు జారీచేశారు. ఇలాంటి చర్యలే రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కాబోతున్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా విచారణ

తొలుత రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎంపికచేసిన ఆరు మండలాల్లో ఫ్రీహోల్డ్ భూముల వివరాలు పరిశీలించింది. అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలంలో 2,022 ఎకరాలు, వైఎస్సార్ జిల్లా మైదుకూరులో 576, తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో 1,914, ప్రకాశం జిల్లా కనిగిరిలో 591 ఎకరాలను అక్రమంగా నిషిద్ధ జాబితా నుంచి తప్పించినట్లు గుర్తించారు. వీటి ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా 'ఫ్రీహోల్డ్' భూముల వివరాల సేకరణ కొనసాగుతోంది. 20 ఏళ్ల క్రితం, అంటే 2003కు ముందు కేటాయించిన ఎసైన్డ్ భూములకు ఫ్రీహోల్డ్ నిర్ణయం వర్తిస్తుంది. పేదలకిచ్చిన ఎసైన్డ్ భూముల్లో 9.93 లక్షల ఎకరాలను నిషిద్ధ జాబితా నుంచి తప్పిస్తే ఇప్పటివరకు జరిగిన పరిశీలన ప్రకారం 1.12 లక్షల ఎకరాలను జీవోకు విరుద్ధంగా తొలగించడం అక్రమాలు జరిగాయనడానికి సంకేతాలిస్తోంది. నిషిద్ధ జాబితా నుంచి తప్పించిన భూముల్లో రాష్ట్రవ్యాప్తంగా 25,230 ఎకరాలకు ఇప్పటికే రిజిస్ట్రేషన్లు జరిగాయి.

హైవేల భూములూ తప్పించారు

మైదుకూరు మండల వైకాపా నేతలు రెవెన్యూ సిబ్బందిపై ఒత్తిడి చేసి ఏపీఐఐసీ, తెలుగు గంగ కాలువ, జాతీయ రహదారుల భూములను సైతం తమ ఖాతాల్లో వేసుకున్నారు. నిబంధనలు పాటించకుండా 20 ఏళ్ల అనుభవంలో లేని భూముల్ని సైతం ఫ్రీహోల్డ్ జాబితాలో వేసి వైకాపా నేతలకు కట్టబెట్టేశారు. నివాసం ఉన్న ఇళ్లను, నీటి వనరులను, చివరకు కోర్టు విచారణలో ఉన్న భూముల్ని సైతం ఫ్రీహోల్డ్ చేశారు. ఇలా భూముల తొలగింపులో 14 రకాల తప్పిదాలు జరిగాయి. ఇందుకు బాధ్యులుగా గతంలో మైదుకూరు తహసీల్దార్‌గా పనిచేసిన అనూరాధ (ప్రస్తుతం పెండ్లిమర్రి)తో పాటు 14 మంది వీఆర్వోలను బాధ్యులుగా గుర్తించి కలెక్టర్ శివశంకర్ వారికి సంజాయిషీ నోటీసులు జారీచేశారు. 2004, 2005, ఇతర సంవత్సరాల్లో పేదలకు ఇచ్చిన ఎసైన్డ్ భూములను సైతం తప్పించడం గమనార్హం. అనుభవదారులు లేకున్నా, భూమిపై మరొకరు ఉన్నా రెవెన్యూ సిబ్బంది ముడుపులు తీసుకొని వైకాపా నేతలకు వీటిపై హక్కు కల్పించారు. వారసులమంటూ తప్పుడు పత్రాలు సమర్పించినా, పరిగణనలోకి తీసుకున్నారు. కొన్ని కేసుల్లో సాంకేతిక సమస్యలు రావడం వల్ల భూముల తొలగింపు జరిగినట్లు తెలిసింది.

అక్రమంగా తొలగించిన భూముల వివరాలు..

భూమి వివరం	రికార్డుల సంఖ్య	విస్తీర్ణం (ఎకరాల్లో)
ఎసైన్డ్ కాని సర్వే నంబరు భూములు	1	2.46
చుక్కల భూములు	1	1.81
లెక్కకు మించి చూపించిన ఎసైన్డ్ భూములు	19	50.88
రెండుసార్లు ఫ్రీహోల్డ్ చేసినవి	3	4.35
నిషేధిత జాబితా నుంచి తొలగించినవి	134	272.09
తెలుగు గంగ ప్రాజెక్టువి	17	39.00
జాతీయ రహదారులు	2	7.70
నివాసిత స్థలాలు	1	1.96
ఏపీఐఐసీ భూములు	1	3.28
20 ఏళ్ల కాలపరిమితి తీరనివి	12	18.58
నీటివనరుల భూములు	3	3.18
రికార్డుల్లో లేని ఎసైన్డ్ భూములు	119	148.86
కోర్టు కేసుల్లోనివి	18	7.44
అదనంగా ఫ్రీహోల్డ్ చేసినవి	15	15.27

డ్రోన్‌తో మందుల సరఫరా విజయవంతం

- 10 నిమిషాల్లోనే 15 కి.మీ. ప్రయాణం



డ్రోన్‌లో మందుల కిట్ పెడుతున్న డా.లక్ష్మీసుధ

కొల్లిపర, న్యూస్‌టుడే: మారుమూల ప్రాంతాలకు మందుల సరఫరా చేయడంలో డ్రోన్ల వినియోగానికి అడుగులు పడుతున్నాయి. గుంటూరు జిల్లా కొల్లిపర మండలంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన ప్రక్రియ విజయవంతమైంది. మున్నంగి పీహెచ్‌సీ నుంచి 15 కి.మీ. దూరంలోని అన్నవరపులంక ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రానికి డ్రోగో డ్రోన్ ద్వారా 10 కిలోల టీకాలు, మందుల కిట్‌ను పంపించారు. రహదారులు, రేపల్లె కాలువ, కృష్ణా నది పరివాహక ప్రాంతాలను దాటి 10 నిమిషాల్లోనే డ్రోన్ లక్ష్యాన్ని చేరుకుంది. పీహెచ్‌సీ వైద్యాధికారిణి సీహెచ్ లక్ష్మీసుధ, తహసీల్దార్ సిద్ధార్థ, ఎంపీడీవో విజయలక్ష్మి ఈ ప్రక్రియను పర్యవేక్షించారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు పేర్కొన్నారు.

కామాంధుల తరఫున న్యాయవాదులు వాదించొద్దు

- గిరిజన, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణి



మాట్లాడుతున్న మంత్రి సంధ్యారాణి

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆడబిడ్డలను లైంగికంగా వేధిస్తూ, హత్యాచారాలకు పాల్పడుతున్న కామాంధుల తరఫున న్యాయవాదులు వాదించొద్దని గిరిజన, మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణి విజ్ఞప్తి చేశారు. మహిళల రక్షణపై పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ప్రసవ వేదన సైతం తట్టుకునే మహిళలు ఏదైనా సాధించగలరని.. తల్లిదండ్రులు అమ్మాయిలు, అబ్బాయిలను ఒకేలా చూడాలని సూచించారు. అత్యవసర సమయంలో పోలీసులను సంప్రదించేలా అంగన్‌వాడీలు, పాఠశాలల్లో ప్రత్యేక నంబర్లు ప్రదర్శిస్తామని తెలిపారు. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పిస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించారని పేర్కొన్నారు.

పవన్ ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండా మోస్తే ప్రజలు హర్షించరు: సీపీఐ

ఈనాడు, అమరావతి: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సనాతన ధర్మం పేరుతో ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాను భుజాన మోస్తే ప్రజలు హర్షించరని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఒక ప్రకటనలో విమర్శించారు. "ఎన్నికల ముందు తనకు కులం, మతం, ప్రాంతాలు లేవన్న పవన్‌కల్యాణ్... అధికారంలోకి వచ్చాక సనాతన ధర్మం గురించి మాట్లాడడం.. రాజకీయంగా నష్టం జరిగినా పర్వాలేదనడం ఆశ్చర్యంగా ఉంది. సినిమాల్లో పాత్రకు తగినట్లు ఒక్కో సినిమాలో ఒక్కో డైలాగ్ ఉంటుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ వ్యవహారశైలి సినిమాల్లో మాదిరిగా ఉంది. భాజపా, మజ్లిస్ పార్టీలంటే మతోన్మాదాన్ని రెచ్చగొట్టే పార్టీలని ప్రజలు అర్థం చేసుకుంటారు. జనసేన లౌకిక పార్టీ. జనసేనలో వివిధ కులాలు, మతాలు, ప్రాంతాలకు చెందినవారు ఉన్నారు. అధినేత వైఖరిని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సరిదిద్దాలి" అని సూచించారు.

పీజీ వైద్య విద్య ప్రవేశాల దరఖాస్తు గడువుపై వివాదం



ఆలోచనా విధానాన్ని బట్టే పనితీరు

మీరు ఎన్ని నైపుణ్యాలు సొంతం చేసుకున్నా, ఎన్ని విభిన్న అంశాల్లో శిక్షణ పొందినా మీ ఆలోచనా విధానం మార్చుకోకపోతే అవేవీ ఉపయోగపడవు. నిన్నటికన్నా ఈరోజు మెరుగ్గా పనిచేయగల సామర్థ్యం మీ సొంతమని మీరు బలంగా విశ్వసించినప్పుడే మీ పురోగతి మొదలవుతుంది. మీ సామర్థ్యంపై అనుమానంతో ఉన్నన్నాళ్లూ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేరు.
మీరు ఆలోచించే తీరును మార్చగలిగేది మీరు మాత్రమే.
– డేనియల్ స్కుటెరి, పర్ఫార్మెన్స్ కోచ్

- జాతీయ స్థాయిలో ప్రవేశాలు కాకుండానే ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ హడావుడి
- రూ.10 వేల జరిమానాతో మినహాయింపు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమైంది. వైద్య కళాశాలల్లో పీజీలో ప్రవేశాల ప్రక్రియ ఇటీవల మొదలైంది. అఖిల భారత కోటా ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతుండగానే, ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం శుక్రవారంతో దరఖాస్తుల స్వీకరణ ముగించేసింది. కన్వీనర్ కోటా కింద అయితే రూ.10 వేలు, మేనేజ్‌మెంట్ కోటా కింద కూడా అయితే మరో రూ.10 వేల అపరాధం రుసుం చెల్లిస్తే సోమవారం వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించింది. ఈ నిర్ణయంపై వైద్యులు, వారి తల్లిదండ్రులు మండిపడుతున్నారు. నీట్ పీజీ ర్యాంకుల జాబితాలో రాష్ట్ర విద్యార్థులు 8,500 మంది ఉన్నారు. వీరిలో సుమారు 5 వేల మంది మాత్రమే దరఖాస్తు చేశారు. గడువు కుదించడం వల్ల విద్యార్థుల నుంచి దరఖాస్తుల రాక తగ్గినట్లు తెలుస్తోంది. మరోవంక, పీజీ వైద్యవిద్యలో ప్రవేశాలపై సుప్రీంకోర్టులో కేసు నడుస్తోంది. పొరుగున తెలంగాణలోని కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఇంకా దరఖాస్తుల స్వీకరణే ప్రారంభించలేదు. ఈ పరిస్థితుల్లో ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ ప్రవేశాల గడువును తగ్గించడాన్ని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. అఖిల భారత కోటా తొలి విడత కౌన్సెలింగ్ ముగిసే వరకు దరఖాస్తు చేసుకునే వీలు కల్పించాలని కోరుతున్నారు. దీని ప్రభావం యాజమాన్య కోటా సీట్లపైనా ఉండనుంది.

ఎందుకింత హడావుడి?: ప్రవేశాల ప్రక్రియ త్వరగా ముగించే క్రమంలో కొత్త సమస్యలు తెచ్చిపెట్టుకున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి పరిణామాలతో గతంలో ప్రవేశాల కౌన్సెలింగ్ రద్దయిన సందర్భాలూ ఉన్నాయి. ఇతర రాష్ట్రాల్లో లేని హడావుడి ఏపీలోనే కన్పిస్తోంది. 'స్వీకరించిన దరఖాస్తుల పరిశీలనకు ఎక్కువ సమయం పడుతోంది. రకరకాల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. మెరిట్ లిస్ట్ జారీలో జాప్యమవుతోంది. అందుకే దరఖాస్తుల స్వీకరణ గడువు ముగించాం. యూజీ ప్రవేశాల్లోనూ ఇదే విధానాన్ని అనుసరించామ'ని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి తెలిపారు. అంతర్గత ఏర్పాట్లు చేసుకోకుండా విద్యార్థుల నుంచి అపరాధ రుసుముతో దరఖాస్తులు స్వీకరించడం ఏమిటని, దీనిపై సీఎం, మంత్రి జోక్యం చేసుకోవాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

విదేశాల్లో అవకాశాలకు పెండింగ్ క్రిమినల్ కేసులు అడ్డురాకూడదు: హైకోర్టు

దిల్లీ: క్రిమినల్ కేసులు పెండింగులో ఉన్నాయన్న కారణంతో విదేశాల్లో అవకాశాలను వ్యక్తులకు దూరం చేయడం సరికాదని దిల్లీ హైకోర్టు పేర్కొంది. పిటిషనర్‌కు 2 వారాల్లో పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికేట్ (పీసీసీ) జారీ చేయాలని పాస్‌పోర్టు అధికారులను ఆదేశిస్తూ న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తాను కెనడాలో వ్యాపారం చేయాలనుకుంటున్నానని, అయితే తనపై 2013లో ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ కేసులు నమోదు చేసిందని, అవి పెండింగులో ఉండటంతో తనకు పీసీసీ మంజూరు చేయడం లేదని పిటిషనర్ కోర్టును ఆశ్రయించారు.

గుంటూరు ప్రభుత్వాసుపత్రి సర్వీస్ బ్లాక్‌కు రూ.5 కోట్లు

- ఇచ్చేందుకు ముందుకొచ్చిన తులసి రామచంద్రప్రభు



ఆసుపత్రిని పరిశీలిస్తున్న కిరణ్‌కుమార్, పక్కన రామచంద్రప్రభు, ఉమాశంకర్, యోగేష్ చంద్ర

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గుంటూరు సర్వజనాసుపత్రిలో అసంపూర్తిగా నిలిచిపోయిన సర్వీస్ బ్లాక్ నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించేందుకు రూ.5 కోట్లు ఇచ్చేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త తులసి రామచంద్రప్రభు ముందుకొచ్చారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులైన రామచంద్రప్రభు, శనక్కాయల ఉమాశంకర్ శనివారం జీజీహెచ్‌లో వివిధ విభాగాలను సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం సూపరింటెండెంట్‌తో సమావేశమైనవారు.. వివిధ అంశాలపై చర్చించారు. 50వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో తలపెట్టిన జీ+4 సర్వీస్ బ్లాక్ నిర్మాణాన్ని గత ప్రభుత్వం కుదించి జీ+3గా పనులు చేయాలని గుత్తేదారును ఎంపిక చేసిన విషయంపై చర్చించుకున్నారు. హెడ్ ఆఫ్ ది అకౌంట్ కేటాయించనందున గుత్తేదారు ముందుకు రాకపోవడంపై ఇటీవల జరిగిన హెచ్‌డీఎస్ సమావేశంలో చర్చకు వచ్చినప్పుడు తాను ఆర్థికసాయం చేస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని రామచంద్రప్రభు వివరించారు. ప్రభుత్వ నిధులతో జీ+3 పనులు పూర్తిచేస్తే నాలుగో అంతస్తు పనులను తానే పూర్తిచేసి ఆసుపత్రికి అప్పగిస్తానని అధికారులకు తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధులు జాప్యమైతే ముందుగా తానే రూ.5 కోట్లతో పనులు ప్రారంభిస్తానన్నారు. తులసీ సీడ్స్ ఎండీ యోగేష్ చంద్ర, తెదేపా నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య, సీఎస్ఆర్ఎంఓ సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హైడ్రాపై ఆర్డినెన్స్

ఈనాడు, హైదరాబాద్: హైడ్రాకు (హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీకి) మరింత బలాన్ని చేకూర్చేందుకు వీలుగా బల్దియా చట్టంలో కొత్త సెక్షన్ చేర్చుతూ ఆర్డినెన్స్ జారీ అయింది. దీనికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలపగా శనివారం రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రభుత్వ ఆస్తుల సంరక్షణే లక్ష్యంగా.. ఆక్రమణదారులకు నోటీసులివ్వడం, విచారణ చేపట్టడం, అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం వంటి అధికారాలతో తెలంగాణ ప్రభుత్వం కొత్త సెక్షన్‌ను రూపొందించింది.

WE ARE OFFERING
Diploma Ag
B.Sc. Ag., (Hon's)
M.Sc. Ag., (Hon's)
Contact : 891919 7415

గ్రహం అనుగ్రహం

6-10-2024 ఆదివారం

శ్రీ క్రోధి నామ సంవత్సరం; దక్షిణాయనం; శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం
చవితి: పూర్తి
విశాఖ: రా. 9-58 తదుపరి అనురాధ
వర్జ్యం: రా. 2-14 నుంచి 3-56 వరకు
అమృత ఘడియలు: మ. 12-24 నుంచి 2-08 వరకు
దుర్ముహూర్తం: సా. 4-09 నుంచి 4-56 వరకు
రాహుకాలం: సా. 4-30 నుంచి 6-00 వరకు
సూర్యోదయం: ఉ. 5.54; సూర్యాస్తమయం: సా.5.44

వాతావరణం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
రాజమహేంద్రవరం	39.0	26.0
నెల్లూరు	37.6	26.0
నరసాపురం	37.1	27.3
గుంటూరు	37.0	26.0
ఒంగోలు	36.9	27.7
విజయవాడ	36.6	26.8
తాడేపల్లిగూడెం	36.2	26.1
తిరుపతి	36.0	26.2
విశాఖపట్నం	35.2	27.4

'సావర్కర్' కేసులో రాహుల్‌కు పుణె ప్రత్యేక కోర్టు సమన్లు

పుణె: లోక్‌సభలో విపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి పుణెలోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసింది. హిందుత్వ సిద్ధాంతంపై రాహుల్‌గాంధీ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ వీర్ సావర్కర్ మనవడు దాఖలు చేసిన పరువునష్టం దావాను శుక్రవారం విచారించిన కోర్టు.. రాహుల్‌గాంధీ అక్టోబరు 23న న్యాయస్థానం ముందు హాజరుకావాలని ఆదేశించింది. ఈ గడువులోపు ఆరోపణలపై విచారణ జరిపి నివేదికను అందించాలని పోలీసులను కోర్టు కోరింది.

నియంత్రణరేఖ వద్ద కాల్పులు ఇద్దరు ఉగ్రవాదులు హతం

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని భారత్ - పాక్ సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ) మీదుగా భారత్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన ఉగ్రవాదులను భద్రతా బలగాలు శనివారం అడ్డుకున్నాయి. ఈ క్రమంలో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. కుప్వారాలోని గుగల్‌ధర్‌లో అనుమానస్పద కార్యకలాపాలను గుర్తించినట్లు తొలుత పోలీసులు 'ఎక్స్'లో పేర్కొన్నారు. చొరబాట్లకు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషను కొనసాగుతున్నట్లు ఆర్మీ ఉన్నతాధికారులు వెల్లడించారు.

తిరువళ్లూర్ 'న్యూస్‌టుడే' విలేకరి మృతి



నరసమ్మ

చెన్నై, న్యూస్‌టుడే: తమిళనాడులోని తిరువళ్లూర్ 'న్యూస్‌టుడే' విలేకరి నరసమ్మ (66) మృతి చెందారు. సుమారు 30 ఏళ్లుగా విలేకరిగా పనిచేస్తున్న ఆమె నాలుగు నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జై ఇంటికొచ్చారు. శుక్రవారం అర్ధరాత్రి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తడంతో కుటుంబీకులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. కానీ, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తిరువళ్లూర్ జిల్లా కాక్కళూర్ పంచాయతీ పరిధిలోని నివాసంలో ఆమె మృతదేహానికి జిల్లా పాత్రికేయుల భద్రతా సంఘం నిర్వాహకులు నివాళులర్పించారు. శనివారం సాయంత్రం కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

వైకాపా అధికార ప్రతినిధిగా రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ఈనాడు, అమరావతి: వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిని నియమించారు. ఈ మేరకు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది.

'శ్రీశైలం'లో తగ్గిన 102 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం

- కేంద్ర జల సంఘం తాజా నివేదికలో వెల్లడి

ఈనాడు, అమరావతి: తెలుగు రాష్ట్రాలకు కీలకమైన శ్రీశైలం జలాశయంలో గడిచిన 45 ఏళ్లలో 102.11 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయింది. ప్రాజెక్టులో పూడిక పెరిగిపోవటంతో ఈ పరిస్థితి తలెత్తింది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర జల సంఘం రిమోట్ సెన్సింగ్ డేటా, హైడ్రో గ్రాఫిక్ సర్వేల ద్వారా చేసిన అధ్యయనంలో ఈ విషయం తేలింది. కేంద్ర జలసంఘం తాజాగా దేశంలోని 548 జలాశయాల్లో పూడిక పరిస్థితులు, నీటి నిల్వ పరిమాణం తగ్గిపోతున్న అంశాలపై నివేదిక వెలువరించింది. అందులో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి పది జలాశయాల వివరాలు పొందుపరిచింది. శ్రీశైలం ప్రాజెక్టులో 1976లో తొలిసారి నీటిని నిల్వ చేశారు. దీనికి 60,350 చదరపు కిలోమీటర్ల పరీవాహక ప్రాంతం ఉంది. ఇందులో పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేస్తే 615.18 చదరపు కిలోమీటర్ల మేర జలాలు విస్తరిస్తాయని నివేదిక పేర్కొంది. శ్రీశైలం జలాశయంలో పూడిక, నీటి నిల్వ సామర్థ్యంపై 1976 నుంచి 2021 వరకు ఎనిమిదిసార్లు అధ్యయనం చేశారు. ఈ 45 ఏళ్ల కాలంలో జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 102.11 టీఎంసీల మేర తగ్గిపోయింది. గడిచిన పదేళ్లలో దాదాపు 10 టీఎంసీల మేర తగ్గిందని అధ్యయనాలు పేర్కొంటున్నాయి.

సర్వే చేసిన సంవత్సరం	డేటాకు ఆధారం	పూర్తిస్థాయి నీటినిల్వ	వినియోగించుకోదగ్గ నీటినిల్వ	డెడ్ స్టోరేజి (టీఎంసీల్లో)
1976	-	308.06	253.05	55.00
1989	కేంద్ర జలసంఘం రిమోట్ సెన్సింగ్ సర్వే (ఆర్.ఎస్.)	-	194.44	-
1997	రాష్ట్ర ప్రభుత్వం, హైడ్రోగ్రాఫిక్ సర్వే (హెచ్.ఎస్.)	263.60	214.17	49.44
1998	కేంద్రజలసంఘం రిమోట్ సెన్సింగ్ సర్వే	-	181.95	-
2001	కేంద్రజలసంఘం సర్వే (హెచ్.ఎస్.)	220.55	181.30	39.26
2006	కేంద్రజలసంఘం (హెచ్.ఎస్.)	234.24	200.81	33.44
2011	కేంద్ర జలసంఘం (హెచ్.ఎస్.)	215.81	186.83	30.04
2021	రాష్ట్ర ప్రభుత్వం (హెచ్.ఎస్.)	205.95	180.28	25.67



(c) eenadu


ఈనాడు

పచ్చని లోకం

‘అక్కడి చెట్లకు గాయాలుండవు’ అనేది ఎంతో అర్థవంతమైనదే కాదు, అత్యంత అధునాతన కవితా అభివ్యక్తి. చెప్పింది మాత్రం- అతి ప్రాచీనుడు, ఆదికవి వాల్మీకి. రామరాజ్యంలోని ప్రజలెవరూ చెట్లకు హాని చేయరు... ‘పత్రాణామపి అవ్రణం’ అని ఊరుకోలేదు- ఆ భావం మన గుండెల్లో స్థిరపడేందుకు రావణుడి జండామీద పుర్రెబొమ్మను, రాముడి ధ్వజాంకం మీద చెట్టుబొమ్మను చిత్రించాడాయన. చెట్టు గొప్పదనం గురించి చెప్పాలంటే ఇదొక్కటీ చాలదూ? ‘వేసవి తాపాన్ని తాము తలదాల్చి, అవి ఆశ్రితులకు చల్లని నీడను ఇస్తాయి’ అన్నాడు శాకుంతలంలో కాళిదాసు. ‘అపకారంబులు సేయవు ఎవ్వరికిని...’ అంటూ ఆరంభించి, చెట్లనుంచి లభించే 16 రకాల ప్రయోజనాలను స్పష్టంగా చెప్పాడు భాగవతంలో పోతన. ఆధునిక కవులు ఏమైనా తీసిపోయారా... ‘నరునితో చెట్టు సహజీవనమ్ము సేయు, నరునితో చెట్టు సహగమనమ్ము చేయు’ అన్నారు. ఊతకర్ర సాయంతో వృద్ధాప్యాన్ని వెళ్లదీసిన మనిషి- ‘కట్టెలు’ తోడుగా కడతేరిపోతాడన్న సత్యాన్ని గుర్తిస్తే- బులుసుకవి పద్యంలోని ఆ సహజీవన, సహగమనాల ఊహ గుండెను తడుముతుంది, తడుపుతుంది.

అప్పటికీ ఆ బంధం తెగిపోదన్నారు ‘చెట్టు కవి’ ఇస్మాయిల్. ‘పల్లెలో మా పాతిల్లు గోడలు కూలిపోయాక చెట్లు మొలిచాయి. చెట్టును వాటేసుకుని పట్టు వదలని తీగ- మా తాతగారి ఆత్మ!’ అన్నారాయన. కల్పం అనే మాటకు ‘కోరిక’ అనే అర్థమూ ఉంది. వ్రతకల్పాలే కాదు, కల్పవృక్షాలు సైతం మనిషి కోరికలను తీరుస్తాయి. కలప వృక్షాలనుకొని మనం నరికి పోగులు పెడుతున్నవన్నీ నిజానికి కల్పవృక్షాలే! కవులెంత చమత్కారులంటే- పెద్దపెద్ద నాయకులను సింహాలతోను, పులులతోను పోలుస్తారా... తమ కావ్యాలను మాత్రం- కల్పతరువులనే అంటారు. ‘లలిత స్కంధము కృష్ణమూలము... భాగవత వృక్షానికి కొమ్మలు సుకుమారం, కాండం చేవదీరినది’ అంటాడు పోతన. భారతం- అనేకానేక చిన్ని కథలనే శాఖలతో విస్తరించిన వృక్షం... ‘అమిత ఆఖ్యానక శాఖలంబొలిచి...’ అన్నాడు నన్నయ. విశ్వనాథవారు తమ పుస్తకమే ఓ కల్పవృక్షం అని ప్రకటించారు. ఆముక్తమాల్యదలో కృష్ణరాయలు చెప్పిన పద్యం ‘కాంచెన్ వైష్ణవుడు...’ చదివితే- చెట్ల పరోపకార గుణం ఏ స్థాయిదో తెలుస్తుంది.

వినాయక చవితి రాగానే చెట్లమ్మటా, చేల గట్లమ్మటా పడి పత్రి కోసుకొచ్చిన తరం- ఆ 21 పత్రాల్లో కనీసం పది పదిహేనింటిని గుర్తుపట్టేది. అలాంటివారు సైతం అమ్మకానికి వచ్చిన ఆకుకూరల్లో- పాలకూర ఏదో, చుక్కకూరేదో, ఏది మెంతికూరో మర్చిపోతున్నారు. బాల్యంలో ఏభై అరవై చెట్ల పేర్లు తేలిగ్గా వల్లించినవారే- ఇప్పుడు వాటి ఆనవాళ్లు తెలియవంటున్నారు. చేల ఊసులనుంచి చెట్ల బాసలనుంచి పచ్చదనం నుంచి- ఎంత దూరం వచ్చేశాం మనం! నాగరికతకు ఇదేనా అర్థం? అలాంటివారంతా ఒక్కసారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కె.ఎస్.రాజశేఖర్ అనే ప్రకృతి ప్రేమికుడి ‘హరితదీక్ష’ గురించి తెలుసుకోవాలి. తండ్రి స్ఫూర్తితో తన 11వ ఏటినుంచే ఆరంభించి ‘మొక్క’వోని సంకల్పంతో ఇప్పటికి పాతికవేల మొక్కలను నాటి ప్రేమగా సాకుతున్నాడు అతడు. తాజాగా మన దేశ ప్రధాని ప్రశంసకు నోచుకొన్నాడు. నండూరికవి చెప్పినట్లు ‘పరగు ఇంటి ముందు పచ్చతోరణముగ, చెట్ల వరుసకంటె చెలువం(సొగసు) ఏముంది’ అంటూ ప్రత్యేక సందర్భాలన్నింటా జనానికి మొక్కలను కానుక చేస్తున్నాడట. మరి మనమో...!




నా కెరీర్ ప్రారంభంలో చాలా కాలం అందరు సైంటిస్టుల్లాగే నేనూ ప్రపంచంతో సంబంధం లేకుండా నాదైన ఐవరీ టవర్‌లో బతికాను. కానీ, ఈ రోజుల్లో పాలనా వ్యవస్థకి లా అండ్ ఆర్డర్ ఎంత ముఖ్యమో సైన్స్ అండ్ టెక్నాలజీ కూడా అంతే ముఖ్యం. అందుకే రాజకీయాల్లోకి వచ్చాను.

– మేఘనాథ్ సాహా, ఆస్ట్రో ఫిజిసిస్ట్

జీవితమే ఒక పరీక్ష

జీవితం కన్నా ముఖ్యమైన పరీక్ష... కఠినమైన పరీక్ష... మరొకటి ఉండదు. చదువుకునే రోజుల్లో ఎన్నో పరీక్షలు రాస్తాం. అవన్నీ ‘ఆఖరు పరీక్ష’ బాగా రాయటానికి చేసిన అభ్యాసాలే. ఈ పరీక్షలన్నీ ఈ లోకానికి సంబంధించినవి. అలా అని చెప్పి మన విజయాలకు ఈ పరీక్షలే కొలమానాలు అనుకోకూడదు. పరమాత్ముడు పెట్టే పరీక్షల్లో నెగ్గి, ఆయన మెప్పు పొంది, మళ్లీ జనన మరణ చక్రంలో పడకుండా విముక్తి పొందాలి.

పరీక్షిత్తు మహారాజు పేరులోనే పరీక్ష ఉంది. అతడు పరీక్షకు గురైనవాడు. అలాగే ప్రహ్లాదుణ్ని అనేక హింసలకు గురిచేస్తూ తండ్రి ఎన్నో పరీక్షలు పెట్టాడు. శ్రీహరిని గట్టిగా పట్టుకున్న ప్రహ్లాదుడు గుండె సడలి పోకుండా వాటికి ఎదురొడ్డి నిలిచాడు. సామాన్యుల కన్నా భక్తులకు ఎక్కువ పరీక్షలు ఉంటాయి. స్వామి వెన్నుదన్నుగా నిలిచి వాటి నుంచి వారిని గట్టెక్కిస్తుంటాడు. గురువుగా... తనను కూడా పరీక్ష చేసుకోమని రామకృష్ణ పరమహంస వివేకానందుడికి అవకాశం ఇచ్చారు. ఆ తరవాత గురుదేవుల గుణగణాలను పరీక్షించి తెల్లబోవడం ఆ గొప్ప శిష్యుడి వంతయ్యింది.



అంతర్యామి

కాలం ఎన్నో పరీక్షలు పెడుతూ ఉంటుంది. చెక్కుచెదరని ధైర్యంతో, దేవుడి మీద నమ్మకంతో వాటిని ఎదుర్కోవాలి. మనం ఏంటో, మన శక్తిసామర్థ్యాలు ఏంటో దైవానికి తెలియనివి కావు. మనలో ఓర్పును, సహనాన్ని పెంపొందించడానికి అలా చేస్తూ ఉంటాడు. ఈ పరీక్షల పేరుతో మనకి ఎన్నో కొత్త విషయాలు ఎరుకపరుస్తాడు.

చెడు జరుగుతూ ఉంటే దక్షత ఉండి కూడా ఊరికే చేతులు కట్టుకుని ఉండిపోకూడదు. అలా ఉంటే దైవం మెచ్చదన్న విషయం మహాభారతంలో ‘సారపు ధర్మమున్ విమల సత్యమున్...’ అన్న పద్యంలో చదువుకున్నాం. కేవలం ఒక ప్రేక్షకుడిగా చూస్తూ ఉంటే అది మనకే చేటు... అని కవీంద్రుడితో పలికించాడు భగవానుడు.

సీతాదేవి లాంటి సాధ్వి కూడా అగ్నిపరీక్షకు గురికావటం... మన జాతి కన్నీళ్లతో పాడుకున్న రామాయణ గీతం. విలువైన బంగారాన్నికైనా స్వచ్ఛతా ప్రమాణ పరీక్ష చేయడానికి ఒక గీటురాయి కావాలి.

కాలు పట్టుకున్న మొసలితో తన శక్తియుక్తులు ఉడిగే దాకా పోరాడి ఆపై భగవంతుణ్ని శరణాగతి వేడుకుంది గజరాజు. గజేంద్రమోక్షం ఘట్టంతో భక్త కవి పోతన లోకానికి గొప్ప శరణాగతి పద్యాన్ని బహుమతిగా ఇచ్చాడు. ‘నీవే తప్ప నితః పరంబెరుగ మన్నించదగున్ దీనునిన్ రావే ఈశ్వర కావవే వరద సంరక్షించు భద్రాత్మకా...’ అని మనందరి తరఫున కరి రాజు స్వామికి విన్నవించుకున్నాడు. ఇంతకు మించిన శరణాగతి రచన బహుశా ప్రపంచ భక్తి సాహిత్యం అంతటా వెతికినా దొరకదేమో. స్వామికి శరణాగతి చేస్తే ఇక ఏ పరీక్షా అవసరం ఉండదనే సందేశం ఉందీ ప్రార్థనలో. అప్పుడు అన్నీ పరమాత్మ దగ్గరుండి చూసుకుంటాడు... మన పోరాట ఆరాటాల అవసరం ఉండదు. ఇక అన్ని పరీక్షలు అంతటితో సమాప్తం.

– భమిడిపాటి వెంకటేశ్వరరావు

అవకాశాల స్వర్గం..!

భారత్, అమెరికా, రష్యా, చైనా, జపాన్ తదితర దేశాలు పోటాపోటీగా అంతరిక్ష ప్రయోగాలు చేపడుతున్నాయి. వీటి ద్వారా సత్ఫలితాలు వస్తుండటంతో ఐక్యరాజ్య సమితి అంతరిక్ష విజ్ఞానాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని నిర్ణయించింది. ఆ మేరకు సుమారు 70 దేశాల్లో ఏటా అక్టోబరు నాలుగో తేదీ నుంచి ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తున్నారు.



ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను అక్టోబరులో నిర్వహించడానికి ప్రధాన కారణం- ఒకప్పటి సోవియట్ యూనియన్ 1957, అక్టోబరు 4న స్పుత్నిక్-1 అనే మొట్టమొదటి మానవ నిర్మిత ఉపగ్రహాన్ని నింగిలోకి పంపడం. ఆ తరవాత పదేళ్లకు 1967, అక్టోబరు 10న అంతరిక్షాన్ని శాంతి ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ విజ్ఞానాన్ని దుర్వినియోగం చేయరాదని ఐక్యరాజ్యసమితి తీర్మానించింది. ఆ మేరకు సభ్య దేశాలనడుమ ఒడంబడిక కుదిర్చింది. ఈ రెండు కీలక ఘటనల నేపథ్యంలోనే ఏటా అవే తేదీల మధ్య అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ‘అంతరిక్షం- వాతావరణ మార్పులు’ అంశంపై అందరికీ అవగాహన కల్పించడం ఈ ఏడాది ఉత్సవాల లక్ష్యం. దీంతోపాటు అంతరిక్ష పరిశోధనల్లో యువతను భాగస్వామ్యం చేయాలన్న ఉద్దేశంతో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ప్రపంచవ్యాప్త ఖ్యాతి...

అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే అతి తక్కువ ఖర్చుతో అంతరిక్ష ప్రయోగాలను చేపడుతున్నది ఇండియానే. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఇప్పటికే 34 దేశాలకు చెందిన 417 ఉపగ్రహాలను తక్కువ ఖర్చుతో నిర్ణీత కక్ష్యల్లోకి చేర్చింది. తద్వారా ఆ సంస్థకు రూ.4,000 కోట్లకు పైగా రాబడి సమకూరింది. 2008లో ఇస్రో రూ.386 కోట్లతో చంద్రయాన్-1 ప్రయోగం చేపట్టింది. రూ.450 కోట్ల వ్యయంతో మార్స్ మీదకు పంపిన మంగళయాన్ ఉపగ్రహం శాస్త్రవేత్తల అంచనాలను మించి ఎక్కువకాలం సేవలందించింది. మార్స్ మీదకు నాసా ప్రయోగించిన అమెరికా మావెన్ ఆర్బిటర్ ప్రయోగానికి ఇంతకన్నా పదిరెట్లు అధికంగా ఖర్చయింది. దాంతో మంగళయాన్ ప్రయోగాన్ని ప్రపంచమంతా కొనియాడింది. నిరుడు జాబిలిపై విక్రమ్ ల్యాండర్ సురక్షితంగా, మృదువుగా దిగడంతో చంద్రయాన్-3 భారీ విజయం నమోదు చేసింది. చంద్రుడిపై అడుగు పెట్టిన నాలుగో దేశంగా, అక్కడి దక్షిణ ధ్రువంలో కాలుమోపిన మొదటి దేశంగా ఇండియా చరిత్రకెక్కింది. వారోత్సవాల సందర్భంగా ఇస్రో- మన దేశ అంతరిక్ష ప్రయోగాలు, వాటి ప్రయోజనాల గురించి వివరిస్తూ యువతలో స్ఫూర్తి నింపడానికి విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలల్లో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

ప్రైవేటు అంతరిక్ష సేవల విషయంలో ప్రపంచంలోనే అమెరికాది అగ్రస్థానం. ఆ దిశగా ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్న భారత్- ‘న్యూ ఇండియా స్పేస్ లిమిటెడ్’ పేరిట ప్రత్యేక వాణిజ్య సంస్థను నెలకొల్పింది. ఎర్నెస్ట్ అండ్ యంగ్ నివేదిక ప్రకారం, 2021 నాటికి అత్యధికంగా అమెరికాలో 5,582 స్పేస్ టెక్ కంపెనీలు ఉన్నాయి. ఈ విషయంలో భారత్‌ది అయిదో స్థానం. 2019లో దేశంలో ప్రారంభమైన స్పేస్ స్టార్టప్‌లు క్రమంగా పెరుగుతున్నాయి. 2021 నాటికి దేశంలో వందకు పైగా అంతరిక్ష సాంకేతిక స్టార్టప్‌లు ఉన్నాయి. స్కైరూట్ ఏరోస్పేస్, అగ్నికుల్ వంటి సంస్థలు ఈ రంగంలో కీలకంగా మారాయి.

ఇస్రో చంద్రయాన్-4, 5 దశల ప్రయోగాలు చేపట్టేందుకు డిజైన్లు పూర్తిచేసింది. చంద్రయాన్-4, వీనస్ మిషన్లకు సంబంధించి కేంద్రం నుంచి అనుమతులు వచ్చాయి. చంద్రయాన్-4 మిషన్‌లో చంద్రుడిపై మృదువైన ల్యాండింగ్ తరవాత అక్కడి నుంచి శిలలు, మట్టిని భూమికి తీసుకురావడం వంటివి చేయనున్నారు. 2028లో ఈ ప్రయోగం చేపట్టాలని లక్షించారు. అమెరికా, సోవియట్ యూనియన్, జపాన్‌లు ఇప్పటికే శుక్రుడి దగ్గరికి ప్రయోగాలు చేపట్టాయి. జపాన్ భాగస్వామ్యంతో యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ సైతం ఇటువంటి ప్రయత్నం చేసింది. అమెరికా మరో రెండు వీనస్ ప్రయోగాలు చేపట్టేందుకు ప్రణాళికలు రచించింది. 2029లో డావించీ, 2031లో వెరిటాస్ ప్రయోగాలు చేపట్టనుంది.

భవిష్యత్తు ప్రణాళిక...

అంతరిక్ష వ్యర్థాలను గుర్తించి, పరిరక్షించడానికి ‘స్పేస్ డెబ్రీస్ రాడార్’ను ఇస్రో అభివృద్ధి చేయనుంది. ఇది వ్యర్థాలను నిర్ణీత సమయంలో ట్రాక్ చేయడానికి దోహదపడుతుంది. నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికల్ (ఎన్‌జీఎల్‌వీ) అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదం తెలిపింది. రాకెట్ ప్రయోగం తర్వాత వివిధ భాగాలను తిరిగి వినియోగించడం, ప్రయోగాల ఖర్చును తగ్గించడంతోపాటు అంతరిక్ష పరిశ్రమలో భారత స్థానాన్ని మెరుగుపరచడమే ఎన్‌జీఎల్‌వీ లక్ష్యం. రానున్న అయిదేళ్లలో 70 ఉపగ్రహాలను ప్రయోగించేలా ఇస్రో ప్రణాళికలు రచించింది. ఇందులో నావిగేషన్, సమయ సేవలను అందించడానికి నావిక్ ప్రాంతీయ నావిగేషన్ సిస్టమ్, ఇన్సాట్ 4డీ వాతావరణ ఉపగ్రహాలు, రిసోర్స్‌శాట్ సిరీస్ ఉపగ్రహాలు, రిమోట్ సెన్సింగ్, అధిక రిజల్యూషన్ ఇమేజింగ్ కోసం కార్టోశాట్ ఉపగ్రహాలు వంటివి ఉన్నాయి. అందుకోవాలేగాని అంతరిక్షంలో ఇటువంటి అవకాశాలెన్నో!

ఎవరివి ఎన్నంటే...

ఆధునిక సాంకేతికత నానాటికీ కొత్తపుంతలు తొక్కుతోంది. ఈ క్రమంలో పలు దేశాలు తమ అవసరాలకు అనుగుణంగా ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపుతున్నాయి. 2022 చివరి నాటికి ఆయా దేశాలకు సంబంధించి మొత్తం ఎన్ని ఉపగ్రహాలు సేవలు అందిస్తున్నాయంటే...

అమెరికా	చైనా	యూకే	రష్యా	జపాన్	ఈఎస్‌ఏ	ఇండియా
4529	592	563	177	90	64	62


(ఆధారం: ఆర్థిక సహకార, అభివృద్ధి సంస్థ-ఓఈసీడీ నివేదిక)

– కల్లిపూడి దేవేంద్రరెడ్డి

ఏది సత్యం... ఏదసత్యం!

పాఠకులను కుదిపేసి కొన్నాళ్లపాటు వెంటాడే చిన్న పుస్తకం ఇది. పేరు ‘విరాట్’. రచయిత స్టెఫాన్ జ్వైగ్. ఆస్ట్రియాలో పుట్టిన ఈ జర్మన్ రచయిత ఇండియా వచ్చి భారతీయ తత్వశాస్త్రాన్నీ గీతాసారాన్నీ అర్థం చేసుకుని రాసిన పుస్తకం. తెలుగుతో సహా పలు భాషల్లోకి అనువాదమై కోట్లాది కాపీలు అమ్ముడైంది.

బుద్ధుడు పుట్టకముందు నాటి కథ ఇది. వీరవాఘ రాజ్యాన్ని పాలిస్తున్న రాజుకు కుడిభుజం లాంటి యోధుడు విరాట్. ఒకసారి అకస్మాత్తుగా తిరుగుబాటు జరగడంతో ఒంటరివాడైన రాజు విరాట్ సాయం అర్థించడంతో, అతడు వెళ్లి రాత్రికి రాత్రి శత్రువులందరినీ తుదముట్టిస్తాడు. చనిపోయిన వాళ్లలో తన అన్నని చూసి హతాశుడై, ఇక కత్తి ముట్టబోనన్న విరాట్‌ని ప్రధాన న్యాయాధికారిగా నియమిస్తాడు రాజు. విరాట్ జాగ్రత్తగా తీర్పులు చెప్పేవాడు. తీర్పు న్యాయంగా ఉందా అని ముద్దాయినే అడిగేవాడు. అందరూ న్యాయంగానే ఉందనేవారు. ఒకసారి పదకొండు మందిని చంపిన యువకుడికి 11సార్లు వందేసి కొరడా దెబ్బల శిక్ష వేస్తాడు విరాట్. ఆ ఖైదీ ‘నువ్వు క్రూరుడివి, కొరడా దెబ్బలు, జైలుజీవితం ఎలా ఉంటాయో నీకు తెలుసా’ అని ఈసడించుకుంటాడు. దాంతో ఆలోచనలో పడ్డ విరాట్ నెల రోజులు సెలవు పెట్టి ఆ ఖైదీతో ఒప్పందం చేసుకుని అతడి స్థానంలో తాను జైలుకెళ్తాడు. పాతాళ ఖైదులో జీవితం ఎంత దుర్భరంగా ఉంటుందో తెలుస్తుంది. ఒకరోజు అతడికి ఆ ఖైదీ తిరిగి రాకపోతే ఎలా అన్న సందేహం వచ్చి తీవ్ర అశాంతికి లోనవుతాడు. మొత్తానికి ఖైదీ తిరిగొస్తాడు. విషయం రాజుకు తెలిసి స్వయంగా జైలుకి వెళ్లి విరాట్ గొప్పతనాన్ని ప్రశంసిస్తాడు. అయితే న్యాయాధికారిగా ఇతరులను శిక్షించే అధికారం తనకు లేదంటాడు విరాట్. సరే, ప్రధాన సలహాదారుగా ఉండమంటే అదీ వద్దని ఇంటిపట్టే ఉండిపోతాడు. ఒకసారి అతనింట్లో పనిచేసే బానిస పారిపోతే విరాట్ కొడుకులు పట్టుకుని రక్తమోడేలా కొడతారు. బానిసల్ని స్వేచ్ఛగా వదిలేయాలంటాడు విరాట్. ‘నువ్వెప్పుడైనా నీ పనులు చేసుకున్నావా’ అని వాళ్లు ఎదురు ప్రశ్నిస్తే, నిజమే కదా అనుకుంటాడు విరాట్. ఈసారి అందరినీ వదిలి అడవికి వెళ్లిపోతాడు. కొన్నాళ్లకు అతణ్ని చూసి మరికొంత మంది సర్వసంగ పరిత్యాగులవడంతో వాళ్ల సంసారాలు రోడ్డున పడతాయి. అందుకు కారణమైన విరాట్‌ని తిట్టిపోస్తారు మహిళలు. మరోసారి రాజు దగ్గరికెళ్లి పనిలో గొప్పదీ, తక్కువదీ అంటూ ఏదీలేదని తెలుసుకున్నానంటాడు విరాట్. విసిగిపోయిన రాజు- అయితే కుక్కల కాపలాదారుగా ఉండమంటాడు. ఆ పనే చేస్తూ అనామకుడిగా చనిపోతాడు విరాట్.



పరాజితుడిలా తోచే విరాట్ జీవితంలోని ప్రతి మలుపులోనూ ఎన్నో ధర్మసందేహాలు చర్చకు వస్తాయి. రక్షణ, న్యాయ, కార్మిక, ఆధ్యాత్మిక... ఇలా అన్ని వ్యవస్థల్లోనూ రెండో కోణాన్ని చూడగానే తప్పించుకుని వెళ్లిపోయిన ఆ వ్యక్తిలో మనసున్న మనిషి ఎదుర్కొనే సంఘర్షణ కనిపిస్తుంది. అడుగడుగునా ఏది సత్యం, ఏది అసత్యం అన్న మీమాంస ఆలోచింపజేస్తుంది.

– మిహిర

కులవివక్ష అనే కారాగారంలో...

పాలకులుగా, ప్రజలుగా చీలిపోయిన సమాజంలోంచి రాజ్యం పుట్టుకొచ్చింది. ఆ ప్రజలను మళ్లీ వీలైనంతగా విభజిస్తూ, ఒకరిపై మరొకరిని ఉసిగొలుపుతూ, జనమంతటినీ తన ఇనుప పాదాల కింద నలిపేస్తూ రాజ్యం బలసంపన్నమైంది. ఆ భూస్వామ్య రాచరిక నిరంకుశ రాజ్యం క్రమేణా తన రూపం మార్చుకుంది. కాలగమనంలో తప్పనిసరై ప్రజాస్వామ్యమనే అందమైన మేలిముసుగు కప్పుకొంది. అంతేకానీ, ఇప్పటికీ తన దుర్లక్షణాలకు రాజ్యం దూరం కాలేదు. కాబట్టే కుల, మత, లింగ వివక్షలతో దేశీయంగా అత్యధికులు నేటికీ నానాబాధలు అనుభవిస్తున్నారు. ముఖ్యంగా భారతీయ సమాజాన్ని కసిగా కాటేస్తున్న కులవివక్ష అనే విషసర్పానికి పాలుపోసి సాకుతోంది రాజ్యమే... దాన్ని ఏలుతున్న రాజకీయ నాయకులే! ఇదంతా ఎవరైనా మాట్లాడితే- కొంతమంది సన్నాయినొక్కులు నొక్కుతుంటారు. ‘ఈ రోజుల్లో కులమెక్కడ ఉందండీ...’ అంటూ అతితెలివి రాగాలు తీస్తుంటారు. కానీ, కళ్ల ముందు కనపడుతున్న రోగాన్ని దాచిపెట్టడం ఎవరికి సాధ్యం? అద్దె ఇంటికోసం వచ్చిన మనుషులను ముందు ‘మీరేవిట్లు’ అంటూ ఆరాతీసి, వారికి ఇల్లు ఇవ్వాలో వద్దో అప్పుడు ఆలోచించేవాళ్లు పట్టణభారతంలో లెక్కకుమిక్కిలిగా పోగుపడ్డారు. అలా జనావాసాలూ ఆధ్యాత్మిక కేంద్రాలూ సర్కారీ కార్యాలయాలు మొదలు నిచ్చెనమెట్ల కులవ్యవస్థ కట్టుబాట్లను కళ్లకద్దుకుని పాటించే కారాగారాల దాకా మన దేశంలో అడుగడుగునా వివక్షే రాజ్యమేలుతోంది!

“ఏదైనా దేశాన్ని నిజంగా అర్థం చేసుకోవాలంటే- అక్కడి జైళ్లలో కొంతకాలం గడపాలి. తన పౌరుల్లోని అత్యున్నత వర్గాలతో కాదు, అట్టడుగు జనంతో ఎలా వ్యవహరిస్తుందన్న దాన్ని బట్టే ఆ దేశాన్ని అంచనా వేయాలి” అన్నది నెల్సన్ మండేలా విశిష్ట వ్యాఖ్య! బడుగు బలహీన వర్గాల పట్ల సమాజం ప్రవర్తించే తీరే దాని విలువలు, ప్రాధాన్యాలను పట్టిచూపుతుంది. న్యాయం, మానవ హక్కులు, ఖైదీల సంస్కరణ, పునరావాసం వంటి అంశాల్లో రాజ్యం ధోరణిని గమనిస్తే చాలు, దాని నైతికత ఏపాటిదో బోధపడుతుంది. అసమానతలు, వివక్షలు, నేరన్యాయ వ్యవస్థ వైఫల్యాలను పట్టిచూపిస్తూ, విస్తృత సామాజిక సమస్యలకు సూక్ష్మ ప్రతిబింబాలుగా కనపడుతుంటాయి కారాగారాలు. జైళ్ల స్థితిగతులేంటో తెలిస్తే తప్ప దేశం అవగతం కాదని నెల్సన్ మండేలా వ్యాఖ్యానించడానికి కారణమిదే. ఆ మేరకు భారతీయ చెరసాలలను పరిశీలిస్తే తేలేదేంటి? పది మంది పట్టే చోట ముప్పై నలభై మందిని కుక్కేసే దారుణ ప్రదేశాలుగా మన జైళ్ల గొప్పతనం గురించి అందరికీ తెలుసు. కానీ, ఖైదీలను కులాలవారీగా విడదీసి... ఫలానా సామాజిక వర్గానికి చెందినవారు ఫలానా పని మాత్రమే చేయాలని నిర్బంధిస్తున్న అమానవీయ చీకటికొట్టాలవి! భారతీయులందరూ సమానులేనని, అంటరానితనాన్ని పాటించడం నేరమని నిర్దేశించిన రాజ్యాంగాన్ని రాజ్యమే పాతాళంలోకి తొక్కేస్తున్న అసహ్యకర అవ్యవస్థ- దేశానికెంత అవమానకరం!

మరుగుదొడ్లు కడగడం, జైలు గదులను ఊడవడం, వంట చేయడం వంటి పనుల్లో ఏవి ఎవరు చేయాలో కులాలను బట్టి నిర్ణయించాలనే కారాగార నిబంధనలపై సుప్రీంకోర్టులో ఒక కేసు దాఖలైంది. దానిపై మొన్న జనవరిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలతో పాటు మొత్తం 11 రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది సర్వోన్నత న్యాయస్థానం. ఆ కేసుకు సంబంధించి మొన్న గురువారం ‘సుప్రీం’ చరిత్రాత్మక ఉత్తర్వులను జారీచేసింది. కుల వివక్షాపూరితమైన జైలు మాన్యువళ్లు రాజ్యాంగ విరుద్ధమైనవని స్పష్టంచేస్తూ, వాటిని కొట్టేసింది. తెల్లదొరల కాలం నాటి కర్కశ నిబంధనలు నేటికీ కొనసాగడమేంటని సుప్రీంకోర్టు విస్మయం వ్యక్తంచేసింది. జైళ్ల నిబంధనలను తక్షణం మార్చాలంటూ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కేంద్రానికీ ఆదేశాలిచ్చింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా ప్రభుత్వాలు ఇంకా ఆ పాత కిరాతక చట్టాలనే పట్టుకుని వేలాడటమేంటి? అణగారిన వర్గాల సామాజిక ఆర్థిక అసహాయతలను ఆసరాగా చేసుకుని, వారి శ్రమను దోచుకోరాదని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఏనాడో పేర్కొన్నారు. ఆ దారుణ నేరమెక్కడా జరగకుండా చూడాల్సిన ప్రభుత్వాలే ఆ మహాపరాధానికి పాల్పడుతుంటే ఇక మన దేశంలో పాలనంతా చట్టబద్ధంగా సాగుతోందని చంకలు గుద్దుకోవడంలో అర్థమేమన్నా ఉందా?



పుణ్యభూమి

“క్రిమినల్ జాతులు అన్న మాట ప్రభుత్వ రికార్డుల నుంచి తొలిగిపోయింది కానీ, ఆ భావన పోలీసుల మెదళ్లలోంచి పోలేదు. కులసంస్కృతి విషం తలకెక్కిన సమాజం ఆలోచన నుంచి కూడా అది తొలిగిపోలేదు” అని అంటారు పౌరహక్కుల ఉద్యమనేత బాలగోపాల్. అక్షరాలా సత్యమిది. ఖైదీలను కులాలుగా విభజించి, భిన్న వర్గాల వారిని విభిన్న గదుల్లో బంధించి పెట్టే అన్యాయం కొన్ని రాష్ట్రాల్లోని జైళ్లలో అమలవుతోంది. కొన్ని తెగల వారిపై పుట్టుకతోనే నేరగాళ్లనే ముద్రవేసే పాశవిక విధానాలు మరికొన్ని రాష్ట్రాల్లో ఇంకా ఉనికిలో ఉన్నాయి. అలాంటి వాటిపైనా సుప్రీంకోర్టు కన్నెర్ర చేసింది. న్యాయం, సమానత్వం విషయంలో జాతీయ దృక్పథం అవసరమని... వ్యవస్థాగత వివక్షను గుర్తించి నిర్మూలించాలని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. తమ స్వార్థ ప్రయోజనాల కోసం భారతీయ కులవ్యవస్థను ఎంచక్కా వాడుకున్న బ్రిటిషర్లు- దేశంలోని పలు తెగలూ సామాజిక వర్గాలపై నేరజాతులనే నల్లముద్ర వేశారు. అది అనాగరికమని బుద్ధీ జ్ఞానం ఉన్నవారెవరైనా ఒప్పుకొంటారు. అలాంటి హేయ నిబంధనలను జైళ్లలో ఇంకా తు.చ.తప్పకుండా అమలు చేస్తున్నారంటే మన యంత్రాంగం గురించి ఏమనుకోవాలి? చట్టాలూ రాజ్యాంగం గురించి చదువుకున్న అధికారులకు కుల, మత, ప్రాంత, లింగ భేదాలను పాటించడం మనిషితనం కాదని ఒకరు చెప్పాలా?

నేరగాళ్లను శిక్షించాలే తప్ప అమాయకులకు అరదండాలు వేయకూడదన్నది న్యాయసూత్రం. కానీ, నేరం చేశారో లేదో నిర్ధారణ కాకుండానే మన దేశంలో ఎంతోమంది జైళ్లలో మగ్గిపోతున్నారు. అలాంటి విచారణ ఖైదీల్లో అత్యధికులు అణగారిన వర్గాలవారే. సామాజికంగా ఆర్థికంగా బలవంతులైన వారు సులువుగా బెయిళ్ల మీద బయటికొచ్చేస్తున్నారు. బడుగు బలహీన వర్గాల వారేమో బెయిల్ మంజూరైనా పూచీకత్తుకు డబ్బులేని దురవస్థలో కటకటాల వెనకే కుంగి కృశించిపోతున్నారు. ఇదెక్కడి న్యాయం?

‘సామాజిక అన్యాయాలు పాతుకుపోయేలా చేసిందీ కులవ్యవస్థ. సహజ న్యాయసూత్రాలను విస్మరించే వాతావరణాన్ని సృష్టించింది. అణగారిన వర్గాలెప్పుడూ అట్టడుగునే ఉండేలా... వారు ప్రాథమిక హక్కులు, గౌరవం కోల్పోయేలా చేసింది’ అంటూ సుప్రీంకోర్టు మొన్న గురువారం ఆవేదనాత్మకంగా వ్యాఖ్యానించింది. బూజుపట్టిన మెదళ్లలో పేరుకుపోయిన చెత్త భావాలను వదిలించుకోకపోతే మన సమాజం ఎప్పటికీ నాగరికం కాబోదు. మనుషులను ఎక్కువ తక్కువలుగా జమకట్టి ఒకరిని సత్కరించి, మరొకరిని ఛీత్కరించే చోట ప్రజాస్వామ్యానికి విలువ ఉండదు. అలాంటి దేశం ఎప్పటికీ నిజమైన అభివృద్ధిని సాధించలేదు.

– శైలేష్ నిమ్మగడ్డ

హాయ్! బుజ్జీ!!

కోపానికి ఫలితం!

దేవాపురం అనే గ్రామంలో జానకీరాం ఒంటరిగా నివాసం ఉండేవాడు. అతని వారసులంతా.. విదేశాల్లో స్థిరపడ్డారు. ప్రతి చిన్న విషయానికి పనివాళ్లను విపరీతంగా కసురుకునేవాడు. తాను ధనవంతుణ్ని అని గర్వం చూపించేవాడు. నెలకు ఇద్దరు పనివాళ్లను మార్చుతుండేవాడు. అలా మారుతూ ఉండగా.. సీతయ్య అక్కడ పనికి చేరాడు. అతను మంచి పనిమంతుడు.. అలాగే ఆత్మాభిమానం కలిగిన వ్యక్తి. కారణం లేకుండా ఎవరైనా ఏదైనా అంటే అస్సలు పడేవాడు కాదు. జానకీరాం మాత్రం సీతయ్యను కూడా అందరిలాగే.. ఏ పని చేసినా ‘అది బాగోలేదు.. ఇది బాగోలేదు’ అంటూ కసురుకునేవాడు.



ఒకరోజు సీతయ్య వంట చేస్తున్నప్పుడు ఓ పిల్లి వచ్చి.. పాలన్నీ పారబోసింది. కాసేపటికి అక్కడికి వచ్చిన జానకీరాం.. చెప్పేది వినకుండా ఇష్టం వచ్చినట్లుగా సీతయ్యను తిట్టసాగాడు. దాంతో అతను ‘ఇక మీ దగ్గర నేను పని చేయలేను’ అంటూ వెళ్లిపోయాడు.

అప్పుడు.. ‘అదేంటి? ఇప్పటి వరకు వచ్చిన వాళ్లను నేనే తీసేశాను. కానీ ఇతను మాత్రం నా దగ్గర పని కాదనుకొని వెళ్లిపోయాడు’ అని ఆలోచించసాగాడు.

అయినా.. సీతయ్య కాకపోతే ఇంకెవరైనా వచ్చి చేరతారనుకొని, మళ్లీ పని వాళ్ల కోసం వెతకడం ప్రారంభించాడు. కానీ ఈసారి ఎవరూ రాలేదు. వృద్ధాప్యం వల్ల ఒక్కడే పనులన్నీ చేసుకోలేక పోయాడు. ‘పనివాళ్లను కసురుకోకుండా ఉండాల్సింది. ఎంత ధనం ఉన్నా.. నా కోపం, నోటి దురుసుతో నేను ఈ దుస్థితిని కొని తెచ్చుకున్నాను’ అని తర్వాత బాధపడ్డాడు. కానీ ప్రయోజనం లేకుండా పోయింది. అధికారం, డబ్బు ఉన్నాయి కదా.. అని ఎదుటివాళ్లను మనం ఎప్పుడూ తక్కువ చేసి మాట్లాడకూడదు. చివరికి అది మనకే.. నష్టం కలిగేలా చేస్తుంది. ★

చెప్పుకోండి చూద్దాం!

ఇక్కడ పిల్లలు కొన్ని ఆట వస్తువులతో ఆడుకుంటున్నారు కదా! కింద వాటి పేర్లలో ఒక్కో అక్షరం లేదు. ఆ లేని అక్షరాలను ఓచోట చేరిస్తే ఒక అబ్బాయి పేరు వస్తుంది. ప్రయత్నించండి.



జవాబు: RAMU

(c) eenadu


LARGER
than LIFE
ఒక అద్భుతమైన
అనుభవం కోసం
తయారవ్వండి. మహారాష్ట్ర
లోని అత్యుత్తమ విశ్వ
వారసత్వ స్థలాల యొక్క
కళ, సంస్కృతి మరియు
చరిత్ర కథలు తెలుసుకోండి.
DIRECTORATE
MAHARASHTRA
TOURISM
www.maharashtratourism.gov.in
ఎల్లోరా గుహలు
అధిక సమాచారం కోసం +91 9403878864 కి 'Hi' పంపండి
బుకింగ్స్ మరియు రిజర్వేషన్‌ల కొరకు: www.mahabooking.com
మమ్మల్ని అనుసరించండి: MaharashtraTourism @maha_tourism
maharashtratourismofficial diot@maharashtratourism.gov.in

స్వింగ్‌ల్లో కింగ్ ఎవరు?

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో నవంబరు 5న ప్రజలు వేసే ఓట్లతో ఆయా రాష్ట్రాల నుంచి ప్రతినిధులను ఎంచుకుంటారు. వీరిని ఎలక్టోరల్ కాలేజీ అంటారు. ఆయా రాష్ట్రాల జనాభా ఆధారంగా ఈ సీట్లుంటాయి. అన్ని రాష్ట్రాల్లో కలిపి 538 ఎలక్టోరల్ కాలేజీ స్థానాలున్నాయి. వీటిలో 270 నెగ్గినవారు అధ్యక్షులవుతారు. ఈసారి ఎన్నికల్లో స్వింగ్ రాష్ట్రాలుగా భావిస్తున్న పెన్సిల్వేనియా, ఆరిజోనా, జార్జియా, మిషిగన్, నెవడా, నార్త్ కరోలినా, విస్కాన్సిన్- రాష్ట్రాల్లో కలిపి 93 ఎలక్టోరల్ కాలేజీ ఓట్లున్నాయి. ఇవే అధ్యక్ష పీఠాన్ని మలుపుతిప్పుతాయన్నది భావన! అందుకే వాటిపై పట్టుకోసం హారిస్, ట్రంప్ హోరాహోరీగా ప్రయత్నిస్తున్నారు.



3 మిషిగన్

ఎలక్టోరల్ ఓట్లు: 15

2020లో బైడెన్ 2.78 % ఆధిక్యం

అరబ్-అమెరికన్ ఓటర్లు ఎక్కువగా ఉండే రాష్ట్రమిది. గత ఎన్నికల్లో బైడెన్ వైపు మొగ్గు చూపిన మిషిగన్ ఓటర్లు ఆ తర్వాతి పరిణామాల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తితో ఉన్నారు. ముఖ్యంగా గాజా-పాలస్తీనా విషయంలో ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతివ్వటాన్ని వారు హర్షించటం లేదు. డెమోక్రాట్లకు బలమైన కేంద్రంగా పేరొందిన ఇక్కడ 2016 ఎన్నికల్లో పైచేయి సాధించిన ట్రంప్... ఈసారి కూడా ఆ రికార్డు సృష్టించాలని ఉవ్విళ్లూరుతున్నారు.

4 నార్త్ కరోలినా

ఎలక్టోరల్ ఓట్లు: 16

2020లో: ట్రంప్ 1.35% ఆధిక్యం

2016లోనే కాకుండా... 2020లో ట్రంప్ వైపు మొగ్గు చూపిన ఏకైక స్వింగ్ రాష్ట్రం నార్త్ కరోలినా. 1980 తర్వాత కేవలం ఒకేసారి ఈ రాష్ట్రం డెమోక్రాట్లకు ఓటేసింది. ఇక్కడ ఆఫ్రో అమెరికన్ ఓటర్లు దాదాపు 22శాతం దాకా ఉన్నారు. వారంతా కమలా హారిస్ వైపు నిలుస్తారని డెమోక్రాట్లు నమ్ముతున్నారు. అయితే... ఇటీవల హెలెన్ తుపాను నార్త్ కరోలినాపై విరుచుకుపడింది. భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. దీని ప్రభావం ఎలా ఉంటుందన్నదే డెమోక్రాట్లకు కాసింత ఆందోళన కలిగిస్తోంది.

1 పెన్సిల్వేనియా

ఎలక్టోరల్ ఓట్లు: 19

గత ఎన్నికల్లో : బైడెన్ ఆధిక్యం 1.16 %

మామూలుగానైతే డెమోక్రాట్ల కంచుకోటగా చెప్పే ఈ రాష్ట్రంలో ఇటీవలికాలంలో రిపబ్లికన్లు బలమైన పోటీ ఇస్తుండటం గమనార్హం. సమకాలీన ఎన్నికల్లో ఈ రాష్ట్రం ఏడుసార్లు డెమోక్రటిక్ అభ్యర్థికి, ఐదుసార్లు రిపబ్లికన్లకు మొగ్గు చూపింది. దశాబ్దాలుగా పారిశ్రామిక ప్రగతి తిరోగమనంలో ఉందిక్కడ. ట్రంప్‌పై జులైలో హత్యాయత్నం జరిగిందిక్కడే! ఈ నేపథ్యంలో... వలసదారులతో నష్టంపై ట్రంప్ మద్దతుదారులు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. గ్రామీణ, పట్టణ శివార్లలో ఓటర్లను ఆకట్టుకోవటానికిగాను ఇంటింటికీ వెళ్లి ప్రచారం సాగిస్తున్నారు. మరోవైపు హారిస్ వర్గం పట్టణప్రాంత ప్రజల ఓట్లపై ఆశపెట్టుకుంది. 100 బిలియన్ డాలర్లతో పరిశ్రమలు ప్రారంభిస్తామని హారిస్ హామీ ఇచ్చారు. అయితే... పెరిగిన ద్రవ్యోల్బణం ఈసారి ఎన్నికల్లో ప్రభావం చూపించొచ్చని అనుకుంటున్నారు.

2 విస్కాన్సిన్

ఎలక్టోరల్ ఓట్లు: 10

2020లో బైడెన్ 0.63% ఆధిక్యం

2016లో ట్రంప్, 2020లో బైడెన్ విజయాల్లో స్వల్ప తేడాతోనే అయినా కీలకంగా నిలిచిందీ రాష్ట్రం. 1988 నుంచి 2016 దాకా డెమోక్రటిక్ అభ్యర్థికే ఓటు వేసిన విస్కాన్సిన్ 2016లో మాత్రం ట్రంప్ వైపు మొగ్గు చూపింది. ఇక్కడ మూడో పార్టీ అభ్యర్థి ట్రంప్, హారిస్‌ల ఫలితాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉందంటున్నారు. రాబర్ట్ ఎఫ్ కెనెడీ జూనియర్ స్వతంత్ర అభ్యర్థిగా తొలుత బరిలోకి దిగినా తర్వాత ట్రంప్‌నకు మద్దతుగా విరమించుకున్నారు. గ్రీన్‌పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న జిల్ స్టెయిన్‌ను అనర్హుడిగా చేసేందుకు డెమోక్రాట్లు ప్రయత్నిస్తున్నారు. విస్కాన్సిన్‌లో ఈసారి నెగ్గుతామని ట్రంప్ బలంగా నమ్ముతున్నారు. రిపబ్లికన్ పార్టీ జాతీయ సదస్సును కూడా ఈసారి విస్కాన్సిన్‌లోనే నిర్వహించారు.

5 జార్జియా

ఎలక్టోరల్ ఓట్లు: 16

2020లో: బైడెన్ 0.24% ఆధిక్యం

2020లో అత్యంత వివాదాస్పదమైన ఎన్నికల బరి ఇది. స్వల్ప మెజారిటీని తనవైపు తిప్పేలా చేయాలని ఎన్నికల అధికారులపై 2020లో ట్రంప్ ఒత్తిడి తెచ్చినట్లు కేసు నమోదైంది. అయితే ఈ కేసును 2024 ఎన్నికల ఫలితాల వరకూ వాయిదా వేయటం ట్రంప్‌నకు ఊరట కలిగించింది. ఆఫ్రో-అమెరికన్లు ఎక్కువగా ఉండే ఈ రాష్ట్రం 1992 నుంచి డెమోక్రటిక్ అభ్యర్థికి ఒక్కసారి కూడా ఓటు వేయలేదు. అలాంటిది 2020లో స్వల్ప తేడాతో బైడెన్ వైపు మొగ్గు చూపింది. ఈ నాలుగేళ్లలో మళ్లీ బైడెన్‌పై ఆఫ్రో-అమెరికన్లలో వ్యతిరేకత వ్యక్తమైనట్లు చెబుతున్నారు. అయితే... అభ్యర్థి మారి... కమలా హారిస్ రంగంలోకి దిగిన నేపథ్యంలో డెమోక్రాట్లకు ఇబ్బంది ఉండకపోవచ్చని అంచనా!

6 ఆరిజోనా

ఎలక్టోరల్ ఓట్లు: 11

2020లో: బైడెన్ 0.31 % ఆధిక్యం

మెక్సికోతో సుదీర్ఘ సరిహద్దుగల ఈ రాష్ట్రం దశాబ్దాలుగా రిపబ్లికన్లకు కంచుకోటలాంటిది! అయితే లాటినో ఓటర్లు పెరగటం, కాలిఫోర్నియా నుంచి చాలామంది డెమోక్రాట్ అభిమానులు ఇక్కడికి వలస రావటంతో ఆసక్తి నెలకొంది. సరిహద్దుల్లోంచి అక్రమంగా వస్తున్న వలసలు, వాటితో తలెత్తుతున్న సమస్యలను ట్రంప్ అస్త్రంగా మలచుకునే ప్రయత్నం చేస్తున్నారు. అందుకు సమాధానంగానా అన్నట్లు హారిస్ ఇటీవలే సరిహద్దుల్లో పర్యటించి... వలసను అరికడతానని హామీ ఇచ్చారు. ఇక్కడి సర్వేల్లో ట్రంప్ రెండు శాతం ఓట్లతో హారిస్‌పై ఆధిక్యంలో ఉన్నట్లు చెబుతున్నారు.

7 నెవడా

ఎలక్టోరల్ ఓట్లు: 6

2020లో: బైడెన్ 2.39% ఆధిక్యం

సుమారు 30లక్షల మంది ఓటర్లున్న ఈ రాష్ట్రం 2004 నుంచి రిపబ్లికన్ అభ్యర్థిని ఎంచుకోలేదు. అయితే ఈసారి హిస్పానిక్ ఓటర్ల మద్దతుతో ఆ రికార్డును తిరగరాస్తామని రిపబ్లికన్లు నమ్ముతున్నారు. కొవిడ్ అనంతరం దేశమంతా కోలుకున్నా... ఆతిథ్యరంగంపై ఆధారపడ్డ ఈ రాష్ట్రం మాత్రం వెనకబడింది. దేశంలో నిరుద్యోగశాతం ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఇది అగ్రభాగంలో ఉంది.

- ఈనాడు ప్రత్యేక విభాగం

వరదలతో అతలాకుతలం.. విరాళాలతో ఉపశమనం

ఎప్పటిలాగే ఆ రోజూ తెల్లారింది.. కానీ ఉన్నట్టుండి కనీవినీ ఎరుగని వరద హోరుతో వాకిళ్లన్నీ నీటికుంటలను తలపించగా.. వీధులన్నీ కాలువలయ్యాయి. విపత్తు నుంచి తేరుకునే లోపే వేల మంది జీవితాలు తలకిందులయ్యాయి. సుడిగుండంలో చిక్కుకున్న వారికి దాతలు చేయూతనిస్తున్నారు.



ఈనాడు ఎండీ కిరణ్‌కు రూ.2.5 లక్షల విరాళం అందజేస్తున్న 'ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఎంప్లాయిస్' (హైదరాబాద్) ప్రతినిధులు పి.వి.సుబ్బయ్య చౌదరి, కేఎస్ఏ గోవిందరాజన్, కె.రాజేశ్, ఎం.మురళీకృష్ణ

తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితులకు అండగా నిలిచేందుకు రామోజీ గ్రూపు తరఫున రూ. 5 కోట్లతో ఏర్పాటు చేసిన 'ఈనాడు సహాయనిధి'కి ఉదారంగా విరాళాలు ఇస్తున్న దాతలకు కృతజ్ఞతలు. ఈనాడు పిలుపు అందుకొని స్పందిస్తున్న సహృదయుల వివరాలు..



ఎన్.బదరీనాథ్ రావు, ఎన్.పూర్ణ సుధ, హైదరాబాద్ రూ.1,50,000



కొత్తపల్లి సత్యనారాయణ, విశాఖపట్నం రూ.1,00,000

ఈనాడు సహాయనిధికి విరాళాలిచ్చిన దాతలు

వ్యక్తులు / సంస్థలు	సాయం (రూ.లలో)
పి.ఎస్.రావు కార్పొరేట్ అడ్వైజర్స్ ఎల్ఎల్‌పీ, హైదరాబాద్	2,00,000
పి.ఎస్.రావు అండ్ అసోసియేట్స్, హైదరాబాద్	2,00,000
బండికట్ల నాగాచార్యులు, హైదరాబాద్	11,000
ఎ.బి.పద్మావతి, సికింద్రాబాద్	10,116
ఎస్వీఆర్ బ్రదర్స్, గుడివాడ, కృష్ణా జిల్లా	10,116
గుమ్మడి వెంకట నాయుడు, పుట్టపర్తి, సత్యసాయి జిల్లా	10,116
కొండవీటి కమల, విజయనగరం	10,116
తిప్పన్నగారి పవన్‌కుమార్, కర్నూలు	10,000
అరవపల్లి గోపాలకృష్ణ సత్యనారాయణ, మడకశిర	10,000
లక్ష్మీదుర్గ రామనాథన్, హైదరాబాద్	10,000
బి.పవన్‌కుమార్, సికింద్రాబాద్	10,000
మోపర్తి కొండయ్య, హైదరాబాద్	10,000
పులిపాటి శివకల్యాణ్, గుంటూరు	9,501
అనుముల వెంకటేశ్వర్లు, సుగుణ, హైదరాబాద్	5,555
యార్లగడ్డ హేమసుందర్, విశాఖపట్నం	5,007
మాదినేని గాయత్రి అంగలకుదురు, గుంటూరు జిల్లా	5,002
మాదినేని గీతిక, అంగలకుదురు, గుంటూరు జిల్లా	5,002
తెర్లి రామమోహనరావు, శివగౌరి, పెరికీడు, కృష్ణాజిల్లా	5,000
డి.వి.ఎస్.ఎస్.పి.ఎస్.శర్మ, రాజమహేంద్రవరం	5,000
బి.దయానందం, సికింద్రాబాద్	5,000
గోపు పద్మజ, హైదరాబాద్	5,000
టి.కృష్ణమూర్తి, హైదరాబాద్	5,000
దేరంగుల శ్రీనివాసరావు, రెంటచింతల, పల్నాడు జిల్లా	5,000
దేరంగుల లలితకుమారి, రెంటచింతల, పల్నాడు జిల్లా	5,000
గట్టు నీలకంటప్ప, హైదరాబాద్	5,000
గుంటూరు రంగావంశీకృష్ణ, బెంగళూరు	5,000
వెన్నెలదాస్ సంతోష్, ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా	5,000

పరిమళించే దాతృత్వం అభాగ్యులకు ఆధారం

దాతలకు ముఖ్య సూచన: మీరిచ్చే విరాళాలకు రసీదులు పొందేందుకు ఈ వివరాలు పంపవలసిందిగా మనవి. 1. దాత పేరు 2. పూర్తి చిరునామా 3. పాన్‌కార్డు నంబరు.
- ఈ వివరాలను 9154990933 నంబరుకు లేదా relieffund@eenadu.in ఈ మెయిల్ ఐడీకి పంపగలరు.

విరాళాలు పంపవలసిన ఎకౌంట్ వివరాలు

ఈనాడు రిలీఫ్ ఫండ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సైఫాబాద్ బ్రాంచి, SB A/C No: 370602010006658 IFSC: UBIN0537063

సొంత పూచీకత్తు సమర్పించని నందిగం సురేష్

ఈనాడు, అమరావతి: మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో నిందితుడు, వైకాపాకు చెందిన మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు శుక్రవారం హైకోర్టు షరతులతో రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసినప్పటికీ, ఆయన విడుదల కాలేదు. శనివారం వరకు మంగళగిరి న్యాయస్థానంలో రూ.15 వేలతో రెండు సొంత పూచీకత్తులు సమర్పించలేదు. ఈ కారణంగా ఆయన గుంటూరు జిల్లా జైల్లోనే ఉన్నారు. మరియమ్మ హత్య కేసులో పోలీసులు అరెస్టు చేస్తారేమోనన్న అంచనాతో ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే పూచీకత్తులు సమర్పించలేదని చెబుతున్నారు. 2020లో తుళ్లూరులో రెండు సామాజికవర్గాల మధ్య ఘర్షణ జరిగి, రాళ్లు రువ్వుకున్న ఘటనలో మరియమ్మ అనే మహిళ తీవ్రంగా గాయపడి చనిపోయారు. అప్పటి ఎంపీ నందిగం సురేష్ ప్రోద్బలంతోనే రాళ్ల దాడి జరిగిందని మృతురాలి కుటుంబ సభ్యులతోపాటు ఆమె సామాజికవర్గానికి చెందిన వారు వెలగపూడిలో అప్పట్లో ఆందోళన చేశారు. ఎంపీ సురేష్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, అప్పటి వరకు శవపంచనామాకు అంగీకరించబోమని నాడు ఆందోళన చేశారు. దీంతో పోలీసులు మొక్కుబడిగా కేసు పెట్టి, తర్వాత మిన్నకుండిపోయారు. తమకు న్యాయం జరగలేదని మరియమ్మ కుటుంబసభ్యులు తిరిగి తుళ్లూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ హత్య కేసులో నందిగం సురేష్ నిందితుడని మంగళగిరి న్యాయస్థానంలో తుళ్లూరు పోలీసులు సెప్టెంబర్‌లోనే పీటీ వారెంట్ దాఖలు చేయగా, దానికి న్యాయస్థానం సమ్మతించింది. దీంతో ఆయన్ను తుళ్లూరు పోలీసులు కోర్టులో హాజరు పరుస్తారని భావించి, తెదేపా కార్యాలయంపై దాడి కేసులో బెయిలొచ్చినా విడుదల కాలేదని తెలిసింది.

8న విశాఖలో మలబార్ విన్యాసాలు

విశాఖపట్నం (సింధియా), న్యూస్‌టుడే: తూర్పు నౌకాదళం ముఖ్య కేంద్రమైన విశాఖపట్నం తీరంలో ఈ నెల 8న మలబార్ మారిటైం విన్యాసాలు ప్రారంభమవుతాయని శనివారం నేవీ వర్గాలు తెలిపాయి. సీ-ఫేజ్, హార్బర్‌ఫేజ్‌లలో జరిగే విన్యాసాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నాయి. భారత్‌తో పాటు అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ దేశాలు భాగస్వామ్యమవుతున్న విన్యాసాలు 18వ తేదీ వరకు కొనసాగుతాయని వెల్లడించాయి. హిందూ మహాసముద్రం, ఇండో-పసిఫిక్ సముద్ర ప్రాంతాల్లో మారిటైం సవాళ్లను దీటుగా ఎదుర్కొనేందుకు బహుళపక్ష మారిటైం విన్యాసాలు దోహదపడతాయని తెలిపాయి.

కల్తీ నెయ్యి సరఫరాలో బడా మాఫియా!

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా గాలికొదిలేశారనడానికి ఇదే నిదర్శనమన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాలకవర్గ ప్రమేయం లేకపోతే.. కల్తీ నెయ్యి సరఫరా చేసేంత సాహసానికి డెయిరీలు ఒడిగడతాయా అన్న అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి.

బయటి నుంచి నెయ్యి కొని సరఫరా చేస్తున్నా.. కళ్లుమూసుకున్న తితిదే

తితిదే నిబంధనల ప్రకారం.. సొంతంగా ఆవు నెయ్యి ఉత్పత్తి చేసే సామర్థ్యమున్న డెయిరీలే టెండర్లలో పాల్గొనాలి. కచ్చితంగా ఆ డెయిరీల్లో ఉత్పత్తయిన నెయ్యినే సరఫరా చేయాలి. అది కూడా నెయ్యి తయారైన 15 రోజుల్లోపే తితిదేకి చేర్చాలి. ఇతర డెయిరీల నుంచి నెయ్యి కొని సరఫరా చేస్తామంటే కుదరదు. ఇతర డెయిరీల నుంచి కొంత పరిమాణంలో మీగడ, వెన్న కొని, దాంతో నెయ్యి ఉత్పత్తి చేసి, సరఫరా చేసేందుకు మాత్రం వెసులుబాటు ఉంది. అలాగని మీగడ, వెన్నల్ని ఊరూపేరూ లేని డెయిరీల నుంచి కొనకూడదు. వాటిని ఎలాంటి డెయిరీల నుంచి కొనాలన్న విషయంలోనూ స్పష్టమైన మార్గదర్శకాలున్నాయి. కానీ ఏఆర్ డెయిరీ ఆ నిబంధనల్ని పూర్తిగా తుంగలో తొక్కింది. నేరుగా నెయ్యి కొని, తితిదేకి సరఫరా చేయడమే కాకుండా, భారీగా కల్తీ చేసింది. నెయ్యి టెండర్లలో పాల్గొన్న డెయిరీలకు.. అంత పరిమాణంలో నెయ్యి ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉందో లేదో తితిదే నిపుణుల బృందం ముందే వెళ్లి పరిశీలించి వస్తుంది. సాంకేతికంగా ఆ డెయిరీకి అర్హత ఉందని నిర్ధారించుకున్నాకే వారి ఫైనాన్షియల్ బిడ్‌ను ఓపెన్ చేస్తారు. 2023 అక్టోబరులో 5 లక్షల కిలోల నెయ్యి కొనుగోలుకు తితిదే పిలిచిన టెండర్లలో ఏఆర్ డెయిరీ కూడా పాల్గొంది. అప్పట్లో కిలోకి రూ.510 కోట్ చేసింది. రివర్స్ టెండరింగ్‌లో కిలో 430.50 చొప్పున సరఫరా చేసేందుకు ముందుకొచ్చింది. అప్పట్లో ఆ కాంట్రాక్ట్‌ను రివర్స్ టెండర్‌లో కిలో రూ.420.04 చొప్పున కోట్ చేసిన వైష్ణవి డెయిరీ దక్కించుకుంది. తితిదే నిబంధనల ప్రకారం ఎల్1గా వచ్చినవారు కోట్ చేసిన ధరకు నెయ్యి ఇచ్చేందుకు మిగతా బిడ్డర్లలో ఎవరైనా ముందుకొస్తే.. 35 శాతం ఆర్డర్ వారికి ఇస్తారు. కానీ కిలో రూ.420.04కి సరఫరా చేసేందుకు ఏఆర్ డెయిరీ ముందుకు రాలేదు. ఆ రెండు డెయిరీల మధ్య అప్పటికే వ్యాపార సంబంధాలున్నాయనడానికి ఇదో నిదర్శనం. అప్పట్లో కిలో రూ.420కి సరఫరా చేయడానికి ముందుకు రాని ఏఆర్ డెయిరీ.. ఇప్పుడు కిలో రూ.319.20కే సరఫరా చేస్తోందంటే అది కల్తీ నెయ్యి కాకపోతే మరేంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏఆర్ డెయిరీని పరిశీలించిన నిపుణులు దాని అర్హతల్ని ఎలా ధ్రువీకరించారన్న సందేహాలూ వ్యక్తమవుతున్నాయి.

అందరూ 'రింగ్' మాస్టర్లే!

తితిదే నెయ్యి టెండర్లలో పాల్గొనే డెయిరీలను.. జాతీయ డెయిరీలు, ఆంధ్రప్రదేశ్‌లోని డెయిరీలు, తిరుమల నుంచి 800 కి.మీ.ల పరిధిలో ఉన్నవి అని మూడు కేటగిరీలుగా విభజించి, వాటికి అర్హతలు నిర్ణయించారు. ఆ నిబంధనల్ని వైకాపా హయాంలో వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకరరెడ్డి తితిదే పాలకమండలి ఛైర్మన్లుగా ఉండగా ఎడాపెడా మార్చేశారు. 800 కి.మీ. నిబంధనను 1,500 కి.మీ.లకు మార్చారు. డెయిరీలకు నిబంధనల్లో అనేక సడలింపులు ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన రివర్స్ టెండరింగ్ విధానంలో ఇమడలేక జాతీయ డెయిరీలు, ఏపీలోని డెయిరీలు చాలా వరకు దూరంగా ఉండేవి. కొన్ని డెయిరీలు బిడ్లు వేసినా.. రివర్స్ టెండరింగ్‌లో ఉత్తరాది డెయిరీలు కోట్ చేసే ధరకు స్వచ్ఛమైన నెయ్యి సరఫరా చేయలేమని మధ్యలోనే విరమించుకునేవి. చివరకు కల్తీ నెయ్యి మాఫియాకు పెట్టింది పేరైన ఉత్తరప్రదేశ్, బిహార్ వంటి రాష్ట్రాల డెయిరీలే పోటీలో మిగిలేవి. అవి కూడా ముందుగానే కుమ్మక్కై టెండర్లు దక్కించుకునేవన్న అనుమానాలున్నాయి. 800 కి.మీ. పరిధిని.. 1,500 కి.మీ.లకు పెంచడం ద్వారా ఎక్కువ సంఖ్యలో ఉత్తరాది డెయిరీలు టెండర్లలో పాల్గొనేలా తితిదే వెసులుబాటు కల్పించిందన్న విమర్శలు గట్టిగానే వినిపిస్తున్నాయి. గత ఐదేళ్లలో తితిదేకి నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ దక్కించుకున్న డెయిరీల్లో ఎక్కువగా ఉత్తరాదికి చెందినవే ఉండటం దీనికి ఊతమిస్తోంది. మన రాష్ట్రంలోని సంగం, విజయ విశాఖ, కర్ణాటకకు చెందిన నందిని డెయిరీలు వంటివి కొన్ని సార్లు బిడ్లు వేసినా.. రివర్స్ టెండరింగ్‌లో పాల్గొనేవి కాదు. ఉత్తరాది డెయిరీలు రివర్స్ టెండరింగ్‌లో కోట్ చేసిన ధరలు.. తిరుపతికి సమీపంలో ఉన్న డెయిరీలకే గిట్టుబాటు కావు. అలాంటప్పుడు కొన్ని వందల కి.మీ. దూరంలోని రాయ్‌బరేలి, రూర్కీ వంటి ప్రాంతాల్లో ఉన్న డెయిరీలకు ఎలా గిట్టుబాటవుతున్నాయన్నది అంతుచిక్కని ప్రశ్న!

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
నోటిఫికేషన్ నెం.01/2024 కొరకు మేటర్
Roc.No.File No:TTD-99021(31)/22/2024-RECTS SEC-TTD
ఉద్యోగం పేరు - డైరెక్టర్ - ఎస్.వి.ఇ.టి.ఏ పదవీకాల ప్రాతిపదికపై (3సంవత్సరాలు)
ఖాళీల సంఖ్య - 01
దరఖాస్తులు స్వీకరణ ఆఖరు తేదీ: 25-10-2024. హిందూ మతానికి చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేయుటకు అర్హులు. తదుపరి వివరాల కొరకు అనగా విద్యార్హత, వయస్సు, జీత భత్యములు మరియు ఇతర నియమనిబంధనల కొరకు లాగాన్ అవ్వవలసిన తితిదే వెబ్‌సైట్: www.tirumala.org
TTD-40021(31)/1/2024-PRO SEC (Adv.No:168), Dt: 05-10-2024 కార్యనిర్వహణాధికారి

ANDHRA PRADESH TOURISM AUTHORITY (APTA)
GOVERNMENT OF ANDHRA PRADESH
5th floor, Stalin Corporate Building, Auto Nagar, Vijayawada
Event Name: Nari Shakti, Near Banks of River Krishna, Vijayawada.
The Andhra Pradesh Tourism Authority, Government of Andhra Pradesh invites Tenders for selection of Event management Agency for organizing the Nari Shakti event, Near Banks of River Krishna, Vijayawada on the occasion Dussehra Festival from 11-13 of October 2024 celebrating the empowerment of women.
Tender document can be downloaded from website www.aptourism.gov.in
The last date for submission of tenders is on 08-10-2024 03:00 PM at the Office of AP Tourism Authority, 5th Floor, Stalin Corporate, Autonagar, Vijayawada.
Note: The filled in tenders must be submitted through offline mode either personally or through authorized agents duly super scribed on the cover with "THE NAME OF THE TENDER AND NAME OF THE COMPANY/AGENCY" applied
DIPR No. 3209PP/CL/Advt/1/1/2021-22 CEO, APTA

The Andhra Pradesh Mineral Development Corporation Limited
APMDC
Door No. 294/1D, 100 feet Road (Tadigadapa to Enikepadu Road), Kanuru, Vijayawada – 521137, Andhra Pradesh, India, Tel: +91-866-2429999
Fax: +91-866-2429977, Email: apmdcltd@yahoo.com
EMPLOYMENT NOTIFICATION FOR VARIOUS POSITIONS ON CONTRACT BASIS
The APMDC invites applications for the following posts from the eligible candidates all over the State of Andhra Pradesh with required qualifications. The post is purely on contract basis for a minimum period of three years which can be extendable further based on the requirements of the Corporation.

Sl.No.	Name of the post	No of Posts	Place of posting
1	Manager (Mining)	06	Barytes Project, Mangampet.
2	Manager (IT)	01	Head Office, Vijayawada.
3	Manager (Legal)	01	Head Office, Vijayawada

The detailed description of each post along with the prescribed format of application can be downloaded from our website www.apmdc.ap.gov.in/careers. The Corporation has right to modify the conditions or cancel the advertisement without assigning any reason and further notice. The last date for submission of applications on or before 21.10.2024 by 5.00 PM.
Place : Vijayawada Sd/- PRAVIN KUMAR, IAS
Date : 06-10-2024 MANAGING DIRECTOR

హరియాణాలో హస్తం.. కశ్మీర్‌లో హంగ్!

(మొదటి పేజీ తరువాయి)

కానున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. హోంశాఖ సలహాపై లెఫ్టినెంట్ గవర్నర్ ఐదుగురిని ఎమ్మెల్యేలుగా నామినేట్ చేస్తారు. పీడీపీ, ఇతర పార్టీల అభ్యర్థుల నిర్ణయం ఎలా ఉంటుందనేది ఆసక్తికరం కానుంది. రెండు రాష్ట్రాల్లో ఫలితాలపై వివిధ సంస్థల అంచనాలు..

హరియాణాలో 61% దాటిన పోలింగ్: హరియాణాలో శాసనసభ 90 స్థానాలకు శనివారం నిర్వహించిన పోలింగులో 61% మందికి పైగా ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు. తొలి గంటల్లో పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసినవారిలో స్టార్ షూటర్ మను బాకర్, కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, మాజీ రెజ్లర్/కాంగ్రెస్ అభ్యర్థి వినేశ్ ఫొగాట్ తదితరులు ఉన్నారు. కురుక్షేత్ర ఎంపీ నవీన్‌జిందాల్ తన పోలింగ్ కేంద్రానికి గుర్రంపై వచ్చారు. పెళ్లి ముహూర్తం దాటిపోతున్నా.. ఓటు వేసిన తర్వాతే మంటపానికి చేరుకుంటానని సునీల్ కుమార్ అనే వరుడు తెగేసి చెప్పి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుకున్నారు. రెండు రాష్ట్రాల్లో ఈ నెల 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

జమ్మూకశ్మీర్ (90 స్థానాలు. ఆధిక్యానికి కావాల్సినవి 46)

సంస్థ పేరు	ఎన్‌సీ-కాంగ్రెస్	భాజపా	పీడీపీ	ఇతరులు
ఇండియా టుడే- సీ ఓటర్	40-48	27-32	6-12	6-11
దైనిక్ భాస్కర్	35-40	20-25	4-7	12-18
రిపబ్లిక్-గులిస్థాన్ న్యూస్	31-36	28-30	5-7	3-6
పీపుల్స్ పల్స్	46-50	23-27	7-11	4-6
దిల్లీ విశ్వవిద్యాలయం	45	27	-	-
యాక్సిస్ మై ఇండియా	35-45	24-34	4-6	8-23

హరియాణా (90 స్థానాలు. ఆధిక్యానికి కావాల్సినవి 46)

సంస్థపేరు	కాంగ్రెస్+	భాజపా	జేజేపీ+	ఐఎన్ఎల్‌డీ+	ఆప్	ఇతరులు
దైనిక్ భాస్కర్	44-54	15-29	0-1	1-5	0-1	4-9
ధ్రువ్ రీసెర్చ్	50-64	22-32	0	0	0	2-8
ఇండియాటుడే-సీ ఓటర్	50-58	20-28	0	0	0	10-14
పీపుల్స్ పల్స్	49-61	20-32	0-1	2-3	0	3-5
రిపబ్లిక్-మాట్రిజ్	55-62	18-24	0-3	3-6	0	2-5
రెడ్‌మైక్-దటాన్ష్	50-55	20-25	-	-	-	-
దిల్లీ విశ్వవిద్యాలయం	46	38	-	-	-	-



హరియాణాలోని ఝజ్జర్‌లో ఓటేశాక సిరా గుర్తును చూపుతున్న పారిస్ ఒలింపిక్స్ పతక విజేత, షూటర్ మను బాకర్

రోజుకు 80 వేల మందికే అయ్యప్ప దర్శనం

తిరువనంతపురం: శబరిమల అయ్యప్ప దర్శనం కోసం ఈ ఏడాది ఆన్‌లైన్ బుకింగ్ ద్వారానే యాత్రికులకు అనుమతి ఇవ్వనున్నట్లు కేరళ ప్రభుత్వం తెలిపింది. మరో నెల రోజుల్లో మకరవిళక్కు సీజన్ ప్రారంభం కానున్న వేళ ఈ నిర్ణయాన్ని వెల్లడించింది. రోజుకు గరిష్ఠంగా 80 వేల మందిని మాత్రమే దర్శనానికి అనుమతిస్తామని తెలిపింది. వర్చువల్ క్యూ బుకింగ్ సమయంలో యాత్రికులు తమ ప్రయాణ మార్గాన్ని కూడా ఎంచుకునే అవకాశం ఉందని ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) ఓ ప్రకటనలో తెలిపింది. తీర్థయాత్రల సన్నాహాలను సమీక్షించేందుకు సీఎం పినరయి విజయన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. అటవీ మార్గంలో వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

రైతులకు వెన్నుదన్ను... చేతివృత్తులకు పునరుజ్జీవం

డ్వాక్రా మహిళల కేంద్రంగా 'స్ఫూర్తి' అమలుకు కసరత్తు

ఈనాడు, అమరావతి: చేతివృత్తుల పునరుజ్జీవం దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. రైతులకు వెన్నుదన్నుగా నిలిచేందుకూ ప్రణాళికను సిద్ధం చేసింది. కేంద్ర ప్రభుత్వ 'స్ఫూర్తి' పథకాన్ని రాష్ట్రంలో డ్వాక్రా మహిళల కేంద్రంగా అమలు చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. ఈ పథకం కింద జిల్లాల వారీగా వివిధ రకాల జీవనోపాధుల్లో ఉన్న 1,000 నుంచి 1,500 మంది గ్రామీణ ప్రాంత డ్వాక్రా మహిళలతో క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల ప్రాతిపదికన ఒక్కో జిల్లాకు ఒక్కో కీలకమైన జీవనోపాధి (ప్రాజెక్టు)ని గుర్తించారు. తొలి విడతగా ఈ ఏడాది 11 జిల్లాల్లో క్లస్టర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మలి విడతగా మిగతా జిల్లాల్లోనూ అమల్లోకి తీసుకురానున్నారు. 'స్ఫూర్తి' పథకం కింద ఒక్కో ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్రం నుంచి రూ.5 కోట్లు మంజూరు కానున్నాయి. ఇందులో 90 శాతాన్ని కేంద్ర ప్రభుత్వం గ్రాంట్‌గా అందిస్తుంది. మిగతా 10 శాతాన్ని లబ్ధిదారులు తమ వాటాగా ఇవ్వాలి. దీనిని రాష్ట్ర ప్రభుత్వమైనా భరించొచ్చు. లేకపోతే మండల సమాఖ్య/గ్రామ సమాఖ్యల నిధుల నుంచీ వెచ్చించొచ్చు. ప్రాజెక్టులో భాగంగా కామన్ ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తారు. ప్రాసెసింగ్ యూనిట్లు, సరకులు, పంట ఉత్పత్తుల నిల్వకు గోదాములను అందుబాటులోకి తెస్తారు. హైదరాబాద్‌లోని జాతీయ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ సంస్థ దీనికి నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది. 'కలెక్టివ్ బిజినెస్- కలెక్టివ్ మార్కెటింగ్- కలెక్టివ్ బెనిఫిట్' లక్ష్యంగా ఈ పథకాన్ని రూపొందించారు. ఎప్పటికప్పుడు ఉత్పత్తులను సేకరించి, అమ్మకాలు చేపట్టి వచ్చిన ఆదాయాన్ని అందరూ పంచుకునేలా దీన్ని అమలు చేయనున్నారు.

తొలి విడతగా అమల్లోకి రానున్న 11 ప్రాజెక్టులు ఇవే..


శ్రీకాకుళం	-	పీతలు
విజయనగరం	-	చిరుధాన్యాలు
పార్వతీపురం మన్యం	-	పండ్లు
అల్లూరి సీతారామరాజు	-	కాఫీ
కోనసీమ	-	కొండ చీపుర్లు
ఏలూరు	-	మామిడి
బాపట్ల	-	చేపలు
ప్రకాశం	-	పప్పుదినుసులు
వైఎస్సార్	-	చేనేత
కర్నూలు	-	చేనేత
శ్రీసత్యసాయి	-	సుగంధ ద్రవ్యాలు



చంద్రఘంట అలంకారంలో దర్శనమిచ్చిన భ్రమరాంబాదేవి

చంద్రఘంట అలంకారంలో శ్రీశైల భ్రమరాంబ

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో దసరా ఉత్సవాలలో మూడో రోజు శనివారం శ్రీభ్రమరాంబాదేవి భక్తులకు చంద్రఘంట అలంకారంలో దర్శనమిచ్చారు. రాత్రి ఏడింటికి ఆలయ ప్రత్యేక వేదికపై కొలువుదీరిన చంద్రఘంటాదేవికి అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం అక్కమహాదేవి అలంకార మండపంలో శ్రీస్వామిఅమ్మవార్లను రావణవాహనంపై అధిష్ఠింపజేశారు. ఉభయ దేవాలయాల అర్చకులు పూజలు చేసి మంగళహారతులు సమర్పించారు. మంగళవాయిద్యాలు, కళాకారుల నృత్య సందడి నడుమ శ్రీగిరి పురవీధుల్లో స్వామిఅమ్మవార్ల గ్రామోత్సవం జరిగింది.



బ్లేడు పని గొడ్డలి చేయగలదా?

బ్లేడు, గొడ్డలి రెండూ పదునైనవే. అయితే బ్లేడు చెట్టును నరకలేదు. అలాగే గొడ్డలి జుత్తును కత్తిరించలేదు. అంతమాత్రాన అవి పనికిరావని అనుకోం కదా. ఆ విధంగానే ప్రతి ఒక్క వ్యక్తికీ తనకంటూ ప్రత్యేక సామర్థ్యాలు ఉంటాయి. అందుకు తగ్గ వృత్తిని ఎంచుకుంటే అందులో తప్పక రాణిస్తారు. మీరు ఒక పనిని సరిగ్గా చేయనంత మాత్రాన మీ జీవితం వృథా అనుకుంటూ కుమిలిపోవద్దు. మీ సామర్థ్యాలేంటో గుర్తించి అందుకు అనువైన వృత్తిని ఎంచుకుని అంకితభావంతో పనిచేయండి.

– రాజేశ్ బి. మానసిక ఆరోగ్య నిపుణులు

హంస వాహనంపై శ్రీమలయప్పస్వామి

ఈనాడు, తిరుపతి: తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన శనివారం రాత్రి శ్రీమలయప్పస్వామి హంస వాహనంపై వీణ ధరించి సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. హంస వాహన సేవలో స్వామి జ్ఞానమూర్తిగా ప్రకాశిస్తారు. ఉదయం చిన్నశేష వాహనంపై మురళీకృష్ణుడి అలంకారంలో స్వామివారు ఊరేగారు.


హంస వాహనంపై సరస్వతిదేవిగా శ్రీమలయప్పస్వామి

వైవీయూని రాజకీయ కేంద్రంగా మార్చిన జగన్ బావమరిది

తెదేపా గ్రీవెన్స్‌లో ఏఐవైఎఫ్ ఫిర్యాదు

ఈనాడు డిజిటల్, అమరావతి: కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయం (వైవీయూ)లో మాజీ ముఖ్యమంత్రి జగన్ బావమరిది ప్రొఫెసర్ సురేంద్రనాథ్‌రెడ్డి వైకాపా హయాంలో రిజర్వేషన్లను తుంగలో తొక్కి, ఇష్టారీతిన ఉద్యోగ నియామకాలు చేపట్టారని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) కార్యదర్శి వి.గంగాసురేశ్ ఫిర్యాదు చేశారు. వర్సిటీని రాజకీయ కేంద్రంగా మార్చిన ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో శనివారం గ్రీవెన్స్ కార్యక్రమం జరిగింది. ప్రజల నుంచి రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వినతులు స్వీకరించారు. పలు అర్జీలపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. తాగునీటి బోర్లు వేయకుండా, ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయకుండానే చేసినట్లు చూపించి వైకాపా సామాజిక మాధ్యమ సమన్వయకర్త పి.జయరామరెడ్డి రూ.లక్షల్లో డబ్బులు దండుకున్నారని అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం నెలిగొంటుకు చెందిన ఎస్.శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు.

★ ఏలూరు జిల్లా కండ్రిక గొల్లగూడెంలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకురాలు బి.విమలాదేవి తమకు రావాల్సిన రూ.6 లక్షలకు పైగా సొమ్ము కాజేశారని ఉపాధి కూలీలు ఫిర్యాదు చేశారు.

ఆకుపచ్చగా మారుతున్న అంటార్కిటికా!

తాజా అధ్యయనంలో వెల్లడి

దిల్లీ: అంటార్కిటికా క్రమంగా ఆకుపచ్చగా మారుతోందని తాజా అధ్యయనంలో పరిశోధకులు గుర్తించారు. గడిచిన మూడు దశాబ్దాలతో పోలిస్తే ఇటీవల సంవత్సరాలలో ఈ ధోరణి 30 శాతానికి పైగా పెరిగిందని పేర్కొన్నారు. వాతావరణ మార్పుల వల్ల చోటుచేసుకుంటున్న ఈ పరిస్థితులను బ్రిటన్‌లోని ఎక్సెటర్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు ఉపగ్రహ డేటాను విశ్లేషించి, వివరాలు వెల్లడించారు. ఇది నేచర్ జియోసైన్స్ జర్నల్‌లో ప్రచురితమైంది. అంటార్కిటికాలో 1986-2021 మధ్య పచ్చదనం పదిరెట్లు పెరిగిందని, దాదాపు ఒక చదరపు కిలోమీటరు తక్కువ నుంచి 12 చదరపు కిలోమీటర్ల మేర వ్యాపించిందని పరిశోధకులు అందులో పేర్కొన్నారు. అలాగే అంటార్కిటికా ద్వీపకల్పం వ్యాప్తంగా పచ్చదనం వేగంగా విస్తరిస్తున్న ధోరణిని ఈ అధ్యయనం రుజువు చేస్తోందని వారు చెప్పారు.

సిట్ అంటే వైకాపాకు భయమెందుకు?

- కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు
- రేణిగుంట నుంచి దిల్లీకి విమాన సర్వీసు ప్రారంభం

రేణిగుంట, న్యూస్‌టుడే: తిరుపతి లడ్డూ విషయంలో సుప్రీంకోర్టు వేసిన సిట్ అంటే వైకాపా నాయకులకు భయమెందుకని పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రశ్నించారు. శనివారం ఆయన తిరుపతి జిల్లా రేణిగుంట నుంచి దిల్లీకి ఇండిగో విమాన సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా విమానాశ్రయం బయట విలేకర్లతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలను వైకాపా అధినేత జగన్ స్వాగతిస్తారని అనుకుంటే అవమానపరిచేలా సిట్ లేదు, బిట్ లేదని పలుచన చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. మరోపక్క విమానయాన రంగంలో దేశంలో మన రాష్ట్రం ముందంజలో ఉందని చెప్పారు. తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విమానాలు పెంచే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. ఇక్కడి నుంచి గల్ఫ్ దేశాలకు నేరుగా విమానాలను నడిపేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఈ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పదేళ్ల ప్రధాని నరేంద్రమోదీ పాలనలో విమానాశ్రయాల సంఖ్యను 74 నుంచి 157కు పెంచారన్నారు. ఇక్కడి నుంచి ముంబయి, కోయంబత్తూరు, శిర్డీ, కోల్‌కతాకు నేరుగా విమానాలను నడిపేందుకు మాట్లాడుతున్నట్లు తెలిపారు. శ్రీకాకుళం, నెల్లూరు, ఒంగోలు, పుట్టపర్తిలోనూ విమానాశ్రయాల నిర్మాణానికి కసరత్తులు చేస్తున్నట్లు చెప్పారు. అంతకుముందు దిల్లీకి విమాన సర్వీసు ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రయాణికులకు బోర్డింగ్ పాస్ అందజేశారు. అనంతరం శ్రీవారి దర్శనార్థం తిరుమలకు బయలుదేరి వెళ్లారు. ఆయనతోపాటు మాజీ ఎంపీ గల్లా జయదేవ్, స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రయాణికుడికి బోర్డింగ్ పాస్ అందజేస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, పక్కన మాజీ ఎంపీ గల్లా, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

విశాఖ స్టీల్‌ప్లాంట్ లాభాల బాటలో నడిచేలా చర్యలు

- కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ



నెల్లూరు (బృందావనం), న్యూస్‌టుడే: విశాఖ స్టీల్ ప్లాంటును లాభాల బాటలో నడిపించడంతో పాటు సంస్థ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోందని కేంద్ర ఉక్కు, పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. శనివారం నెల్లూరులోని భాజపా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. 'తిరుపతి లడ్డూ విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలను భాజపా స్వాగతిస్తోంది. పార్టీ సభ్యత్వ నమోదును గ్రామ, మండల, జిల్లా స్థాయిలో విజయవంతం చేయాలి. ప్రధాని మోదీ దేశాభివృద్ధికి చేస్తున్న యజ్ఞంలో అందరూ భాగస్వాములు కావాలి' అని పేర్కొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి దయాకర్‌రెడ్డి, కార్యదర్శి కె.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.





శ్రీయుత ప్రత్యేక కలెక్టరు, తెలుగుగంగ ప్రాజెక్టు, నెల్లూరు వారి కార్యావర్తనములు
ప్రస్తుతం: శ్రీ చిన్న ఓబులేసు ఎం.ఎ., బి.ఇడి.,

ఆర్.సి. డి1/121/2024 తేది : 03-10-2024

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫారం నెం. VI (ఎ)

(2013 సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ నుదహరించిన షెడ్యూల్ దాఖలా ఎ. 99.56 సెంట్లు భూములకు **శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, రాపూరు మండలం, గుండవోలు గ్రామము** నందు ప్రజాహిత ఉపయోగార్థం అనగా **ఫోర్‌షోర్ సబ్‌మెర్షన్ ఆఫ్ కండలేరు జలాశయము అండర్ తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణము** కొరకు భూమి కావలయునని శ్రీ ప్రత్యేక కలెక్టర్, తెలుగుగంగ ప్రాజెక్ట్, నెల్లూరు వారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించి నందున, 2013 సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనల ననుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియూ లేవు.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), తెలుగుగంగ ప్రాజెక్టు, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు వారు పైన పేర్కొనిన చట్టంలో సెక్షన్ / 12 (3జి) క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) తెలుగుగంగ ప్రాజెక్టు, రాపూరు ఎట్ నెల్లూరు వారికి, వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూముల భూసేకరణకై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారం ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుండి శ్రీ ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), తెలుగుగంగ ప్రాజెక్టు, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు / ప్రత్యేక ఉప కలెక్టర్ / (భూసేకరణ), తెలుగు గంగ ప్రాజెక్ట్, రాపూరు ఎట్ నెల్లూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తీ ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం / కొనుగోలు (క్రయ విక్రయములు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి / వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురింపబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా శ్రీ ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), తెలుగుగంగ ప్రాజెక్ట్, యస్.పి.యస్.ఆర్. నెల్లూరు, ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), తెలుగుగంగ ప్రాజెక్ట్, రాపూరు ఎట్ నెల్లూరువారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: **శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు** మండలం: **రాపూరు** గ్రామం: **గుండవోలు**

క్ర. సం.	సర్వే నెం. సబ్ డి.నెం.	మొత్తం విస్తీర్ణం (ఎ. సెం.)	భూ సేకరణ క్రింద విస్తీర్ణం	తర గతి	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు ఉత్తరము	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు కట్టడములు, పంట వివరములు
1.	570/4	0.40	0.40	సి.జె. ఎఫ్.ఎస్.	చల్లా రమణయ్య తండ్రి: లేట్ వెంకటయ్య	571-9	570-5	570-8	570-3	
2.	570/5	1.50	1.50	డి.కె.టి.	ఆలకుంట రాజయ్య తండ్రి: లేట్ అంకయ్య	571-10	570-6	569	570-8	
3.	582/7	0.50	0.50	సి.జె. ఎఫ్.ఎస్.	జోసిగల సరోజనమ్మ భర్త: లేట్ వెంకటయ్య	582-6	582-8	530	479-ఎ	కండలేరు జలాశయములో భూములు అన్నియు ముంపునకు గురి అయినవి
4.	582/8	0.33	0.33	సి.జె. ఎఫ్.ఎస్.	జోసిగల సరోజనమ్మ భర్త: లేట్ వెంకటయ్య	582-7	581	530	583	
5.	608/1	3.00	1.15	డి.కె.టి.	చల్లా చినపుల్లయ్య తండ్రి: లేట్ వెంకట రామయ్య	479ఎ	607	608-2	479ఎ	
6.	608/3	3.00	2.07	డి.కె.టి.	ఆలకుంట పరంధామయ్య తండ్రి: లేట్ వెంకటయ్య	479ఎ	607	608-4	608-2	
7.	595/1	1.10	1.10	డి.కె.టి.	చల్లా అంకయ్య తండ్రి: లేట్ పెద వెంకటయ్య	597	595-2	595-3	603	
8.	595/2	2.35	0.05	డి.కె.టి.	చల్లా అంకయ్య తండ్రి: లేట్ పెద వెంకటయ్య	595-1	594	595-4	604	
9.	595/3	3.04	3.02	డి.కె.టి.	చల్లా పెదపుల్లయ్య తండ్రి: లేట్ వెంకటరామయ్య	597	595-4	594	595	
10.	571/2	0.31	0.31	సి.జె. ఎఫ్.ఎస్.	పెంగాని సుభద్ర భర్త: శివరామిరెడ్డి	575	571-3	571-10	571-1	
11.	571/3	0.30	0.30	సి.జె. ఎఫ్.ఎస్.	అందుపల్లి అంకయ్య తండ్రి: లేట్ రోశయ్య	571-2	571-4	571-10	571-1	
12.	571/6	0.30	0.30	సి.జె. ఎఫ్.ఎస్.	ఆలకుంట పెంచలయ్య తండ్రి: లేట్ పాపయ్య	571-4	571-5	571-10	571-5	
13.	601/2	3.00	3.00	డి.కె.టి.	త్రైదుపాటి పెంచలమ్మ భర్త లేట్ పెంచలయ్య	601	582-1	529	599	
14.	600	10.03	3.00	డి.కె.టి.	జోసిగల మధుసూదన్ రావు, తండ్రి లేట్ పెంచలయ్య	గురు వింద పూడి	599	601	600	
15.	583/5	0.77	0.77	డి.కె.టి.	ఆలకుంట పెంచలయ్య తండ్రి రామయ్య	582	479ఎ	581	479ఎ	
16.	583/6	0.51	0.51	సి.జె. ఎఫ్.ఎస్.	తల్లూరి పెంచలయ్య	479ఎ	479ఎ	581	479ఎ	
17.	575/4	0.45	0.45	సి.జె. ఎఫ్.ఎస్.	ఆలకుంట పెంచలయ్య తండ్రి లేట్ పాపయ్య	575-5	571-10	574	575	
18.	557/2	3.80	3.80	డి.కె.టి.	జడపల్లి జయమ్మ భర్త లేట్ ఈశ్వరయ్య	479బి	479 బి2	479 బి3	557-1	
19.	591/1	0.67	0.67	డి.కె.టి.	రాచకుండ నారాయణ తండ్రి: లేట్ పెద పెంచలయ్య	592	591-2	591-2	556	కండలేరు జలాశయములో భూములు అన్నియు ముంపునకు గురి అయినవి
20.	578/2	3.53	3.53	డి.కె.టి.	గుంజి అంకమ్మ తండ్రి: లేట్ గురవయ్య	578	578-1	469ఎ	578-1	
21.	592/1	3.00	3.00	డి.కె.టి.	తంబలూరు నరసయ్య తండ్రి: లేట్ వెంకట నరసయ్య	479 బి1	592-3	592-2	531	
22.	592/5	2.23	2.23	డి.కె.టి.	జోరేపల్లి పెంచలరామయ్య తండ్రి: లేట్ బాలయ్య	479-బి1	591	479-బి1	592	
23.	479-ఎ4	2.60	2.60	డి.కె.టి.	గుండవోలు నరసమ్మ భర్త: పెంచలయ్య	578	572-1	572	572-1	
24.	572/2	0.98	0.98	డి.కె.టి.	చేజెర్ల రామసుబ్బమ్మ భర్త: నరసయ్య	581	581-2	532	594	
25.	580/1	0.03	0.03	సి.జె. ఎఫ్.ఎస్.	కొప్పోలు ధనుంజయ తండ్రి: లేట్ పెంచలయ్య	479-బి1	556	479-బి1	592-4	
26.	592/4	1.47	1.47	డి.కె.టి.	ఇంజేటి పెంచలయ్య తండ్రి: పాపయ్య	448	448	447-2ఎ	449	
27.	447/1బి	1.32	1.32	డి.కె.టి.	పరుచూరు రమణయ్య తండ్రి: లేట్ లక్ష్మీ నరసయ్య	490-4	490-4	490-4	490-4	
28.	490/3	0.74	0.74	డి.కె.టి.	జోసిగల సరోజనమ్మ భర్త: లేట్ వెంకటయ్య	492-1	493	492-7	492-2	
29.	492/5	0.64	0.64	డి.కె.టి.	త్రైదుపాటి రత్నమ్మ భర్త: లేట్ పుల్లయ్య	492-9	493	492-13	492-7	
30.	492/8	0.90	0.90	డి.కె.టి.	త్రైదుపాటి పెంచలస్వామి తండ్రి: లేట్ ఆదెయ్య	492-1	492-8	492-10	492-7	
31.	492/9	0.38	0.38	సి.జె. ఎఫ్.ఎస్.	త్రైదుపాటి ఎర్రయ్య తండ్రి: లేట్ పెద పెంచలయ్య	492-11	492-13	495	492-10	
32.	492/12	0.52	0.52	సి.జె. ఎఫ్.ఎస్.	త్రైదుపాటి ఎర్రయ్య తండ్రి: లేట్ పెద పెంచలయ్య	493-2	493-4	493-8	493-1	కండలేరు జలాశయములో భూములు అన్నియు ముంపునకు గురి అయినవి
33.	493/7	0.40	0.40	సి.జె. ఎఫ్.ఎస్.	కదిరి హరినారాయణ తండ్రి: లేట్ ఆదెయ్య	479-బి1	479-బి1	556-2	531	
34.	556/1	4.98	4.98	డి.కె.టి.	ఇంజేటి బుజ్జమ్మ భర్త పెంచలయ్య	479-బి1	479-బి1	556-4	556-1	
35.	556/2	2.20	2.20	డి.కె.టి.	ఇంజేటి బుజ్జమ్మ భర్త పెంచలయ్య	599-4	583	582	599	
36.	599/5	2.24	2.24	డి.కె.టి.	జోసిగల మధుసూదన రావు, తండ్రి: లేట్ పెంచలయ్య	600	599-5	601	599-1	
37.	599/4	1.73	1.73	డి.కె.టి.	కదిరి పెంచలయ్య తండ్రి: లేట్ నరసయ్య	573	572-1	573	572	
38.	572/4	1.78	1.78	డి.కె.టి.	బండి పాపమ్మ తండ్రి: ఆలకుంట వెంకటస్వామి	573	572-1	572-4	572-2	
39.	572/3	1.04	1.04	డి.కె.టి.	చేజర్ల రాధాకృష్ణయ్య తండ్రి: చినఅంకయ్య	596-1	595	596-3	597	
40.	596/2	2.65	2.65	డి.కె.టి.	త్రైదుపాటి పెంచలస్వామి తండ్రి లేట్ ఆదెయ్య	ఆకిలి వలస	479-ఎ	479-6	479-5	
41.	479-ఎ2	2.60	2.60	డి.కె.టి.	అందుపల్లి అంకయ్య తండ్రి లేట్ రోశయ్య	ఆకిలి వలస	479-ఎ	479-6	479-5	
42.	479-ఎ5	2.00	2.00	డి.కె.టి.	గుండవోలు మల్లికార్జున తండ్రి లేట్ పెద మల్లయ్య	ఆకిలి వలస	479-ఎ	479-6	479-5	
43.	479-ఎ6	2.00	2.00	డి.కె.టి.	కుంచం రమణమ్మ భర్త లేట్ పెంచలయ్య	ఆకిలి వలస	479-ఎ	479-6	479-5	
44.	479-ఎ7	2.60	2.60	డి.కె.టి.	చేజర్ల భవాని భర్త లేట్ పెంచలయ్య	ఆకిలి వలస	479-ఎ	479-6	479-5	
45.	479-ఎ8	2.60	2.60	డి.కె.టి.	చల్లా వెంకటమ్మ భర్త లేట్ రమణయ్య	ఆకిలి వలస	479-ఎ	479-6	479-5	కండలేరు జలాశయములో భూములు అన్నియు ముంపునకు గురి అయినవి
46.	479-ఎ9	2.60	2.60	డి.కె.టి.	చల్లా నరసమ్మ భర్త లేట్ పెద వెంకటరామయ్య	ఆకిలి వలస	479-ఎ	479-6	479-5	
47.	584/6	0.50	0.50	సి.జె. ఎఫ్.యస్.	దాసరి పెంచలస్వామి తండ్రి లేట్ పెంచలయ్య	584-1	584-8	584-5	529	
48.	584/11	0.93	0.93	డి.కె.టి.	దాసరి పెంచలస్వామి తండ్రి లేట్ పెంచలయ్య	584-10	479-బి	479-బి	530	
49.	584/1	0.20	0.20	సి.జె. ఎఫ్.యస్	దాసరి పెంచలస్వామి తండ్రి లేట్ పెంచలయ్య	479-బి	584-6	584-2	529	
50.	435/ఎ1	0.21	0.21	సి.జె. ఎఫ్.యస్	చల్లా నరసమ్మ భర్త లేట్ పెద వెంకటరామయ్య	331	435-ఎ	435-2	435-5	
51.	435/ఎ3	0.70	0.70	డి.కె.టి.	అంబటి సాంబయ్య తండ్రి లేట్ వెంకయ్య	331	435-ఎ	435-2	435-5	
52.	435/ఎ4	0.57	0.57	సి.జె. ఎఫ్.యస్	చల్లా నరసమ్మ భర్త లేట్ పెద వెంకటరామయ్య	435-ఎ5	435-ఎ8	435-ఎ5,6	334	
53.	435/ఎ9	0.78	0.78	డి.కె.టి.	అంబటి సాంబయ్య తండ్రి లేట్ వెంకయ్య	329ఎ	436ఎ	547	435-ఎ	బావి-1 నిమ్మచెట్లు
54.	493/2	1.00	1.00	డి.కె.టి.	త్రైదుపాటి పాపయ్య తండ్రి లేట్ పెంచలయ్య	492	493-7	493-8	493-1	కండలేరు జలాశయములో భూములు అన్నియు ముంపునకు గురి అయినవి
55.	492/7	0.64	0.64	సి.జె. ఎఫ్.యస్	జోసిగల సరోజనమ్మ భర్త లేట్ వెంకటయ్య	492-1	492-6	492-8	492-5	
56.	596/1	2.69	2.69	డి.కె.టి.	రేపూరు లక్ష్మమ్మ భర్త రేపూరు చిన్నయ్య	583	596-2	596-3	597	
57.	573/1	0.92	0.92	డి.కె.టి.	చల్లా అంకయ్య తండ్రి లేట్ పెద వెంకటయ్య	578	572	573-2	574	
58.	573/2	0.79	0.79	డి.కె.టి.	చల్లా అంకయ్య తండ్రి లేట్ పెద వెంకటయ్య	578	572	573-3	573-1	మామిడి-4
59.	573/4	0.69	0.69	డి.కె.టి.	గుంజి రమణమ్మ భర్త చెంచయ్య	578	572	573-5	573-3	
60.	573/5	0.92	0.92	డి.కె.టి.	గుంజి రమణమ్మ భర్త చెంచయ్య	578	572	573-6	573-4	
61.	581/1	3.61	3.61	డి.కె.టి.	కొప్పోలు ధనుంజయ తండ్రి లేట్ పెంచలయ్య	582	581-2	531	583	
62.	323/సి	0.19	0.19	సి.జె. ఎఫ్.యస్	మలిరెడ్డి నారాయణరెడ్డి తండ్రి లేట్ లక్ష్మీనరసారెడ్డి	323సి	324బి	325	323	
63.	490/1	0.42	0.42	సి.జె. ఎఫ్.యస్	మలిరెడ్డి కుసుమకుమారి భర్త ఆదినారాయణరెడ్డి	491	490-2	490-4	102	
64.	491/2	0.29	0.29	సి.జె. ఎఫ్.యస్	మలిరెడ్డి కుసుమకుమారి భర్త ఆదినారాయణరెడ్డి					
65.	580/2	0.50	0.50	సి.జె. ఎఫ్.యస్	పెద్దిబోయిన వీరస్వామి తండ్రి మల్లయ్య	580-1	580-3	532	594	
66.	581/2	0.51	0.51	సి.జె. ఎఫ్.యస్	పెద్దిబోయిన వీరస్వామి తండ్రి మల్లయ్య	581-1	580	531	596	
67.	598/2	2.37	2.37	డి.కె.టి.	త్రైదుపాటి ఎర్రయ్య తండ్రి లేట్ పెద పెంచలయ్య	598-1	598-3	583	602	కండలేరు జలాశయములో భూములు అన్నియు ముంపునకు గురి అయినవి
68.	587/3	0.52	0.52	సి.జె. ఎఫ్.యస్	చల్లా సుబ్బమ్మ భర్త లేట్ రమణయ్య	433	587-2	587-4	433	
69.	587/4	0.52	0.52	సి.జె. ఎఫ్.యస్	గుంజి పెదరత్నమ్మ భర్త గుంజి చెంచయ్య	433	587-2	587-5	587-3	
70.	587/5	0.52	0.52	సి.జె. ఎఫ్.యస్	ఆలకుంట పెంచలయ్య తండ్రి లేట్ పెద్దయ్య	433	587-2	587-6	557-4	
71.	587/6	0.52	0.52	సి.జె. ఎఫ్.యస్	ఆలకుంట లక్ష్మీకాంతమ్మ భర్త లేట్ రత్నయ్య	433	587-2	587-7	587-5	
72.	587/7	0.52	0.52	సి.జె. ఎఫ్.యస్	గుంజి పెద రత్నమ్మ భర్త లేట్ చెంచయ్య	433	587-2	587-8	587-6	
73.	587/10	0.52	0.52	సి.జె. ఎఫ్.యస్	గుంజి చెంచయ్య భర్త లేట్ రామయ్య	433	587-2	587	587-9	
74.	587/11	0.15	0.15	సి.జె. ఎఫ్.యస్	ఆలకుంట పెంచలయ్య తండ్రి లేట్ పెద్దయ్య	433	587-12	433	587-10	
75.	587/12	0.15	0.15	సి.జె. ఎఫ్.యస్	ఆలకుంట లక్ష్మీకాంతమ్మ భర్త లేట్ రత్నయ్య	587-11	587-13	433	587-10	
76.	587/13	0.15	0.15	సి.జె. ఎఫ్.యస్	ఆలకుంట పెంచలమ్మ తండ్రి లేట్ పెద్దయ్య	587-12	587-14	433	587-10	
77.	587/14	0.15	0.15	సి.జె. ఎఫ్.యస్	చల్లా సుబ్బమ్మ భర్త లేట్ రమణయ్య	587-13	587-15	433	587-10	
78.	587/15	0.15	0.15	సి.జె. ఎఫ్.యస్	గుంజి పెదరత్నమ్మ భర్త చెంచయ్య	587-14	587-16	433	587-10	
79.	587/17	0.15	0.15	సి.జె. ఎఫ్.యస్	గుంజి పెదరత్నమ్మ భర్త లేట్ చెంచయ్య	587-16	587-18	433	587-10	
80.	587/18	0.15	0.15	సి.జె. ఎఫ్.యస్	గుంజి చెంచయ్య తండ్రి లేట్ రామయ్య	587-17	587-2	433	587-10	
81.	597/3	2.97	2.97	డి.కె.టి.	తాతం పుల్లయ్య తండ్రి లేట్ సుబ్బారామయ్య	597-2	595	596	597-1	
	మొత్తము		99.56							

సం/- బి. చిన్నఓబులేసు, ఎం.ఎ., బి.ఇడి.,
ప్రత్యేక కలెక్టరు, తెలుగుగంగ ప్రాజెక్టు, నెల్లూరు

రాష్ట్రంలో ఎన్‌సీసీ అకాడమీ ఏర్పాటుకు కృషి

- ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఎయిర్ కమోడోర్ వి.మధుసూదనరెడ్డి



రాజానగరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రత్యేకంగా ఎన్‌సీసీ అకాడమీ ఏర్పాటుకు తీవ్రంగా కృషి చేస్తున్నామని ఎన్‌సీసీ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఎయిర్ కమోడోర్ వి.మధుసూదనరెడ్డి తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలోని గైట్ కళాశాలలో నిర్వహిస్తున్న ఎన్‌సీసీ ప్రత్యేక జాతీయ సమైక్యతా శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. 'ఏపీకి ప్రత్యేకంగా ఎన్‌సీసీ అకాడమీ లేకపోవడంతో విద్యార్థులకు అవకాశాలు తగ్గిపోతున్నాయి. అకాడమీ ఏర్పాటుకు సరైన స్థలం కోసం ప్రయత్నిస్తున్నాం. అకాడమీ ఏర్పాటైతే అక్కడే ఆయుధ శిక్షణ, పరేడ్ గ్రౌండ్ తదితర సౌకర్యాలు సమకూరుతాయి. ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రీ రిపబ్లిక్ డే క్యాంపుల్లో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 124 మందిని మాత్రమే ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఉమ్మడి ఏపీగా ఉన్నపుడూ 124 మందినే ఎంపిక చేసేవారు. వేర్వేరుగా అకాడమీలు లేక ఇప్పుడూ అదే సంఖ్యనే కొనసాగించాల్సి వస్తోంది' అని పేర్కొన్నారు. కాకినాడ, తిరుపతి, కడప, గుంటూరులో ఉన్న ఎన్‌సీసీ డైరెక్టరేట్లను సందర్శించామని మధుసూదనరెడ్డి వెల్లడించారు. తిరుపతిలో క్యాడెట్లు ఉండటానికి భవనాలు అనువుగా లేవన్నారు. కావాల్సిన సౌకర్యాల కోసం అక్కడ సుమారు రూ.16 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. కడపలో 99 సంవత్సరాలకు భూమి లీజుకు అందిందని, అయితే విద్యార్థులు ఉండటానికి భవనం అవసరమని తెలిపారు.

బూటుతో డాగు దర్పం!

పోలీసు శాఖలో జాగిలాల సేవలు ఎంతో కీలకం. వాటికి బ్యాడ్జి నంబరు కేటాయించి ప్రత్యేక గుర్తింపునిస్తారు. జాగ్రత్తగా చూసుకునేందుకు కానిస్టేబుల్‌కూ బాధ్యతలను అప్పగిస్తారు. విజయవాడ దుర్గగుడి దసరా ఉత్సవాల్లో విధుల నిమిత్తం వచ్చిన డాగ్‌స్క్వాడ్ రక్షణలో భాగంగా ఓ జాగిలానికి ప్రత్యేకంగా ఇలా బూట్లు వేశారు. మిట్టమధ్యాహ్నం ఎండనుంచి దానికి కాస్త ఉపశమనం కల్పించారు. ఇది చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.

–ఈనాడు, అమరావతి



సెకి విద్యుత్ భారం.. రూ.18 వేల కోట్లు

- 'ఛేంజ్ ఇన్ లా' నిబంధన ప్రకారం బీసీడీ, జీఎస్టీ పెంపు ఫలితం
- ఖర్చులన్నీ కలిపి యూనిట్ విద్యుత్ వ్యయం రూ.6.20
- వచ్చే పాతికేళ్లు ఆ భారమంతా వినియోగదారులపైనే



ఈనాడు, అమరావతి: సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ (సెకి)తో జగన్ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం వల్ల విద్యుత్ వినియోగదారులపై సుమారు రూ.18 వేల కోట్ల అదనపు భారం పడనుంది. సోలార్ ప్యానల్స్, ఫొటో వోల్టాయిక్ (పీవీ) సెల్స్ కొనుగోలుకు చేసే ఖర్చు, జీఎస్టీ పెంపుతో 'ఛేంజ్ ఇన్ లా' నిబంధన కింద భారం మోయకతప్పని పరిస్థితి ఏర్పడింది. ఈ మేరకు కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఈ) సెకి, ఎన్టీపీసీ, ఎన్‌హెచ్‌పీసీలకు రాసిన లేఖలో స్పష్టం చేసింది. సెకి నుంచి 7 వేల మెగావాట్ల సౌర విద్యుత్ కొనుగోలు చేసేలా 25 ఏళ్ల కాలానికి జగన్ ప్రభుత్వం గతంలో ఒప్పందం కుదుర్చుకుంది. యూనిట్‌పై రూ.2.49 చొప్పున చెల్లించనున్నట్లు ఒప్పందంలో పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీం కింద ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ ఛార్జీల (ఐఎస్‌టీఎస్) మినహాయింపు వర్తిస్తుందని, దాంతో ఎలాంటి అదనపు భారం పడదని అప్పట్లో చెప్పింది. కానీ, జనరల్ నెట్‌వర్క్ ఛార్జీల పేరిట 25 ఏళ్లలో రూ.1,08,750 కోట్ల అదనపు భారం పడనుందని ఇంధన శాఖ అంచనా వేసింది. ఒప్పందంలో భాగంగా ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి (ఈ నెల నుంచే) 3 వేల మెగావాట్ల విద్యుత్‌ను సెకి అందించాల్సి ఉంది.

ఏటేటా పెరగనున్న భారం

సోలార్ ప్యానల్స్ దిగుమతికి చేసే ఖర్చులో 40 శాతం బేసిక్ కస్టమ్ డ్యూటీ (బీసీడీ) ఛార్జీల కింద, పీవీ సెల్స్ కొనుగోలుకు చేసే ఖర్చుపై 25 శాతం చొప్పున బీసీడీ విధించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ ప్రతిపాదన ఛేంజ్ ఇన్ లా పరిధిలోకి వస్తుందని పేర్కొంది. అంటే, మొత్తం ప్రాజెక్టు ధరలో సుమారు 14 శాతం (సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు మెగావాట్‌కు రూ.4 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా) బీసీడీ ఛార్జీల కింద చెల్లించాల్సి వస్తుంది. ఈ ప్రకారం ఒక్కో యూనిట్‌కు 35 పైసల చొప్పున భారం పడనుంది. మొదటి ఏడాది రూ.210 కోట్లు, రెండో ఏడాది రూ.420 కోట్లు, మూడో ఏడాది 525 కోట్ల చొప్పున బీసీడీ భారం వినియోగదారులపై పడుతుంది. ఆ తర్వాత 22 ఏళ్లలో రూ.11,550 కోట్లతో కలిపి, మొత్తంగా పాతికేళ్లలో బీసీడీ భారం రూ.12,705 కోట్లకు చేరనుందని అంచనా. కేంద్రం ప్రతిపాదన ప్రకారం 2021 మార్చి 9 లోపు బిడ్డింగ్ ప్రక్రియ పూర్తయిన ప్రాజెక్టులకు బీసీడీ మినహాయింపునిచ్చింది. 2022 ఏప్రిల్ 1 నుంచి ఏర్పాటు చేసే ప్రాజెక్టుల నుంచి బీసీడీ వసూలు చేయనున్నట్లు స్పష్టం చేసింది.

- సోలార్ ప్యానల్స్, పీవీ సెల్స్ దిగుమతికి చేసే ఖర్చుపై ప్రస్తుతం వసూలు చేస్తున్న జీఎస్టీ 5 శాతం నుంచి 12 శాతానికి పెంచుతూ కేంద్రం నిర్ణయించింది. 2021 అక్టోబరు 1 నుంచి పెంచిన జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుందని ఎన్ఎంఆర్ఈ స్పష్టం చేసింది. ఈ ప్రకారం మెగావాట్‌కు రూ.26 లక్షల చొప్పున చెల్లించాల్సి వస్తుంది. ప్రాజెక్టు వ్యయంలో ఇది 6.5 శాతం. ఈ లెక్కల ప్రకారం యూనిట్‌కు 125 పైసల చొప్పున అదనపు భారం పడుతుందని అంచనా. అంటే, మొదటి ఏడాది రూ.75 కోట్లు, రెండో ఏడాది రూ.150 కోట్లు, మూడో ఏడాది రూ.225 కోట్ల చొప్పున వినియోగదారులపై అదనపు భారం పెరగనుంది. ఆ తర్వాత 22 ఏళ్లలో పడే భారం రూ.4,950 కోట్లు. మొత్తంగా ఒప్పందం అమల్లో ఉన్న 25 ఏళ్లలో రూ.5,400 కోట్ల జీఎస్టీ భారం పడనుంది.

యూనిట్ ధర రూ.6.20కి

సెకి నుంచి తీసుకునే కరెంటుకు ఒప్పందం ప్రకారం చెల్లించాల్సిన మొత్తంతోపాటు కేంద్రం నిర్దేశించిన బీసీడీ, జీఎస్టీ అదనపు భారాలు కలిపితే యూనిట్ విద్యుత్‌కు సుమారు రూ.6.20 చొప్పున చెల్లించాలి. పీపీఏ ప్రకారం యూనిట్‌కు రూ.2.49 చొప్పున సెకికి చెల్లించాలి. దీంతోపాటు జీఎన్ఏ, ఇతర ఛార్జీలు యూనిట్‌కు రూ.3.24 పడే అవకాశముంది. ఛేంజ్ ఇన్ లా (బీసీడీ, జీఎస్టీ పెంపు) భారం యూనిట్‌కు 47 పైసలు పడనుంది. మొత్తంగా, జగన్ ప్రభుత్వం చెప్పిన చౌక ధరకు 2.5 రెట్లు అదనంగా చెల్లించాలి. ఈ విషయాలను దాచిపెట్టి, చౌక ధరకు సెకితో ఒప్పందం కుదుర్చుకున్నామని గత ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేసింది.

నాలుగేళ్లు నివాసం ఉండి అర్హత పరీక్ష రాస్తే..

స్థానిక కోటా కింద అర్హులే: తెలంగాణ హైకోర్టు

ఈనాడు, హైదరాబాద్: వరుసగా నాలుగేళ్లు నివాసముండి పరీక్షలో అర్హత సాధించిన వారిని వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు స్థానిక కోటా కింద అర్హులుగా పరిగణించాలంటూ కాళోజీ వైద్య విశ్వవిద్యాలయాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. 2019 నుంచి తెలంగాణలో ఉంటూ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించినా స్థానిక కోటా కింద పరిగణించకపోవడాన్ని సవాలు చేస్తూ అనమ్తా ఫరూక్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావుల ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది మయూర్‌రెడ్డి, న్యాయవాది దివాకర్‌రెడ్డిలు వాదనలు వినిపిస్తూ పిటిషనర్ 1998 నుంచి 2008 వరకు దుబాయ్‌లో చదువుకున్నారని, 2019లో తెలంగాణకు వచ్చి ఇక్కడే ఇంటర్మీడియట్ పూర్తి చేశారన్నారు. ఇక్కడ గత మేలో నిర్వహించిన నీట్‌కు కూడా హాజరైన పిటిషనర్.. నాలుగేళ్ల స్థానిక నివాసానికి సంబంధించి శేరిలింగంపల్లి ఎమ్మార్వో జారీ చేసిన నివాస ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారని, అయినా పిటిషనర్‌ను స్థానికేతర కోటా కింద చూపడం చెల్లదన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. పిటిషనర్ నాలుగేళ్లు తెలంగాణలో ఉండటంతోపాటు ఉత్తీర్ణత సాధించినందున ప్రవేశాల్లో స్థానిక కోటాకింద పరిగణించాలంది.



మీ వ్యక్తిత్వానికి అద్దం పట్టేవి అవే..

మీ వ్యక్తిత్వాన్ని నిర్ణయించేవి రెండు లక్షణాలు: మీ దగ్గర ఏమీ లేనప్పుడు తప్పుడు మార్గం ఎంచుకోకుండా మీదైన రోజు కోసం ఓపిగ్గా ఎదురుచూడటం; మీ వద్ద అన్నీ ఉన్నప్పుడు గర్వంతో మిడిసిపడకుండా వినయంతో వ్యవహరించడం. దీన్ని పాటించేవారు జయాపజయాలు, సంపాదనతో సంబంధం లేకుండా సమాజం నుంచి గౌరవం పొందుతారు.

– శేష్ణ, రిలేషన్‌షిప్ కోచ్

(c) eenadu

వసుంధర

vasundhara@eenadu.in

పాపకి... స్ట్రెచ్‌మార్క్స్‌!

మా పాపకి 15 ఏళ్లు. తనకి రొమ్ము దగ్గర్నుంచి తొడ వరకు స్ట్రెచ్‌మార్క్‌ వచ్చేశాయి. తను పెద్దగా లావు కూడా కాదు. అయినా ఇలా ఎందుకవుతోంది? – ఓ సోదరి



డియర్... వసుంధర
డా. శైలజ సూరపనేని
సౌందర్య నిపుణులు

గర్భిణులకు, ప్రసవమయ్యాక స్ట్రెచ్‌మార్క్స్‌ వస్తాయనుకుంటారు కానీ... పెరిగే పిల్లల్లోనూ కనిపిస్తాయి. ఒక్కసారిగా బరువు పెరిగినా, తగ్గినా, పొడవు పెరుగుతున్నా, డైట్‌ చేస్తున్నా ఇవి వచ్చే ఆస్కారముంది. హార్మోనుల్లో మార్పులు, వంశపారంపర్యం కూడా కారణమే. 13-16 ఏళ్ల వయసు పిల్లల్లో ఇది చాలా సహజం. ముదురు ఎరుపు రంగులో మొదలై తెలుపు గీతల్లా మిగులుతాయి. నిజానికి ఇవి చాలామందిలో వాటంతటవే తగ్గిపోతాయి. ఆలివ్‌ ఆయిల్‌, కోకోబటర్‌, విటమిన్‌- ఇ, హైలురోనిక్‌ యాసిడ్‌... ఉన్న క్రీములు రాస్తే చర్మానికి తేమ అంది, సమస్య కాస్త తగ్గుతుంది. రాత్రుళ్లు రెటినాయిక్‌ యాసిడ్‌ క్రీములు, సిలికాన్‌ జెల్‌ రాసి మసాజ్‌ చేసినా మంచిదే. క్రీములకే పరిమితం కావొద్దు. జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంటూ ఎ, సి విటమిన్లు, మినరల్స్‌, జింక్‌, సెలీనియం, ఫైబర్‌ ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. కప్పు చక్కెరలో పావుకప్పు ఆలివ్‌నూనె, కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి, కాసేపు రుద్ది కడిగేయాలి. ఇలా వారానికి రెండుసార్లు ప్రయత్నించి చూడండి. అయినా తగ్గకపోతే వైద్యులను సంప్రదించండి.



సీత

‘ఆడపిల్లవి... వ్యాపారం చేయగలవా... అనుభవం ఉందా’, ‘మగవారితో మార్కెట్‌లో పోటీపడలేవు’, ‘పెళ్లి చేసుకుని వెళ్లిపోతే... మా పెట్టుబడులు వృథా’... అంటూ బిజినెస్‌ చేయాలనుకునే మహిళల చుట్టూ ఎన్నో ప్రశ్నలు, మరెన్నో అనుమానాలు. ఇవి వారి అడుగులకు సంకెళ్లు. అయితే, ఈ బంధనాలను తెంచుకుని ఆంత్రప్రెన్యూర్‌లుగా రాణించాలనుకునే స్త్రీలకు తాము అండగా నిలబడతాం అంటోంది ‘వి-హబ్‌’. వారి కలలకు రెక్కలిచ్చి... వ్యాపారవేత్తలుగా స్థిరపడేలా తోడుంటామంటోంది. స్త్రీ శక్తికి ప్రతిరూపంగా నిలుస్తోన్న ఆ సంస్థ సీఈవో సీత పల్లచోళ్ల ఆ వివరాలను ‘వసుంధర’తో పంచుకున్నారు.

వ్యాపార కలల్ని నిజం చేస్తాం!

ఆడవాళ్ల పనికి లెక్కగట్టకపోయినా, గుర్తింపు ఇవ్వకపోయినా... ప్రపంచాన్ని నడిపిస్తోన్న అతి పెద్ద కార్మిక శక్తి మాత్రం స్త్రీలే. ఆమెకు కాస్త బలమందిస్తే చాలు అద్భుతాలు చేయగలదని నా నమ్మకం. అందుకే, నా ఆలోచనలు ఎప్పుడూ మహిళాసాధికారతకోసం కృషి చేసే దిశగానే సాగుతున్నాయి. అందులో భాగంగానే ఇప్పుడు వి-హబ్‌ వేదికగా వారికి చేయూతనిచ్చే కార్యక్రమాలెన్నో రూపొందించాం. అయితే, ఈనాటి నా ప్రయాణానికి పునాది కెరియర్‌ ఆరంభంలోనే పడింది.

అప్పుడే మొదటి సారి విన్నా...

నేను పుట్టి పెరిగిందంతా హైదరాబాద్‌లోనే. ఇక్కడే హైదరాబాద్‌ పబ్లిక్‌ స్కూల్లో చదివా. అందరమ్మాయిల్లానే నేనూ ఐటీ రంగంలో స్థిరపడాలని కలలు కన్నా. సీబీఐటీలో ఇంజినీరింగ్‌ చేశా. ‘సత్యం స్కూల్‌ ఆఫ్‌ లీడర్‌షిప్‌’లో తొలి ఉద్యోగం. ఇప్పుడెంతో ప్రాచుర్యంలో ఉన్న ఎంపవర్‌మెంట్‌, లీడర్‌షిప్‌, ఆంత్రప్రెన్యూర్‌షిప్‌ కోచింగ్‌, మెంటారింగ్‌... వంటి పదాల్ని 2008లో మొదటి సారి అక్కడే విన్నా. ఆ ప్రయాణం ఎన్నో విషయాలను నేర్పింది. వ్యాపారవేత్తగా నన్ను నేను నిరూపించుకోవాలన్న ఆలోచన కలిగించింది. దాంతో ఇంజినీరింగ్‌ విద్యలో థియరీతో పాటు ప్రయోగాత్మక విద్య అవసరం అని భావించి ట్రాన్స్‌ఫర్మేషన్‌ ఎడ్యుకేషన్‌ అనే స్టార్టప్‌ స్థాపించా. తరవాత సింగపూర్‌ వెళ్లిపోయా. అక్కడ ఓ టెక్‌ కంపెనీ ఏర్పాటులో ఫౌండింగ్‌ మెంబర్‌గా పనిచేసే అవకాశం లభించింది. ఈ సంస్థ సింగపూర్‌, థాయ్‌లాండ్‌, ఇండోనేషియాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆపై ఓ క్రౌడ్‌ ఫండింగ్‌ స్టార్టప్‌ని నిర్వహించా. ఈ జర్నీలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లెన్నో అర్థం చేసుకోగలిగా. అందుకే, వీటి పరిష్కారానికి ‘మహిళలు పరస్పరం సహకరించుకోవాలి. ఒకరికొకరు స్ఫూర్తినివ్వాలి’ అనే నినాదంతో ఇండియాకి తిరిగి వచ్చి ఏంజెల్‌ సమిట్‌ని ప్రారంభించా. ఇందుకోసం దేశవ్యాప్తంగా పలు వేదికలు ఏర్పాటు చేసి ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తలు ఒకతాటిమీదకు వచ్చే ప్రయత్నం చేయగలిగా.

వి-హబ్‌ ఏం చేస్తుందంటే...

పదహారేళ్ల పాటు స్టార్టప్‌ రంగంలో పనిచేసిన అనుభవమే తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోన్న వి హబ్‌ సీఈవోగా కొత్త బాధ్యతల్నీ అందించింది. ఇది నా లక్ష్యానికి దగ్గరగా ఉన్న పని కావడంతో నేనూ ఉత్సాహంగా విధుల్లో చేరిపోయా. జీవితంలో మహిళలు చాలారకాల పాత్రల్లో ఒదిగిపోతారు. ఎన్నోరకాల బాధ్యతలూ నిర్వర్తిస్తారు. అయినా వారి శ్రమకు గుర్తింపు దక్కదు. వారి లక్ష్యాలకు సరైన మద్దతు, సహకారం దొరకదు. అందుకే, తమ లక్ష్యాల్ని, కలల్ని నెరవేర్చుకోవాలనే మహిళలకు వి-హబ్‌ అండగా నిలబడుతుంది. ప్రీ ఇంక్యుబేషన్‌, ఇంక్యుబేషన్‌, యాక్సిలరేషన్‌ కార్యక్రమాలతో ఐడియా దశ నుంచి వారి ఉత్పత్తులు మార్కెట్‌లోకి వెళ్లేవరకూ ఎవరికి ఏది అవసరమో గుర్తించి టైలర్‌మేడ్‌ సొల్యూషన్స్‌ని అందిస్తాం. ఆలోచనా దశ నుంచి వారు తన లక్ష్యం చేరుకునే వరకూ అన్ని విధాలుగా సాయపడతాం. వారికి ప్రభుత్వ పథకాలను అమలు చేయడం, మార్కెట్‌, క్రెడిట్‌ లింకేజీలు, ఇతర నిధుల అవకాశాలను కల్పిస్తాం. సంబంధిత రంగాల నిపుణులను తీసుకొచ్చి మెంటారింగ్‌ చేయిస్తాం. దేశీయ, అంతర్జాతీయ నిధుల సేకరణ మార్గాలను చూపిస్తాం. అర్బన్‌ ఇన్నోవేషన్‌, సోషల్‌ ఇంపాక్ట్‌ అండ్‌ ఆంత్రప్రెన్యూర్‌షిప్‌ విభాగాలతో... నగరాల్లోని స్త్రీలకే కాకుండా, గ్రామీణ ప్రాంత మహిళలకూ ఆలంబనగా వ్యవహరిస్తుంది మా సంస్థ. అలాగని వి హబ్‌ కేవలం టెక్‌ స్టార్టప్స్‌కో, కుట్లూ, అల్లికలు, వస్త్ర వ్యాపారాలకో పరిమితం కాదు... మహిళలు తమ కలలకు రెక్కలు తొడుక్కునేందుకు ఏ రంగంలోనైనా తోడుండే వన్‌ స్టాప్‌ సొల్యూషన్‌ ఇది.



లలితా త్రిపుర సుందరీ దేవి!


శక్తిరూపం

దసరా నవరాత్రుల్లో నాలుగో రోజున దుర్గమ్మను శ్రీలలితా త్రిపుర సుందరిగా అలంకరిస్తారు. సకల దేవీ స్వరూపాలకు లలితాదేవి మూల రూపం కాబట్టి ఏ అమ్మవారిని కొలిచినా లలితా సహస్రనామాలతో పూజిస్తారు. శ్రీచక్ర అధిష్ఠాన దేవతగా, పంచదశాక్షరీ మంత్రాధిదేవతగానూ ఆరాధిస్తారు. త్రిపురా త్రయంలో లలితది రెండో స్వరూపం. ఆమె కామేశ్వరుణ్ని పెళ్లి చేసుకున్నారు. లక్ష్మి, సరస్వతి ఇరువైపులా ఉండి వింజామరలు వీస్తుండగా, శ్రీచక్ర అధిష్ఠాన శక్తిగా లలితా దేవి కొలువై ఉంటుంది. చెరకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించి శివుడి వక్షస్థలంపై కూర్చుని భక్తులకు వరాలిస్తుంది. ఆమెను కొలిస్తే దారిద్ర్య దుఃఖాలను తొలగించి సకల ఐశ్వర్యాభీష్టాలను సిద్ధింపజేస్తుందని నమ్మకం. ఇచ్ఛ, జ్ఞాన, క్రియ శక్తులు కలిగిన లలితా దేవిని స్త్రీ శక్తికి ప్రతిరూపంగా చెబుతారు. ఈ లక్షణాలను పెంచుకుని నచ్చిన రంగంలో రాణించే అమ్మాయిలకు ఆమెను మార్గదర్శకంగానూ చూపిస్తారు.

పూల జాతర

అందాల గుమ్మడి... బతుకమ్మ సందడి!

పూలనే దైవంగా భావించే ప్రత్యేక పండగ బతుకమ్మ. ఈ సంబరాల్లో గుమ్మడి పూలది ప్రత్యేక స్థానం. ఈ కాలంలో పూలు పూస్తూ, మొగ్గ తొడుగుతుంది ఈ తీగ. అందుకేనేమో, ఈ ఆకులతో బతుకమ్మను పేర్చడం మొదలుపెట్టి... పువ్వులోని గౌరమ్మను ప్రతిష్ఠించడంతో పూర్తి చేస్తారు. ‘పసుపులో పుట్టిన గౌరమ్మలో’ అని పాడుతూ పూజిస్తారు. ఎందుకంటే ఈ పువ్వులో సహజంగా గౌరమ్మ కొలువై ఉంటుందని పల్లెపడుచుల నమ్మకం. ఆయుర్వేద వైద్యం ప్రకారం కాయలతో పాటు గుమ్మడి పూలు, ఆకులకు కూడా ఔషధగుణాలెక్కువట. అందుకే, చాలా ప్రాంతాల్లో వీటిని వంటకాల్లోనూ వినియోగిస్తారు. ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రతల్ని సమతుల్యం చేసేందుకు ఈ పూలను వాడతారట. దగ్గు, జలుబు, వైరల్‌ జ్వరాలకు మందుగా ఉపయోగిస్తారు. ముఖ్యంగా ఈ పూలల్లో విటమిన్‌ ఎ, సి, కాల్షియం, పొటాషియంలు వ్యాధినిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి.





బంగారం-వెండి

5న ముగింపు-క్రితం

	హైదరాబాద్‌		విజయవాడ		ప్రొద్దుటూరు		రాజమహేంద్రవరం		విశాఖపట్నం	
బంగారం (24క్యా)	78,220	78,140	75,875	75,900	78,000	77,950	78,200	77,630	77,400	77,400
ఆర్నమెంట్‌	72,000	72,000	71,200	71,100	72,230	72,090	71,900	71,360	71,200	71,200
వెండి (కిలో)	95,150	94,407	95,200	93,700	92,800	92,500	93,500	93,200	92,000	92,000

తమిళనాడు (రూ.లలో)		
ఆర్నమెంట్‌ (గ్రా)	7,120	7,120
వెండి (గ్రా)	103.00	103.00

అదృష్టం అంటే ఈమెదే!

నమ్మలేని నిజం



అది 1915 ఏప్రిల్‌ 14. అట్లాంటిక్‌ మహాసముద్రంలో టైటానిక్‌ ఓడ ప్రయాణిస్తోంది. రాత్రి 11:40 గం. విధులు నిర్వహిస్తోన్న నర్సు ‘వయొలెట్‌ జెసాప్‌’తో సహా అందరూ నిద్రలోకి జారుకుంటున్నారు. అంతలో ఆమెకో పెద్ద అరుపు వినిపించింది. వచ్చి చూస్తే... ఓడ భారీ మంచుకొండను ఢీకొట్టిందని తెలుసుకుంది. ఈలోపే అధికారులు ఆమెకు మహిళలనీ, పిల్లలనీ లైఫ్‌బోట్స్‌లోకి ఎక్కించే బాధ్యత అప్పగించారు. కానీ, అందులోకి ఎక్కడానికి వాళ్లంతా భయపడుతుంటే.. ధైర్యం నింపడానికి వయొలెట్‌ను మొదట బోట్‌లోకి ఎక్కమన్నారు అధికారులు. పడవలో కూర్చొన్న ఆమె ఒళ్లో ఓ శిశువును ఉంచి రక్షించమన్నారు. ఆ రాత్రి 1500 మంది చనిపోగా బతికిన 705మందిలో తను కూడా ఒకరు. ఆ తరవాత.. మొదటి ప్రపంచయుద్ధ సమయంలో ‘బ్రిటిష్‌ రెడ్‌క్రాస్‌’లో చేరారు. గాయాలైన సైనికులను ‘బ్రిటానిక్‌’ ఓడలో బ్రిటన్‌కు తీసుకెళ్తున్నారు. దురదృష్టవశాత్తు ఓ భారీ బండరాయికి ఢీకొని ఆ ఓడ మునిగిపోతోంది. ఈ సమయంలో లైఫ్‌బోట్లకు ఓడ అడుగు భాగంలోని బ్లేడ్లు తగిలి ముక్కలు ముక్కలుగా అయిపోతున్నాయట. అది గమనించిన వయొలెట్‌ తన పడవలోంచి నీటిలోకి దూకేసింది. అప్పుడు ఓ బ్లేడు తగిలి తన తలకు తీవ్రగాయమైంది. అదృష్టవశాత్తూ కెప్టెన్‌ ఇంజిన్‌ను ఆపేయమని చెప్పడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది.

నిజానికి వయొలెట్‌ టైటానిక్‌ కంటే ముందు ‘ఒలింపిక్‌’ ఓడలో నర్సుగా పనిచేసింది. 1911లో ఈ ఓడ అట్లాంటిక్‌ మహాసముద్రంలో ప్రయాణిస్తున్నప్పుడు హెచ్‌ఎమ్‌ఎస్‌ హాక్‌ అనే మరో ఓడను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండు ఓడలూ బాగా దెబ్బతిన్నాయి. ఆ సమయంలో వయొలెట్‌ను రక్షించారట అక్కడి అధికారులు. అలా మొదటిసారి ఈ ప్రమాదం నుంచి తప్పించుకున్న వయొలెట్‌కు ‘టైటానిక్‌’ అద్భుత అవకాశమనీ, అందులో ఉద్యోగం కోసం ప్రయత్నించమనీ స్నేహితులు చెప్పారట. అలా టైటానిక్‌లోకి వచ్చిందీమె. ఇలా ఒలింపిక్‌, టైటానిక్‌, బ్రిటానిక్‌... మూడు అతిపెద్ద ఓడ ప్రమాదాల నుంచీ బయటపడి ‘మిస్‌ అన్‌సింకబుల్‌’ అయ్యారీమె. ఆ తరవాతా 42ఏళ్లపాటు ఈ వృత్తిలోనే కొనసాగారు. రిటైర్‌ అయ్యాక 1950లో ఓ రోజు రాత్రి వయొలెట్‌కి ఫోన్‌కాల్‌ వచ్చింది. ‘మీరు టైటానిక్‌ మునిగిపోయినప్పుడు ఓ బిడ్డను కాపాడారట నిజమేనా?’ అన్నది అవతలి వ్యక్తి ప్రశ్న. దానికి వయొలెట్‌ ‘అవును’ అని సమాధానమిచ్చింది. అప్పుడా వ్యక్తి నవ్వి...‘ఆ బిడ్డను నేనే’ అన్నారట.

హాబీ ఉంటే అంతా హ్యాపీ!



పెయింటింగ్‌, అల్లికలు, సంగీతం... ఇలా ఏదో ఒక హాబీ ఉంటే ఆరోగ్యానికి లాభం అంటున్నాయి పరిశోధనలు. సాధారణంగా మహిళల జీవితకాలం పురుషుల కంటే ఎక్కువ. వయసు పెరిగే కొద్దీ శరీరంలో మార్పులు వస్తాయి. దాంతో అనారోగ్య సమస్యలు వస్తాయి. వీటికి చెక్‌ పెట్టడానికి హాబీలు మేలు చేస్తాయి.

- హాబీలు డెమెన్షియా నుంచి దూరంగా ఉంచి మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ముఖ్యంగా న్యూరోప్లాస్టిసిటీని పెంచుతాయి.. అంటే, నాడీవ్యవస్థ మార్పులకు లోనయ్యేలా, కొత్త అంశాలకు అలవాటుపడేలా, కొత్త వ్యవస్థలను రూపొందించుకునేలా సాయపడతాయి. ఈ వ్యవస్థలు హాబీతోపాటు ఇతర నైపుణ్యాలూ పెరిగేందుకు సాయపడుతాయి. సంగీతం నేర్చుకునేవాళ్లు.. గణితంలోనూ రాణించడం లాంటి వాటి వెనక కారణం ఇదే కావొచ్చట. తరచూ ఇష్టమైన పనులు చేయడంవల్ల మెదడులో జీవరసాయన మార్పులు వచ్చి ఉత్తేజితమవుతుంది. మెదడును ‘ఉపయోగించుకో లేదా పోగొట్టుకో’ అనే పరిస్థితి ఉంటుంది. కాబట్టి మనం ఎన్ని రకాల పనులు చేస్తే అంతగా మన మెదడు చురుకుగా మారుతుందన్నమాట.
- హాబీని ఆస్వాదిస్తూ సమయం గడపడంవల్ల ఆనందాన్ని కలిగించే రసాయనాలైన ఎండార్ఫిన్లు విడుదలవుతాయి. ఇవి బీపీనీ, అంతర్గత వాపు(ఇన్‌ఫ్లేమషన్‌)నీ తగ్గిస్తాయి. నిద్ర పట్టేలా చేస్తూ, వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారు హాబీని కొనసాగించడంవల్ల క్రమంగా తగ్గుముఖం పడతాయనేది ఓ పరిశోధన.
- హాబీని కొనసాగిస్తే ఎనిమిది శాతం సంతోషం పెరుగుతుందనీ... ఒత్తిడి, ఆందోళన 10 శాతం తగ్గుతాయనీ ఓ అధ్యయనం. పాడటం, వాద్య పరికరాలు వాయించడం, ఇతర రకాల కళలు ప్రదర్శించడంద్వారా నలుగురిలో కలుస్తాం. ఫలితంగా ఆత్మగౌరవమూ పెరుగుతుంది. కాబట్టి సమయం లేదనో మరో కారణంతోనో హాబీని పక్కన పెట్టేయొద్దు.





స్వల్పశ్రేణి క్షిపణి పరీక్ష విజయవంతం



దిల్లీ: స్వల్పశ్రేణి గగన తల రక్షణ క్షిపణి వ్యవస్థ (వీఎస్‌హెచ్‌ఓఆర్‌ఏడీఎస్)ను భారత్ శనివారం విజయవంతంగా పరీక్షించింది. ఒకేరోజు మొత్తం మూడుసార్లు ఈ అస్త్రాన్ని పరీక్షించడం విశేషం. రాజస్థాన్‌లోని పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్ ఇందుకు వేదికైంది. ఈ అధునాతన క్షిపణి పరిమాణం చాలా చిన్నగా ఉంటుంది. దీన్ని సైనికులు భుజం మీద మోసుకెళ్లగలరు. హైదరాబాద్‌లో రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో)కు చెందిన రీసెర్చ్ సెంటర్ ఇమారత్ (ఆర్‌సీఐ) దీన్ని రూపొందించింది. ఇందులో మినియేచరైజ్డ్ రియాక్షన్ కంట్రోల్ వ్యవస్థ, ఇంటిగ్రేటెడ్ ఏవియానిక్స్ వంటివి ఉన్నాయి.

బుర్కినా ఫాసోలో ఉగ్ర పంజా

- గంటల వ్యవధిలో 600 మంది ఊచకోత

ఇంటర్నెట్ డెస్క్: పశ్చిమ ఆఫ్రికా దేశం బుర్కినా ఫాసోలో జరిగిన అత్యంత భయానక ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. బర్సాలోగో పట్టణంలో ఉగ్రవాదులు అత్యంత కిరాతకానికి పాల్పడ్డారు. కొన్ని గంటల వ్యవధిలో దాదాపు 600 మందిని ఊచకోత కోశారు. ఆగస్టు నెలాఖరులో జరిగిన ఈ దారుణాన్ని అంతర్జాతీయ మీడియా కథనాలు తాజాగా వెల్లడించాయి. మృతదేహాలను గుర్తించడానికే మూడు రోజులు పట్టినట్లు తెలిపాయి. అల్‌ఖైదా, ఇస్లామిక్ స్టేట్ అనుబంధ సంస్థ 'జమాత్ నుస్రత్ అల్ ఇస్లామ్ వాల్ ముస్లిమీన్' (జేఎన్ఐఎం) మిలిటెంట్లు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఉగ్రవాదుల నుంచి రక్షణ కోసం ఆగస్టు 24న బర్సాలోగో ప్రజలు కందకాలు తవ్వుతుండగా ఉగ్రవాదులు వారిని సైనికులుగా భావించి కాల్పులు జరిపారు. ప్రాణభయంతో పరుగులు తీస్తున్నవారిని వెంటాడి మరీ కాల్చారు.

కాంగ్రెస్‌ను నడిపేది అర్బన్ నక్సల్స్

- ఆ పార్టీది ప్రమాదకర ఎజెండా
- మహారాష్ట్రలో విరుచుకుపడ్డ మోదీ

వాశిం (మహారాష్ట్ర): కాంగ్రెస్ పార్టీని నడిపేది అర్బన్ నక్సల్స్ ముఠాయేనని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఆ పార్టీ ప్రమాదకర, విభజనవాద ఎజెండాను తిప్పికొట్టడానికి ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్రలో వివిధ ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం వాశిం జిల్లాలో బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు. "మనమంతా ఒక్కటైతే.. దేశాన్ని విభజించాలనే కాంగ్రెస్ ఎజెండా విఫలమవుతుంది. భారతదేశాన్ని ఎప్పటికీ ఒకే కుటుంబం పాలించాలని వారు భావిస్తారు. ఇటీవల దిల్లీలో రూ.వేల కోట్ల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. దానివెనుక ప్రధాన సూత్రధారి ఓ కాంగ్రెస్ నేత అనే అనుమానాలున్నాయి. తెలంగాణలో రైతులు ఇప్పటికీ రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు. కర్ణాటకలో భాజపా పాలనలో అమలైన సాగునీటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపేసింది" అని ఆరోపించారు.

రూ.50,000 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

మహారాష్ట్రలో వివిధ రంగాలకు సంబంధించిన రూ.50,000 కోట్ల పనులకు ప్రధాని మోదీ ప్రారంభాలు, శంకుస్థాపనలు చేశారు. ముఖ్యమంత్రి సౌర్ కృషి వాహిని యోజన 2.0 కింద 19 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 5 సౌరవిద్యుత్తు పార్క్‌లను ఆరంభించారు. వీటిని హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజినీరింగ్ ప్రాజెక్ట్స్ నిర్మించింది. అనంతరం సంత్ సేవాలాల్ మహారాజ్ సమాధి వద్దకు వెళ్లి సంప్రదాయ ఢంకా వాయించారు. బంజారా విరాసత్ మ్యూజియాన్ని ప్రారంభించారు. ముంబయిలో మొట్టమొదటి భూగర్భ మెట్రోరైలు మార్గాన్ని మోదీ ప్రారంభించారు. శాంతాక్రూజ్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించి, ప్రయాణికులతో, నిర్మాణపనుల్లో పాల్గొన్న కూలీలతో ముచ్చటించారు.


పూర్తి వివరాలు www.eenadu.net లో..

బెంగాల్‌లో మరో దారుణం

- అనుమానాస్పద స్థితిలో 10 ఏళ్ల బాలిక మృతి
- అత్యాచారానికి గురై ఉండొచ్చని అనుమానం

కోల్‌కతా: దేశవ్యాప్తంగా సంచలనం రేపిన జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం ఘటన మరవకముందే బెంగాల్‌లో మరో దారుణం చోటు చేసుకుంది. కోచింగ్ సెంటర్‌కు వెళ్లి అదృశ్యమైన ఓ మైనర్ బాలిక ఒంటి నిండా గాయాలతో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బెంగాల్‌లోని సౌత్ 24 పరగణాల జిల్లాకు చెందిన 10 ఏళ్ల బాలిక శుక్రవారం ఇంటి నుంచి కోచింగ్ సెంటర్‌కు వెళ్లింది. రాత్రయినా తిరిగి రాకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో ఓ పొలంలో ఆమె మృత దేహం లభ్యమైంది. బాలిక అత్యాచారానికి గురై ఉండొచ్చని అనుమానించిన స్థానికులు పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్ఐఆర్ నమోదులో పోలీసులు తీవ్ర జాప్యం చేశారని, వెంటనే స్పందించి ఉంటే బాలిక ప్రాణాలతో దక్కేదని ఆరోపించారు.

పూర్తి వివరాలు www.eenadu.net లో..



అంతరాత్మను మోసం చేస్తే నష్టం మీకే

మీరు జీవితంలో విజయం సాధించాలంటే పాటించాల్సిన ఏకైక సూత్రం.. మీతో మీరు ఎప్పుడూ అబద్ధం చెప్పకపోవడం. అప్పుడే మీలోని లోపాలను, బలహీనతలను అంగీకరించి సరిదిద్దుకోగలరు. అంతరాత్మను మోసం చేసినన్నాళ్లూ మీలోని ప్రతికూలతలేంటో తెలుసుకోవడానికి ఇష్టపడరు. అలాంటివారు జీవిత చరమాంకంలో పరాజితుడిగా మిగిలి పశ్చాత్తాపం చెందుతారు.

– పాలో కొయెల్హో, రచయిత

ఆరని పశ్చిమాసియా అగ్గి

- ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఘర్షణ మొదలై రేపటికి ఏడాది
- ప్రాంతీయ యుద్ధంగా రూపాంతరం!

ఈనాడు ప్రత్యేక విభాగం

యుద్ధమంటేనే విధ్వంసం.. గెలిచినా, ఓడినా ఇద్దరికీ నష్టమే. అసలు యుద్ధమే వద్దనుకునే పరిస్థితుల్లో ఏడాదిపాటు అది కొనసాగితే ఆ నష్టాన్ని ఊహించడం కష్టం. అదీగాక ఆ యుద్ధం మరిన్ని దేశాలకు విస్తరిస్తే ప్రపంచానికే ప్రమాదకరం. ఇజ్రాయెల్, హమాస్ ఘర్షణ యుద్ధంగా మారి ఇప్పుడదే ప్రమాదకర పరిస్థితులను తెచ్చి పెట్టింది. పశ్చిమాసియాను అగ్ని గుండంగా మార్చింది. ప్రాంతీయ యుద్ధం స్థాయికి చేరింది. ఇప్పటికే రెండేళ్లకుపైగా సాగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో ప్రపంచానికి భారీ నష్టం జరగ్గా.. పశ్చిమాసియా ఘర్షణతో అది మరింత తీవ్రమైంది. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధానికి సోమవారంతో ఏడాది పూర్తవుతోంది.

హమాస్ రాజేసిన చిచ్చు..

ఊహించని ఉరుములా.. గత ఏడాది అక్టోబరు 7వ తేదీన చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఇజ్రాయెల్‌పై హమాస్ విరుచుకుపడింది. దాదాపు 1200 మందిని చంపేసి 250 మందికిపైగా ఇజ్రాయెలీలను బందీలుగా చేసుకుంది. ఇప్పటికీ దాదాపు 100 మంది ఇంకా హమాస్ చెరలోనే బందీలుగా ఉన్నారు. అయితే వారిలో 70 మందే బతికి ఉన్నారని అంటున్నారు.

గాజా నేలమట్టం

యుద్ధంలో తీవ్రంగా నష్టపోయింది గాజానే. 41,000 మందికిపైగా పౌరులను పోగొట్టుకోవడంతోపాటు లక్షల మంది నిరాశ్రయులయ్యారు. లక్షల మంది తాత్కాలిక శిబిరాల్లోనే ఆశ్రయం పొందుతున్నారు. భవనాలన్నీ నేలమట్టమయ్యాయి. ఇప్పుడు యుద్ధం ముగిసినా గాజా కోలుకోవడానికి ఎన్నేళ్లు పడుతుందో చెప్పడం కష్టం. ఇజ్రాయెల్‌ను చావు దెబ్బ తీయాలని ప్రయత్నించిన హమాస్ తానే చావు దెబ్బ తింది.



గతేడాది అక్టోబరు 7న ఇజ్రాయెల్‌లో సంగీత కార్యక్రమంపై హమాస్ దాడి అనంతరం చెల్లాచెదురుగా వాహనాలు

అసహనంలో ఇజ్రాయెల్

యుద్ధానికి ఏడాది పూర్తవుతుండడంతో ఇజ్రాయెలీల్లో అసహనం, నైరాశ్యం కనిపిస్తున్నాయి. ఇంకా బందీలను విడిపించుకోలేకపోవడం, ఇటు హెజ్‌బొల్లాతో యుద్ధం ప్రారంభం కావడం వారిని ఇబ్బందికి గురిచేస్తోంది. యుద్ధం దీర్ఘకాలం కొనసాగడంపై ఇజ్రాయెలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్‌తోపాటు హెజ్‌బొల్లా, హూతీల నుంచి క్షిపణి దాడులను ఇజ్రాయెలీలు చవిచూస్తున్నారు. 61 శాతం మంది ఇజ్రాయెలీలు యుద్ధాన్ని సమర్థిస్తున్నా దాని ప్రభావంపట్ల వారిలో ఆందోళన నెలకొంది.

ఇజ్రాయెల్, ఇరాన్ ఘర్షణ

యుద్ధం ప్రారంభం నుంచీ హమాస్‌కు ఇరాన్ మద్దతిస్తూ వస్తోంది. అయితే ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొనలేదు. హమాస్‌కు, హెజ్‌బొల్లాకు, హూతీలకు అండగా నిలుస్తూ వస్తోంది. కానీ ఇటీవల హెజ్‌బొల్లా కీలక నేతలను హతమార్చడంతోపాటు తమ భూభాగంలో కొంత మంది నేతలను ఇజ్రాయెల్ చంపడంతో స్వయంగా క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఒక్కసారిగా రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. యుద్ధం కొత్త రూపం తీసుకుంది. ఇప్పుడు ఆ రెండు దేశాల మధ్య యుద్ధం తీవ్రమవుతుందేమోనన్న ఆందోళన ప్రపంచ దేశాలను భయపెడుతోంది.

- గాజాతోపాటు లెబనాన్ సరిహద్దు, ఎర్ర సముద్రం ఇప్పుడు యుద్ధ క్షేత్రాలుగా మారాయి. అది యెమెన్, ఇరాన్‌లదాకా పాకింది.
- ప్రస్తుతం యుద్ధం పాశ్చాత్య దేశాలు అండగా నిలిచే ఇజ్రాయెల్‌కు, చైనా, రష్యా మద్దతిచ్చే ఇరాన్‌కు మధ్యగా మారింది. ఇజ్రాయెల్‌కు అమెరికా, ఇరాన్‌కు రష్యా ఆయుధాలను సమకూరుస్తామని హామీ ఇచ్చాయి.

యుద్ధంలో కీలక ఘటనలు

- 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై రాకెట్లతో విరుచుకుపడిన హమాస్. 1200 మందికిపైగా హత్య. 250 మంది అపహరణ. వెంటనే వైమానిక దాడులతో గాజాపై ఇజ్రాయెల్ దాడులు.
- 2023 అక్టోబరు 27న భూతల పోరు ప్రారంభం.
- 2023 నవంబరు 24న కాల్పుల విరమణ ఒప్పందం. 80 మంది బందీల విడుదల. 240 మంది పాలస్తీనా ఖైదీల అప్పగింత.
- 2024 ఏప్రిల్ 13న డ్రోన్లు, క్షిపణులతో ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు.
- 2024 జులై 30న హెజ్‌బొల్లా కీలక నేత ఫవాద్ షుకుర్ హత్య. తదుపరి రోజే హమాస్ రాజకీయ వ్యవహారాల బాధ్యుడు ఇస్మాయిల్ హనియే హతం.
- 2024 సెప్టెంబరు 17న హెజ్‌బొల్లా లక్ష్యంగా వేల పేజర్లను పేల్చేసిన ఇజ్రాయెల్. తర్వాతి రోజే రేడియో పరికరాల పేల్చివేత. ఈ ఘటనల్లో 37 మంది మృతి. 2,931 మందికి గాయాలు.
- 2024 సెప్టెంబరు 27న లెబనాన్ రాజధాని బీరుట్‌పై వైమానిక దాడులు చేసి హెజ్‌బొల్లా అధినేత నస్రల్లా హత్య.
- నస్రల్లా, హనియే హత్యలకు ప్రతీకారంగా 2024 అక్టోబరు 1న ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు. లెబనాన్‌లో భూతల పోరు ప్రారంభించిన ఇజ్రాయెల్.

రిజర్వేషన్లపై 50% పరిమితిని తొలగించాలి: రాహుల్

కొల్హాపుర్: రిజర్వేషన్లపై ప్రస్తుతమున్న 50 శాతం పరిమితిని తొలగించడం రాజ్యాంగ పరిరక్షణకు అవసరమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు పార్లమెంటులో బిల్లుల ఆమోదానికి 'ఇండియా' కూటమి చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రజలను భయపెట్టి, రాజ్యాంగాన్ని, వ్యవస్థలను నాశనం చేశాక, ఇప్పుడు వచ్చి ఛత్రపతి శివాజీకి క్షమాపణలు చెప్పడం వల్ల ప్రయోజనం లేదని ప్రధాని మోదీపై ఆయన మండిపడ్డారు. శనివారం ఆయన మహారాష్ట్రలోని కొల్హాపుర్‌లో పర్యటించారు. ఇక్కడ ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించి, ప్రసంగించారు. అనంతరం 'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్'లో మాట్లాడారు. కులాల ప్రాతిపదికన జనాభా లెక్కల సేకరణకు అవసరమైన చట్టాలను ఇండియా కూటమి తీసుకొస్తుందని రాహుల్ పేర్కొన్నారు. దేశ జనాభాలో 90% మందికి అవకాశాల తలుపులను మూసేశారని చెప్పారు. కులగణన అనేది లోపాలను గుర్తించే ఎక్స్‌రే లాంటిదని చెప్పారు.

పూర్తి వివరాలు www.eenadu.net లో..

ఓపిక నశించింది.. ఇదే ఆఖరి అవకాశం

- వలస కార్మికులకు రేషన్ కార్డుల అంశంలో రాష్ట్రాలపై సుప్రీం అసహనం

దిల్లీ: రేషన్ కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యంచేస్తున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్రాల తీరు ఆందోళనకరమని, ఈ విషయంలో తమకు ఓపిక నశించిందని జస్టిస్ సుధాంశు ధూలియా, జస్టిస్ అమానుల్లాల ధర్మాసనం పేర్కొంది. "ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతకు చోటు లేదని మరోసారి స్పష్టంగా చెబుతున్నాం. ఓపిక నశించింది. ఉత్తర్వులను పాటించేందుకు మీకు చివరి అవకాశం ఇస్తున్నాం. లేదంటే మీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుంది" అని హెచ్చరించింది. ఈ వ్యవహారంపై వచ్చే నెల 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది.

ఎన్నికల బాండ్ల రద్దు తీర్పుపై సమీక్ష అక్కర్లేదు

- పిటిషన్లను కొట్టివేసిన సుప్రీంకోర్టు

దిల్లీ: ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమంటూ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సమీక్షించాలంటూ దాఖలైన పిటిషన్లను శనివారం సుప్రీంకోర్టు తిరస్కరించింది. "సమీక్ష పిటిషన్లను పరిశీలించాం. తీర్పులో ఎలాంటి తప్పిదాలు, లోపాలు కనిపించలేదు. సుప్రీంకోర్టు రూల్స్-2013లోని ఉత్తర్వు 47 రూల్ 1 కింద ఏ కేసునూ సమీక్షించలేం. అందుకే పిటిషన్లను కొట్టివేస్తున్నాం" అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రల ధర్మాసనం పేర్కొంది. మోదీ ప్రభుత్వం తెచ్చిన ఎన్నికల బాండ్ల పథకాన్ని రాజ్యాంగ ధర్మాసనం ఫిబ్రవరి 15న రద్దు చేసిన సంగతి తెలిసిందే.

తిరుమలకు పూర్వవైభవం తెస్తాం



తిరుమలలోని శ్రీ పద్మావతి అతిథిగృహంలో తితిదే అధికారులతో సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

తయారు చేయవచ్చు. తిరుమలలోని మూడు వంటశాలల ద్వారా 3 లక్షల మందికి ఏ సమయంలోనైనా వంటలు చేసి అందించవచ్చు. వేంకటేశ్వరస్వామి వద్దకు వచ్చినవారు తితిదే అందించే ఆహారాన్నీ ప్రసాదంగానే భావిస్తారు. ఎన్టీఆర్ హయాంలో 3 వేల మందితో అన్నదానం ప్రారంభమైంది. ఇప్పుడు 3 లక్షల మందికి అన్నం పెట్టే పరిస్థితి ఉంది. అన్నదానం ట్రస్టు కార్పస్ ఫండ్ పెరిగింది. దానిపై వచ్చే వడ్డీతోనే భోజనం పెట్టొచ్చు. ఇంకా చాలా మంది దాతలు ముందుకొస్తున్నారు. ఫ్యాన్సీ ఆహారం కాకుండా భక్తుల మనోభావాలకు, ఇక్కడ సంప్రదాయాలకు అనుగుణంగా చేయాలని ఆదేశించాం. గతంలో నేను ఉన్నప్పుడు ప్రాణదానం పెట్టాం. అన్నదానంతో పాటు ప్రాణదానాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం' అని ఆయన పేర్కొన్నారు.

కష్టం వస్తే స్వామిని తలచుకుంటా

'శ్రీవారిని ఒక్కసారి తలచుకుని ఏ పని చేపట్టినా సజావుగా జరిపిస్తాడని విశ్వాసం. ఎప్పుడు కష్టం వచ్చినా ఆయన్ను స్మరించుకుని నిర్ణయం తీసుకుంటా. నేను తప్పు చేయకుండా ముందుకెళ్లేందుకు అది ఉపయోగపడుతోంది' అని చంద్రబాబు చెప్పారు. తిరుమల పవిత్రత, ఆధ్యాత్మికత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. తిరుమలకు వచ్చే భక్తులు, తితిదే అధికారులు, సిబ్బంది, శ్రీవారి సేవకుల్లోనూ భక్తి భావన తప్ప మరేదీ ఉండకూడదన్నారు. అందరం కలిసి ప్రపంచంలో హిందువుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలన్నారు. శ్రీవారి సేవకుల వ్యవస్థను తానే ప్రవేశపెట్టానని.. ఇప్పుడు అది 15 లక్షల మందితో తయారయిందని చెప్పారు. వారిలో భక్తిభావం పెంచడంతోపాటు నిజజీవితంలోనూ ఆచరించేలా శిక్షణ ఇస్తామన్నారు. స్విమ్స్ సేవలు మెరుగుపడాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో తితిదే ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, తిరుపతి జేఈఓలు వీరబ్రహ్మం, గౌతమి, కలెక్టర్ వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

3 రోజులు.. 60 ప్రశ్నలు

(మొదటి పేజీ తరువాయి)

తమ వద్దనున్న ఆధారాలతో కొందరు ఉన్నత స్థాయి వ్యక్తుల పేర్లు ప్రస్తావిస్తూ వారి ప్రమేయంపై ప్రశ్నలడిగారు. కొన్నింటికి అవునని, మరికొన్నింటికి కాదని ఆయన సమాధానమిచ్చారు. ఇంకొందరు కీలక వ్యక్తుల పేర్లు ప్రస్తావించినప్పుడు మౌనంగా ఉన్నట్లు సమాచారం. దీన్నిబట్టి గత ప్రభుత్వంలో 'కీలక స్థానాల్లో'ని వ్యక్తుల ప్రమేయం ఈ కుంభకోణంలో ఎక్కడ, ఎలా ఉందో ఏసీబీ అధికారులు ఓ నిర్ధారణకు వచ్చారు. మరిన్ని ఆధారాలు సేకరించి, వారిని నిందితులుగా చేర్చనున్నారు. వారికి కూడా నోటీసులిచ్చి విచారణకు పిలవాలని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు.

దిల్లీకి వెళ్లనున్న సీఎం చంద్రబాబు

ఈనాడు, అమరావతి: నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర హోంశాఖ దిల్లీలో సోమవారం నిర్వహించే సమావేశంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు దిల్లీకి వెళ్లనున్నారు. తెలంగాణ, బిహార్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులూ ఈ సమావేశంలో పాల్గొంటారు.

విశ్రాంతి వేళ.. విరుచుకుపడిన మృత్యువు

- బలగాల రాకను పసిగట్టలేకపోయిన మావోయిస్టులు
- ఎన్‌కౌంటర్‌లో 31 మంది మృతితో భారీ నష్టం
- 16 మందిని గుర్తించిన పోలీసులు

చర్ల, న్యూస్‌టుడే: భారీవర్షం.. అంతుబట్టని అడవిలో మైళ్ల కొద్దీ ప్రయాణం.. దుర్గమమైన మార్గం.. ఈ నేపథ్యంలో భద్రతా బలగాలు జరిపిన కూంబింగ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ మావోయిస్టులకు తీవ్రమైన నష్టం కలిగించింది. మావోయిస్టులు భోజనాలు చేసి, విశ్రాంతి తీసుకునే సమయంలోనే బలగాలు చుట్టుముట్టగా కాల్పులు మొదలయ్యాయి. నారాయణ్‌పూర్-దంతెవాడ సరిహద్దులో శుక్రవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్ నేపథ్యమిది. ఈ ఘటనలో 31 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. మృతుల్లో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ (డీకేఎస్‌జడ్‌సీ) తూర్పు బస్తర్ ప్రాంత ఇన్‌ఛార్జి నీతి అలియాస్ ఊర్మిళ సహా పలువురు నాయకులున్నారు. భద్రతా బలగాలు దాదాపు రోజున్నర సమయం అరణ్యంలో గాలింపు చేపట్టాయి. మావోయిస్టులకు గట్టి పట్టున్న ఆ ప్రాంతంలో వారి కంటపడకుండా జాగ్రత్త వహిస్తూ.. 10 కి.మీ. ద్విచక్రవాహనాలపైన, తర్వాత 12 కి.మీ. మేర కాలినడకన పయనించారు. 3, 4 పర్వతాలను దాటుకుని.. తుల్‌తులి-నెందూరు అటవీప్రాంతానికి చేరుకున్నారు. వారి రాకను పసిగట్టలేకపోవడంతో మావోయిస్టులు భారీమూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. మృతుల్లో ఊర్మిళతో పాటు మావోయిస్టు పార్టీ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన డీవీసీ (డివిజన్ కమిటీ), పీఎల్‌జీఏ (పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) నంబరు-6కు చెందిన నాయకులు ఉన్నట్లు బస్తర్ ఐజీ సుందరరాజ్ ప్రకటించారు. ఊర్మిళ తలపై రూ.25 లక్షల రివార్డుందని తెలిపారు. మృతుల్లో 16 మందిని గుర్తించామని, మిగిలిన వారి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. బస్తర్ డివిజన్‌లో ఈ ఏడాది ఇప్పటివరకు 188 మంది మావోయిస్టులు ఎదురుకాల్పుల్లో మరణించారని చెప్పారు. 706 మంది మావోయిస్టులను అరెస్టు చేశామని, మరో 733 మంది లొంగిపోయారని వివరించారు.



ఎన్‌కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలు



మృతురాలు నీతి అలియాస్ ఊర్మిళ

అబూజ్‌మడ్‌లో అలజడి

ఈనాడు, హైదరాబాద్ – చర్ల, న్యూస్‌టుడే: అబూజ్‌మడ్ అడవుల్లో అంతిమయుద్ధం ఆరంభమైంది. మావోయిస్టు పార్టీని అంతం చేయడమే లక్ష్యంగా భద్రతా బలగాలు వేట సాగిస్తున్నాయి. ప్రస్తుతం మావోయిస్టు పొలిట్‌బ్యూరో సహా అగ్రనేతల రహస్య స్థావరాల్ని ఛేదించేందుకు దూసుకెళ్తున్నాయి. అబూజ్‌మడ్ తమకు అభేద్య స్థావరంగా భావించే మావోయిస్టుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బకొట్టడమే ధ్యేయంగా 'ఆపరేషన్ కగార్'ను ముమ్మరం చేశాయి. సీఆర్పీఎఫ్, కోబ్రా, ఎస్పీఎఫ్, డీఆర్‌జీ బలగాలకు చెందిన పోలీసులు దండకారణ్యం దిశగా కదులుతున్నారు. 2026 మార్చినాటికల్లా దేశాన్ని మావోయిస్టు రహితంగా చేస్తామంటున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దిశానిర్దేశం మేరకు బలగాలు కార్యాచరణ రూపొందిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది ఏప్రిల్ 16న కాంకేర్ జిల్లా కొరుగుట అడవుల్లో 29 మందిని, ఇప్పుడు నారాయణపూర్-దంతెవాడ సరిహద్దుల్లోని తుల్‌తులి అటవీప్రాంతంలో 31 మంది మావోయిస్టులను మట్టుపెట్టడం అంతిమయుద్ధ వ్యూహంలో భాగంగానే భావిస్తున్నారు. బలగాలు అబూజ్‌మడ్‌కు దగ్గరవుతున్నాయనడానికి ఇలాంటి భారీ ఘటనలే తార్కాణంగా చెబుతున్నారు.

అబూజ్‌మడ్‌లో మావోయిస్టులే పాలకులు

ఛత్తీస్‌గఢ్‌లో సుమారు 4 వేల చదరపు కి.మీ. మేర విస్తరించిన అబూజ్‌మడ్ అడవులు ఎక్కువగా నారాయణపూర్ జిల్లా పరిధిలో ఉన్నాయి. దక్షిణ బస్తర్ నుంచి.. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా వరకు విస్తరించిన ఈ ప్రాంతాన్నే మావోయిస్టులు తమ కంచుకోటగా మార్చుకున్నారు. ఇన్నాళ్లూ అక్కడ 'జనతన సర్కార్' పేరిట మావోయిస్టులదే పాలన. జన్ అదాలత్‌ల పేరిట తీర్పులిచ్చేదీ వారే. అక్కడ కేంద్రబలగాలు అడుగుపెట్టిన దాఖలాలు లేవు. 1980 ఏప్రిల్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పీపుల్స్ వార్ గ్రూప్ (పీడబ్ల్యూజీ)ని ఏర్పాటు చేసిన కొండపల్లి సీతారామయ్య అప్పట్లోనే అబూజ్‌మడ్‌ను తమ భవిష్యత్ కేంద్రస్థానంగా ఎంచుకున్నారు. నాటి నుంచే దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీని ఏర్పాటు చేసి అబూజ్‌మడ్ ప్రాంతంలోని ఆదివాసీల్లో పట్టు సాధించారు. నేపాల్‌లోని పశుపతి నుంచి బిహార్, పశ్చిమబెంగాల్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యం మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి వరకు 92 వేల చదరపు కి.మీ. మేర అడవులతో కూడిన 'రెడ్‌కారిడార్'ను తమ స్థావరంగా ఏర్పాటు చేసుకొని కార్యకలాపాలు సాగించారు. 2004లో మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంటర్ ఆఫ్ ఇండియా (ఎంసీసీఐ)ను విలీనం చేసుకుని సీపీఐ-మావోయిస్టు పార్టీగా అవతరించిన తర్వాత క్రమేపీ అబూజ్‌మడ్‌కు మకాం మార్చారు. ఇప్పుడు అదే ప్రాంతం మావోయిస్టు అగ్రనేతలకు ఏకైక రహస్య స్థావరంగా ఉంది. మావోయిస్టు సుప్రీం గణపతి, కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజ్, అధికార ప్రతినిధి అభయ్, మిసిర్‌బెస్రా.. తదితర పొలిట్‌బ్యూరో సభ్యులతోపాటు కేంద్ర కమిటీ అగ్రనేతలంతా అక్కడే స్థావరాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పటికే వృద్ధాప్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఈ అగ్రనేతల్ని నియంత్రించగలిగితే మావోయిస్టు ఉద్యమాన్ని అంతం చేయవచ్చని పాలకులు బలంగా నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలోనే అబూజ్‌మడ్ వైపు కేంద్రబలగాలు దూసుకెళ్తుండటం అంతిమయుద్ధమేనన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

ఆర్టీసీని లాభాల్లోకి తీసుకురావడమే ధ్యేయం

- సంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కొనకళ్ల నారాయణరావు
- మరో నాలుగు కార్పొరేషన్ల ఛైర్మన్లు కూడా..




ఆర్టీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న కొనకళ్ల నారాయణరావు. చిత్రంలో మంత్రి కొల్లు రవీంద్ర తదితరులు

ఈనాడు డిజిటల్, అమరావతి– న్యూస్‌టుడే, విజయవాడ(కృష్ణలంక): నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకురావడమే తన ధ్యేయమని ఆ సంస్థ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. విజయవాడ ఆర్టీసీ భవన్‌లో సంస్థ ఛైర్మన్‌గా శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. మరో నాలుగు కార్పొరేషన్లకు సంబంధించిన ఛైర్మన్లు కూడా ఆయా సంస్థల ప్రధాన కార్యాలయాల్లో బాధ్యతలు చేపట్టారు. ఆర్టీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ.. "ఆర్టీసీ వ్యాపార సంస్థ కాదు. అది ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే సాధనం. ప్రమాదాలు లేకుండా 99 శాతం బస్సులను ఆర్టీసీ నడుపుతోంది. కేంద్రం సాయంతో ఎలక్ట్రిక్ బస్సులు కొంటాం. రాష్ట్రంలో పలుచోట్ల ఛార్జింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తాం. సంస్థకు బస్సులెంత ముఖ్యమో.. కార్మికులూ అంతే ముఖ్యం. నేను 30 ఏళ్ల పాటు ఆర్టీసీ సంఘాల నాయకుడిగా వ్యవహరించినందున వారి సమస్యలు నాకు తెలుసు" అని పేర్కొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఏపీఐఐసీ) ఛైర్మన్‌గా మంతెన రామరాజు బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాయంలో ఈ కార్యక్రమం జరిగింది. విజయవాడలోని మార్క్‌ఫెడ్ ప్రధాన కార్యాలయంలో కర్రోతు బంగార్రాజు ఆ సంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా నూకసాని బాలాజీ, ఏపీ మారిటైం బోర్డు కార్యాలయంలో సంస్థ ఛైర్మన్‌గా దామచర్ల సత్యనారాయణ(సత్య) పదవీబాధ్యతలు చేపట్టారు. ఆయా చోట్ల మంత్రులు రాంప్రసాద్‌రెడ్డి, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, అనిత, కొండపల్లి శ్రీనివాస్, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయస్వామి, బీసీ జనార్దన్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ అప్పలనాయుడు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, ఎమ్మెల్యేలు వెనిగళ్ల రాము, యార్లగడ్డ వెంకట్రావు, ధూళిపాళ్ల నరేంద్ర, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీ ఛైర్మన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి సినీనటుడు సుమన్ కూడా హాజరయ్యారు.

EENADU Vol: 51, Iss: 57 | Printed and Published by M Nageswara Rao on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Pvt Ltd. Printed and Published at Ushodaya Publications, Eenadu Press, Survey No. 239/3, 240/3B & 240/4, Gudavalli Village, Vijayawada Rural Mandal, NTR District - 521 104, Andhra Pradesh. Editor: M Nageswara Rao. Phones: 0866-2494900, 2862111. Regd. No. VJ/013/2024-26. RNI No.32238/1978. Air Surcharge Extra. Mumbai, Kolkata, Goa. Re. 1.00, Portblair Rs. 10.00. | Founder Ramoji Rao

(c) eenadu


duroflex
Great Sleep. Great Health.
60 YEARS OF TRUST
ఇండియాస్ #1
ఆర్థోపెడిక్ మ్యాట్రెస్
Recommended By
NATIONAL HEALTH ACADEMY
NHAచే ఆమోదించబడింది
5-జోన్ ఆర్థోపెడిక్ మద్దతు
amazon
4.9 Average Rating
₹7,000/-కి ప్రారంభం
duroflex DUROPEDIC
FREE
లిమిటెడ్ ఆఫర్
FREE
FREE RECLINER WORTH ₹25,399/- WITH SELECT MATTRESSES*
మీకు దగ్గరలో ఉన్న డ్యూరోఫ్లెక్స్ స్టోర్‌ను సందర్శించండి
లేదా
మా వెబ్‌సైట్ పై షాపింగ్ చేయండి
నియమాలు మరియు షరతులు వర్తిస్తాయి. భంగిమ సక్రమంగా ఉండే క్యూబాయిడ్ మ్యాట్రెస్ యొక్క కొనుగోలుపై ఉచిత మేన్యువల్ ఫ్యాబ్రిక్ రిక్లైనర్ పొందండి.
ఈ ఆఫర్ డ్యూరోఫ్లెక్స్ ఎక్స్ పీరియెన్స్ సెంటర్స్ మరియు వెబ్ సైట్ పై క్వీన్ & కింగ్ సైజ్ లను కొనుగోలు చేసినప్పుడు వర్తిస్తుంది. సరుకు ఉన్నంత వరకు ఆఫర్ చెల్లుతుంది.
DUROFLEX EXPERIENCE CENTER: VIJAYAWADA - 08037759726
TRADE & ENQUIRY: GUNTUR: 7672011488 | NELLORE: 9640135987 | ONGOLE: 9640135987 |
TADEPALLIGUDEM: 9989643893 | VIJAYAWADA: 7672011488


with
intel CORE ULTRA 7
This festive season, exchange happiness, love and laughter with
HP AI LAPTOPS
Unlock new AI experiences with Intel® Core™ Ultra 7 processor
Create up to 65% faster with generative AI**
Collaborate anywhere with 9 MP AI camera and Poly Studio
15-hour* battery with HP Smart Sense AI
Walk-in with your old PC to an HP World Store and exchange it for the latest HP AI laptop.
HP Pavilion Plus AI PC at
₹84 999.00
₹63 999.00*
14-ew1082TU
(Intel® Core™ Ultra 5)
Festive offers
Exchange benefit up to ₹16 000.00*
Instant cashback up to ₹5 000.00*
Zero down payment. Up to 12-month NCEMI*
Get Poly Voyager earbuds at ₹29 676.00 ₹3 999.00*
Find a store
*Terms and conditions apply. The above HP Festive offers for HP Notebooks are valid from 25th Sep'2024 to 5th Nov'2024. *Effective price indicated for HP Pavilion Plus 14-ew1082TU(Intel® Core™ Ultra 5), after adding ₹5 000.00 cashback, ₹11 000.00 exchange offer(assuming an 10th Gen Intel core i5 processor and above laptop), and ₹5 000.00 exchange bonus(Assuming new purchase as HP Pavilion Notebooks and old laptop models of Any Brand). Valid on transactions via Pinelabs, Paytm & Benow on end customer purchases from authorized HP partners, HP World stores and HP Online store and also available at Croma, Reliance Digital, Vijay Sales. Cashback offer may differ for different banks/NBFC. To redeem the offers or know more about the offer and for offer T&Cs visit www.redeemnow.in/hpfestiverushoffer. **As measured by text to image generative AI workload using Intel plugin for GIMP with Stable Diffusion on Intel® Core™ Ultra 7 165H vs. prior gen. See www.intel.com/PerformanceIndex for details. Results may vary. Images for representation purposes only. Arc, Arria, Celeron, Cyclone, eASIC, Intel Ethernet, Intel, the Intel logo, Intel Agilex, Intel Atom, Intel Core, Intel Data Center GPU Flex Series, Intel Data Center GPU Max Series, Intel Evo, Gaudi, Intel Inside, the Intel Inside logo, Intel Optane, Intel vPro, Iris, Killer, MAX, Movidius, Pentium, Intel RealSense, Intel Select Solutions, Intel Si Photonics, Stratix, the Stratix logo, Tofino, Ultrabook, Xeon are trademarks of Intel Corporation or its subsidiaries. © Copyright 2024 HP Development Company, L.P.

ఈనాడు
అమరావతి
ఎన్టీఆర్


భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన


మాతా.. అన్నపూర్ణేశ్వరి!


మంగళహారతికి ప్రణమాంజలి


నగర వీధుల్లో ఊరేగింపు


అంతరాలయం చెంత కిటకిట


కోలాట వైభవం


భక్తితో సువాసినీ పూజ..


కలెక్టర్ సృజన, సీపీ రాజశేఖరబాబు పర్యవేక్షణ


తృప్తిగా భోజనం చేస్తూ..


నృత్య నీరాజనం..

అన్న ప్రసాదిని.. అభయ ప్రదాయిని..



నేటి అలంకారం
శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి
నేడు అమ్మవారికి అలంకరించే పట్టు చీరలు
ఎరుపు, నీలం రంగు
దసరా హంగామా
కంచిపట్టు చీరలపై
UPTO 50% OFF
అక్టోబర్ 3 నుండి 12 వరకు..
కామధేను సిల్క్స్
బీసెంట్ రోడ్, విజయవాడ-2. ఫోన్ : 2574220

అన్నపూర్ణాదేవి దర్శనానికి.. పోటెత్తిన భక్తజనం

విజయవాడ దుర్గగుడిలో దసరా ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూడో రోజు శనివారం అన్నపూర్ణాదేవిగా దుర్గమ్మ దర్శనమిచ్చింది. శనివారం ఉదయం నుంచి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. తెల్లవారు జామున 4 గంటల నుంచి రద్దీ కొనసాగింది. రాత్రి 11 గంటల వరకూ సుమారు 80 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మూడు రోజుల్లో రెండు లక్షల మందికి పైగా భక్తులు తరలివచ్చారు. నిత్యం సాయంత్రం వేళ మహానివేదన, పంచ హారతులు, చతుర్వేద స్వస్తి నిర్వహిస్తున్నారు. ఇందుకు సాయంత్రం 6.30 నుంచి 7.30 గంటల వరకూ దర్శనాలను ఆపుతున్నారు. అందుకే సాయంత్రం నుంచి క్యూలైన్లలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటోంది.

కానుకల వెల్లువ.. ఏటా కానుకలు, హుండీ ఆదాయం, పూజలు, దర్శనాలు, ప్రసాదాల విక్రయాలతో రూ.15 కోట్ల ఆదాయం వస్తుంది. ఈ ఏడాది అదనంగా ఆభరణాలను భక్తులు సమర్పిస్తున్నారు. ఓ అజ్ఞాత భక్తుడు తొలిరోజు రూ.2.50 కోట్ల విలువైన వజ్రకిరీటాన్ని ఇచ్చారు. తాజాగా రూ.18 లక్షల విలువైన బంగారు మంగళ సూత్రాలను, ఆరు కిలోల భారీ వెండి హంస పీఠాన్ని సమర్పించారు..

RAILWAY RECRUITMENT BOARD
Notification Released
NTPC
UNDER GRADUATES 3445 VACANCIES LAST DATE : 20-10-24
GRADUATES 8113 VACANCIES LAST DATE : 13-10-24
తెలుగు మీడియం క్లాసులు ప్రారంభం 17-10-2024 (1.30 pm - 4.30 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com



నేడు ఆదివారం కావడంతో దుర్గగుడికి భారీగా భక్తులు తరలిరానున్నారు. రోజు సాయంత్రం దుర్గాఘాట్‌లో నిర్వహిస్తున్న నదీ హారతి, కనకదుర్గానగర్ నుంచి ఆరంభమవుతున్న నగరోత్సవం కనులపండువలా సాగుతున్నాయి.

నేడు శ్రీలలితా త్రిపురసుందరీదేవి దర్శనం..

దసరా ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు ఆదివారం కనకదుర్గమ్మ లలితా త్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనం ఇవ్వబోతోంది.

దర్శన సమయాలు: వేకువన 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు.

BANK Clerks POs
RRB (Railway Recruitment Board) SSC Staff Selection Commission
and All other Competitive Exams
Batches on 16-10-2024 (10 am - 1 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com


జయము జయము దుర్గమ్మ


భలే ఉంది


పరమేశ్వరీ ప్రణతి


రూ.18 లక్షల విలువైన బంగారు మంగళ సూత్రాలు అందజేస్తున్న.. కొండపి వ్యాపారి అంకురయ్య దంపతులు


వెండి హంస పీఠాన్ని సమర్పిస్తున్న చేబ్రోలు పుల్లయ్య (గుంటూరు)

– ఈనాడు, డిజిటల్ అమరావతి – న్యూస్‌టుడే, ఇంద్రకీలాద్రి, చిట్టినగర్, భవానీపురం, కృష్ణలంక

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలుకు సిద్ధం

ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు


సభకు హాజరైన అభిమానులు, కూటమి శ్రేణులు


కొనకళ్లను అభినందిస్తున్న ఎంపీలు బాలశౌరి, కేశినేని చిన్ని, మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, బోడే ప్రసాద్, వెనిగండ్ల రాము, యార్లగడ్డ వెంకట్రావు తదితరులు

కృష్ణలంక, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ అన్నారు. శనివారం ఆయన విజయవాడ ఆర్టీసీ భవన్‌లో ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ కార్మిక సంఘాలకు అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవంతో కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై తనకు అవగాహన ఉందని, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెడుతూ... సంస్థను లాభాల బాట పట్టించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సభకు అధ్యక్షత వహించిన మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... ఏపీఎస్ఆర్టీసీకి మంచి రోజులు వచ్చాయని, కార్మికుల సమస్యలు తెలిసిన నారాయణరావు సారథ్యంలో ఆర్టీసీ మరింత బలోపేతం అవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం విలీనం పేరుతో ఆర్టీసీని నష్టాల బాట పట్టించి కార్మికుల సమస్యలను గాలికి వదిలేసిందని విమర్శించారు. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి మాట్లాడుతూ... అజాత శత్రువైన కొనకళ్ల అందరితో స్నేహభావం కలిగి ఉంటారని, ఇద్దరం కలిసి పదేళ్లు ఎంపీలుగా పని చేశామని గుర్తు చేశారు. ఆయన హయాంలో ఆర్టీసీ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.


కొనకళ్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, కామినేని శ్రీనివాస్. పక్కన మంత్రి కొల్లు రవీంద్ర

వెలుగుబాట పట్టించాలి..

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ప్రస్తుతం అంధకారంలో ఉన్నదని, వెలుగు బాట పట్టించాల్సిన బాధ్యత కొనకళ్లపై ఉందన్నారు. కొనకళ్ల సామర్థ్యాన్ని గుర్తించి ముఖ్యమంత్రి ఆర్టీసీ ఛైర్మన్ బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... అన్ని ప్రాంతాలకు బస్సులు వెళ్లేలా, పేదలకు బస్సు ప్రయాణం మరింత సులభతరం అయ్యేలా కొనకళ్ల చర్యలు చేపట్టాలని ఆకాంక్షించారు.

చిత్తశుద్ధితో వరించిన పదవి..

మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ... కొనకళ్ల వ్యక్తిత్వం, ప్రజా సమస్యల పరిష్కారంపై ఆయనకున్న చిత్తశుద్ధి కారణంగానే ఆర్టీసీ ఛైర్మన్ పదవి దక్కిందన్నారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ.. నిరాడంబర వ్యక్తిత్వంతో ప్రజలకు విలువైన సేవలందించిన వ్యక్తి కొనకళ్ల అని కొనియాడారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. పార్టీ కోసం శ్రమించిన నారాయణరావుకు ఆర్టీసీ ఛైర్మన్ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ, వెనిగండ్ల రాము, బోడె ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, పంచకర్ల రమేష్‌బాబు, కామినేని శ్రీనివాస్, తెనాలి శ్రావణ్‌కుమార్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రామారావు తదితరులు పాల్గొన్నారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our LABBIPET BRANCH.

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT VV	50	2,00,000	1,00,00,000
LT V	50	1,00,000	50,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
FT D	40	50,000	20,00,000
FT B	40	5,000	2,00,000
TT VV	30	2,00,000	60,00,000
TT V	30	1,00,000	30,00,000
TT C	30	30,000	9,00,000
TT T	30	10,000	3,00,000
ST X	25	20,000	5,00,000

Please contact Branch Manager Mr. S.VENKATESH, for further details.
Mobile Nos. 8008444116, Land Line : 2474588 / 2476943

maxiVision SUPER SPECIALITY EYE HOSPITALS
Eyes Speak, We Listen
SMILE లేజర్ టెక్నాలజీ తో
15 నిమిషాల కంటే
తక్కువ సమయంలో కళ్ళ జోడు
నుండి శాశ్వత విముక్తి.
ఇప్పుడు విజయవాడలో

లాంచ్ ఆఫర్!
ఫ్లాట్ 20% తగ్గింపు *
20+ విద్యార్థులందరికీ
ప్రయోజనాలు
త్వరగా కోలుకోవడం
అద్దాలు లేని స్పష్టమైన చూపు 15 నిమిషాల్లో
6/6 స్పష్టమైన కంటి చూపు
మచ్చ / స్కార్ లేకుండా
కనిష్ఠంగా పొడి కంటి సమస్య
లేటెస్ట్ ఇన్వాసివ్ ప్రక్రియ
మాక్సివిజన్ యొక్క అడ్వాంటేజ్
30+ సంవత్సరాల క్లినికల్ ఎక్సలెన్స్
50+ ఆస్పత్రులు 5 రాష్ట్రాల్లో
250+ అనుభవజ్ఞులైన వైద్యులు
50 లక్షలు+ హ్యాపీ పేషెంట్స్
ఈరోజే మీ అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోండి!
9390 110 000
www.maxivisioneyehospital.com
మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్, హోటల్ D. V. మెనర్ ఎదురుగా, M. G. రోడ్, లబ్బీపేట, విజయవాడ - 520010. ఆంధ్రప్రదేశ్.
*షరతులు వర్తిస్తాయి

(c) eenadu

దసరా తిరుగు ప్రయాణాలకు గిరాకీ

ఈనాడు - అమరావతి



దసరా ప్రయాణాలపై ఈసారి మిశ్రమ స్పందన కనిపిస్తోంది. విజయవాడ నుంచి రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు వెళ్లే సర్వీసులకు రిజర్వేషన్లు వేగంగా కావడం లేదు. ఎక్కువ డిమాండ్ తిరుగు ప్రయాణాలకే ఉంది. ఇప్పటికే రోజువారీ తిరిగే సర్వీసులు దాదాపు నిండాయి. ప్రత్యేక బస్సులు ఇప్పుడిప్పుడే నిండుతున్నాయి. ఈ రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

విపరీతమైన డిమాండ్...

పండగకు వివిధ ప్రాంతాల నుంచి జిల్లాకు వచ్చిన వారు.. తిరిగి వెళ్లేందుకు బస్సులకు రిజర్వేషన్లు చేయించుకుంటున్నారు. దసరా మరుసటి రోజు ఆదివారం కావడంతో 13న ఎక్కువ మంది తమ సీట్లను రిజర్వు చేసుకున్నారు. మిగిలిన వారు 14వ తేదీ రాత్రి బుక్ చేసుకుంటున్నారు. ఈ రెండు రోజుల్లోనే అధిక ప్రయాణాలు ఉన్నాయి. రెగ్యులర్ సర్వీసులు.. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు 130, విశాఖపట్నం.. 87, తిరుపతి వైపు.. 70, రాయలసీమ ప్రాంతానికి 77 తిరుగుతుంటాయి. వీటిల్లో ఇప్పటికే దాదాపు 95 శాతం సీట్లు బుక్ అయ్యాయి. దీంతో పండగ ప్రత్యేక బస్సుల్లోనూ ముందస్తు రిజర్వేషన్లు మొదలయ్యాయి. రెండు, మూడు రోజుల్లో ఇవి కూడా నిండే వీలుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు.

ఇతర ప్రాంతాలకు అంతంతే..

ఇప్పటికే విద్యా సంస్థలకు దసరా సెలవులు ఇచ్చారు. అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు కూడా ప్రారంభమయ్యాయి. కానీ విజయవాడ నుంచి హైదరాబాద్, ఉత్తరాంధ్ర, తిరుపతి, రాయలసీమ ప్రాంతాలకు వెళ్లే రెగ్యులర్ సర్వీసుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయి. వీటికి పెద్దగా రిజర్వేషన్లు కావడం లేదు. ఈనెల 5వ తేదీ నుంచి పండగ ముందు రోజు వరకు చూస్తే.. అన్ని బస్సుల్లో సుమారు 70 శాతం పైగా సీట్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఈ ఏడాది భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. విజయవాడ చుట్టుపక్కల ఉత్తరాంధ్ర జిల్లాల వారు ఎక్కువ మంది ఉన్నారు. అయినా ఈసారి విశాఖపట్నం వైపు వెళ్లే బస్సులకు రిజర్వేషన్లు కావడం లేదు. గత నెలలో నగరాన్ని అతలాకుతలం చేసిన వరదల కారణంగా పలువురు ప్రయాణాలను వాయిదా వేసుకున్నట్లు భావిస్తున్నారు.

☛ ఇక్కడి నుంచి వెళ్తున్న వారిలో ఎక్కువ మంది విద్యార్థులే ఉన్నారు. విజయవాడ చుట్టుపక్కల జూనియర్ కళాశాలల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నారు. వీరంతా వేర్వేరు జిల్లాల నుంచి వచ్చి చదువుతున్నారు. కళాశాలలకు సెలవులు ఇవ్వడంతో శుక్రవారం నుంచి తమ ప్రాంతాలకు పయనమయ్యారు. విశాఖపట్నం, రాజమహేంద్రవరం, రాయలసీమ ప్రాంతాలకు భారీగా వెళ్లారు. ఈ మార్గాల్లో రెగ్యులర్ సర్వీసులు 150 నడుస్తుంటాయి. విద్యార్థులు సెలవులకు సొంత ఊళ్లకు వెళ్లిపోయారు. శుక్రవారం 45, శనివారం 36 ప్రత్యేక బస్సులు తిరిగాయి.

అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బీ బ్లాక్ మూడవ అంతస్తులోని ఈనాడు ఆఫీస్ వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (06 అక్టోబర్ 2024, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 80080 01686 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

★ **ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు.** రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలియచేసిన వాట్సాప్ ఫోన్ నంబర్లకు పంపవచ్చు.


విజయవాడ-కుప్పం నూతన సర్వీసుల ప్రారంభం

విజయవాడ బస్‌స్టేషన్, న్యూస్‌టుడే : అధునాతన సౌకర్యాలతో కూడిన రెండు నూతన ఇంద్ర బస్సులను శనివారం ఆర్టీసీ హౌస్ వద్ద ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు ప్రారంభించారు. ఈ బస్సులు ప్రతి రోజు విజయవాడలో రాత్రి 8.10 గంటలకు, కుప్పంలో సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరుతాయని జిల్లా ప్రజా రవాణాధికారి ఎం.వై దానం తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ (ఏ) బ్రహ్మానందరెడ్డి, విజయవాడ డిపో మేనేజర్ శర్మ, ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు, వివిధ అసోసియేషన్‌ల నాయకులు పాల్గొన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



ఇంద్ర బస్సులను ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ

ఐవీఆర్ఎస్ విధానంలో అభిప్రాయ సేకరణ



శ్రీదుర్గా సౌందర్యలహరి పుస్తకం ఆవిష్కరిస్తున్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కమిషనర్ సత్యనారాయణ, ఈవో రామారావు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : ఇంద్రకీలాద్రిపై నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలపై ఐవీఆర్ఎస్ విధానంలో భక్తుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఇటీవల సహస్రావధాని మాడుగుల నాగఫణి శర్మ చేసిన అవధానంలోని పద్యాలను 'శ్రీదుర్గా సౌందర్య లహరి' పేరుతో గ్రంథంగా తీసుకొచ్చారు. సదరు పుస్తకాన్ని ఇంద్రకీలాద్రిపై మీడియా పాయింట్ వద్ద శనివారం మంత్రి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, ఈవో రామారావు, ఈఈ రమాదేవి పాల్గొన్నారు.

2029 కల్లా న్యూయార్క్‌కు విమానం నడుపుతాం

త్వరలో నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ అభివృద్ధిపై సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బాలశౌరి, ఎంపీ కేశినేని చిన్ని, కలెక్టర్ డీకే బాలాజీ, డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి, ఎస్పీ గంగాధరరావు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: 2029 నాటికి విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి అమెరికాలోని న్యూయార్క్ నగరానికి విమాన సర్వీసు నడిపేలా లక్ష్యంగా పెట్టుకున్నట్లు విమానాశ్రయం అభివృద్ధి కమిటీ ఛైర్మన్, ఎంపీ వల్లభనేని బాలశౌరి పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన సలహా కమిటీ సమావేశంలో ఆయన కమిటీ వైస్ ఛైర్మన్, ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), కలెక్టర్ డీకే బాలాజీ, డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి, ఎస్పీ గంగాధరరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతికి ప్రముఖుల తాకిడి రోజురోజుకు మరింత పెరుగుతున్నందున వీలైనంత త్వరగా నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇప్పటికే వివిధ కారణాలతో ఆలస్యమైన టెర్మినల్ నిర్మాణ పనులను ముందస్తుగా నిర్ణయించిన 2025 జూన్ నాటికి ఎట్టి పరిస్థితుల్లో పూర్తిచేయాలన్నారు. ముంబయి సర్వీసును అహ్మదాబాద్ వరకు, విశాఖ సర్వీస్ కోల్‌కతా వరకు పెంచడంతో పాటు పర్యాటకంగా అభివృద్ధి కోసం సింగపూర్, థాయ్‌లాండ్, శ్రీలంకలకు సర్వీసులు నడపాలని కేంద్రం, విమానయాన సంస్థలను కోరినట్లు వెల్లడించారు. ఇక్కడి నుంచి దుబయ్‌కు ఎమిరేట్స్ సర్వీస్ వస్తే యూకే, అమెరికా, ఇతర దేశాలకు ప్రయాణికుల రాకపోకలకు మరింత సౌకర్యంగా ఉంటుందని కేంద్రానికి వివరించినట్లు చెప్పారు. కమిటీ వైస్ ఛైర్మన్, ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) మాట్లాడుతూ నూతనంగా నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనుల్లో వేగం మరింత పెంచాలని.. అవసరమైతే వారాంతపు సమీక్షలు నిర్వహించాలన్నారు. భద్రత నేపథ్యంలో విమానాశ్రయం ఆవరణలో ప్రత్యేక పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ గంగాధరరావు కమిటీని కోరారు.



ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవన నమూనా

నిర్వాసితులు, ఇతర సమస్యల పరిష్కారం..

విమానాశ్రయ విస్తరణలో భాగంగా స్థలాలు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఇచ్చిన హామీలను సత్వరమే నెరవేర్చాలని సలహా కమిటీ నిర్ణయించింది. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, ఏలూరు కాలువపై పైవంతెన నిర్మాణం, కాలువ మళ్లింపు, ప్రైవేట్ లేఔట్ బాధితులకు అజ్జంపూడిలో ప్రత్యామ్నాయ స్థలం కేటాయింపు సహా ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించింది.

రైతుల అభ్యున్నతికి కృషి చేస్తా



మాట్లాడుతున్న సుబ్బారెడ్డి. వేదికపై కొనకళ్ల నారాయణ, మంత్రి జనార్దన్‌రెడ్డి, డిల్లీరావు తదితరులు

రామవరప్పాడు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారంతో రైతుల అభ్యున్నతికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ మన్నే సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులోని విత్తనాభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయంలో కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి తనకు ఈ బాధ్యతలు అప్పగించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి బి.సి. జనార్దన్‌రెడ్డి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వ్యవసాయానికి పెద్ద పీట వేస్తోందన్నారు. డైరెక్టర్లుగా జగదీశ్వరీ, కమతం కాటమయ్యలు బాధ్యతలు స్వీకరించారు. వ్యవసాయ శాఖ కమిషనర్ డిల్లీరావు, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, నంద్యాల జిల్లా తెదేపా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్, డోన్ నియోజకవర్గ తెదేపా నాయకులు, కార్యకర్తలు, విత్తనాభివృద్ధి సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నదీ తీరాన పర్యాటక శాఖ భారీ కార్యక్రమం

ఈ నెల 11, 12, 13 తేదీల్లో నిర్వహణ



ఘాట్ వద్ద ముమ్మరంగా ఏర్పాట్లు

భవానీపురం, న్యూస్‌టుడే : దసరా నేపథ్యంలో కృష్ణానది ఒడ్డున పున్నమి ఘాట్ వేదికగా ఏపీ పర్యాటక శాఖ అధికారులు భారీ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఒడ్డున ఉన్న స్థలంలో ఈ నెల 11, 12, 13 తేదీల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 11న మహిళలకు సంబంధించి సదస్సు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఆ కార్యక్రమానికి ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సతీమణులు హాజరవుతారని సమాచారం. 12న దసరా నేపథ్యంలో భారీ కార్యక్రమం జరగనుంది. కృష్ణానదికి హారతులు ఇవ్వనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. డ్రోన్ షో, లేజర్ షోలు జరుగుతాయని అధికారులు పేర్కొన్నారు. ఆకాశంలో మిరుమిట్లు గొలిపేలా భవానీ ద్వీపం వద్ద నుంచి బాణసంచాను భారీ ఎత్తున కాల్చనున్నారు. 13న ముగింపు కార్యక్రమం ఉంటుంది. ప్రస్తుతం ఘాట్ వద్ద వేదిక, ఇతర ఏర్పాట్లు చేస్తున్నారు. ఒకటి, రెండు రోజుల్లో కార్యక్రమాలకు సంబంధించి పూర్తి సమాచారం తెలియజేస్తామని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. దీనిపై చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు.

కార్పెట్‌పై కార్లు.. కాళ్లు కాలుతూ భక్తులు



కార్పెట్‌పై నిలిపిన కారు.. ఎండలో సిమెంట్ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న భక్తులు



దసరా శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారి దర్శనానికి భక్తులు తరలివస్తున్నారు. ఎండలో వారి కాళ్లు కాలకుండా ఘాట్ రోడ్డులో ఓం మలుపు నుంచి కార్పెట్ ఏర్పాటు చేశారు. కొంతమంది వీఐపీల వాహనాలు ఓం మలుపు దాటి గుడిముందు వరకూ తీసుకెళ్తున్నారు. తరువాత వాహనాలను తెచ్చి కార్పెట్‌లపై నిలిపేస్తున్నారు. దీంతో సిమెంట్ రోడ్డుపై కాళ్లు కాలుతూ భక్తులు పరుగులు తీస్తున్నారు. కార్ల టైర్లు కాలకుండా కార్పెట్లపై పెడితే భక్తులు ఇబ్బంది పడుతున్నారని, ఆలయ అధికారులు, సిబ్బంది దీనిపై దృష్టిసారించి సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. **- ఈనాడు, అమరావతి**

అవగాహనతోనే అడ్డుకట్ట..!

సైబర్ నేరాలపై వినూత్న ప్రచారం



ప్లకార్డులతో స్కేటర్లు

దసరా ఉత్సవాలకు విచ్చేస్తున్న భక్తులకు అవగాహన కలిగించేందుకు విజయవాడ పోలీసులు 'సైబర్ మారథాన్' నిర్వహిస్తున్నారు. పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. శనివారం పలువురు స్కేటర్లు 'ఐ యామ్ సైబర్ సిటిజన్' ప్లకార్డులు చేతపట్టుకుని ర్యాలీ చేశారు. వినాయకుడి గుడి నుంచి కుమ్మరిపాలెం వరకు ఈ ప్రదర్శన కొనసాగింది. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ఇతర సమస్యలు తెలియజేసే ప్లకార్డులతో అవగాహన కలిగిస్తూ అందరినీ ఆకర్షించారు. **- న్యూస్‌టుడే, విజయవాడ నేరవార్తలు**

పట్టభద్రుల ఓటు నమోదుకు ప్రత్యేక కేంద్రం



మాట్లాడుతున్న విద్యాసాగర్. పక్కన సత్యనారాయణరెడ్డి, రమేష్, సతీష్, రాజబాబు తదితరులు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల నమోదుకు గాంధీనగర్ ఎన్జీవో భవన్‌లో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ తెలిపారు. పట్టభద్రులైన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నమోదుకు నవంబరు 6వ తేదీ వరకు అవకాశం ఉందని చెప్పారు. శనివారం అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులతోపాటు పట్టభద్రులైన కుటుంబ సభ్యులను ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగులకు సంఘం నాయకులు, ఈసీ సభ్యులు సమాచారం తెలియజేసి, చైతన్యపరచాలని కోరారు. ఫారం 18 తదితర పత్రాలన్నీ అందుబాటులో ఉంటాయని తెలిపారు. జిల్లాలోని అన్ని తాలూకా కేంద్రాల్లోని ఎన్జీవో హోమ్‌లోనూ ఈ సదుపాయం ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు డి.సత్యనారాయణరెడ్డి, పి.రమేష్, సతీష్, ఎం.రాజబాబు, బి.వి.రమణ, డి.విశ్వనాథ్, సీవీఆర్ ప్రసాద్, నజీరుద్దీన్, పి.రాజశేఖర్, వి.వి.ప్రసాద్, శ్రీనివాస్, మధుసూదన్, శివశంకర్, రామాంజనేయులు, శివలీల, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

జగన్మాతకు మంగళ సూత్రాలు.. హంసపీఠం బహూకరణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మకు ఇద్దరు దాతలు బంగారు మంగళ సూత్రాలు, వెండి హంసపీఠాన్ని అలంకరణ నిమిత్తం శనివారం అందజేశారు. ప్రకాశం జిల్లా కొండెపి పట్టణానికి చెందిన అంకురయ్య చిరు వ్యాపారి. జగన్మాతపై అచంచలమైన భక్తితో ఏటా పట్టణంలో దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అమ్మవారికి ఏదైనా చేయాలని తలంపుతో వేద పండితుడు శ్రీనివాసశాస్త్రిని సంప్రదించగా మంగళసూత్రాలు అయితే నిత్యం అలంకరణకు వినియోగించే అవకాశం ఉంటుందని చెప్పారు. శక్తికి మించిన భారమైనప్పటికీ అమ్మపై ఉన్న విశ్వాసంతో రూ.18లక్షల విలువైన మంగళ సూత్రాలను బహూకరించినట్లు దాత కుటుంబం తెలిపింది. దేవస్థానం ఈవో రామారావు, సీపీ రాజశేఖర్ బాబు మంగళసూత్రాలను దాత కుటుంబం నుంచి స్వీకరించారు.

☛ గుంటూరుకు చెందిన చేబ్రోలు రాజకుమారి 6 కిలోల బరువున్న వెండి హంసపీఠాన్ని శనివారం అందజేశారు. జగన్మాత దుర్గమ్మ మూల విరాట్ వద్ద హంసపీఠాన్ని ఉంచి పూజ చేసిన అనంతరం దానిని వైదిక కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టుబోర్డు మాజీ సభ్యుడు పద్మశేఖర్ పాల్గొన్నారు.

డూప్లికేట్ పత్రాలకు దరఖాస్తులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల ఎస్ఎస్‌సీ, ఓఎస్ఎస్‌సీ, ఒకేషనల్, డీ.ఈఎల్.ఈడీ, టీటీసీ తదితర ధ్రువపత్రాలు తడిసి పాడైపోయిన అభ్యర్థులు డూప్లికేట్ పత్రాల కోసం ఈ నెల 12వ తేదీలోపు ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చునని జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు శనివారం తెలిపారు. దరఖాస్తుదారుడి చిరునామాతో పాటు సొంత డిక్లరేషన్, ఆధార్ కార్డు జెరాక్స్ (నివాసం చిరునామా కోసం), కావాల్సిన ధ్రువపత్రాల నకళ్ల కాపీ (ఉంటేనే)ని జిల్లా విద్యాశాఖాధికారి పేరుతో పెట్టుకున్న దరఖాస్తులను సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయాలని కోరారు. అక్కడ నుంచి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి అవి చేరుతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 585 (వాణిజ్య & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.84/-.

నీటి సంపులో పడి బాలుడి మృతి



కార్తీక్ (పాత చిత్రం)

కంచికచర్ల, న్యూస్‌టుడే: ఆడుకుంటూ వెళ్లి నీటి సంపులో పడడంతో బాలుడు మృతి చెందిన ఘటన శనివారం కంచికచర్లలో చోటుచేసుకుంది. బాలుడి బంధువుల వివరాల ప్రకారం.. కంచికచర్ల అరుంధతీ కాలనీకి చెందిన జల్లి బుల్లియ్య దంపతులు కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఆ దంపతుల కుమారుడు కార్తీక్(5) శనివారం ఉదయం ఆడుకుంటూ ఎదురింట్లో ఉన్న నీటి సంపు వద్దకు వెళ్లాడు. నీటి సంపుపై ఉన్న ప్లాస్టిక్ రేకుపై ఎక్కి ఆడుకుంటూ ఉండగా రేకు విరగడంతో అందులో పడిపోయాడు. సంపు నిండా నీరు ఉండి లోతుగా ఉండడంతో బాలుడికి కాళ్లు అందక నీట మునిగిపోయాడు. బాలుడు కనిపించకపోవడంతో వెతుకుతున్న తల్లిదండ్రులు సంపు వద్ద గమనించే సరికి బాలుడు మృతి చెంది ఉన్నాడు. ఆటలాడుకునే ఒక్కగానొక్క కొడుకు మృత్యువాత పడడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు.

ప్రజల్లోకి 'శాప్' కార్యకలాపాలు



మాట్లాడుతున్న రవినాయుడు. పక్కన గిరీశ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్) నిర్వహించే పనులన్నీ ప్రజల్లోకి వెళ్లాలని ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో శనివారం ఎండీ పీఎస్ గిరీషాను ఆయన కలిశారు. అనంతరం శాప్ కార్యకలాపాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఛైర్మన్‌కు ఆయన వివరించారు. తరువాత జిల్లా క్రీడాప్రాధికార సంస్థ (డీఎస్ఏ)ల పనితీరు, మైదానాలు, క్రీడాకారులకు సదుపాయాలు, నిధులు, పాలసీలు, జీవోలు తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ.. శాప్‌లో గతంలో, ప్రస్తుతం, రానున్న కాలంలో చేయబోయే పనుల వివరాలు ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తామని తెలిపారు. క్రీడాకారులు, ప్రజలకు శాప్ జవాబుదారీతనంతో పని చేస్తుందనే విషయం తెలియాలన్నారు. క్రీడారంగానికి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, గత ప్రభుత్వ పొరపాట్లను సరిదిద్దుతూ శాప్‌ను ముందుకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు. శాప్ వెబ్‌సైట్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. ఎండీ గిరీశ మాట్లాడుతూ ఛైర్మన్ సూచనలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన క్రీడల అధికారి ఎస్.వెంకట రమణ, ఇంజినీరింగ్ విభాగం ఈఈ సిద్ధయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో శ్రమజీవులు ఉపాధ్యాయులే



మోహనరావు దంపతులను సత్కరిస్తున్న తాతయ్య, లక్ష్మణరావు తదితరులు

జగ్గయ్యపేట: సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులే నిరంతర శ్రమజీవులని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, ఎంఎల్సీ కేఎస్ లక్ష్మణరావులు అన్నారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అప్టా డెమోక్రటిక్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జగ్గయ్యపేటలో శనివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయుల పురస్కార ప్రదానోత్సవంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అప్టా జగ్గయ్యపేట నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కాలేషా అధ్యక్షతన జరిగిన ఈ సభలో వారు మాట్లాడుతూ. . ఉపాధ్యాయులంతా సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్‌కలాం వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన 15 మంది ఉపాధ్యాయులను, జిల్లాలో 21 మందిని, నియోజకవర్గంలో 73 మంది ఉపాధ్యాయులకు విద్యాసేవ పురస్కారాలను అందించారు. కేడీసీసీబీ మాజీ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఎంఈఓలు చిట్టిబాబు, నాగరాజు, అప్టా డివిజన్ ప్రతినిధులు రమేష్, బాలాజీ, భరద్వాజ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బజాజ్ సీఎన్‌జీ ద్విచక్ర వాహనం ఆవిష్కరణ



ద్విచక్రవాహనంపై ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, అనూరాధ. చిత్రంలో ప్రతినిధులు

బెంజిసర్కిల్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : కాలుష్యం, ఖర్చు తగ్గించుకోవాలంటే పర్యావరణ హిత ద్విచక్రవాహనాలను వినియోగించాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. బెంజి సర్కిల్‌లోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాలులో శనివారం వరుణ్ బజాజ్ 25వ వార్షికోత్సవం నిర్వహించారు. తొలి సీఎన్‌జీ ద్విచక్రవాహనం బజాజ్ ఫ్రీడమ్ 125ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వరుణ్‌బజాజ్ కొన్నేళ్లుగా నాణ్యమైన సేవలు అందిస్తూ వినియోగదారుల ఆదరణ పొందుతోందని పేర్కొన్నారు. వరుణ్ బజాజ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ.. 25 ఏళ్లలో ఇప్పటివరకు 3.75 లక్షల ద్వి, త్రిచక్ర వాహనాలను విక్రయించామని, 20.5 లక్షల మంది వినియోగదారులకు సేవలందించామని వెల్లడించారు. బజాజ్ ఫ్రీడమ్ ద్విచక్ర వాహనానికి రెండు ట్యాంక్‌లున్నాయని, ఒకటి పెట్రోలు, మరొకటి సీఎన్‌జీకి వాడొచ్చని తెలిపారు. బజాజ్ ఆటో రీజనల్ మేనేజర్ (సేల్స్) సి.ఎస్.కరుణాకరన్, ఆటో రీజనల్ మేనేజర్ (సర్వీస్) సచిన్ జైన్, ఏరియా సేల్స్ మేనేజర్ సాదత్ బాషా, ఏఎస్ఎం అశోక్‌రెడ్డి, జీఎం పద్మజ పాల్గొన్నారు. ద్విచక్రవాహనాన్ని రామ్మోహన్, జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ అనూరాధ, తెదేపా యువనేత గద్దె క్రాంతి కుమార్ ఆవిష్కరించి కొనుగోలుదారులకు తాళాలు అందించారు.

సెల్‌పాయింట్‌లో రజతోత్సవం, దసరా ఆఫర్లు

విశాఖపట్నం (కార్పొరేషన్), న్యూస్‌టుడే: మొబైల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల రిటైలర్ సెల్‌పాయింట్ ఇండియా లిమిటెడ్ రజతోత్సవం, దసరా పండుగ సందర్భంగా అద్భుతమైన ఆఫర్లు ప్రకటించింది. లక్కీడ్రాలో మోటార్‌బైక్‌లు, మొబైల్‌ఫోన్లు బహుమతులుగా గెలుచుకోవచ్చని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మోహన్‌ప్రసాద్ పాండే తెలిపారు. డెబిట్‌కార్డు, ఈఎంఐ, క్రెడిట్ కార్డు ఈఎంఐలతో సహా వడ్డీలేని సులభమైన పద్ధతిలో చెల్లించే సదుపాయం కల్పించారు. ఒప్పో ఎఫ్ 27 5జి సిరీస్, రెనో 12ప్రో 5 జి కొనుగోలుపై రూ.10లక్షల వరకు పొందే అవకాశం, కొన్ని ఎంపిక చేసిన ఉత్పత్తులపై రూ.20వేల వరకు తగ్గింపు, భాగస్వామ్య బ్యాంకుల ద్వారా 10శాతం వరకు తక్షణ క్యాష్ బ్యాక్ సదుపాయం, అప్‌గ్రేడ్, మార్పిడి చేయడం ద్వారా రూ.20వేల వరకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు. శ్యామ్‌సంగ్, ఎంఐ, ఎల్‌జీ, సోనీ, వర్ల్‌పూల్, హయర్, ఏస్ వంటి ప్రముఖ బ్రాండ్ల ఉత్పత్తులపై 50శాతం వరకు తగ్గింపు, అన్ని బ్రాండ్ల యాక్సెసరీస్‌పై 60శాతం తగ్గింపు పొందవచ్చని తెలిపారు. సెల్‌పాయింట్ అన్ని రిటైల్ అవుట్‌లెట్స్‌లో, ఆన్‌లైన్ వేదికపై ఆఫర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ. 7 - ఉ. 9
టెస్ట్ డ్రైవ్	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం సినిమా	మ. 2 - సా. 5
ఈ టాప్-20	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

తిరువూరు

● తిరువూరు ● మైలవరం

సూపర్-6 పథకాలు అమలు చేయండి


మాట్లాడుతున్న సీపీఐ జిల్లా నాయకుడు కృష్ణయ్య

విస్సన్నపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరించిందని సీపీఐ నాయకులు విమర్శించారు. విస్సన్నపేటలో శనివారం జరిగిన సీపీఐ మండల కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు టి.కృష్ణయ్య, నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కే.నాగుల్ మీరా, మండల కార్యదర్శి ఎం.త్యాగరాజు మాట్లాడారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటు పరం చేయకుండా ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్డీయే కూటమి ఇచ్చిన హామీ మేరకు సూపర్-6 పథకాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

స్వర్గపురి వాహనం కొనుగోలుకు రూ.లక్ష విరాళం


తోసా సభ్యులకు చెక్కు అందజేస్తున్న దాత డాక్టర్ రామకోటేశ్వరరావు

తిరువూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని మునుకుళ్ల దారిలో పోతుల చెరువు వద్ద ఉన్న హిందూ శ్మశాన వాటికకు (స్వర్గపురి) పార్థివదేహాలను తరలించేందుకు అవసరమైన వాహనం కొనుగోలుకు తిరువూరుకు చెందిన వైద్యుడు తాళ్లూరి రామకోటేశ్వరరావు శనివారం రూ.లక్ష విరాళం అందించారు. వితరణ చెక్కును తిరువూరు పూర్వ విద్యార్థుల సంఘం (తోసా) సభ్యులు రవికుమార్, శ్రీనివాస్, మురళీకృష్ణ, కృష్ణాంజనేయులు, మోహన్ రావు, రహీం, నరసింహారావు తదితరులకు అందజేశారు.

సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: దసరా సెలవుల్లో తరగతులు నిర్వహించే ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.గోపీనాయక్ శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోకుండా తరగతులు నిర్వహించడంతో విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారన్నారు. డీఈవో, ఆర్ఐవో తనిఖీలు నిర్వహించి తరగతులు నిర్వహించే విద్యాసంస్థల గుర్తింపును రద్దుచేయాలని కోరారు.

మంచిదే అంతిమ విజయం

కంచికచర్ల, న్యూస్‌టుడే: చెడుపై మంచిదే అంతిమ విజయమని, దానికి ప్రతీకగానే మనం విజయ దశమి చేసుకుంటామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా కంచికచర్ల పోలీస్ స్టేషన్‌లో శనివారం నిర్వహించిన ఆయుధ పూజకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడారు. దుష్టశక్తుల నుంచి ప్రజలను కాపాడే అమ్మవారిలానే పోలీసు వ్యవస్థ కూడా ప్రజలను కాపాడాలన్నారు. సీఐ చవాన్, ఎస్సై రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ తెదేపా కార్యకర్తల సమావేశం నేడు

తిరువూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గ తెదేపా కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు పట్టణంలో రాజుపేట శ్రీరస్తు కల్యాణ మండపంలో నిర్వహిస్తారని ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు కార్యాలయం నుంచి శనివారం ప్రకటన వెలువడింది. ఎంపీ కేశినేని శివనాథ్, పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, పార్టీ జిల్లాధ్యక్షుడు నెట్టెం రఘురామ్, పార్టీ జోన్-3 సమన్వయకర్త మంతెన సత్యనారాయణరాజు, నియోజకవర్గ పరిశీలకుడు సీహెచ్.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.దేవదత్ పాల్గొంటారని ప్రకటనలో పేర్కొన్నారు. గత పది రోజులుగా నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి సమన్వయంతో ముందుకు సాగించేందుకు అధిష్ఠానం ఆదేశంతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది.

చివరి చేలకూ నీళ్లు

- మధిర శాఖ కాల్వకు విడుదలైన సాగర్‌జలాలు
- రైతుల్లో నెలకొన్న ఆనందాలు

ఈనాడు కథనానికి స్పందన

గంపలగూడెం, న్యూస్‌టుడే

ఎన్నెస్పీ రెండో జోన్ పరిధిలోని మధిర బ్రాంచి కెనాల్ ఆయకట్టులో ఎండిపోతున్న పంటలకు నీటి తడులు అందించేందుకు శనివారం సాగర్‌జలాలు విడుదలయ్యాయి. ఇప్పటిదాకా సాగు చేసిన వరి, పత్తి, మిరప పంటలకు నెల రోజులుగా నీటి సరఫరా లేక ఎండుముఖం పట్టాయి. అక్కడక్కడా మడుగుల్లో నిల్వ ఉన్న కొద్దిపాటి నీటిని చమురు యంత్రాలతో తోడి దూరాభారమైనా భరిస్తూ వరికి నీటి తడి అందిస్తున్నారు. సెప్టెంబరు రెండో పక్షం నుంచి సాగునీటి కోసం ఆశగా ఎదురు చూస్తున్న కర్షకులకు శనివారం విడుదలైన సాగర్‌జలాలతో ఊపిరి పోసినట్లయింది.


పైర్లకు పైపులు ద్వారా నీటి తడులు అందిస్తున్న రైతు


గంపలగూడెం సెక్షన్ పరిధిలోని నియంత్రిక వద్దకు చేరిన నీరు

సమస్యపై స్పందించారిలా..

ఈ ఏడాది ఖరీఫ్‌లో మధిర బ్రాంచి కెనాల్‌కు ఆగస్టు మూడో వారంలో మొదటిగా, సెప్టెంబరు 27న రెండోసారి సాగర్‌జలాలు విడుదలయ్యాయి. అయితే మధిర బ్రాంచి కెనాల్‌లో కల్లూరు సెక్షన్ పరిధిలోని 20వ కి.మీ లోపు పంటలకు మాత్రమే సరఫరా జరిగింది. 23వ కి.మీ దిగువన ఉన్న గంపలగూడెం, పెనుగొలను సెక్షన్ పరిధిలోని మేజర్లకు చుక్కనీరు రాకుండా తెలంగాణ అధికారులు కట్టడి చేశారు. దీనిపై ఈ నెల 3న ఈనాడులో 'చివరికి అందని సాగర్‌జలాలు' శీర్షికతో కథనం ప్రచురితమవగా..స్పందించిన ఎన్నెస్పీ తిరువూరు సబ్ డివిజన్ డీఈఈ కె.రామ్‌దాసు తెలంగాణ అధికారులతో మాట్లాడారు. గంపలగూడెం, పెనుగొలను సెక్షన్ల పరిధిలో సాగు చేసిన పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో తక్షణమే సాగర్‌జలాలు సరఫరా చేయాల్సిన అవసరాన్ని వివరించారు. దీంతో శనివారం దిగువకు విడుదల చేశారు.

మరో వారం రోజుల పాటు

ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కప్పలబంధం నియంత్రిక నుంచి శనివారం మధిర బ్రాంచి కెనాల్‌కు 954 క్యూసెక్కులు విడుదల చేసినట్లు ఏఈ మహేష్ తెలిపారు. మండల సరిహద్దులోని 23వ కి.మీ వద్దకు 220 క్యూసెక్కులు చేరాయి. దిగువన మేజర్ల వారీగా గంపలగూడెం 30, ఊటుకూరు 50, పెద్దకొమిర 30, నిదానపురం 10 క్యూసెక్కులు చొప్పున సరఫరా చేస్తున్నారు. మరో వారం రోజుల వరకు సాగర్‌జలాలు సరఫరా ఉంటుందని డీఈ రామ్‌దాస్ న్యూస్‌టుడేకి తెలిపారు.

పంటలకు ఊపిరి పోశారు



మధిర శాఖ కాల్వ ఆయకట్టులో వరి, పత్తి, మిరప పంటలు పదెకరాల్లో సాగు చేశాను. నెల రోజులుగా సాగర్ జలాలు సరఫరా చేయలేదు. మండుతున్న ఎండలకు భూమిలో తేమ లేక పంటలు నిలువునా ఎండిపోతున్నాయి. సాగు నీటి కొరతతో ఇక్కట్లు పడుతున్న తరుణంలో కాల్వకు నీళ్లు విడుదల చేసి పంటలకు ఊపిరి పోశారు.

- చెన్నా కృష్ణారావు, గాదెవారిగూడెం రైతు



గంపలగూడెం : తోటమూలలో మహిళల పూజలు


ఎ.కొండూరు : దీపాపు శ్రీరామమందిరంలో


విస్సన్నపేట : పుట్రేల మారెమ్మ గుడిలో


తిరువూరు ఎన్నెస్పీ కాలనీలో



గంపలగూడెం : గుళ్లపూడిలో


ఎ.కొండూరు : కంభంపాడు వాసవీ కల్యాణ మండపంలో


గంపలగూడెం : బతుకమ్మ సంబరాల్లో మహిళలు


మైలవరంలో..

అఖిలాండేశ్వరి.. అభయస్వరూపిణి


మైలవరం : శాకంబరీ దేవిగా..


జి.కొండూరు బీసీ కాలనీలో..


ఇబ్రహీంపట్నంలో

తిరువూరు మైలవరం నియోజకవర్గాల్లో దేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మూడో రోజైన శనివారం జగన్మాత ప్రతిమలను భక్తులు అన్నపూర్ణాదేవిగా, ధైర్యలక్ష్మి, గాయత్రీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుంకుమ పూజల్లో అధిక సంఖ్యల్లో మహిళలు పాల్గొన్నారు. నిర్వాహకులు ప్రసాదాలు పంపిణీ చేశారు.

- న్యూస్‌టుడే బృందం


ఇబ్రహీంపట్నంగ్రామీణం: కొటికలపూడిలో



ఎన్టీటీపీఎస్ అభయసాయి మందిరంలో


రెడ్డిగూడెం : అలివేలు మంగాపురంలో మహిళల పూజలు

డిసెంబరులో 'బిగ్ భారత్ క్రికెట్ లీగ్' టోర్నీ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఐపీఎల్ తరహాలో 'బిగ్ భారత్ క్రికెట్ లీగ్ (బీబీఎల్) క్రికెట్ టోర్నీని డిసెంబరులో విశాఖలో నిర్వహిస్తామని బీబీఎల్ వ్యవస్థాపకుడు చారుణ్య సాయి తెలిపారు. టోర్నీ లోగో, పోస్టర్‌ను శనివారం ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆవిష్కరించారు. లీగ్‌లో మొత్తం వంద జట్లు పాల్గొంటాయని నిర్వాహకులు ఎంపీకి వివరించారు.

శ్రద్ధాంజలి


శ్రీ కొడాలి శేషగిరిరావు గారు
AAE(Retd.) /APGENCO

శ్రీ కొడాలి శేషగిరిరావు గారు ది. 26-09-2024 గురువారం నాడు స్వర్గస్థులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ...

ది రిటైర్డ్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్, విజయవాడ-10.

బహిరంగ ప్రకటన

నా క్లయింటున్నూ, N.T.R. జిల్లా, జి.కొండూరు మండలం కొండూరు గ్రామ నివాసి శాగం శివ రామిరెడ్డి గారి కుమార్తె చింతల చిన వెంకట నారాయణ రెడ్డి గారి భార్య శ్రీమతి చింతల లీలావతి గారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింటున్నూ, వారి జాయింటు కుటుంబసభ్యులు వారి జాయింటు కుటుంబ ఆస్తులను పంచుకునే క్రమంలో ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తి సుమారు 0.45 సెంట్లు భూమిని వారి కుటుంబసభ్యుల యొక్క ఉత్తర క్రియలు నిర్వహించుటకు, స్మృతి చిహ్నములు ఏర్పాటు చేసుకొనుటకు జాయింట్‌గా ఉంచుకొని మిగతా ఆస్తులను మాత్రమే పంచుకొనుట జరిగినది. దరిమిలా మా క్లయింట్ జాయింట్ కుటుంబసభ్యులైన కొందరి అంత్యక్రియలు, స్మారక కట్టడాలు అందులో నిర్మాణం చేయడం జరిగినది.

ఇట్టి స్థితిలో నా క్లయింట్‌కు సోదరులైన శ్రీ శాగం శంకర్ రెడ్డి గారు సదరు ఆస్తిని తన రాజకీయ పలుకుబడితో తన స్వంత ఆస్తిగా రెవెన్యూ రికార్డు సృష్టించుకొని ఇతరులకు అమ్మివేయుటకు ప్రయత్నించుచున్నట్లు మా క్లయింట్‌నకు తెలియవచ్చినది. కావున క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తి నా క్లయింట్ యొక్క జాయింట్ కుటుంబ ఆస్తి అని, జాయింట్ కుటుంబసభ్యుల ఉత్తర క్రియలకు, స్మృతి చిహ్నాలకు కేటాయించబడి వినియోగించపడుచున్నదని ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయుచూ, శ్రీ శాగం శంకర్‌రెడ్డి గారికి కానీ, మరెవ్వరికీ అందు పూర్తి హక్కులు లేవని, సదరు భూమిపై జరుగు క్రయ విక్రయ వగైరా లావాదేవీలు చట్టరీత్యా చెల్లనేరవని నాక్లయింటూ, ఇతర జాయింట్ కుటుంబసభ్యుల చట్టబద్ధమైన హక్కులను బైండ్ చేయజాలవని తెలియ జేయుచున్నాము.

షెడ్యూలు : N.T.R. జిల్లా, జి. కొండూరు మండలం కొండూరు గ్రామ R.S. No. 213/7 ద్వారా Ac. 0.45 సెంట్లు ఉత్తర క్రియల కొరకు కేటాయించిన భూమికి హద్దులు. **తూర్పు :** ద్వారంపూడి సుధారాణి వగైరాలు, **దక్షిణం :** నడక దారి మరియు శాగం నరసారెడ్డి, **పడమర :** సాధు వెంకటరెడ్డి వగైరాలు, **ఉత్తరం :** జిల్లా పరిషత్ హైస్కూలు.

A.D. PRASAD, M.A. (P.P.M) L.L.B., Advocate
Cell : 98482 14992
MYLAVARAM - 521230. E-Mail : vakilprasad.ayyapu@gmail.com
తేది : 06-10-2024

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

కళాశాల విద్యార్థులకు పోటీలు

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక ఎల్‌హెచ్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - 2047 కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా.ఇళ్లా రవి శనివారం ప్రారంభించారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ జీవన ప్రమాణాలు మెరుగు పడడానికి అత్యంత ప్రధానమైన అంశాల గురించి విద్యార్థులు మాట్లాడారు. ఆర్థిక అభివృద్ధి, వైద్యం విద్యా రంగం, పారిశ్రామిక రంగంలో ప్రపంచంతో పోటీ పడగలిగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ప్రసంగించారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ ఇళ్లా రవి

చౌక బియ్యం పట్టివేత


పోలీసుల అదుపులో బియ్యం వాహనాలు

జి.కొండూరు, న్యూస్‌టుడే: మండలంలో చౌక బియ్యం అక్రమ రవాణాపై నిఘా కొరవడడంతో అక్రమార్కులు పేట్రేగిపోతున్నారు. గత అర్ధరాత్రి చెవుటూరు శివారు ప్రాంతంలో బొలెరో వాహనంలో తీసుకొచ్చిన బియ్యాన్ని డీసీఎం వ్యాన్‌లో ఎక్కిస్తున్నారని జి.కొండూరు ఎస్సై సతీష్‌కుమార్‌కు సమాచారం అందింది. దీంతో ఎస్సై తన సిబ్బందితో అక్కడికి చేరుకొని రెండు వాహనాలను జి.కొండూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సుమారు నాలుగున్నర టన్నుల ఉన్న ఈ చౌకబియ్యం వివరాలను పీడీఎస్ డీటీ మాధవిలతకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు.

'వైకాపా అభ్యర్థిని గెలిపించాలి'

విస్సన్నపేట: కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండలంలో పట్టభద్రులతో ఓటు హక్కు కోసం దరఖాస్తు చేయించాలని నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి నల్లగట్ల స్వామిదాసు పార్టీ నాయకులకు సూచించారు. విస్సన్నపేటలో శనివారం మండల పార్టీ నాయకులతో సమావేశమైన ఆయన జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో వైకాపా అభ్యర్థి కోనూరు గౌతమరెడ్డి విజయానికి కృషి చేయాలన్నారు. నాయకులు బి.లోకేశ్వరరెడ్డి, దుర్గారావు, కుటుంబరావు, రాణి, లక్ష్మయ్య, జయకర్ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ ప్లాట్స్ అమ్మబడును

తిరువూరు ఫ్యాక్టరీ సెంటర్‌లో గల గుళ్ళపల్లి ఎన్‌క్లేవ్ వెనుక రోడ్డులో గల అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్స్ అమ్మబడును.
సంప్రదించవలసిన ఫోన్ నెం : 99516 58333

ఇంటర్న్‌షిప్‌లతో నైపుణ్యాలు

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక డాక్టర్. ఎల్‌హెచ్ఆర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేస్తున్న ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌ను సమగ్రశిక్ష రాష్ట్ర ఇంటర్న్‌షిప్ అధికారులు దీపికారాణి, జీసీడీఓ శాంతిలు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వరుణ్ మోటార్స్ రమేష్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ కోర్సులు, ఇంటర్న్‌షిప్ వల్ల వర్కింగ్ స్కిల్స్ పెంచుకోవచ్చని, అవి ఉన్నత విద్యకు దోహదపడతాయన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ ఎ.శ్యామ సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూత

కొండపల్లి, న్యూస్‌టుడే: పీవీకే ట్రస్ట్ ఆధ్వర్యంలో భీమరాజు గుట్ట, వైఎస్ఆర్‌కాలనీలలోని వరద బాధితులకు ట్రస్ట్ ఛైర్మన్ పచ్చిగోళ్ల వెంకటరత్నం నిత్యావసరాలు, ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో రాజేష్, ప్రదీప్, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కొండపల్లి, న్యూస్‌టుడే: తెదేపా కార్యకర్త ప్రసాదరావు అస్వస్థతకు గురై తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నాడని సామాజిక మాధ్యమాల్లో వచ్చిన పోస్టుకు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ చేయూతనిచ్చారు. రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారని పార్టీ నాయకులు తెలిపారు.

శేషాచల శ్రీనివాసుడికి ప్రత్యేక అలంకరణ

పెనుగొలను(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని పెనుగొలను సమీప మెట్టగుట్ట శేషాచల శ్రీనివాసస్వామి ఆలయంలో శనివారం మూలవిరాట్‌ను అర్చకులు శ్యామ్‌సుందరాచార్యుల ఆధ్వర్యంలో వర్ణశోభితమైన పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పాలపొంగళ్లతో దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పంది వెంకట్రావు, సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



ఆలయానికి రూ.50 వేల విరాళం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలుకు చెందిన ప్రవాసాంధ్రుడు యింజం నాగకృష్ణ ఆయన నాయినమ్మ భద్రమ్మ పేరుతో తిరుపతమ్మ ఆలయానికి శనివారం రూ.50 వేలు విరాళంగా అందించారు. నాగకృష్ణ తల్లి పద్మావతి చెక్కును ఆలయ ఈవో కిశోర్ కుమార్‌కు అందజేశారు. దాతలకు వేదపండితులతో ఆశీర్వచనాలు చేసి, ప్రసాదాలు అందజేశారు.

పేర్లు నమోదు చేసుకోండి

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : భవన, ఇతర నిర్మాణ కార్మికులు కార్మిక సంక్షేమ బోర్డులో సభ్యులుగా నమోదు చేసుకోవాలని కార్మిక శాఖ విజ్ఞప్తి చేసింది. శనివారం సూర్యారావుపేటలోని ఉప కార్మిక కమిషనర్ కార్యాలయం వద్ద అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు, ఆశా కార్యకర్తలు, ఇ.ఎస్.ఐ., పి.ఎఫ్. పరిధిలో లేని దుకాణాల్లో పనిచేసే కార్మికుల వివరాలను ఇ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేశారు. సంక్షేమ బోర్డు.. ప్రసూతి సాయం, సహజ మరణం, ప్రమాద మరణం, అంగవైకల్య పరిహార పథకాలు అమలు చేస్తోంది. వీటిపై అవగాహన కలిగించారు. అర్హుల వివరాలను ఇ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసి, గుర్తింపు కార్డులు అందించారు. సంక్షేమ బోర్డులో నమోదు చేసేందుకు అవసరమైన దరఖాస్తులను పలువురు కార్మికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారులు బి.కిషోర్‌కుమార్, పి.మహేశ్వరరెడ్డి, పి.శ్రీనివాసరావు, టి.రాజేష్, పి.రాంకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలు ఢీ.. ఒకరి మృతి

కంభంపాడు(ఎ.కొండూరు), న్యూస్‌టుడే: ఎన్టీఆర్‌జిల్లా ఎ.కొండూరు మండలంలోని కంభంపాడు పెట్రోల్ బంక్ ఎదురుగా జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఎస్సై సీహెచ్.కృష్ణ తెలిపిన వివరాల మేరకు..జిల్లాలోని కంచికచర్ల మండలం దొనబండకు చెందిన షేక్ అబ్దుల్‌రఫీ(40) ఒడిశాలోని ఒక క్రషర్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం తన బొలెరో వాహనంలో ఒడిశా నుంచి స్వస్థలమైన దొనబండ వస్తుండగా మధ్యాహ్నం గుంటూరు నుంచి తిరువూరుకు వెళుతున్న స్కార్పియో వాహనం ఎదురెదురుగా ఢీ కొట్టుకోవడంతో అబ్దుల్ రఫీకి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా అక్కడి వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు మృతుడి భార్య మహాబీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.


పరస్పరం ఢీకొన్న కార్లు



(c) eenadu

EENADU Classifieds

AGRI BUSINESS

POULTRY

బ్రాయిలర్ షెడ్డ్, బ్రాయిలర్ కోళ్ళ యూనిట్ 20,000 (ఇరవైవేలు) కెపాసిటీ అన్నిసౌకర్యాలతో లీజుకు కలదు. లీలనగర్ గ్రామం (నూజివీడు-తిరువూరు మెయిన్ రోడ్). ✆ 92476 76692.

AUTO

మేము వరద ప్రభావిత కార్లను (2021 & ఆపైన మోడల్ కార్లు మాత్రమే) కొనుగోలు చేస్తున్నాము, తక్షణ చెల్లింపు. కాల్: 9092555444.

VEHICLES FOR SALE

2009 Model 17 Feet Eitcher Van for Sale. Contact: 9849970994.

Honda City ZX Petrol 2020 Automatic Gear Top End with Sunroof 98,000 Kms excellent condition for sale ✆ 79770 67695.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

విజయవాడలో గల నెల్లూరు గోలి సోడా కంపెనీకి క్రింది ఇచ్చిన ఏరియాలలో డీలర్స్ కావలెను. ఏలూరు, రేపల్లె, అవనిగడ్డ, నూజివీడు, నందిగామ, గుడివాడ, మచిలీపట్నం. ✆ 94919 75554, 90909 19029

BUSINESS OFFER

Good Running Car Wash & Detailling Studio for Sale in Vijayawada. Contact ✆ 92679 23927.

FOR SALE

For Sale Excellent Condition overhead 15T Crane, Injection Moulds for Jumbo, F&V Milk Etc. for more details Contact @ 9904944615 or mail to tarkesh1patel@yahoo.co.in

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 Certified Co. House hold goods shifting any time any where. ✆ 97043 64389, 92900 87673.

CONSULTANCY SERVICES

We provide consultancy services for contractors working on road projects at pan India level. interested parties may contact us at vaishno.corporatecommunications@gmail.com

SOLAR PRODUCTS

Surya Ghar పథకము ద్వారా సబ్సిడీ, తక్కువ ధరలో బ్యాంక్ లోన్ సౌకర్యంతో నాణ్యమైన Solar Project చేయబడును. వివరాలకు సంప్ర: 81792 39699.

BUILDING CONSTRUCTION

Raghava Constructions. We do Building contracts on Turn Key Basis for VMC/APCRDA Approvals, Vasthu, Plans, Elevations & Structural Designs ✆ 98851 12999

రత్న బిల్డర్స్: కన్స్ట్రక్షన్‌లో 28 సం||లు అనుభవంగల ఇంజినీర్‌గా మంచి క్వాలిటీ మెటీరియల్స్‌తో మీ సొంత స్థలంలో వాస్తు ప్రకారంగా కాంట్రాక్ట్ పద్ధతిలో కన్స్ట్రక్షన్ చేయబడును. ఫోన్. 97050 27207.

PS Rao కన్స్ట్రక్షన్స్: 25 సం॥ అనుభవం గల బిల్డర్ & ఇంజినీర్‌చే ఇళ్ళు, అపార్ట్‌మెంట్స్, హాస్పిటల్స్, వాణిజ్య సముదాయాలు మంచి నాణ్యతతో నిర్మాణం చేయబడును. ✆ 98668 81958.

సూర్య కన్‌స్ట్రక్షన్స్: ఇండ్లు, అపార్ట్‌మెంట్స్, మెటీరియల్ కాంట్రాక్ట్ మరియు డెవలప్‌మెంట్ చేయుటకు సంప్రదించండి. ✆ 94402 42092.

WATER PROOFING

Sri Kanakadurga Water Proofing. Slabs, Tanks, Bathrooms, All Leakage Works with Chemical Salve. Ph: 9666223481.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Tarun Slab Leakage Works ★ 25 Yrs. Exp. ★ 5 Yrs. Warranty ★Bathroom Leakage Grouting Epoxy Works. ★ 94940 02285, 99516 07504.

EDUCATION

ACCOUNTS

Learn GST, TDS, TCS, ESI, EPF Online returns in 8 Sundays from OCT 27th in online classes. Ph: 9292959527

HOME TUITIONS

C.K.R (ఆన్‌లైన్ & హోమ్) ఆల్ ట్యూషన్స్ Olympaids, ఇంటర్ MPC, BiPC, EAMCET, Neet మెయిన్స్, ITI అడ్వాన్స్, ఆల్ ట్యూటర్ కావలన్నా సంప్ర॥ ✆ 94924 83175, 89853 57002.

HOME NEEDS

PEST CONTROL

Tarun Pest ★25 Yrs. Exp. 5 Yrs. Waranty ★ Smell Less ★ Bayers Chemicals (Pest and Other Insects Control). ✆ 94940 02285, 99516 07504.

Priyanka Pest: 25 Yrs. Exp. 5 Yrs. Warranty Smell Less Bayer Chemicals (Pest and Other Insects Control). ✆ 94924 82494, 93932 30136.

బాలాజీ పెస్ట్ కంట్రోల్ Bayer కెమికల్స్‌తో చెదలు నివారణ 6 సం||లు వారంటీ. మీ విలువైన వస్తువులకు ఇళ్ళు, ఆఫీసులు, అపార్ట్‌మెంట్స్‌కు చెదలు నివారణ చేయబడును. ✆ 91103 43262, 89853 51383.

శివపార్వతి పెస్ట్‌కంట్రోల్ & వాటర్ ప్రూఫింగ్ వర్క్స్ ★30 సం|| అనుభవజ్ఞులచే చెదల నివారణ, స్లాబ్, బాత్‌రూమ్ లీకేజీలు, టైల్స్ వర్క్స్, పెయింటింగ్ వర్క్స్ చేయబడును. ✆ 96188 79955.

INDUSTRY

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్స్‌లు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, Asis Kumar Behera S/O Akteswar Behera residing at Door No-6-139 Fortune Residency, Block No-2 Flat No-506 Near Girija Neuro Center Kanuru Vijayawada (Rural) Krishna, Andhra Pradesh 520007, have changed the name of my minor Son Asmit Kumar Behera aged 17 Years, and he shall hereafter be known as Asmit Pattnaik.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీ వైష్ణవి హోమ్‌కేర్ సర్వీసెస్ విజయవాడ. వృద్ధులకు, పేషెంట్లకు (మంచాన ఉన్నవారికి) అన్నిరకముల సేవలు 24గం॥లు చేయడానికి కేర్‌టేకర్స్‌ను, నర్సులను మీ ఇంటి వద్దకు పంపబడును. అమౌంట్: 18,000 to 19,000/- ✆ 99856 48484, 99856 49494

పున్నయ్య గారి ఓల్డ్ ఏజ్ హోమ్: వృద్ధులను, బెడ్ పేషంట్‌లను చేర్చుకొనబడును. ఇంటి వాతావరణంతో కూడిన వృద్ధాశ్రమం. ✆ 94941 79779/ 63027 93978.

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 93999 55545.

రాజధాని అమరావతి పరిధిలోని మంగళగిరి తాడేపల్లి కార్పోరేషన్ ఏరియాలోని KL యూనివర్సిటికి దగ్గరలోని వడ్డేశ్వరం గ్రామమునందు E/F 30x82 అడుగుల కొలతలు గల 273 చ.గ.లు స్థలము అమ్మబడును. Cell No: 94905 72990.

300 చ॥గ॥ స్థలం + ఇల్లు (సూర్యనారాయణ వీధి, సూర్యారావు పేట) & 3BHK ఫ్లాట్ (2400 చ॥అ॥ కస్తూరిబాయిపేటలోని పాత అపార్ట్‌మెంట్) అమ్మకమునకు కలవు. విజయవాడ. 98855 55888.

కనకదుర్గమ్మవారధి సర్వీస్ రోడ్డులో లేఅవుట్ సైట్ 4600 చ||గ|| లు, పడమర, తూర్పు రోడ్లు, భవానిపురం ఐరన్ యార్డులో ప్లాట్స్. అద్దెలు వచ్చే బిల్డింగ్స్ కలవు. రాజధానిలో ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర: వాసవి రియల్ ఎస్టేట్స్. ✆ 93970 43430, 98856 40945.

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. A1 రియల్‌ఎస్టేట్, 73823 96677.

FLAT FOR SALE

KANURU

3BHK లగ్జరీ 2140 Sft. ఇండివిడ్యువల్ ఫ్లోర్ కానూరు ఉమాశంకర్‌నగర్‌లో, 2BHK లగ్జరీ ఫ్లాట్స్ తాడిగడప 100 Ft. PVSR స్కూల్ & చైతన్య కాలేజ్ రోడ్, Nr. బందర్ రోడ్. ✆ 9390472429.

కానూరు శ్రీరామ్‌నగర్, సిద్ధార్థ కాలేజ్ రోడ్, Opp: శ్యామ్‌రాక్ ఇంటర్నేషనల్ స్కూల్, 2145 S.Ft డీలక్స్ 3BHK విత్ కబోర్డ్స్, ఫ్లోర్‌కి ఒక ఫ్లాట్‌తో 2nd ఫ్లోర్ అమ్మకమునకు కలదు. ✆ 98481 23235.

కానూరు కెనడీస్కూల్ ఎదురుగా 3BHK ఫ్లోర్ వైజ్ ఫ్లాట్స్ మరియు తాడిగడప మనోజ్‌నగర్‌లో 155 గ||ల G+1 ఇండిపెండెంట్ హౌస్‌లు అమ్మకానికి కలవు. ✆ 70750 17255.

Ready to Occupy, SR ప్యారడైజ్, విజయవాడ - కానూరు - మురళీనగర్ మెయిన్ రోడ్‌లో 2&3BHK ప్రీమియం ఫ్లాట్స్, బెంజసర్కిల్‌కి 5KM, NTR హెల్త్‌యూనివర్సిటీకి 2KM, టాప్ బ్రాండ్స్‌తో నిర్మాణం. ✆ 82977 01800.

కానూరు: PVP సిద్ధార్థ కాలేజ్ దగ్గర, శ్యామ్ రాక్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎదురుగా, 5th ఫ్లోర్‌లో, E/F, 2BHK (1300 S.Ft) ఫ్లాట్ అన్ని సౌ||తో. 3సం|| Old. ✆ 98661 49659.

PENAMALURU

గృహప్రవేశంకు సిద్ధముగా విజయవాడ, పెనమలూరులో, MRO ఆఫీస్ వద్ద New DLX 2BHK (1346 S.Ft) ఫ్లాట్స్ - Bank Loan సౌకర్యాలతో 43 లక్షలు. ✆ 97014 83087.

TADEPALLI

గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ - గుంటూరు హైవే దగ్గరలో తాడేపల్లి టౌన్‌లో, రెయిన్‌బో విల్లాస్‌కి సమీపంలో, నవోదయా కాలనీ నందు 25 ఫ్లాట్స్‌తో, తూర్పు, పడమర ఫేసింగ్‌తో 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1750 S.Ft.) అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511, 99088 45111.

తాడేపల్లి / AIIMS దగ్గరలో 3BHK తేజాస్ రెసిడెన్సీ S.Ft 3,100/- Only. (Including Cupboards & Ceiling) Ready to Occupy. ✆ 82977 01800.

GOLLAPUDI

East Facing 3BHK 1600 S.Ft., Flat Near Venkayya Swamy Temple, Sai Puram Colony. Gollapudi. VJA. ✆ 99498 84401, 99591 42980.

అతితక్కువ ధరలో గృహప్రవేశానికి సిద్ధముగా ఉన్న 2BHK Dlx Flats 1015 & 1100 Sft. E/F, Lift, Car Park, CC Camera హైవేరోడ్డు ఆనుకొని గుంటుపల్లి దగ్గరలో. ✆ 9848194986.

గుంటుపల్లి నందు Highway కి 100 మీటర్ల దూరంలో 3BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 79936 23599, 79595 02387.

GENERAL

Brindavan Colony beside Siris Rajus House, Spacious Deluxe 3BHK 2285 Sft., E/F Flat 3rd Floor (Rate 1.8 Cr.) Ready to Occupy. ✆ 9440304304.

3 BHK, E/F, Gated Community Flat, 7th Top Floor, 1745 Sq.Ft. 2 Car Parking, Vertex Siris Signa, Ayyappa Nagar, Vijayawada. ✆ 99022 91002.

3 BHK Apartment (New one 4th floor only Available) For Sale, Near Shivalayam Temple, Bhavanipuram. Ready to Occupy. ✆ 88850 99038.

3BHK New Super Deluxe North, East Corner Flats available near Lakshmi Nagar Main Road, Satyanarayanapuram, VJA. ✆ 94404 01364.

4BHK Ready to Occupy Luxury Flats for Sale at Vijayacon Square Gurunanak Nagar Colony, Behind Ushodaya. ✆94404 96840, 63037 51835.

కానూరు వినాయకనగర్‌లో KCP స్కూలు దగ్గర శ్రీహాస ఎన్‌క్లేవ్‌నందు 3 BHK 1400 S.Ft. 2nd ఫ్లోర్ వెస్ట్ ఫేసింగ్ లిఫ్ట్, కారు పార్కింగ్‌తో అమ్మకం. ✆ 95026 68467.

విజయవాడ కరెన్సీనగర్ నారాయణ స్కూలు దగ్గర 3BHK ఫ్లాట్స్ (1420 చ॥అ॥ కామన్ ఏరియా, కారు పార్కింగ్‌లతో సహా) గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి అమ్మకమునకు కలవు. ✆ 93941 11044.

విజయవాడ, రామవరప్పాడు, బళ్ళెంవారివీధిలో, ఫ్లోర్‌కి 1 ఫ్లాట్ చొప్పున నిర్మించిన, 3 BHK ఫుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్ (1900 Sft) అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 92469 77999.

3 BHK, 2 BHK సూపర్ లగ్జరీ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ట్రెండ్‌సెట్ మెడోస్ గేటెడ్ కమ్యూనిటీ వెనుక, GVR నగర్, శివ లైన్, పందిరి రోడ్, VJA. ✆ 98492 44328, 97047 83727.

రూ. 24 లక్షలకే న్యూ 2BHK ఫ్లాట్స్ పరసేల్ ఏలూరు, సత్రంపాడులో నార్త్, ఈస్ట్ ఫేసింగ్ రెడీటూ ఆక్యూపై. POP సీలింగ్. శ్రీచంద్ రెసిడెన్సీ ✆ 96761 22957.

VJA బందరురోడ్డు ఇందిరటవర్స్ 1700 Sft. 85L, మొగల్రాజపురం 2 BHK, 35L, 1150 Sft. సూర్యారావుపేట 3BHK 1400 Sft. 55L ✆ 77806 46488.

విజయవాడ, NTR కాలనీలో అన్ని సౌకర్యములతో గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్న నార్త్ & ఈస్ట్ ఫేసింగ్ 3 BHK Flat అమ్మకమునకు కలదు. ✆ 93946 26067 / 94903 53541

3 LUXURY FLATS FOR SALE @ TADEPALLI

SITE 1477 YARDS
TOTAL FLATS 10 ONLY
EACH FLAT 4260 Sq.FEETS
UDS 137 YARDS
(Incloud 3 car parkings)
20x15 BED ROOMS 4
10X16 &10x8 BATH ROOMS 4
20x15 KITCHAN
20x15 DINNING
20x15 DRAWING HALL
20x10 HOME THEATER
63x17 LIVEING HALL
Prime Locality
Beside SIT Office
Prathuru Road, Tadepalli
available gn-fab DOORS & WINDOWS
92464 95788 / 99

విజయవాడ పాయకాపురం నందు ఈస్ట్, నార్త్ ఫేసింగ్ 2BHK Flat గృహప్రవేశానికి సిద్ధంగా ఉంది. Ready to Occupy ✆ 91828 35082

2 BHK Flat అమ్మకం. ఫైమార్ట్ ప్రక్కరోడ్, బల్లెంవారి వీధి (మహానాడు రోడ్‌కి దగ్గరలో) St. Anns స్కూల్‌రోడ్ వసతి క్లినిక్, 3rd ఫ్లోర్‌లో 2BHK 1200 S.Ft కబోర్డ్స్‌తో అమ్మకం. (3 బాల్కనీస్ రోడ్ ఫేస్). ✆ 98484 76499.

VJA కానూరు కల్పనా నగర్ గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న APCRDA అప్రూవ్ 2BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ✆ 98668 82470, 70368 25555.

1256 Sft. 2BHK 3rd Flr., West Facing with Car Parking at Penamaluru, Vijayawada for Sale. Direct Parties only. Ph.: 9951904721.

2bhk, 1st floor, east, car park, lift, generator, wood work, 1050 sft, 43 sq.yards, 11 yrs, 55L, Machavaram down, 93982 05117.

Poranki, Near Krishnaveni School, 4 BHK Luxury East Face Floor Wise Individual 2700 S.Ft. Flat, North East site, High Quality, Top Brands, Class Location, Double Car Parking, APCRDA, SBI approved. ✆ 90635 88233, 76740 82458.

Fortune Homeland 3BHK Luxury Flat in Gated Community 1980 Sq.Ft. with Car Parking, Trendset Meadows, Madhura Nagar, VJA. ✆ 98481 54222

VJA, మంగళగిరి, ఎత్తైన ప్రదేశము NRI హాస్పిటల్ వెనుక క్రిస్టల్ గార్డెన్స్ నందు గేటెడ్ కమ్యూనిటీ సౌకర్యంతో స్వీట్ వాటర్‌తో అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అమ్మబడును. కొనదలచిన వారు సంప్ర: ✆ 98480 82879.

FLAT FOR SALE

3 BHK Super Delux Flats
2670Sq.Ft Indivudal
Semi Furnished,
Double Car Parking
SRI SESHADRI NILAYAM
Beside Sentini Hospital,
VJA, Very Near Highway,
IS FOR SALE.
PH.9848120049

2BHK -39 Lakhs, 3BHK -58Lakhs ఫ్లాట్స్ AT- సెమిగేటెడ్ కమ్యూనిటీ నందు. 1170 S.Ft., & 1560 S.Ft., ఈడ్పుగల్లు, విజయవాడ - మచిలీపట్నం హైవేకు అతి సమీపముగా కలవు. ✆ 94944 76303, 98480 55344.

3 BHK ఇండివిడ్యువల్ లగ్జరీ ఫ్లాట్ (CRDA) Ready to Occupy బందరురోడ్డు టైం హాస్పిటల్ వెనుక వరలక్ష్మీపురంలో (బ్యాంక్ లోన్‌తో) ✆ 76719 22845.

గృహప్రవేశమునకు సిద్ధముగా 2 BHK & 3BHK ఫ్లాట్స్ ప్రసాదంపాడు వివేకానంద స్కూల్ రోడ్ లో, నేషనల్ హైవేకి 100. మీ దూరంలో ఎకరం స్థలంలో 75 ఫ్లాట్స్‌తో బొప్పన వారి సంకల్ప్ కాసా అపార్టుమెంట్ నందు A/C, జిమ్, చిల్డ్రన్ ప్లే ఏరియా, పార్క్, మొ || సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511, 99088 45111.

ఉయ్యూరు, MLC గారి వీధిలో, శ్రీసాంబశివ రెసిడెన్సీలో న్యూ 2 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1072 Sft), గ్రౌండ్, 1st ఫ్లోర్స్‌లో పాల్ సీలింగ్, RCC కబోర్డ్స్,లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 86393 56018.

కరెన్సీనగర్, కేతినేని వారి వీధిలో అమృత్ రెసిడెన్సీ నందు ఫ్లోరుకు ఒక ఫ్లాట్ గల 5 ఫ్లోరులలో 5వ ఫ్లోర్ మాత్రమే అమ్మకం. (S.Ft.2200, UDS 65 గ||లు) మాడ్యులర్ కిచెన్, ఫర్నిషింగ్‌తో గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్న ఫ్లాటు అమ్మకం. ✆ 98481 10102, 98491 64444.

3BHK 1850 Sq ft ఫుల్లీ ఫర్నిష్డ్ లగ్జరీయస్ ఫ్లాట్స్ ఫ్లోర్‌కి ఒక్కు ఫ్లాట్ రెడీ టు ఆక్యుపై ప్రైమ్ లొకేషన్, ఆయుష్ హాస్పిటల్ దగ్గర, కరెన్సీనగర్. ✆ 90524 13111, 93901 11339.

సత్యనారాయణపురం పురుషోత్తంవీధిలో (BRTS రోడ్ దగ్గర) 3వ ఫ్లోర్ తూర్పు సింహ ద్వారం, పడమర రోడ్ గల 3 BHK ఫ్లాట్ (1600 Sft) అమ్మకం. ✆ 93953 01959, 93943 24991, 92945 61111.

నందిగామ రైతుపేట సెంటర్ LP థియేటర్ ప్రక్కన నిర్మించిన విష్ణుప్రియ ప్లాజా నందు కమర్షియల్ షాప్స్ మరియు 2BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధంగా కలవు. ✆ 76800 70510.

బందరురోడ్డు ఆశోక్ నగర్ పప్పులమిల్లు సెంటర్‌కు అతిసమీపమున నిర్మించిన 3 BHK (ఫ్లోర్‌కి 2 ఫ్లాట్స్) గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. ✆ 94940 51157.

FLAT FOR SALE

విజయవాడ ఆయుష్ హాస్పిటల్ దగ్గర వసంత నివాస్ అపార్ట్‌మెంట్‌లో 2 BHK 3rd ఫ్లోర్ 1175 చ॥అ॥ తూర్పు ఫేసింగ్ లిఫ్ట్, కారు పార్కింగ్‌తో అమ్మకము
✆ 94927 11449

VJA, సూర్యారావుపేట, గోవిందరాజులు నాయుడు స్ట్రీట్, రేకుల షెడ్ స్కూల్ ప్రక్కన, శ్రీచక్ర అపార్ట్‌మెంట్‌లో, 5th ఫ్లోర్, ఈస్ట్ ఫేస్ 2 B/R ఫ్లాట్ అమ్మకం. ✆ 93474 32499, 98491 85739.

VJA భవానీపురం నేషనల్ హైవే ప్రక్కన Caliber Utsav Apt., 1st ఫ్లోర్ W/F 2BHK Flat, E/F 3BHK Flat అన్ని సౌకర్యాలతో అమ్మబడును. ✆ 98481 10246.

ప్రశాంతినగర్, లయోల కాలేజ్, కణాదుర్తిని ప్రక్కన శ్వేత ఎంక్లేవ్ నందు 1150 S.Ft, W/F, లిఫ్ట్ కార్ పార్కింగ్ గల 2 BHK ఫ్లాట్ అమ్మబడును. సంప్ర: ✆ 94949 58888.

FOR SALE

SLV Grand II Flat No. 212
RAMAVARAPPADU.
4 Bed Room, 1 Bed Room
Converted to Home
Theatre. Fully Furnished
Advanced Interior,
Ready to Occupy. Contact
✆81422 89933
95057 78181

ఆయుష్ వెనుక రత్నదీప్ రోడ్ బాయన బాబాజీ వీధిలో నారాయణ స్కూల్ దగ్గర APACE కమ్యూనిటీ నందు 3వ మరియు 5వ ఫ్లోర్‌లో 3 BHK - 1700 S.Ft. ఫ్లాట్లు అమ్మకం. Ph. 95004 66006.

యనమలకుదురు, రామలింగేశ్వరనగర్‌లో GK Towers, Flat No-2. బ్యాంకువారు ద్వారా అమ్మకమునకు కలదు. ✆ 9550195135, 9959831538.

విజయవాడ విశాలాంధ్ర రోడ్డు, మెట్రో ప్రక్కన, మైహోం అపార్ట్‌మెంట్ B.బ్లాక్ ఫస్ట్‌ఫ్లోర్ 3BHK ఫ్లాట్. 2 కార్ పార్కింగ్‌లతో అమ్మకం. ✆ 90598 46136, 92464 70758.

3 BHK, 1250 Sq.Ft. ఫ్లాట్స్, కబోర్డ్స్ పాల్స్ సీలింగ్, కారు పార్కింగ్‌తో తాడిగడప ఊర్మో చెరువు దగ్గర గణేష్ రెసిడెన్సీ నందు (2nd & 3rd ఫ్లోర్స్) అమ్మకం. 40 లక్షలు. ✆ 95334 30709.

ప్రసాదంపాడులోని వికాస్ పబ్లిక్ స్కూల్ ఎదురు సందులో 2BHK ఫ్లాట్, కారు పార్కింగ్‌తో అమ్మబడును. బ్యాంక్ లోన్ సౌకర్యం ✆ 93927 08230, 99088 74037.

హిమాలయ బిల్డర్స్. కానూరు మన కళ్యాణ మండపం దగ్గర, 3rd ఫ్లోర్‌లో, న్యూ 3BHK ఫ్లాట్ (1938 Sft.) గృహప్రవేశమునకు సిద్ధముగా కలదు. డెవలప్‌మెంట్‌కు సైట్స్ కావలెను. ✆ 99483 64836.

VJA, ఏలూరు రోడ్డు, మారుతీనగర్‌లో UBI బ్యాంక్ ప్రక్క వీధిలో, ఐశ్వర్య ఫ్లాట్స్ Ist ఫ్లోర్‌లో, నార్త్ ఫేస్, 2BHK ఫ్లాట్ (రోడ్ సైడ్ 2 బాల్కనీలు) అమ్మకం. UDS: 50గ॥. ✆ 89858 03633.

విజయవాడ, సిద్ధార్థ నగర్, SBI కాలనీ-2లో, ఫ్లోర్‌కి 1 ఫ్లాట్ చొప్పున నిర్మించిన 3 BHK డీలక్స్ ఫ్లాట్స్ (2450 S.Ft.) ★ భారతీనగర్‌లో 3500 S.Ft. సూపర్ డీలక్స్ ఫ్లాట్, 3 కార్ల పార్కింగ్‌తో అమ్మకం. ✆ 94406 61789.

బృందావన్ కాలనీలో, ఎలక్ట్రిసిటి కాలనీలో, రామచంద్రనగర్‌లో, సుబ్బారావు కాలనీలో, LIC కాలనీలో 3BHK ఫ్లాట్స్, గురునానక్ కాలనీలో ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకం. Singh ✆ 92464 12213.

ఈడ్పుగల్లులో 2BHK Flats అమ్మబడును. ధర 15 లక్షలు, ఎయిర్‌పోర్ట్ దగ్గరలో, బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో.. ✆ 79770 67695.

సున్న D.Mart ఎదురుగా గల అపార్ట్‌మెంట్స్‌లో 2BHK (875) S.Ft., 2,700/-కు, 3BHK (1134) S.Ft. 3,000/-కి అమ్మకానికి కలవు. లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో. ✆ 90005 02222.

బ్యాంక్ వేలములో ప్రాపర్టీస్ విజయవాడ నందు సితార జంక్షన్, NTR కాలనీ, గన్నవరం, జగ్గయ్యపేట నందు కలవు. ✆ 86396 53638.

దుర్గాపురం రాజీవ్‌గాంధీ వీధిలో TVR మునిసిపల్ High School దగ్గర ఉత్తరం రోడ్ తూర్పు ఫేసింగ్ 2BHK ఫ్లాట్స్ (1170S.Ft) అమ్మకం మీ స్థలములో మెటీరియల్ కాంట్రాక్టుపై వర్కుచేయబడును. ✆ 94403 20398, 93943 24991, 92945 61111.

మారుతీనగర్ ప్రకాశరావు వీధిలో 4BHK, లోటస్ స్క్వేర్ 4లో 3BHK 4వ ఫ్లోర్, మహానాడురోడ్ గణేష్ నగర్ కాలనీ, 1వ రోడ్‌లో ఫ్లోర్‌కి 1 చొప్పున 3BHK, పైపుల రోడ్‌లో (గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ కమర్షియల్ బిల్డింగ్ (102 చ||గ||) అమ్మకం. ✆ 93953 01959, 93943 24991, 92945 61111.

పోరంకి, ప్రియపుడ్స్ ఎదురు రోడ్, 2BHK, 3BHK ప్రీమియం క్వాలిటీ, ఫ్లాట్స్, క్లాస్ లొకేషన్, టాప్ బ్రాండ్స్‌తో నిర్మాణం. గృహప్రవేశానికి సిద్ధం. ✆ 76740 82458.

HOUSE FOR SALE

KANURU

Vijayawada near Gurunanak Colony 550 Sq.Yds Residential Building for Sale (Getting Rent now 1 Lakh PM) 9885118889.

TADIGADAPA

తాడిగడప డొంక రోడ్డు, చెరువు దగ్గర ఫ్లోర్‌కు 1ఫ్లాట్ (3 BHK) చొప్పున నిర్మించిన New G+3 గ్రూప్ హౌస్ మొత్తంగా / విడిగా అమ్మకం. (నార్త్ & వెస్ట్ రోడ్స్) ✆ 93921 40089 / 99480 15747

తాడిగడప బందరురోడ్డు దగ్గరలో 144 చ||గ|| జి+1 ఇండివిడ్యువల్ హౌస్ ఈడుపుగల్లు నలంద స్కూల్ దగ్గరలో య|| 1.22 సెంట్లు అమ్మకానికి కలవు. ✆ 93962 03890.

GENERAL

VJA శ్రీనివాసనగర్ బ్యాంకుకాలనీలో 133 చ॥గ॥లలో గ్రౌండ్ 1st ఫ్లోర్ తూర్పు ఫేస్ ఇండివిడ్యువల్ బిల్డింగ్, మురళీనగర్ 3 BHK ఫ్లాట్ ఫర్నిచర్‌తో అమ్మకం. ✆ 99493 67222.

    1) ఎ, బి, సి 2) బి, సి, డి
    3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి
14. డ్రోనులు లేదా పైలట్ రహిత విమానాలకు సంబంధించి కిందివాటిని సరైన క్రమంలో అమర్చండి.
    1) లక్ష్య — ఎ) ప్రాజెక్ట్ ఘాతక్
    2) రుస్తుం — బి) శిక్షణ కోసం ఉపయోగిస్తున్నారు
    3) నేత్ర — సి) సరిహద్దుల్లో ఉగ్రవాదుల చొరబాటును కనిపెట్టడానికి
    4) యుద్ధం చేయగల డ్రోనులు — డి) లాపాస్ ప్రాజెక్టులో అభివృద్ధి
    1) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ 2) 1-సి, 2-బి, 3-డి, 4-ఎ
    3) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ 4) 1-ఎ, 2-డి, 3-సి, 4-బి
15. యుద్ధట్యాంకులకు సంబంధించి కిందివాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.
    ఎ) భారతదేశ ప్రధాన యుద్ధట్యాంకు - అర్జున్
    బి) అర్జున్ యుద్ధట్యాంకుపై కంచన్ అనే క్షిపణి రక్షణ కవచం ఉంది.
    సి) టీ - 90 యుద్ధట్యాంకును భీష్మ అని అంటారు.
    డి) టీ - 72 యుద్ధట్యాంకును అజేయ అంటారు.
    1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి
    3) బి, డి 4) ఎ, సి, డి
16. భారతదేశం వద్ద ఉన్న హెలికాప్టర్ల గురించి కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.
    ఎ) ధ్రువ్ హెలికాప్టర్లను హిందుస్థాన్ ఏరోనాటిక్స్ తయారుచేస్తోంది.
    బి) క్షిపణులు, తుపాకులతో కూడిన హెలికాప్టర్ రుద్ర.
    సి) హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారుచేస్తున్న తేలిక రకం యుద్ధ హెలికాప్టర్ ప్రచండ్
    1) ఎ, బి 2) బి, సి 3) ఎ, బి, సి 4) ఎ, సి
17. యుద్ధనౌకలు, విమాన వాహక నౌకలకు సంబంధించి కిందివాటిని సరైన క్రమంలో అమర్చండి.
    1) ఐఎన్ఎస్ - విరాట్ — ఎ) డిస్ట్రాయర్ యుద్ధనౌక
    2) ఐఎన్ఎస్ - కవరాటి — బి) కార్వెట్టి రకం యుద్ధ నౌక
    3) ఐఎన్ఎస్ - విశాఖపట్నం — సి) సేవల నుంచి ఉపసంహరించిన విమాన వాహక నౌక
    4) ఐఎన్ఎస్ - కమోర్త — డి) జలాంతర్గామి వినాశక నౌక
    1) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి 2) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
    3) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి 4) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి
18. డ్రోన్‌లను ఎదుర్కొనే వ్యవస్థ గురించి కిందివాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.
    ఎ) 'గ్రీన్ రోబోటిక్' సంస్థ అభివృద్ధి చేసిన యాంటీ డ్రోన్ వ్యవస్థ - ఇంద్రజాల్
    బి) ఇజ్రాయెల్ నుంచి భారతదేశం దిగుమతి చేసుకున్న యాంటిడ్రోన్ వ్యవస్థ - స్మాష్ 2000
    సి) డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన యాంటీడ్రోన్ వ్యవస్థ - D4
    1) ఎ, బి 2) బి, సి
    3) ఎ, సి 4) ఎ, బి, సి



రచయిత: డాక్టర్ బి.నరేశ్

సమాధానాలు

1-4; 2-1; 3-3; 4-4; 5-2; 6-2; 7-3; 8-1; 9-3; 10-4; 11-1; 12-1; 13-4; 14-1; 15-2; 16-3; 17-3; 18-4.

(c) eenadu

‘ప్రమాణాల’కు విరుద్ధంగా సమాచార కమిషనర్ల ప్రవర్తన

- హాజరు, పనివేళలు పాటించడం లేదు
- కార్యాలయంలో అనుచిత ప్రవర్తన
- నీరుగారుతున్న సమాచార కమిషన్ ఆశయాలు
- చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు సీఐసీ మహబూబ్ బాషా నివేదిక

ఈనాడు, అమరావతి: ‘రాష్ట్ర సమాచార కమిషన్ తన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించేలా, నిర్దేశించుకున్న లక్ష్యాలు సాధించేలా, కార్యాలయంలో పారదర్శకతను పాటించేలా అన్ని చర్యలూ తీసుకున్నాం. కానీ ఇప్పుడున్న రాష్ట్ర సమాచార కమిషనర్ల సహాయ నిరాకరణ ధోరణి, తప్పుడు ప్రవర్తన వల్ల ఆ లక్ష్యానికి విఘాతం కలుగుతోంది. కమిషనర్ల ప్రవర్తన.. ప్రమాణ (ఓత్ టేకింగ్) ఉల్లంఘన కిందకు వస్తుంది. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుని సమాచార హక్కు చట్టం-2005 స్ఫూర్తిని కాపాడండి’ అని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ (సీఐసీ) ఆర్.మహబూబ్ బాషా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు నివేదిక సమర్పించారు. సమాచార కమిషన్ కార్యాలయంలోని అంతర్గత వ్యవహారాలు, కమిషనర్ల పనితీరుపై గవర్నర్ కార్యాలయానికి 2023 జూన్ 7న ఈ మెయిల్‌లో ఒక ఫిర్యాదు అందింది. ఆ ప్రతిని సీఐసీకి కూడా పంపారు. ఈ నేపథ్యంలో అక్కడి పరిస్థితులపై సీఐసీ మహబూబ్ బాషా తన నివేదికను గవర్నర్‌కు పంపించారు. సమాచార కమిషనర్లు (ఐసీ)గా ఉన్న పి.శామ్యూల్, చావలి సునీల్, రెహనా బేగం, డాక్టర్ అల్లారెడ్డి ఉదయభాస్కర్‌రెడ్డికి సంబంధించిన విషయాలు అందులో ప్రస్తావించారు. నివేదికలో ఏముందంటే..?

◆ సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 15 (4) ప్రకారం ప్రధాన సమాచార కమిషనర్‌కు రాష్ట్ర ప్రధాన సమాచార కమిషన్ పాలనా వ్యవహారాలను పర్యవేక్షించే అధికారముంది. ఇతరులెవరూ ఇందులో జోక్యం చేసుకోకూడదు. కానీ, సీఐసీ ఆదేశాలతో ఐసీలు విభేదిస్తున్నారు. ముఖ గుర్తింపు విధానం (ఫేసియల్ రికగ్నిషన్ సిస్టమ్-ఎఫ్ఆర్ఎస్)లో హాజరు నమోదుకు నిరాకరిస్తున్నారు. సీఐసీ ఆదేశాలకు తాము బద్ధులై ఉండాల్సిన అవసరం లేదని లేఖలు రాశారు.

◆ తెలుగులో తీర్పులు ఇవ్వాలని ఆదేశాలుండగా, నాతో పాటు ఉదయభాస్కర్‌రెడ్డి మాత్రమే ఇది పాటిస్తున్నారు.

◆ కమిషనర్ కార్యాలయంలో సీసీ కెమెరాలు అమర్చి, కార్యకలాపాలన్నీ రికార్డు చేయాలని ఐటీ విభాగానికి తెలియజేయగా, 2024 జనవరి నుంచి ఆ ఏర్పాట్లు చేశారు. సమాచార కమిషన్ ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు రోస్టర్ ప్రకారం విచారణలు చేపట్టి, తర్వాత గంట పాటు మధ్యాహ్న భోజన విరామం తీసుకోవాలి. తిరిగి 2.30 నుంచి 5.30 వరకు మళ్లీ రోస్టర్ ప్రకారం పనిచేయాల్సి ఉంటుంది. సీసీ కెమెరాల ఫుటేజీలు పరిశీలించినప్పుడు కమిషనర్లు ఈ సమయ పాలన పాటించలేదని తేలింది.

◆ 2024 ఏప్రిల్ 18న మధ్యాహ్నం కమిషనర్ చావలి సునీల్ ఆఫీసు సబార్డినేట్‌తో పాటు మరో స్నేహితుడితో కలిసి నా గదిలోకి వచ్చారు. అక్కడే నేలపై కూర్చొని భోజనం వడ్డించాలని సహాయకుడిని కోరారు. తన కోసం కొత్తగా డైనింగ్ టేబుల్, కుర్చీలు సమకూర్చనందున ఇలా చేయాల్సి వస్తోందని బదులిచ్చారు. సమాచార కమిషన్ నిధులతో కుర్చీలు, బల్లలు కొనడం సాధ్యం కాదని తెలియజేశా.

◆ చావలి సునీల్ ఓసారి ఇతర వ్యక్తులతో కలిసి బలవంతంగా నా ఛాంబర్‌లోకి ప్రవేశించారు. మరోసారి ప్రస్తుత కమిషనర్లతో పాటు మాజీ కమిషనర్లు ఐలాపురం రాజా, కాకర్ల చెన్నారెడ్డిలను వెంటబెట్టుకొని అనుమతి లేకుండా ప్రవేశించేందుకు ప్రయత్నించారు.

◆ కమిషనర్లు హాజరు నమోదు చేయకపోతే వారి జీతాలు విడుదల చేయొద్దని ఇచ్చిన ఆదేశాల మేరకు సూపరింటెండెంట్ ఆ బిల్లులు సమర్పించలేదు. దీంతో 2024 ఆగస్టు 26న కమిషనర్లు సూపరింటెండెంట్‌తో వాగ్వాదానికి దిగారు. ఈ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ అయ్యాయి.

మార్పు కోసం ఏడాదిగా ఎదురుచూసి..

రాష్ట్ర సమాచార కమిషనర్‌కు మినహాయింపులు పోనూ నెలకు రూ.3.50 లక్షల వరకు వేతనం చెల్లిస్తున్నారు. అంటే, రోజుకు దాదాపు రూ.11 వేలు. నెలలో వీరు పని చేయాల్సింది 22 రోజులు మాత్రమే. ప్రభుత్వం నుంచి ఈ స్థాయిలో వేతనాలు పొందుతూ కూడా కార్యాలయాలకు సరిగ్గా రావడం లేదన్నది ప్రధాన అభియోగం. ఆర్టీఐ అమలులోనూ లోపాలపై స్వచ్ఛంద సంఘాల నుంచి ఫిర్యాదులు అందాయి. వీరిలో మార్పు కోసం ఏడాదిగా ఎదురుచూసిన సీఐసీ మహబూబ్ బాషా.. చివరకు గవర్నర్‌కు నివేదిక పంపినట్లు తెలిసింది. ఆర్టీఐని పటిష్ఠంగా, పారదర్శకంగా అమలు చేయడంలో సభ్యులు సహకరించడం లేదని సీఐసీ భావిస్తున్నారు. సీఐసీ, ఐసీల హోదా ఒకటేనని, అలాంటప్పుడు సీఐసీ తమకు ఆదేశాలివ్వడమేంటన్న ధోరణితో వారు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. వారి రోజువారీ విచారణలను వీడియో రికార్డింగ్ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నారు. జిల్లా కలెక్టర్లతో పాటు ఇతర అధికారులను వర్చువల్‌గా విచారించేందుకూ ఇష్టపడటం లేదని తెలుస్తోంది.

అభిమాని ఆకాంక్ష నెరవేర్చిన చంద్రబాబు

- క్యాన్సర్‌తో పోరాడుతున్న యువకుణ్ని కలిసిన సీఎం
- చికిత్స కోసం రూ.5 లక్షలు అందజేత



సురేంద్రబాబుకు రూ.5 లక్షల చెక్కు అందజేస్తున్న సీఎం చంద్రబాబు

రేణిగుంట, న్యూస్‌టుడే: క్యాన్సర్‌తో పోరాడుతూ చివరి ఘడియల్లో ఉన్న ఓ అభిమాని ఆకాంక్షను ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేర్చారు. క్యాన్సర్‌తో పోరాడుతున్న రేణిగుంటకు చెందిన ప్రత్యేక ప్రతిభావంతుడైన సురేంద్రబాబు (30) జీవితంలో ఒక్కసారైనా చంద్రబాబుతో ఫొటో దిగాలనే తన ఆకాంక్షను స్థానిక నాయకుల ద్వారా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డికి తెలిపారు. ఆయన ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తిరుమల పర్యటన ముగించుకుని శనివారం రేణిగుంటలో విమానం ఎక్కేందుకు విమానాశ్రయం గేటు వద్దకు వెళ్తున్న ముఖ్యమంత్రి వాహనం దిగి వచ్చి సురేంద్రబాబును కలవడంతో ఆయన సంతోషంతో పొంగిపోయారు. సురేంద్ర తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. సురేంద్రబాబుకు చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి రూ.5 లక్షల చెక్కును అందజేశారు. అతనికి ఏ అవసరం ఉన్నా తన వద్దకు తీసుకురావాలని స్థానిక నాయకులను ఆదేశించారు.

నటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గుండెపోటుతో మృతి

సినీ, రాజకీయ ప్రముఖుల సంతాపం



గాయత్రి

హైదరాబాద్, న్యూస్‌టుడే: ప్రముఖ సినీనటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి(38) గుండెపోటుతో మృతిచెందారు. శుక్రవారం మధ్యాహ్నం ఛాతీలో నొప్పి రావడంతో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో మరణించారు. రాజేంద్రప్రసాద్ దంపతులకు కుమార్తెతోపాటు కుమారుడు బాలాజీ ఉన్నారు. గాయత్రికి ప్రైవేటు ఉద్యోగి రాజ్‌కుమార్‌తో వివాహం కాగా వారికి కుమార్తె సాయి తేజస్వి ఉన్నారు. శనివారం ఉదయం కేపీహెచ్‌బీ ఏడో ఫేజ్‌లోని ఇందూ విల్లాస్‌లోని రాజేంద్రప్రసాద్ నివాసానికి గాయత్రి భౌతికకాయాన్ని తరలించారు. రాజేంద్రప్రసాద్, ఆయన కుటుంబ సభ్యులను సినీనటులు చిరంజీవి, వెంకటేశ్, అల్లు అర్జున్, సాయికుమార్, దర్శకులు త్రివిక్రమ్, నాగ్‌అశ్విన్, పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో చిరంజీవి మాట్లాడుతూ.. ‘నా పిల్లలు, రాజేంద్రప్రసాద్ పిల్లలు కలిసి పెరిగారు. మా కుటుంబాలు ఎప్పుడు కలిసినా వారి ఎదుగుదల గురించే మాట్లాడుకునేవాళ్లం. గాయత్రి అకాల మరణం నన్ను కలిచివేసింది. అందరినీ నవ్వించే రాజేంద్రప్రసాద్ ఇంట్లో ఇంత విషాదం చోటుచేసుకోవడం బాధగా అనిపించింది’ అని ఆవేదన వ్యక్తం చేశారు.

శ్రీవారి నెయ్యి సరఫరా కాంట్రాక్టులో వైకాపా దోపిడీ

- కిలోల లెక్కన కమీషన్లు దండుకొని రూ.250 కోట్లు దిగమింగారు
- ఐదేళ్లలో 4 సంస్థలకే మార్చి మార్చి కాంట్రాక్టులు
- వీటిపై వైవీ సుబ్బారెడ్డి, కరుణాకరరెడ్డి సమాధానం చెప్పాలి
- తెదేపా అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ ధ్వజం



ఈనాడు, అమరావతి: శ్రీవారి ప్రసాదాల తయారీలో వినియోగించే నెయ్యి టెండర్లను కమీషన్ల కక్కుర్తితో తమ అనుకూల కంపెనీలకు కట్టబెట్టిన అప్పటి తితిదే బోర్డు ఛైర్మన్లు వైవీ సుబ్బారెడ్డి, కరుణాకరరెడ్డి, ఈఓ ధర్మారెడ్డి రూ.250 కోట్లు దోచుకున్నారని తెదేపా అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ ఆరోపించారు. కొన్ని సంస్థలతో కుమ్మక్కై.. వారికే మార్చిమార్చి నెయ్యి సరఫరా కాంట్రాక్టులు కట్టబెట్టారని... వారినుంచి కమీషన్లు దండుకొన్నారని ఆరోపించారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ‘రివర్స్ అంటూ తిరుమల నెయ్యి టెండర్లలోనూ జగన్ రెడ్డి దోపిడీకి పాల్పడ్డారు. తమకు నచ్చినవారిని తక్కువ ధర కోట్ చేయాలని... ఎల్1, ఎల్2లను నిర్ణయించారు. వారికే కాంట్రాక్టులు కట్టబెట్టారు’’ అని పేర్కొన్నారు.

ఏటా 54 లక్షల కేజీల నెయ్యి... సరఫరా చేసింది 9 సంస్థలే

‘‘తిరుమలలో ప్రసాదాల తయారీకి రోజుకు 15వేల కేజీల నెయ్యి అవసరం. అంటే ఏడాదికి సుమారు 54 లక్షల కేజీలు. కానీ, తితిదేకు ఐదేళ్లలో 9 సంస్థలే నెయ్యి సరఫరా చేశాయి. 2019-24 మధ్య నెయ్యి సరఫరాకు 15సంస్థలు టెండర్ వేశాయి. తితిదే నిర్ణయించిన ధర, కమీషన్లు చెల్లించలేక.. ఆంధ్రాకు చెందిన విజయవిశాఖ, తిరుమల, సంగం, పరాగ్, కర్ణాటకకు చెందిన నందిని తప్పుకొన్నాయి. మిగిలిన 10 సంస్థల్లో 9 సంస్థలు కాంట్రాక్టులు దక్కించుకొన్నాయి. వీటిలో తొమ్మిది ఇతర రాష్ట్రాలవి కాగా.. వైష్ణవి ఫుడ్స్ మాత్రమే ఆంధ్రా సంస్థ’’ అని విజయ్‌కుమార్ పేర్కొన్నారు.

ఐదేళ్లలో మళ్లీ మళ్లీ వారికే

ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ప్రీమియర్ అత్యధికంగా ఆరుసార్లు కాంట్రాక్టు దక్కించుకోగా.. ఏపీకి చెందిన వైష్ణవి ఫుడ్స్, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఆల్ఫా మిల్క్, మహారాష్ట్రకు చెందిన మల్‌గంగా అగ్రి ప్రొడక్ట్స్ నాలుగేసి సార్లు, ఇందాపూర్ డెయిరీ రెండుసార్లు, భోలే బాబా ఆర్గానిక్ డెయిరీ ఒకసారి, మధ్యప్రదేశ్‌కు చెందిన జయశ్రీగాయత్రి ఫుడ్స్ ఒకసారి, రాజస్థాన్‌కు చెందిన దావూజీ, తమిళనాడుకు చెందిన ఏఆర్ డెయిరీ ఒకసారి చొప్పున నెయ్యి సరఫరా చేశాయి’’ అని విజయ్‌కుమార్ పేర్కొన్నారు.

ఖర్చులు తప్పించుకోవడానికే కల్తీ

‘‘ఇతర రాష్ట్రాల నుంచి తిరుమలకు నెయ్యి చేర్చాలంటే రవాణా ఖర్చులు చాలా అవుతాయి. అప్పుడు ఎక్కువ ధర కోట్ చేయాలి. కానీ కిలో 350 చొప్పున ఇస్తున్నారు. రవాణా, లాభం అన్నీ వేసుకుంటే వాళ్లకు పడుతున్న నెయ్యి ధర రూ.220కి అటూ ఇటూ ఉంటుంది. దేశంలో అంత తక్కువ ధరకు నెయ్యి దొరకదు. అందుకే వాళ్లు కల్తీ చేస్తున్నారు’’ అని విజయ్‌కుమార్ తెలిపారు.

ఇంతకీ ధర్మారెడ్డి ఎక్కడ?

అసలు మాజీ ఈఓ ధర్మారెడ్డి ఎక్కడున్నారని విజయ్‌కుమార్ ప్రశ్నించారు. ‘‘మార్కెటింగ్ ధరతో సంబంధం లేకుండా ఎలా కోట్ చేశారు? మూడు నెలలకోసారి ధరలో రూ.70 నుంచి రూ.130 వరకు ఎందుకు తేడా వచ్చింది? సహకార డెయిరీలను కాదని. . ట్రేడింగ్ కంపెనీలకు కాంట్రాక్టులు ఎందుకిచ్చారు? రైతులైతే కమీషన్లు ఇవ్వరని భయమా?’’ అని ప్రశ్నించారు. వంద టన్నుల నెయ్యి కూడా సరఫరా చేయలేని ఏఆర్ డెయిరీకి పది లక్షల కేజీల నెయ్యి సరఫరా కాంట్రాక్టు ఎలా కట్టబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైవీ సుబ్బారెడ్డి, కరుణాకరరెడ్డి, ధర్మారెడ్డి ముందు వీటికి సమాధానం చెప్పాలని నిలదీశారు.

తిరుమలలో భారీ వర్షం



శ్రీవారి ఆలయం ఎదుట జోరున కురుస్తున్న వర్షం



ఘటాటోపం కింద చేరిన భక్తులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి బ్రహ్మోత్సవాల వేళ తిరుమలలో శనివారం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు ఎడతెరిపి లేకుండా పడటంతో శ్రీవారి ఆలయం, మాడవీధులు, రోడ్లు వర్షపునీటితో నిండిపోయాయి. భక్తులు తడిసి ముద్దయ్యారు. ఆలయం నుంచి వసతి గదులు, బస్టాండుకు చేరుకోవడానికి వారు కాస్త ఇబ్బంది పడ్డారు.

తిరువూరు తెదేపాలో విభేదాలకు అధిష్ఠానం చెక్

- ఎమ్మెల్యేను వివరణ కోరిన పార్టీ



ఈనాడు, అమరావతి: తిరువూరు నియోజకవర్గ తెదేపాలో తలెత్తిన దుమారాన్ని చల్లార్చే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వివాదాస్పద వ్యాఖ్యలతో పార్టీ కార్యకర్తలు ఆందోళనలు చేపట్టగా.. చిట్యాల సర్పంచి తుమ్మలపల్లి శ్రీనివాసరావు భార్య కవిత ఆత్మహత్యాయత్నం చేశారు. దీంతో ఎమ్మెల్యే కొలికపూడి తీరుపై మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ప్రధాన కార్యాలయానికి వచ్చి.. కార్యకర్తలతో ఎమ్మెల్యే అనుచితంగా వ్యవహరించడమే కాక దూషణలు, అసభ్య పదజాలం వాడుతున్నారని, పార్టీనుంచి సస్పెండ్ చేస్తున్నానంటూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఫిర్యాదుచేశారు. ఇటీవల విలేకర్లపైనా తీవ్ర పదజాలం వాడడం వివాదానికి దారితీసింది. ఇదే సందర్భంలో పార్టీ మాజీ ఇన్‌ఛార్జి శ్యావల దేవదత్.. తనను పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమిస్తారంటూ ప్రచారం చేసుకున్నారు. దీన్ని అధిష్ఠానం సీరియస్‌గా తీసుకున్నట్లు తెలిసింది.

తిరువూరులో సమావేశం నేడు

ఎమ్మెల్యే కొలికపూడి వివాదాస్పద వ్యాఖ్యలపై పార్టీ వివరణ కోరింది. ఆయన శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయానికి వచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, సమన్వయకర్త మంతెన సత్యనారాయణరాజు ఎమ్మెల్యేను వివరణ కోరారు. తాను ఏ సందర్భంలో అన్నానో వివరించినట్లు తెలిసింది. దూకుడుగా వ్యవహరించడం సరికాదని, కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత నాయకులపై ఉందని కమిటీ నాయకులు హెచ్చరించినట్లు తెలిసింది. తన పనితీరు మార్చుకుంటానని ఆయన తెలిపినట్లు సమాచారం. ఇప్పటికే మంత్రి లోకేశ్ సైతం సున్నితంగా హెచ్చరించినట్లు తెలిసింది. ఈ పరిణామాలపై ఆదివారం తిరువూరులో తెదేపా కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి ఎంపీ శివనాథ్, వర్ల రామయ్య, మంతెన హాజరవుతారు. ఇక్కడ తన వివరణ బహిరంగంగానే కార్యకర్తలకు ఎమ్మెల్యే తెలియజేయనున్నారు.

కూర్చుని మాట్లాడుకుంటాం: కేశినేని శివనాథ్, ఎంపీ

ఏ పార్టీలోనైనా అభిప్రాయభేదాలు సహజం. వాటిని కూర్చుని మాట్లాడుకోవడం, చర్చించుకోవడం ద్వారా పరిష్కరించుకోగలం. ఈ సమస్యల వల్ల పార్టీకి, సీఎం చంద్రబాబుకు చెడ్డపేరు రాకూడదని నిర్ణయించాం. క్యాడర్‌ను కలుపుకొని పోయేలా చర్చించనున్నాం.

సమన్వయ లోపం వల్లే: కొలికపూడి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే

నా పనితీరు వల్ల పార్టీశ్రేణుల్లో కొంత సమన్వయం లోపించింది. ఈ విషయం నాకు ఆలస్యంగా అర్థమైంది. నా పనితీరు వల్ల తలెత్తిన సమస్యలను చక్కదిద్దుకోవాల్సిన బాధ్యత నాపైనే ఉంది. అన్నీ పరిష్కరించుకుంటూ ఎంపీ శివనాథ్ ఆధ్వర్యంలో కలిసి పనిచేస్తాం.

‘ద్రవిడ వర్సిటీ పీహెచ్‌డీలపై విచారణ జరపాలి’

ఈనాడు, అమరావతి: ద్రవిడ విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ డిగ్రీల మంజూరులో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపించాలని తల్లిదండ్రుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరహరి శిఖరం, ఈశ్వరయ్య కోరారు. జస్టిస్ శేషశయనరెడ్డి కమిటీ ఇచ్చిన విచారణ నివేదికను బహిర్గతం చేయాలని, 2023-24, 2024-25 విద్యా సంవత్సరంలో పీహెచ్‌డీల ప్రదానం, ప్రవేశాల వివరాలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు.



ఇలాంటి వ్యక్తుల నుంచి దూరంగా ఉండండి

సమస్యల పరిష్కారానికి ఏ మాత్రం ఆలోచించకపోగా, ఇతరులు చేసే ప్రతి సూచననూ తప్పుపట్టేవారు; నలుగురిలో ఆడంబరంగా కనిపించడానికి తహతహలాడేవారు; ఇతరుల గురించి వారు లేనప్పుడు చెడుగా మాట్లాడేవారు; మిమ్మల్ని చులకన చేసి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం దెబ్బతీసేవాళ్లు; ఎదుటివారి నుంచి ఎక్కువ ఆశించేవారు; నిజాయతీ లేనివారు.. ఇలాంటి వ్యక్తుల నుంచి దూరంగా ఉండండి. లేకపోతే మీకు మనశ్శాంతి కరవై మీ పని మీద శ్రద్ధ పెట్టలేరు.

– వాలా అఫ్సర్, కాలమిస్ట్

కూటమి నెత్తిన ‘రుషికొండ’ భారం!

- జగన్ పాలన శాపమిది
- రూ.500 కోట్లు ధారపోసి భవనాల నిర్మాణం
- ప్రస్తుతం అంతా ఖాళీ
- అయినా రూ.లక్షల్లో నిర్వహణ ఖర్చులు



రుషికొండ భవనాలు

ఈనాడు, విశాఖపట్నం: విశాఖలో రుషికొండపై వైకాపా హయాంలో నిబంధనలు ఉల్లంఘించి... దాదాపు రూ.500 కోట్ల ప్రజాధనం వెచ్చించి కట్టిన రాజభవనాలను ఇప్పుడు ఏం చేస్తారనే సందేహం అందరి మదిలో మెదులుతోంది. దీనిపై ఇంకా ఓ నిర్ణయం తీసుకోలేదు. పర్యాటకశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు పలుమార్లు సమావేశాలు నిర్వహించినా ఈ అంశం ప్రస్తావనకు రాలేదు. ఆ శాఖ మంత్రి దుర్గేశ్‌తో పాటు.. మంత్రి లోకేశ్ విశాఖలో పర్యటించినా అక్కడికి వెళ్లలేదు. ఈ భవనాలను ప్రభుత్వ అవసరాలకు వినియోగిస్తారా? ప్రైవేటుకు అప్పగిస్తారా? అన్న చర్చ సాగుతోంది. ఇప్పటికే ఖాళీగా ఉన్న ఈ భవనాల నిర్వహణకు ప్రతి నెలా రూ.లక్షల్లో ఖర్చవుతోంది. విలువైన ప్రభుత్వ ఆస్తిని నిరుపయోగంగా ఉంచడం సరికాదని, దీనిపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

నిర్వహణ భారమే: రుషికొండపై భవనాలను ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థకు (ఏపీటీడీసీ) పూర్తిస్థాయిలో అప్పగించినా ఎలా నిర్వహించాలో అంతు చిక్కట్లేదు. నిర్వహించే సామర్థ్యం, నైపుణ్యం కలిగిన సిబ్బంది కొరత ఉంది. వీటిని రిసార్టులకు కేటాయించినా అక్కడి నిర్మాణాలు అందుకు తగ్గట్లు లేవు. దీంతో వచ్చే ఆదాయం కన్నా నిర్వహణ తీవ్ర భారమవుతుందని భావిస్తున్నారు. అందుకే ఏం చేయాలనే దానిపై మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం.

రోజుకు రూ.లక్ష పైనే ఖర్చు

రుషికొండపై 9.88 ఎకరాల్లో 1,41,438 చదరపు అడుగుల్లో ఏడు భవనాలు నిర్మించారు. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన వాటి నిర్వహణకు రోజువారీ ఖర్చే రూ.లక్ష దాటుతుందని ఇంజినీరింగ్ నిపుణుల అంచనా. అంటే ఏడాదికి దాదాపు రూ.4కోట్ల వరకూ అవుతుంది. ప్లంబింగ్, నీటిసరఫరా, విద్యుత్, ఏసీ టెక్నీషియన్లు, ఉద్యానవన, హౌస్‌కీపింగ్‌కు రోజుకు 100 మంది వరకు సిబ్బంది అవసరం. మరో 50 మంది షిఫ్టుల్లో పనిచేయాలి. ప్రస్తుతానికి ఆ స్థాయిలో నిర్వహణ లేదు. కొన్ని ఇనుప వస్తువులు తుప్పుపట్టాయి. కొన్ని ఏసీలు, ఇతర పరికరాలు వాడక ముందే పాడైనట్లు సమాచారం.

రూ.లక్షల్లో విద్యుత్తు బకాయి

రుషికొండ భవనాలకు విద్యుత్తు బిల్లుల బకాయి పేరుకుపోతోంది. అయిదు నెలల్లో... ప్రతి నెలా సగటున రూ.6 లక్షల పైనే బిల్లు వచ్చింది. ఇప్పటివరకు రూ.85 లక్షల విద్యుత్తు బిల్లు బకాయి ఉంది. ఖాళీగా ఉన్న భవనాలకే ప్రతినెలా 40వేల నుంచి 60వేల యూనిట్ల విద్యుత్తు ఖర్చవుతుంది. అదే వినియోగంలోకి వస్తే ఇది మరో రెండింతలు అవుతుందని అంచనా.

● భవనాల వద్ద 10,004 చదరపు మీటర్లలో 58 రకాల 2,15,518 మొక్కలు నాటారు. వీటిలో చాలావరకు విదేశాల నుంచి తెచ్చినవే. ప్రస్తుతం వీటి నిర్వహణ లేక కళావిహీనంగా మారిపోతున్నాయి. చాలా మొక్కలు ఎండిపోయాయి.

వచ్చే ఏడాది ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో ఒక మార్కు ప్రశ్నలు

- అన్ని సబ్జెక్టులకూ 1, 2, 4, 8 మార్కుల విధానం
- పరీక్షల విధానంలో మార్పులకు ఇంటర్ విద్యామండలి కసరత్తు
- ఆర్ట్స్‌లో కొన్ని సబ్జెక్టులు మినహా పూర్తిగా ఎన్‌సీఈఆర్టీ సిలబస్

ఈనాడు, అమరావతి: వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్యలో ప్రభుత్వం అనేక సంస్కరణలు తేనుంది. సిలబస్‌తో పాటు పరీక్షల విధానాన్నీ మార్చబోతున్నారు. దీనిపై ఇంటర్మీడియట్ విద్యామండలి కసరత్తు చేస్తోంది. ఆర్ట్స్ గ్రూపుల్లో చరిత్ర లాంటివి మినహా దాదాపు అన్ని సబ్జెక్టులకూ జాతీయ విద్య పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్టీ) సిలబస్‌నే అమలుచేస్తారు. సీబీఎస్ఈలో గణితానికి ఒకే పేపర్ ఉండగా.. రాష్ట్ర బోర్డు రెండు పేపర్లు నిర్వహిస్తోంది. ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌నే రెండు పేపర్లుగా విభజించనున్నారు. సీబీఎస్ఈలో 11వ తరగతికి అంతర్గత పరీక్షలే ఉన్నాయి. కానీ, రాష్ట్రబోర్డులో ప్రథమ సంవత్సరానికి బోర్డు పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు. సీబీఎస్ఈతో పోలిస్తే ప్రస్తుతం రాష్ట్ర బోర్డులో గణితం, రసాయనశాస్త్రం సబ్జెక్టుల్లో ఎక్కువ సిలబస్ ఉంది. దీన్ని కుదిస్తారు. ఉత్తీర్ణత పెంచేందుకు ఇప్పటికే ప్రభుత్వ కళాశాలల్లో ఉమ్మడి పరీక్షలు నిర్వహిస్తున్నారు. నీట్, జేఈఈ శిక్షణ సైతం ఇచ్చేందుకు ఇప్పటికే ఎంపిక చేపట్టారు.

మారనున్న ప్రశ్నపత్రాల విధానం

వచ్చే విద్యా సంవత్సరం నుంచి మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రశ్నపత్రాల విధానం మారనుంది. ప్రస్తుతం ఆప్షనల్ సబ్జెక్టుల్లో ఒక మార్కు ప్రశ్నలు లేవు. వచ్చే ఏడాది నుంచి ఒక మార్కు ప్రశ్నలు 20వరకు ఇవ్వనున్నారు. ప్రతి సబ్జెక్టులో ఇవి ఉంటాయి. ప్రస్తుతం గణితంలో 2, 4, 7 మార్కులు ప్రశ్నలు ఉండగా.. భౌతిక, రసాయన, జంతు, వృక్ష శాస్త్ర సబ్జెక్టులకు 2, 4, 8 మార్కుల ప్రశ్నలు ఉన్నాయి. వచ్చే ఏడాది నుంచి అన్ని సబ్జెక్టుల్లోనూ 1, 2, 4, 8 మార్కుల ప్రశ్నలు ఇస్తారు.

★ ఆర్ట్స్ సబ్జెక్టుల్లో కొన్నింటికి 10మార్కుల ప్రశ్నలు ఉండగా.. వీటిని 8మార్కులకు కుదిస్తారు. ఛాయిస్ సైతం మారనుంది. ప్రస్తుతం కొన్ని ప్రశ్నలు ఇచ్చి, వాటిలో ఛాయిస్ ఇస్తున్నారు. కొత్త విధానంలో ఒక ప్రశ్నకు మరో ప్రశ్న ఛాయిస్‌గా ఉంటుంది.

నీట్, జేఈఈ శిక్షణ

ప్రభుత్వ కళాశాలల్లో చదివే మొదటి ఏడాది విద్యార్థులకు ప్రత్యేకంగా నీట్, జేఈఈ శిక్షణను ఈ ఏడాది నుంచి ప్రారంభించారు. కర్నూలు, గుంటూరు, నెల్లూరు, విశాఖపట్నం కేంద్రాల్లో ప్రయోగాత్మకంగా ఈ శిక్షణ ఇచ్చేందుకు విద్యార్థులకు ప్రత్యేక పరీక్ష నిర్వహించారు. నారాయణ విద్యాసంస్థల సహకారంతో ఈ శిక్షణ ఇస్తారు. ఈ నాలుగు కేంద్రాల నుంచి నీట్, జేఈఈ కోసం 900 మంది విద్యార్థులు ప్రత్యేక పరీక్షలు రాయగా.. వీరిలో 50% వరకు అర్హత సాధించారు. నీట్, జేఈఈ కోచింగ్‌లోనే అకడమిక్ సబ్జెక్టులనూ మిళితం చేసి, నారాయణ విద్యాసంస్థల అధ్యాపకులే ఉచితంగా బోధిస్తారు. లాంగ్వేజ్ సబ్జెక్టుల వరకు ప్రభుత్వ అధ్యాపకులు బోధించాలి. ఈ ప్రయోగాత్మక శిక్షణను పరిశీలించిన తర్వాత వచ్చే ఏడాది నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఉమ్మడి పరీక్షల నిర్వహణ

ప్రభుత్వ యాజమాన్యంలోని జూనియర్ కళాశాలలు, కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలలు, హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు ఉమ్మడి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కొత్తగా ఈ విధానాన్ని ప్రారంభించారు. యూనిట్, త్రైమాసికం, అర్ధ సంవత్సరం పరీక్షల ప్రశ్నపత్రాలను ఇంటర్మీడియట్ బోర్డులో రూపొందించి, ఆన్‌లైన్‌లో కళాశాలలకు పంపిస్తున్నారు. వాటిని ప్రింట్ తీసుకొని, పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ మార్కులను ఆన్‌లైన్‌లో నమోదుచేయాలని ఇప్పటికే ఆదేశాలిచ్చారు. ఈ మార్కుల ఆధారంగా చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు రెమిడియల్ తరగతులు నిర్వహించాలని ఇప్పటికే ఇంటర్మీడియట్ విద్యామండలి ఆదేశాలు ఇచ్చింది. అందరికీ ఒకే ప్రశ్నపత్రంతో పరీక్షలు పెడితే విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అంచనా వేసేందుకు అవకాశం ఏర్పడుతోంది. ప్రైవేటు కళాశాలలకు సైతం ప్రశ్నపత్రం పంపించినా పరీక్ష నిర్వహించుకోవాలా.. వద్దా? అనే ఐచ్ఛికాన్ని వారికే వదిలేశారు.

వలలో చిక్కి.. ‘నావ’ల పందిరిలా!



విశాఖపట్నం హార్బర్‌లో ‘చేపల గూళ్లు’ అటుగా వెళ్లిన వారిని ఆకట్టుకుంటున్నాయి. ఇవన్నీ మత్స్యకారులు ఎండబెట్టినవే. ఇక్కడ నేలపై ఎండబెట్టేందుకు స్థలం కొరత ఉంది. దీంతో ఇలా పడవలపై ఆరబెట్టుకుని తరువాత విక్రయించుకుంటున్నారు. –ఈనాడు, విశాఖపట్నం

(c) eenadu

చాంపియన్స్

మధ్యాహ్నం 3.30 నుంచి

మామూలుగా పాకిస్థాన్‌తో పోరంటే భారత అమ్మాయిలకు విజయం నల్లేరుపై నడకే! టీ20 ప్రపంచకప్‌లోనూ హర్మన్‌ప్రీత్ సేన అలవోకగానే పాక్‌ను ఓడించేస్తుందనే ధీమా ఉండేది. కానీ రెండు రోజుల వ్యవధిలో కథ మారిపోయింది. తన తొలి మ్యాచ్‌లో శ్రీలంకపై విజయంతో పాకిస్థాన్ మంచి ఊపు మీదుండగా.. ఆరంభ పోరులో న్యూజిలాండ్ చేతిలో చిత్తయిన భారత్ తీవ్ర ఒత్తిడిలో ఉంది. ఇంత ఒత్తిడి మధ్య చావోరేవో అనదగ్గ ఈ పోరులో హర్మన్‌ప్రీత్ సేన ఎలాంటి ప్రదర్శన చేస్తుందో?


ఫాతిమా

చిరకాల ప్రత్యర్థితో
చావోరేవో!

- పాకిస్థాన్‌తో భారత అమ్మాయిల పోరు నేడు

దుబాయ్

టీ20 ప్రపంచకప్‌లో తన ఆరంభ మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఏకంగా 58 పరుగుల తేడాతో ఓడడంతో ఒక్కసారిగా భారత జట్టు సెమీస్ అవకాశాలు సంక్లిష్టమైపోయాయి. దీంతో లీగ్‌దశలో భారత్‌కు ప్రతి మ్యాచూ చావోరేవోనే. ముఖ్యంగా పాకిస్థాన్‌పై ఆదివారం గెలిచి తీరాల్సిందే. లేదంటే ఆరంభ దశలోనే ఇంటిముఖం పట్టాల్సిందే. శ్రీలంక్‌పై 116 పరుగులే చేసినప్పటికీ.. బౌలర్ల అద్భుత ప్రదర్శనతో 31 పరుగుల తేడాతో విజయం సాధించింది పాక్. కివీస్‌పై తేలిపోయిన భారత బ్యాటర్లు.. పాక్ బౌలింగ్‌ను ఎలా ఎదుర్కొంటారో చూడాలి. బ్యాటర్లు రాణించని పక్షంలో మరో ఓటమి తప్పదు. బ్యాటింగ్‌లో మూల స్తంభాలైన స్మృతి మంధాన, షెఫాలి వర్మ, హర్మన్‌ప్రీత్ పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడాల్సిన అవసరముంది. ఓపెనర్లు దూకుడుగా ఇన్నింగ్స్‌ను ఆరంభిస్తే.. పెద్ద స్కోరు చేయడం కష్టమేమీ కాదు. కివీస్‌పై బౌలర్ల ప్రదర్శన కూడా ఆశాజనకంగా సాగలేదు. పేసర్ రేణుక సింగ్, స్పిన్నర్ ఆశ శోభన మాత్రమే పొదుపుగా బౌలింగ్ చేశారు. వికెట్లూ తీశారు. ప్రధాన స్పిన్నర్ దీప్తి శర్మ తేలిపోయింది. శ్రేయాంక కూడా నిరాశపరిచింది. ఫామ్‌లో ఉన్న పూజ వస్త్రాకర్‌తో హర్మన్‌ప్రీత్ ఒక్క ఓవరే బౌలింగ్ చేయించడం ఆశ్చర్యం కలిగించింది. పాక్‌పై ఆమెను పూర్తిగా ఉపయోగించుకోవాలి. కివీస్‌పై ఓడినప్పటికీ జట్టులో మార్పులు ఉండకపోవచ్చు. పిచ్‌ను అనుసరించి ఒక పేసర్‌ను తగ్గించుకుని స్పిన్నర్‌ను పెంచుకుంటారేమో చూడాలి. అదే ఆలోచన ఉంటే అరుంధతి రెడ్డిని తప్పించి రాధ యాదవ్‌ను ఆడించవచ్చు.


స్మృతి మంధాన


హర్మన్ ప్రీత్

6 టీ20 ప్రపంచకప్‌లో భారత్, పాకిస్థాన్ ఆడిన మ్యాచ్‌లు. నాలుగుసార్లు భారత్ గెలిస్తే.. పాక్ రెండు మ్యాచ్‌లను సొంతం చేసుకుంది.

15 భారత్, పాకిస్థాన్ తలపడ్డ టీ20లు. 12 మ్యాచ్‌ల్లో భారత్ నెగ్గగా, పాక్ 3 గెలిచింది.

తుది జట్లు (అంచనా)

భారత్: స్మృతి, షెఫాలి, హర్మన్‌ప్రీత్ (కెప్టెన్), జెమీమా, రిచా, దీప్తి, శ్రేయాంక, పూజ, రేణుక, ఆశ, అరుంధతి/రాధ.

పాకిస్థాన్: గుల్ ఫెరోజా, మునీబా, సిద్రా, నిదా, ఫాతిమా, ఒమైమా, ఆలియా, సాదియా, నష్రా, ట్యూబా, డయానా బేగ్.

బౌలింగే బలం

పాక్ పురుషుల జట్టు లాగే మహిళల జట్టుకూ బౌలింగే బలం. ముఖ్యంగా స్పిన్‌లో ఆ జట్టుకు తిరుగు లేదు. మాజీ కెప్టెన్ నిదా దర్, సాదియా ఇక్బాల్, నష్రా సంధు, ట్యూబా హసన్, ఒమైమా సోహైల్.. ఇలా అందరూ చక్కగా బంతిని స్పిన్ చేస్తూ బ్యాటర్లను ఇబ్బంది పెట్టగలరు. పేసరైన కెప్టెన్ ఫాతిమా సనా కూడా మంచి ఫామ్‌లో ఉంది. శ్రీలంకపై తక్కువ స్కోరే చేసినా.. ప్రత్యర్థిని పాక్ బౌలర్లు 85 పరుగులకే కట్టడి చేశారు. ఫాతిమా, నిదా, ఒమైమా, నిదా బ్యాటింగ్‌లోనూ రాణించగలరు. ఓపెనర్లయిన వికెట్ కీపర్ మునీబా అలీ, గుల్ ఫెరోజా దూకుడుగా ఆడతారు. వీరిని త్వరగా పెవిలియన్ చేర్చాలి. ప్రధానంగా పాక్ స్పిన్నర్లను భారత బ్యాటర్లు ఎలా ఎదుర్కొంటారన్నదే ఈ మ్యాచ్ ఫలితాన్ని నిర్దేశించనుంది.

ఆసీస్ మొదలుపెట్టింది

లంకపై విజయం


మెగాన్ షట్

షార్జా: మహిళల టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా అదరగొట్టింది. దూకుడైన ఆటతో ఆ జట్టు శుభారంభం చేసింది. శనివారం గ్రూప్-ఎ మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో శ్రీలంకను ఓడించింది. మొదట మెగాన్ షట్ (3/12), సోఫి మోలనూ (2/20) విజృంభించడంతో లంక తడబడింది. 6 పరుగులకే 2 వికెట్లు చేజార్చుకున్న ఆ జట్టు ఆ తర్వాత కోలుకోలేపోయింది. 20 ఓవర్లలో 7 వికెట్లకు 93 పరుగులే సాధించగలిగింది. నీలాక్షిక సిల్వా (29 నాటౌట్), హర్షిత సమరవిక్రమ (23) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. ఛేదనలో ఆసీస్ ఆట కూడా లంక ఇన్నింగ్స్‌నే తలపించింది. పవర్‌ప్లే ఆఖరికి ఆ జట్టు 35/3తో ఇబ్బందుల్లో పడింది. కానీ బెత్ మూనీ (43 నాటౌట్) నిలిచి కంగారూ జట్టును విజయపథంలో నడిపించింది. పెర్రీ (17), గార్డ్‌నర్ (12).. మూనీకి మద్దతుగా నిలిచారు. ఆసీస్ 14.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. లంకకు ఇది వరుసగా రెండో ఓటమి.

సంక్షిప్త స్కోర్లు... శ్రీలంక: 93/7 (నీలాక్షిక 29 నాటౌట్, హర్షిత 23; మెగాన్ షట్ 3/12, మోలనూ 2/20); **ఆస్ట్రేలియా:** 14.2 ఓవర్లలో 94/4 (బెత్ మూనీ 43 నాటౌట్; సుగంధిక కుమారి 1/16)

ఇంగ్లాండ్ బోణీ


వ్యాట్

షార్జా: మహిళల టీ20 ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్ శుభారంభం చేసింది. శనివారం ఆ జట్టు 21 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించింది. బ్యాటింగ్‌కు కష్టంగా మారిన పిచ్‌పై మొదట ఇంగ్లిష్ జట్టు 7 వికెట్లకు 118 పరుగులే చేసింది. డానీ వ్యాట్ (41) టాప్‌స్కోరర్. బంగ్లా బౌలర్లలో నహిద అక్తర్ (2/32), ఫాతిమా ఖాతూన్ (2/18) సత్తా చాటారు. అనంతరం ఛేదనలో బంగ్లా పోరాడినా.. చివరికి 97/7కు పరిమితమైంది. ఆ జట్టులో శోభన మోస్తరీ (44) రాణించింది. ఇంగ్లాండ్ బౌలర్లలో లిన్సీ స్మిత్ (2/11), చార్లీ డీన్ (2/22), నటాలీ (1/20), సారా గ్లెన్ (1/22) ఆకట్టుకున్నారు. డానీ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా ఎంపికైంది.

భారత ఆర్చరీ జట్టుకు రజతం

దిల్లీ: ఆసియా యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత్ టీమ్ విభాగంలో రజతంతో మెరిసింది. అండర్-18 మహిళల టీమ్ కేటగిరి తుది పోరులో వైష్ణవి పన్వర్, ప్రాంజల్ తోలియా, జన్నత్‌లతో కూడిన భారత జట్టు చైనీస్ తైపీ చేతిలో షూటాఫ్‌లో ఓడిపోయింది. ఫైనల్లో 2-4తో వెనుకబడిన స్థితి నుంచి పుంజుకున్న భారత్ స్కోరు సమం చేసింది. కానీ షూటాఫ్‌లో ప్రత్యర్థికి తలొంచింది. అంతకుముందు సెమీస్‌లో కొరియాను భారత్ ఇలాగే షూటాఫ్‌లో ఓడించింది. ఈ టోర్నీలో జట్టు రజతం నెగ్గడంలో మహారాష్ట్ర ఆర్చర్ వైష్ణవి కీలకపాత్ర పోషించింది. వ్యక్తిగత విభాగంలో ఆమె క్వార్టర్‌ఫైనల్ చేరింది.


కోల్‌కతాలో జరిగిన ఓ కార్యక్రమంలో వయొలిన్ వాయిస్తున్న షూటర్ మను బాకర్


రాత్రి 7 గంటల నుంచి

కుర్రాళ్లు
కుమ్మేస్తారా..

- బంగ్లాదేశ్‌తో భారత్ తొలి టీ20 నేడు

టెస్టుల్లో బంగ్లాను మట్టికరిపించిన టీమ్‌ఇండియా ఇక పొట్టి సమరానికి సిద్ధమైంది. కానీ పూర్తిగా భిన్న జట్టుతో.. కుర్రాళ్లతో! అయినా భారత్‌ను ఎదుర్కోవడం బంగ్లాకు పెద్ద సవాలే. ఐపీఎల్‌తో అందరి దృష్టినీ ఆకర్షించిన నితీశ్‌కుమార్ రెడ్డి, మయాంక్ యాదవ్ వంటి యువ ఆటగాళ్లకు సత్తా చాటడానికి ఈ సిరీస్ ఓ చక్కని అవకాశం.

గ్వాలియర్

ఇక ధనాధన్ పోరు. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగే మొదటి మ్యాచ్‌లో భారత జట్టు.. బంగ్లాదేశ్‌ను ఢీకొంటుంది. కీలక ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చిన టీమ్‌ఇండియా.. అవకాశాన్ని కుర్రాళ్లు అందిపుచ్చుకోవాలని కోరుకుంటోంది. ఇందులో మెరిస్తే ఆటగాళ్ల ఐపీఎల్ విలువ కూడా పెరుగుతుంది. మరి వాళ్లు ఎలా రాణిస్తారో చూడాలి.

కళ్లన్నీ అతడిపైనే..: న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ నేపథ్యంలో శుభ్‌మన్ గిల్, పంత్, జైస్వాల్, సిరాజ్, అక్షర్ పటేల్‌లకు విశ్రాంతినిచ్చారు. ఈ కీలక ఆటగాళ్ల గైర్హాజరీలో టీమ్ ఇండియా కుర్రాళ్లు ఎలా ఆడతారన్నది ఆసక్తి కలిగిస్తోంది. ముఖ్యంగా పేస్ సంచలనం మయాంక్ యాదవ్‌పై అందరి కళ్లూ ఉంటాయనడంలో సందేహం లేదు. తన తొలి ఐపీఎల్‌లో ఈ ఏడాది నిలకడగా 150 కిలోమీటర్ల వేగంతో బంతులేసిన మయాంక్.. క్రికెట్ ప్రపంచం దృష్టిలో పడ్డాడు. కానీ పక్కటెముకల గాయం కారణంగా టోర్నీ నుంచి వైదొలిగాడు. సాధారణంగా జాతీయ జట్టు ఎంపికలో పరిగణనలోకి తీసుకోవాలంటే గాయం నుంచి కోలుకున్న ఏ ఆటగాడైనా దేశవాళీ క్రికెట్లో ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాలి. కానీ 22 ఏళ్ల మయాంక్‌ను నేరుగా జట్టులోకి తీసుకున్నారు. అతడిపై మంచి అంచనాలే ఉన్నాయి. మయాంక్ ఫిట్‌నెస్, నైపుణ్యాలకు ఈ సిరీస్ పెద్ద పరీక్ష. ఐపీఎల్‌లో ప్రదర్శించిన నియంత్రణ, కచ్చితత్వాలను ఈ సిరీస్‌లోనూ అతడు ప్రదర్శించగలడా అన్నది చూడాలి. తెలుగు కుర్రాడు ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్‌రెడ్డి అరంగేట్రం చేయొచ్చు. శివమ్ దూబె గాయం కారణంగా సిరీస్‌కు దూరం కావడంతో నితీశ్‌కు మార్గం సుగమమైంది. జింబాబ్వే పర్యటనకు కూడా ఎంపికైన నితీశ్.. గాయం వల్ల ఆ పర్యటనకు వెళ్లలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో అర్ష్‌దీప్, హార్దిక్ పాండ్యలతో మయాంక్ పేస్ భారాన్ని పంచుకుంటాడు. పలువురు ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చిన నేపథ్యంలో బ్యాటింగ్‌లో కెప్టెన్ సూర్య, హార్దిక్‌ల బాధ్యత పెరిగింది. ఓపెనర్‌గా జింబాబ్వేలో సెంచరీతో ఆకట్టుకున్న అభిషేక్ శర్మకు సత్తాచాటడానికి ఇది మరో మంచి అవకాశం. ఈ సిరీస్‌లో అతడితో కలిసి సంజు శాంసన్ ఇన్నింగ్స్ ఆరంభించే అవకాశముంది. టీమ్‌ఇండియా తరపున ఇప్పటివరకు ఆరు టీ20లు ఆడే అవకాశం దక్కినా.. ఐపీఎల్‌లోలా రాణించలేకపోయిన రియాన్ పరాగ్, ఈసారైనా సత్తా చాటాల్సిన అవసరముంది. మరోవైపు దాదాపు మూడేళ్ల విరామం తర్వాత భారత జట్టులో చోటు దక్కించుకున్న మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి.. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలనే పట్టుదలతో ఉన్నాడు. అతడితో పాటు రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్‌లతో భారత స్పిన్ విభాగం మెరుగ్గా కనిపిస్తోంది.

షకిబ్ లేకుండా..: ఈ సిరీస్‌లో మెరుగైన ప్రదర్శనతో టెస్టు ఓటమి నుంచి ఊరట పొందాలనుకుంటున్న బంగ్లాదేశ్‌కు ఆల్‌రౌండర్ షకిబ్ లేకపోవడం పెద్ద లోటే. అతడు ఇటీవలే టెస్టు, టీ20 క్రికెట్ నుంచి రిటైరైన సంగతి తెలిసిందే. అయితే మహ్మదుల్లా, ముస్తాఫిజుర్, లిటన్ దాస్, తస్కిన్ అహ్మద్, మెహదీ హసన్ వంటి అనుభవజ్ఞులు జట్టులో ఉండడం బంగ్లాకు సానుకూలాంశమే. కనీసం 50 టీ20 మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉన్న ఈ ఆటగాళ్లు సమష్టిగా రాణిస్తే.. బంగ్లాను ఓడించడం భారత్‌కు అంత తేలిక కాదు.



పిచ్.. వాతావరణం

మ్యాచ్ వేదిక శ్రీమంత్ మాధవ్‌రావు సింధియా క్రికెట్ స్టేడియంలో ఇదే తొలి అంతర్జాతీయ మ్యాచ్. దీంతో పిచ్ ఎలా ఉంటుందన్నది పెద్దగా తెలియదు. సాయంత్రం నుంచి వాతావరణం చల్లగా ఉంటుంది. వర్షం ముప్పు లేదు.

తుది జట్లు (అంచనా)... భారత్: అభిషేక్ శర్మ, సంజు శాంసన్, సూర్యకుమార్, రియాన్ పరాగ్, నితీశ్ కుమార్ రెడ్డి, హార్దిక్, రింకు సింగ్, సుందర్, రవి బిష్ణోయ్, మయాంక్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్

బంగ్లాదేశ్: లిటన్ దాస్, ఎమాన్, తంజిద్, నజ్ముల్ శాంటో, మెహిదీ హసన్ మిరాజ్, తౌహిద్ హృదోయ్, మహ్మదుల్లా, రిషాద్, తంజిమ్, తస్కిన్, ముస్తాఫిజుర్


ముంబయి జట్టు

ముంబయి 27 ఏళ్ల తర్వాత..

- ఇరానీ ట్రోఫీ కైవసం
- రెస్ట్‌తో మ్యాచ్ డ్రా
- తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో పైచేయి

లఖ్‌నవూ: రంజీ ఛాంపియన్ ముంబయి.. ఇరానీ ట్రోఫీని కూడా కైవసం చేసుకుంది. ఆ జట్టు 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఈ కప్పును గెలుచుకుంది. రెస్టాఫ్ ఇండియాతో పోరు డ్రాగా ముగిసినప్పటికీ.. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఆధారంగా ముంబయి టైటిల్ సాధించింది. ఆ జట్టుకిది 15వ ఇరానీ ట్రోఫీ. 153/6తో చివరి రోజైన శనివారం రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన ముంబయి.. ఇంకో 38 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసి 329/8 వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. స్పిన్ ఆల్‌రౌండర్ తనుష్ కొటియన్ (114 నాటౌట్; 150 బంతుల్లో 10×4, 1×6) అద్భుత శతకం సాధించాడు. మోహిత్ అవస్థి (51 నాటౌట్)తో అభేద్యమైన 9వ వికెట్‌కు అతను 158 పరుగులు జోడించాడు. తొలి ఇన్నింగ్స్‌లో సాధించిన 125 పరుగుల ఆధిక్యం కలిపి 454 పరుగులకు చేరుకుంది. రెండో ఇన్నింగ్స్ ఆడకుండానే రెస్ట్ డ్రాకు అంగీకరించింది. తొలి ఇన్నింగ్స్‌లో ముంబయి 537 పరుగులు చేయగా.. రెస్ట్ 416కు ఆలౌటైంది. ముంబయి తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ చేసిన సర్ఫరాజ్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా ఎంపికయ్యాడు. రంజీ ట్రోఫీతో పాటు సుదీర్ఘ విరామం తర్వాత ఇరానీ ట్రోఫీని సాధించిన తమ జట్టును ముంబయి క్రికెట్ సంఘం సన్మానించనుంది.


తిలక్ వర్మ

దూబె స్థానంలో తిలక్ వర్మ

గ్వాలియర్: ఆల్‌రౌండర్ శివమ్ దూబె గాయం కారణంగా బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌కు దూరమయ్యాడు. అతడి స్థానంలో తిలక్ వర్మ జట్టుకు ఎంపికయ్యాడు. ' 'వెన్ను గాయంతో దూబె మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు దూరమయ్యాడు. అతడి స్థానంలో సెలక్టర్లు తిలక్ వర్మను ఎంపిక చేశారు. తిలక్ ఆదివారం ఉదయం జట్టుతో చేరతాడు" అని బీసీసీఐ కార్యదర్శి జై షా ఓ ప్రకటనలో తెలిపాడు. 21 ఏళ్ల తిలక్ ఇప్పటివరకు భారత్ తరపున 16 టీ20 మ్యాచ్‌లు ఆడాడు.

ముకేశ్‌కు కాంస్యం

- దివాంశి పసిడి గురి
- ప్రపంచ జూనియర్ షూటింగ్


ముకేశ్

లిమా (పెరూ): ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలుగు తేజం ముకేశ్ నెలవల్లి జోరు కొనసాగిస్తున్నాడు. ఇప్పటికే నాలుగు స్వర్ణ పతకాలు కైవసం చేసుకున్న ఈ గుంటూరు కుర్రాడు.. మరో కాంస్యాన్ని కూడా ఖాతాలో వేసుకున్నాడు. శనివారం పురుషుల 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ ఈవెంట్లో ముకేశ్ 568 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు. ఈ విభాగంలో సూరజ్ శర్మ (571) పసిడి.. ఇవాన్ రకోస్‌సకీ (పోలెండ్) రజతం సాధించారు. 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ వ్యక్తిగత, టీమ్ విభాగాలతో పాటు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత, టీమ్ విభాగాల్లో ముకేశ్ బంగారు పతకాలు సాధించాడు. మరోవైపు దివాంశి కూడా సత్తా చాటుతోంది. ఈ అమ్మాయి ఈ టోర్నీలో రెండో స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. మహిళల 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ ఈవెంట్లో దివాంశి 564 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఈ విభాగంలో రజత, కాంస్య పతకాలు కూడా భారత్‌కే దక్కాయి. పరీషా గుప్తా (559), మాన్వి జైన్ (557) రెండు, మూడో స్థానాలు దక్కించుకున్నారు. మరో భారత షూటర్ శిఖా చౌదరి (554) కొద్దిలో పతకం కోల్పోయింది. 50 మీటర్ల రైఫిల్ ప్రోన్‌లో మెల్వీనా (617.5) మాత్రమే కాస్త మెరుగ్గా 14వ స్థానంలో నిలిచింది. ఈ టోర్నీలో భారత్ మొత్తం 21 (13 స్వర్ణాలు, 2 రజతాలు, 6 కాంస్యాలు) పతకాలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

ఆనంద్, అర్జున్ గేమ్‌లు డ్రా

గ్యాంజెస్‌కు హ్యాట్రిక్ ఓటమి


సరీన్

లండన్: గ్లోబల్ చెస్ లీగ్‌లో గ్యాంజెస్ గ్రాండ్‌మాస్టర్స్‌కు వరుసగా మూడో ఓటమి ఎదురైంది. శనివారం ఆ జట్టు 3-12తో అలాస్కన్ నైట్స్‌కు తలొంచింది. తొలి గేమ్‌లో అనీష్ గిరితో స్టార్ ఆటగాడు విశ్వనాథన్ ఆనంద్ డ్రాగా ముగించగా.. తర్వాత నొదెర్‌బెక్‌తో అర్జున్ ఇరిగేశి పాయింట్ పంచుకున్నాడు. అనీష్‌తో పోరులో ఒక దశలో ఆనంద్‌దే పైచేయిగా కనిపించింది. కానీ పుంజుకున్న నెదర్లాండ్స్ ఆటగాడు.. భారత స్టార్‌ని నిలువరించాడు. అక్కడ నుంచి అలాస్కన్ దూకుడుగా ఆడింది. షహర్యార్, జాంగ్‌జీ, అలీనా విజయాలు నమోదు చేయడంతో 11-2తో ఆధిక్యంలో నిలిచింది. ఆఖరి పోరులో వాలోదార్‌ను సరీన్ నిలువరించడంతో అలాస్కన్ ఘన విజయాన్ని అందుకుంది. 4 మ్యాచ్‌ల్లో 4 విజయాలతో గ్యాంజెస్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. మరో మ్యాచ్‌లో అల్పైన్ ఎస్‌జీ పైపర్స్ 12-4తో అప్‌గ్రాడ్ ముంబా మాస్టర్స్‌పై నెగ్గింది. విదిత్‌పై ప్రజ్ఞానంద.. రౌనక్‌పై డానియల్ గెలిచి పైపర్స్ విజయంలో కీలకపాత్ర పోషించారు. ముంబా స్టార్లు కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక డ్రా మాత్రమే చేసుకోగలిగారు. పైపర్స్ ఐకానిక్ ప్లేయర్ మాగ్నస్ కార్ల్‌సన్.. మాక్సిమ్ లాగ్రేవ్‌తో డ్రా చేసుకున్నా కూడా ఆ జట్టు విజయానికి ఢోకా లేకపోయింది. మరో పోరులో త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ 15-3తో అమెరికన్ గ్యాంబిట్స్‌ను ఓడించింది. అలీరెజా, అలెగ్జాండ్రా, వీయ్ యీ తమ గేమ్‌లు గెలిచి త్రివేణిని విజేతగా నిలిపారు.

దక్షిణాఫ్రికాదే సిరీస్

రెండో వన్డేలో ఐర్లాండ్ చిత్తు


స్టబ్స్

అబుధాబి: ఐర్లాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను దక్షిణాఫ్రికా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే చేజిక్కించుకుంది. శనివారం జరిగిన రెండో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 174 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. స్టబ్స్ (112 నాటౌట్), వెరీన్ (67), ముల్డర్ (43), రికెల్టన్ (40) చెలరేగడంతో మొదట దక్షిణాఫ్రికా 4 వికెట్ల నష్టానికి 343 పరుగులు చేసింది. ఛేదనలో ఐర్లాండ్ 30.3 ఓవర్లలో 169 పరుగులకే కుప్పకూలింది. క్రెయిగ్ యంగ్ (29 నాటౌట్) టాప్ స్కోరర్. లిజాడ్ విలియమ్స్ మూడు వికెట్లు పడగొట్టాడు. ఎంగిడి, ఫార్టుయిన్ చెరో రెండు వికెట్లు చేజిక్కించుకున్నారు. సిరీస్‌లో దక్షిణాఫ్రికా 2-0తో ఆధిక్యంలో ఉంది.

(c) eenadu

భారీ వర్షం.. ఉల్లికి నష్టం



అకాల వర్షంతో బురదమయమైన ఉల్లిని చూపుతున్న రైతు దస్తగిరి

కర్నూలు గ్రామీణ మండలం తులిశాపురం గ్రామానికి చెందిన రైతు దస్తగిరి సుంకేసుల రోడ్డులో ఉన్న ఎకరన్నర పొలంలో ఉల్లి సాగు చేశారు. దీనికిగాను రూ.50 వేల పెట్టుబడి పెట్టారు. ప్రస్తుతం పంట కోత కొస్తున్నారు. శనివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షంతో కోసిన ఉల్లి పూర్తిగా తడిసిపోయింది. మొత్తం బురదమయం కావడంతో రైతు లబోదిబోమంటున్నారు. మార్కెట్‌లో ఉల్లి ధర పెరుగుతుండడంతో కూలీలను పెట్టి పంట తీశామని.. ఇంతలోనే భారీ వర్షం కురిసిందని వాపోయారు. - ఈనాడు, కర్నూలు

ఉచిత ఇసుకపై అసత్య ప్రచారం

- కఠిన చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశం

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమలు చేస్తుండగా... అధిక ధరలకు ఇసుక విక్రయిస్తున్నారంటూ సామాజిక మాధ్యమాల వేదికగా అసత్య ప్రచారం జరుగుతుండడంపట్ల సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తిగా పారదర్శకంగా ఉచిత ఇసుక అందిస్తుంటే, ప్రజలను తప్పుదారి పట్టించేలా జరుగుతున్న ప్రచారంపై తగిన చర్యలు తీసుకోవాలని గనులశాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనాను శనివారం ఆదేశించారు. ప్రజల్లో అనుమానాలు రేకెత్తేలా జరుగుతున్న ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని పేర్కొన్నారు. ఇందుకు ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు తగిన ఆదేశాలివ్వాలని, వీటిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. బాధ్యులు ఎంతటివారైనా ఉపేక్షించొద్దంటూ స్పష్టం చేశారు.

గత ప్రభుత్వం కంటే ఇసుక టన్నుకు రూ.260 తక్కువే

- రవాణా ఖర్చునే అధిక ఇసుక ధరగా అసత్యప్రచారం
- గనులశాఖ ముఖ్యకార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా

ఈనాడు, అమరావతి: తూర్పుగోదావరి జిల్లాలోని డీసిల్టేషన్ పాయింట్ నుంచి 60 కి.మీ. దూరానికి తరలించే ఇసుకకు అయ్యే రవాణా ఛార్జీలనే.. అధిక ఇసుక ధర అంటూ సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం చేస్తున్నారని గనులశాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 60 కి.మీ. దూరంలో ఉన్న పనసపాడుకు 20 టన్నుల ఇసుకకు రవాణా ఖర్చుతో కలిపి రూ.16,640 వేబిల్లు జారీచేశారని తెలిపారు. ఇందులో రవాణా వ్యయం రూ.9,276 కాగా, మిగిలిన మొత్తం సీనరేజ్, నిర్వహణ వ్యయం, జీఎస్టీ అని పేర్కొన్నారు. వీటితో అక్కడ టన్ను ఇసుక ధర రూ.366 మాత్రమేనని, అదే పాయింట్‌లో గత ప్రభుత్వంలో టన్నుకు రూ.625 వసూలుచేశారని తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుతం టన్నుకు దాదాపు రూ.260 తగ్గించి ఇస్తున్నట్లు వెల్లడించారు. వినియోగదారుడికి సొంత వాహనం సమకూర్చుకునేందుకు వీలు కల్పించినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో ఇసుక విక్రయాల్లో చేతిరాతతో బిల్లులు ఇచ్చారని, ఎంత ఇసుక తవ్వి, విక్రయించారనే దానిపై సరైన రికార్డులు లేవని పేర్కొన్నారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఇసుక విక్రయాల్లో రవాణా ఖర్చుతో సహా, ఆన్‌లైన్ బిల్లును జారీచేసి పారదర్శకత పాటిస్తున్నామని, ప్రజలకు వీలైనంత తక్కువ ధరకే ఇసుక అందిస్తున్నామని ముకేశ్ కుమార్ మీనా తెలిపారు.



వధువు కావలెను

Bride Required 6000N/ 40Y/ Hyd/ Bharadhwaja/ 10L PM/ First or Second Decent Family. Contact: 9866252220 (A)

కమ్మ, 41, 5'11", B.Tech, REC, SWE, DELL, 60 Lacs P/A. వెల్‌సెటిల్డ్ వరునికి సాంప్రదాయక కుటుంబానికి చెందిన వధువు కావలెను. ✆ 9823349715(D)

కమ్మ "ఓన్లీ సన్" 27, 5'11", B.Tech, MS, SWE, USA, 250K P/A వరునికి సాంప్రదాయక కుటుంబానికి చెందిన వధువు కావలెను. ✆ 9393891760 (A)

Balija/ Kapu 5'6" 37 Years, Lecturer Govt. Seeks Girl with UG/ PG upto 37 Years. Ph: 6360516128 (A)

మాల 29/5'9" B.Tech IIT గ్రూప్- I ఆఫీసర్ వరుడికి Any డాక్టర్, Govt. ఎంప్లాయి, వర్కింగ్ or నాన్ వర్కింగ్ వధువు కావలెను. No Brokers ✆ 9493285326 (A)

SC మాదిగ, కట్నప్రసక్తి లేదు 29/5'10" M.Tech (IIT), AEE, MES, C.Govt. UPSC, 30 Lakhs P/A వెల్ సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. ✆ 9966775425 (A)

Hindu SC, Madiga (Caste No Bar) 33Y, 5'9", Director in Software Company 40L PA/ 3 Cr. Property Seeks Good Family ✆ 9701034589 (A)

ఆర్యవైశ్య 49 సం॥లు నెలకు ఒక లక్ష సంపాదన (బిజినెస్) గల ఏ బాదరబందీ లేని ద్వితీయ సంబంధపు వరునికి వధువు కావలెను. కుల, కట్న ప్రసక్తి లేదు. (నో బ్రోకర్స్). ✆ 77948 78199 (B).

కాపు/ B.Tech, MBA/ C.Govt. Asst. మేనేజర్/ SBI/ 82,000/- PM/ 5'10" ఎత్తు/ 28 సం॥ల గల వరుడికి వధువు కావలెను. ✆ 8121406576 (A)

విశ్వబ్రాహ్మణ/ M.Tech/ C.Govt. Asst. మేనేజర్/ HPCL/ 1 Lakh PM/ 5'10" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. ✆ 8985557129 (A)

ముదిరాజ్/ B.Tech/ Govt. AE/ ఇరిగేషన్ Dept/ 82,000/- PM/ 5'10" ఎత్తు/ 28 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. ✆ 9515942275 (A)

★ ★

AP Govt. అవుట్ సోర్సింగ్‌లో (బొబ్బిలి) పనిచేయు 45 సం॥ల అవివాహిత లేట్ మ్యారేజ్ బ్రాహ్మణ వరునకు తగిన అవివాహిత వధువు కావలెను. ✆ 7702999763. (C)

★ ★ ★

V.V.బ్రాహ్మిన్ 57 సం॥ ప్ర.ఉద్యోగికి వధువు కావలెను. పిల్లలు ఉన్నా పరవాలేదు. కుల పట్టింపు వున్నది. నో బ్రోకర్స్. డైరెక్ట్ సంప్ర॥ ✆ 94939 24491 (B).

కమ్మ 31/ MBA/ 7 ఎకరాల పొలం, 2 ఇళ్ళు, 50 వేల జీతం, ఇంట్లోనే సాఫ్ట్‌వేర్ జాబ్ చేస్తున్న వరునికి కుల, కట్న ప్రసక్తి లేని చదువుకున్న అందమైన వధువు కావలెను. ✆ 94412 75534 (B).

వైశ్యుడు/ 64 Age/ ఒంటరిని/ నాకు నెలకు బ్యాంక్ నుండి వడ్డీ 30,000 + పింఛన్ 4,000/-. ఏబాదరబందీలేని విజీ, స్వంత ఇల్లు కలిగిన ఒంటరి మహిళకు మంచి భర్త కాగలను (ఇల్లరికంగా). ✆ 94943 74382 (G)

వరుడు కావలెను

బ్రాహ్మణ 33 Yrs/ 5'2"/ ఇంటర్ ★ 29 Yrs/ 5'4"/ డిగ్రీ ★ 25 Yrs/ 5'2"/ MBA వధువుకు వరులు కావలెను. రిక్వైర్‌మెంట్/ Pvt, Govt. జాబ్ & పురోహితం అయినా OK. ✆ 9391158083 (A)

కమ్మ/ 45 సం॥/ 5'3" Subregistraru/ Legally Diverced (నో చిల్డ్రన్) Own House. 12 ఎకరముల భూమి గల వధువుకి వరుడు కావలెను. ✆ 90592 42861 (B).

బ్రాహ్మణ 26/5'4" 1st మ్యారేజ్/ Q: 10th క్లాస్/ Own బిజినెస్/ Income: 25K/ 1st/ 2nd/ లేట్ మ్యారేజ్ OK/ పౌరోహిత్యం OK వరుడు కావలెను. ✆ 8978808244 (A)

(ఆస్తి కుల పట్టింపులేదు) కమ్మ విడో 27 సం॥ B.Tech మంచి స్థిరాస్తి కలిగి పిల్లలులేని వధువుకు 1వ లేదా 2వ వరుడు కావలెను. మీ ఫోటో బయోడేటా వాట్సప్ చేయండి. ✆ 8142060040 (A)

'పెళ్ళిపందిరి' ప్రకటనలు పాఠకులకు అనుకూలంగా వర్గీకరించి ప్రచురింపబడతాయి. ఈ విషయంలో ఎట్టి కంప్లయింట్లకు ఆస్కారం లేదు.

రెడ్డి 51 సం॥/ MRO/ Wedo/ Own Villa at Jubilee Hills 23 ఎకరముల పొలము గల వధువుకి తగిన వరుడు కావలెను. ✆ 95504 12920 (B).

కాపు, 27, 5'4", B.Tech, SWE, MNC, 8 Lakhs P/A సాంప్రదాయక కుటుంబానికి చెందిన వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 9618483383 (A)

SC మాల 23/5'5" M.Tech (NIT) డిప్యూటీ మేనేజర్ (Tech) Railtel (C.Govt) 70,000/- PM. వధువుకి వరుడు కావలెను. Any Govt/ SWE OK ✆ 8978880072 (A)

యాదవ్/ కుల పట్టింపు లేదు/ 47/5.4/ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయ్/ సొంత ఇల్లు/ 20 ఎకరాల పొలం/ సొంత ప్రాపర్టీ గల వెల్‌సెటిల్ విడో వధువుకు వరుడు కావలెను. సంప్ర: 81213 72653 (I).

రజక/ B.Tech/ C.Govt. Asst. మేనేజర్/ SBI/ 55,000/- PM/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 8341650195 (A)

Yadava (Converted) 26/5'7" B.Tech/ MS/ USA/ Vijayawada 9440759945 ★ 26/ 5'5", MBA ★ 28/ 5'4" GNM/ Kothagudem ★ 26/5'3" BDS/ Kurnool 9440831748 Gokul MB (A)

కుల ఆస్తి ప్రసక్తిలేని/ డివోర్స్/ 41Y/ RWS & SB Dept/ 2L PM/ సొంత విల్లా/ 21 ఎ॥ ల్యాండ్స్ కోట్ల కమర్షియల్ ప్రాపర్టీస్ గల వధువుకు వరుడు కావలెను. ✆ 9502841979 (A)

కులపట్టింపులేదు/ 2వ పెళ్లి/ 52 Yrs/ Govt. ఎంప్లాయి/ 60,000/- PM అందమైన వధువుకు కుల, ఆస్తి ప్రసక్తిలేని వరుడు కావలెను. ✆ 9515402462 (A)

వివాహ వేదిక

ఓన్లీ కమ్మాస్ (10 వేల ప్రొఫైల్స్) డాక్టర్స్, సాఫ్ట్‌వేర్స్, బిజినెస్ & హైరిచెస్ 1వ, 2వ లేట్ దేశ/ విదేశీ సంబంధాలు ఫాస్ట్‌గా కుదుర్చబడును. ✆ 9959305599. (A)

కాపు పెళ్లిసంబంధాలకై సంప్ర॥ Verified ప్రొఫైల్స్ & నమ్మకమైన సంస్థ ★ Srinivas ✆ 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd., (A)

Since 1989, మున్నూరుకాపు, కాపు, SC మాల, మాదిగ, ఆల్ క్యాస్ట్ & ఇంటర్‌క్యాస్ట్ & లేట్ మ్యారేజెస్. ఇండియా & అబ్రాడ్ వెల్నూల బిక్షపతి ✆ 9849027778, 9347009998 (A)

వనజరావు క్విక్ మ్యారేజెస్

పాణిగ్రహణం

పెళ్లి చేయడం గగనం కాదు సుగమం అని చాటి చెప్పిన ఏకైక వివాహ వేదిక Phone: 9866667755, 9849033795. Web: www.vanajarao.com (A)

వధువు కావలెను

Kamma ★ 28, 6', BE, MS, $ 170K, 50C ★ 29, 5'9", MBBS, MD, $ 300K, 10C ★ 28, 6', BE, MBA, 24L, 50C ★ 26, 5'10", CA, 90L, 50C. ★ 9849033795, 9866667755 (A)

Kapu ★ 26, 6', BE, MS, $ 120K, 40C ★ 29, 5'10", BE (IIT), MBA (IIM), 56L, 20C ★ 28, 5'9", MBA, 50 Cr PA. Rich ★ 29, 5'8", MBBS, MD, 30L, 50C ★ 9866667755 (A)

Reddy ★ 29, 6', BE, MS, $ 250K, 10C ★ 28, 5'11", BE, ME, 40L, 10C ★ 27, 6', MBBS, MS, 40C ★ 30, 5'9", BE, C.Govt. 25L, 25C ★ 9866667755, 9849083241 (A)

Brahmin ★ 29, 5'9", BE, MS, $ 250K, 40C ★ 27, 5'11", BE, MNC, 50C ★ 30, 6'1", ME, 30L PA ★ 29, 5'10", MBBS, MD, 36L PA, 50C ★ 9849033795, 9849083241 (A)

Vysya ★ 28, 5'9", BE, MS, $ 160K ★ 29, 6', BE, MNC, 42L PA, 31, 5'8", ME, Business, 50L PA, 50C ★ 28, 5'11", CA, MNC, 24L ★ 9849083241, 9849033795 (A)

Munnuru Kapu ★ 28, 5'10", BE, MS, $ 120K, 50C ★ 27, 5'11", BE, MBA, 24L, 50C ★ 28, 6', MBA, 25L, 25C ★ 29, 5'10", MBBS, MS, 30C ★ 9866667755, 9849083241 (A)

Gowda ★ 26, 5'9", BE, MS, $ 100K ★ 27, 6', BE, Business, 50L PA, Rich ★ 28, 5'10", MBA, HR, 20L, 20C ★ 30, 5'8", BE, ME, 34L, 20C ★ 98490- 33795/ 83241 (A)

Yadava ★ 28, 5'11", BE (IIT), MS, $ 180K ★ 29, 5'9", BE, MBA, Business, 50L, Rich ★ 28, 5'7", MBBS, MD ★ 27, 5'10", BE, 25L ★ 9849083241, 9849033795 (A)

Caste No Bar ★ 28, 5'9", BE (IIT), MS, $ 350K, 20C ★ 27, 5'10", BE (IIT), MNC, 60L PA, 20C ★ 29, 5'8", BE, ME, MBA (IIM), 26L, 50C ★ 9866667755, 9849033795 (A)

Divercee- Kamma ★ 35, 6'2", BE, MS, $ 250K, 50C ★ 37, 5'9", BE, CEO, 50L, 50C ★ 36, 5'10", MBBS, MS, 80L, 50C ✆ 36, 5'9", BE, ME, 30L ★ 9849033795 (A)

Divercee- NCB ★ Rich ★ 34, 6', BE, MBA, MNC, 40L ★ 34, 5'8", MBBS, MS, 1Cr PA ★ 33, 5'10", BE (IIT), MS, $ 150K ★ 38, 5'9", MBA, 30L ★ 9866667755 (A)

వరుడు కావలెను

Kapu ★ 26, 5'4", BE, MS, $ 200K, 50C ★ 27, 5'5", BE, MBA, MNC, 12L, 50C ★ 23, 5'4", B.Arch, MS, 50C ★ 27, 5'6", MBBS, MS, 50C ★ 9866667755, 9849033795 (A)

Kamma ★ 25, 5'4", BE, MNC, 27L, 20C ★ 27, 5'5", BE, MS, $ 100K, 50C ★ 26, 5'6", MBBS, MS, 50C ★ 27, 5'6", MS, UK, 40 C ★ 9849033795, 9866667755 (A)

Reddy ★ 26, 5'4", BE, MS, $ 100K, 25C ★ 25, 5'6", BE (IIT), MNC, 45L, 10C ★ 26, 5'6", MBA, CEO, 50C ★ 27, 5'5", MBBS, MD, 20C ★ 9866667755, 9849083241 (A)

Brahmin ★ 23, 5'4", ME, MNC, 20L ★ 26, 5'3", BE, MS, $ 100K ★ 25, 5'4", MBA, MNC, 12L, 50C ★ 27, 5'4", MBBS, MS, 10C ★ 98490- 33795/ 83241 ★ 9866667755 (A)

Vysya ★ 23, 5'4", BE, 12L ★ 27, 5'3", BE, MS, $ 100K, 50C ★ 28, 5'5", BE, MBA, MNC, 45L, 50C ★ 25, 5'3", MBA, 10L, 50C ★ 9849033795, 9849083241 (A)

Velama ★ 25, 5'5", BS- USA, 50C ★ 28, 5'4", BE, MS, CEO, 25L, 50C ★ 27, 5'5", MBBS, MD, 20C ★ 29, 5'6", BE, MS, $ 120K, 10C ★ 9849083241, 9849033795 (A)

Padmashali ★ 26, 5'4", BE, SBI, 13L ★ 24, 5'5", MBA, CEO, 50C ★ 27, 5'3", BE, ME, MNC, 10L ★ 28, 5'4", BDS, MDS, 12L, 30C ★ 9866667755, 9849033795 (A)

Mudiraj ★ 25, 5'4", BE, MNC, 15L, 20C ★ 26, 5'5", MBBS, CEO, 50C ★ 28, 5'3", BE, MS, $ 100K ★ 28, 5'4", BE, MNC, 20L PA, 10C ★ 9849083241, 9849033795 (A)

Mala ★ 26, 5'4", BE, MS, $ 100K ★ 26, 5'3", BE (BITS), MNC, 15L, 10C ★ 27, 5'4", MBBS, MS, 25C ★ 25, 5'6", MBA, MNC, 12L, 10C ★ 9849033795, 9849083241 (A)

Caste No Bar ★ 25, 5'6", BE, MS, $ 100K, 50C ★ 27, 5'5", BE (NIT), ME (BITS), 52L ★ 26, 5'4", BE, 18L, 20C ★ 27, 5'6", MBBS, MD, 50C ★ 9849033795/ 83241 (A)

Kapu- Divorcee ★ 30, 5'5", BS-US, 50C ★ 28, 5'6", BE, 36L ★ 29, 5'6", BE, MS, $ 100K ★ 36, 5'4", MBBS, MD, 20C ★ 37, 5'4", MBA 50C ★ 98490-83241/ 33795 (A)

Divorcee- NCB ★ 30, 5'4", BE, MS, $ 110K, 10C ★ 37, 5'6", BE, 36L, 15C ★ 28, 5'5", MBBS, MD, 50C ★ 38, 5'3", MBA, 12L, 50C. ★ 9866667755, 9849033795 (A)

పద్మశాలి పెళ్లిసంబంధాలకై సంప్ర॥ Verified ప్రొఫైల్స్ & నమ్మకమైన సంస్థ ★ Nikhil ✆ 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd., (A)

మాదిగ- మాల పెళ్లిసంబంధాలకై సంప్ర॥ Verified ప్రొఫైల్స్ & నమ్మకమైన సంస్థ ★ Shyam ✆ 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd., (A)

గమనిక

పెళ్లిపందిరి ప్రకటనలకు ప్రతిస్పందించేముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. వధువు/వరుడి హోదా, వయస్సు, ఆదాయం గురించిన వివరాలకు సంబంధించి ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మరియు మీరు చేసుకునే ఆర్థిక లావాదేవీలతో (వధువు/వరుడు పూర్తి వివరాలు లేదా రిజిస్ట్రేషన్ కోసం డబ్బు డిపాజిట్ చేయడం/ట్రాన్స్‌ఫర్ చేయడం వగైరా) ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధంలేదు. "భవిష్యత్‌లో కలగబోయే సంతానానికి ఎలాంటి జన్యుపరమైన వైకల్యాలు లేకుండా నివారించుకునేందుకు జీవిత భాగస్వామిని ఎంచుకునేముందు ఆరోగ్య పరీక్ష చేయించవలసినదిగా కూడా సూచించడమైనది". పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నిఖిల్ గౌడ్స్ మ్యారేజ్‌బ్యూరో, ఓన్లీ గౌడ్స్/ దేశ-విదేశ/ 1వ/ 2వ/ Dr./ Engg./ MS/ PG/ Govt & Pvt. వధూవరులకై సం: బోడుప్పల్ Nr. NTR స్టాచ్యూ. ✆ 9848041335, 9848371924 (A)

ఫ్రీ రిజిస్ట్రేషన్ కేవలం NRI, PG, Doctors, Software Govt/ గెజిటెడ్/ VIP/ బిజినెస్ ఇండస్ట్రీ 1వ, 2వ లేట్, రిటైర్డ్, క్యాస్ట్ నో బార్. అన్ని కులాల వారికి. ✆ 8712384555 (A)

కేవలం కమ్మ వారికి మాత్రమే. దేశ, విదేశ, డాక్టర్, సాఫ్ట్‌వేర్ & హై రిచ్, 1వ, 2వ, లేటు వధువు, వరుల కోసం సంప్ర: గడ్డిపాటి ప్రభాకరరావు, BE. వాట్సప్: 7893841849 (A)

మాల, మాదిగ స్పెషల్ IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt ఆఫీసర్స్, USA, UK. Ph: 7396915712. (A)

కేవలం యాదవ్/ కుర్మ వివాహ సంబంధాలకై గోకుల్ మ్యారేజెస్, పద్మజాయాదవ్, www.gokulmarriage.com Hyd: 9440831748, GNT/ VIZ: 9440759945, BGL: 8332926034. (A)

కులపట్టింపులేని అన్నికులాల వారికి 1వ/ 2వ/ లేట్/ విజీ/ విడోయర్స్/ పెన్షనర్స్, స్త్రీ/పురుషులకు వ॥ 21-80 సం॥ పెళ్లి సంబంధాలు త్వరగా చూడబడును. ✆ 8341101996 (A)

స్పెషల్టీ డాక్టర్స్ (15 వేల ప్రొఫైల్స్) MBBS, MD, MS, DM, MCH, MDS & డాక్టర్లకే మాత్రమే. 1వ, 2వ, లేటు, దేశ, విదేశీ సంబంధాలు అన్ని కులములకు కుదుర్చబడును. ✆ 9866411588 (A)

డాక్టర్స్: డాక్టర్స్ All Caste MBBS/ MD/ DM/ MCH/ BDS & All మెడికల్స్. ఇండియా & అబ్రాడ్ సంబంధాలు కలవు. సంప్ర॥ 9966808059. (A)

CNB డాక్టర్స్/ SWE/ ఇంజినీర్స్/ Govt & Pvt ఎంప్లాయిస్/ బిజినెస్ మెన్స్/ లేట్/ విజీ/ 1వ/ 2వ పెళ్లి, దేశ/విదేశీ (స్త్రీ/పు)లకు సంబంధాలు త్వరగా చూడబడును. ✆ 9676916491 (A)

తితిదేలో రివర్స్ టెండరింగ్ రద్దు

ఆదేశాలు జారీ చేసిన ఈఓ

ఈనాడు, తిరుపతి: తితిదే పరిధిలోని అన్ని విభాగాల్లోని పనులకు రివర్స్ టెండరింగ్‌ను రద్దు చేస్తూ ఈఓ శ్యామలరావు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం రివర్స్ టెండరింగ్‌ను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తితిదేలోనూ దీన్ని అమలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. వైకాపా హయాంలో తీసుకొచ్చిన రివర్స్ టెండరింగ్ విధానాన్ని తితిదేలోనూ అమలు చేసేందుకు అప్పటి ధర్మకర్తల మండలి నిర్ణయం తీసుకుంది. దీనివల్ల తితిదేకు తీవ్ర నష్టం వాటిల్లిందన్న అభిప్రాయం పలువురిలో వ్యక్తమవుతోంది. తితిదేలో ప్రసాదాలతోపాటు వివిధ అవసరాల కోసం సేకరించే వస్తువులకు టెండర్లు నిర్వహిస్తుంటారు. తక్కువ ధరకు సరఫరా చేసే వ్యక్తులను ఎల్-1గా నిర్ణయించి వారికి టెండర్లు ఇస్తుంటారు. వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన రివర్స్ టెండరింగ్ వల్ల ఇక్కడ గుత్తేదార్లు అడ్డగోలుగా ధరలు తగ్గించి టెండర్లు దక్కించుకుంటున్నారు. తీరా వారు సరఫరా చేసిన తర్వాత చూస్తే ఆ వస్తువుల్లో నాణ్యత లేదన్న విషయం బహిర్గతమవుతోంది. కల్తీ కూడా జరుగుతున్నా చాలా వరకు వెలుగులోకి రావడం లేదు. దీనివల్ల లడ్డూ ప్రసాదంతోపాటు అన్నప్రసాదంలో నాణ్యత లేదని భక్తులు పలుమార్లు తితిదే అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అయినప్పటికీ గుత్తేదారు తక్కువ ధరకు సరకులు సరఫరా చేస్తుండటంతో అధికార యంత్రాంగం సైతం గత ఐదేళ్లలో కళ్లు మూసుకుని ఉండిపోయింది. దీంతో నాసిరకం సరకులతోనే ప్రసాదాలు తయారు చేస్తూ వచ్చారు. ఇది కోట్ల మంది భక్తుల మనోభావాలపై తీవ్ర ప్రభావాన్ని చూపించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమల విషయంలో ఎటువంటి రాజీపడొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో నాణ్యతను పరిగణనలోకి తీసుకోవడంతోపాటు ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన జీవోను అనుసరించి తితిదే సైతం రివర్స్ టెండరింగ్ విధానానికి స్వస్తి పలికింది.

వెయ్యి ఆవులిస్తా.. తితిదేకి సొంత డెయిరీ పెట్టండి

- మరో లక్ష గోవులను ఉచితంగా సమకూరుస్తా
- ముఖ్యమంత్రికి బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ లేఖ

ఈనాడు, అమరావతి: తిరుమలలో లడ్డూ ప్రసాదం తయారీకి నకిలీ నెయ్యిపై వస్తున్న వార్తల నేపథ్యంలో.. ఈ సమస్య పరిష్కారం కోసం తితిదేకి సొంత డెయిరీని ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారు. 'రోజుకు సగటున సుమారు లక్ష మంది భక్తులు దర్శించుకుని.. రూ.5 కోట్ల ఆదాయం వచ్చే తిరుమల క్షేత్రంలో సొంతంగా డెయిరీ ఎందుకు ఏర్పాటు చేయలేం? ప్రభుత్వం దీనికి సిద్ధమైతే నా తరఫున వేయి గోవులను ఇస్తాను. మరో లక్ష గోవులను ఉచితంగా సమకూర్చే బాధ్యత తీసుకుంటాను. ఈ లక్ష గోవులతో రోజుకు కనీసం 10 లక్షల లీటర్ల ఆవు పాలు ఉత్పత్తి చేయొచ్చు. వాటి నుంచి రోజుకు 50 వేల కేజీల వెన్న తీసి, 30 వేల కేజీల నెయ్యి తయారు చేయవచ్చు. ఈ నెయ్యిలో స్వామి అవసరాలకు సగం వాడగా, మిగిలిన మొత్తం రాష్ట్రంలోని ప్రసిద్ధ దేవాలయాలకు పంపించి, కల్తీ నెయ్యి సమస్యను నివారించవచ్చు' అని వివరించారు. 'తిరుమల ప్రపంచ ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రం. ఇది రాజకీయ పునరావాస కేంద్రమో, వ్యాపార ఆస్థానమో, కార్పొరేట్ లాబీయింగుల ఆవాసమో కారాదు. మీరు ఏర్పాటు చేయబోయే తితిదే పాలకమండలిలో రాజకీయ, పారిశ్రామిక, కార్పొరేట్ రంగాలవారు వ్యక్తులు కాకుండా ఛైర్మన్ సహా సభ్యులంతా ఆధ్యాత్మిక గురువులు, ధార్మిక ప్రతినిధులు ఉండేలా చూడగలరని మనవి. గత ఐదేళ్ల అరాచకాలతో అపవిత్రమైన ఏడుకొండలవాడి సన్నిధిని పరిరక్షించుకుని, పవిత్రత కాపాడడానికి ఇంతకంటే మంచి మార్గం ఉండదు' అని లేఖలో రామచంద్రయాదవ్ పేర్కొన్నారు.

సర్వే రాళ్లపై జగన్ పేరు తొలగింపు

- శాండ్ షీట్ లేదా కటింగ్ మిషన్ ద్వారా..
- భూముల రీ-సర్వే విధివిధానాల్లో మార్పులు

ఈనాడు, అమరావతి: భూముల రీ-సర్వే విధివిధానాల్లో మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. గత వైకాపా పాలనలో అస్తవ్యస్తంగా తయారైన రీ-సర్వేను హడావుడిగా కాకుండా తగిన సమయమిచ్చి నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. రైతుల సమ్మతితోనే ఈ ప్రక్రియ జరగాలంటూ రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించిన మేరకు అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. తొలుత రీ-సర్వే పూర్తయిన పల్లెల్లో గ్రామసభలు నిర్వహిస్తారు. రీ-సర్వే ద్వారా నష్టపోయినట్లు బాధిత రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవాలతో బాధితులకు సమాధానం ఇస్తారు. ఈ క్రమంలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకొని మిగిలిన గ్రామాల్లో అవి పునరావృతం కాకుండా చూడనున్నారు. వైకాపా హయాంలో ఆరువేల గ్రామాల్లో రీ-సర్వేను హడావుడిగా ముగించారు. ఇకపై ప్రతి గ్రామంలో రీ-సర్వే ప్రారంభించి, పూర్తిచేసేందుకు కనీసం నాలుగు నెలల సమయం ఇవ్వాలని భావిస్తున్నారు. రీ-సర్వే నిర్వహణకు సంబంధించి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్న తర్వాతే 13 నోటిఫికేషన్ జారీ చేస్తారు. దీంతో ఆ గ్రామంలో రీ-సర్వే పూర్తయినట్లుగా గుర్తిస్తారు.

★ సర్వే రాళ్లపై ఉన్న జగన్ పేరును శాండ్ షీట్ లేదా కటింగ్ మిషన్ ద్వారా తొలగించనున్నారు. రీ-సర్వే జరిగిన భూములకు హద్దుల కింద సర్వే రాళ్లు పాతాల్సిన అవసరం లేదని ఉన్నతస్థాయిలో చర్చిస్తున్నారు. పొలం పనుల సమయంలో ఇవి రైతులకు అవరోధంగా ఉన్నట్లు అధికారుల దృష్టికొచ్చింది. మరోవైపు పట్టాదారు పాసు పుస్తకాలపై ముద్రించిన జగన్ పేరు, ఫొటోను తొలగించాలని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది. వీటి స్థానంలో కొత్త పాసు పుస్తకాలను రైతులకు ఇవ్వనున్నారు.

అన్నం.. అలా పారేస్తున్నాం!

నియంత్రణకు నడుం కడుతున్నారు..

- ఏటా 68 మిలియన్ టన్నులు వృథా
- ఒక్కొక్కరి వ్యక్తిగత వాటా 55 కేజీలపైనే
- తీవ్ర దుర్భిక్ష ముప్పును కొనితెచ్చుకోవడమేనంటున్న నిపుణులు
- మరోవైపు ఆకలి కేకలతో అలమటిస్తున్న అన్నార్తులు
- ప్రపంచ ఆకలి సూచీలో 111వ స్థానంలో మన దేశం





హలో..
ఈ రోజు ఆదివారం కదా!
సరదాగా కుటుంబంతో బయటకు వెళ్లి రెస్టారెంట్‌లో భోజనం చేసే ప్రణాళికలో ఉన్నారా?
స్నేహితుల ఇంటికి వెళ్లడమో లేదా వారినే మీ ఇంటికి పిలిచి విందు ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నారా?

అయితే ఓకే.. కాకపోతే మీరు తినబోయే ఆహారంపై కాస్త దృష్టిపెట్టండి.. అంటే ఏం తినబోతున్నారనేది కాదు. పొరపాటున వృథా చేస్తారేమోనని! ఎందుకంటే ఏ లక్ష్యసాధనకైనా ఒక్క అడుగుతోనే ప్రయాణం మొదలవుతుంది కాబట్టి.. మా విందుకు, ఆ లక్ష్యానికి సంబంధం ఏంటనుకుంటున్నారా? అదే ఆహార వృథా నియంత్రణ లక్ష్యం. ఇప్పుడు దీని గురించి పట్టించుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర దుర్భిక్షానికి మనమే కారకులవుతామనే వాస్తవాన్ని గుర్తెరగాలి.

ఎంత వృథా చేస్తున్నామో తెలుసా?

దేశంలో ఏటా వృథా అవుతున్న ఆహారం	6.87 కోట్ల టన్నులు
అధిక ఆదాయ వర్గాల్లో తలసరి వృథా	90 కేజీలు
మధ్య ఆదాయ వర్గాల్లో తలసరి వృథా	68 కేజీలు
దిగువ ఆదాయ వర్గాల్లో తలసరి వృథా	63 కేజీలు
ప్రతి వ్యక్తీ ఏటా పారేస్తున్నది (సగటున)	55 కేజీలు

★ గ్రామీణ ప్రాంతాల వారితో పోలిస్తే పట్టణ ప్రాంతాల ప్రజల్లో ఇది అధికం.

ఆధారం: ఐక్యరాజ్య సమితి పర్యావరణ కార్యక్రమం (యూఎన్‌ఈపీ) నివేదిక

వృథా ఎక్కడ ఎలాగంటే..

- 61% ఇళ్ల వద్ద
- 26% హోటళ్లు, రెస్టారెంట్లలో
- 13% వివాహాలు, ఇతర సామాజిక కార్యక్రమాల్లో

● ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా లెక్కల ప్రకారం మన దేశంలో ఆహార ఉత్పత్తుల్లో మూడో వంతు.. తినేందుకు ముందే పాడవుతున్నాయి.

ఎవరికి వారు.. అలా అనుకుంటే ఎలా?

ఇంట్లో అయినా, రెస్టారెంట్‌కు వెళ్లినప్పుడైనా ఆహారం వృథా అయినా పర్లేదు, మనం దీనికి డబ్బు చెల్లించేశాం కదా అని ఎక్కువ మంది భావిస్తుంటారు. హోటల్ నిర్వాహకులు/ ఆ పదార్థాలను అమ్మినవారు కూడా వాటికి సరిపడా డబ్బు వసూలు చేసేసుకున్నాం కాబట్టి తమకూ నష్టం లేదనుకుంటారు. కానీ, ఇలా ఎక్కడికక్కడ మనం చేసే ఆహారవృథా ప్రభావం దేశ ఆర్థికవ్యవస్థపై పడుతోంది.

పర్యావరణం, ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావం

ఎక్కువయిందో, మిగిలిపోయిందో కొంత పడేస్తే ఏమవుతుందని మనం అనుకోవచ్చు. కానీ ఇలా ఒక్కొక్కరూ కొంత చొప్పున కొన్ని కోట్లమంది వద్ద ఇలా వృథా అయ్యేది ఎంత ఉంటుందో ఆలోచించాలి కదా! ఇలా పారేసిన ఆహార పదార్థాలను చెత్తకుప్పలు, అక్కడ నుంచి డంపింగ్ యార్డులకు తరలిస్తున్నారు. అవి కుళ్లిపోయే క్రమంలో ప్రమాదకరమైన ఉద్గారాలు వాతావరణంలో కలుస్తున్నాయి. కర్బన ఉద్గారాల్లో (గ్రీన్‌హౌస్ వాయువుల్లో) 10 శాతం ఇలా కుళ్లిన ఆహారం నుంచే ఉంటోందని అంచనా.


ఇటు వృథా..




- యూఎన్‌ఈపీ నివేదిక ప్రకారం దేశంలో ఏటా వృథా అవుతున్న ఆహారం 6.87 కోట్ల టన్నులు
- 'కేంద్ర వ్యవసాయశాఖ' నివేదిక ప్రకారం దేశంలో ఏటా పారేస్తున్న ఆహారం విలువ సుమారు రూ.50 వేల కోట్లు

అటు వ్యథ

- 'ఫీడింగ్ ఇండియా' నివేదిక ప్రకారం జనాభాలో తగిన పోషణ లభించనివారు సుమారు 14.3%
- 125 దేశాలతో కూడిన ప్రపంచ ఆకలి సూచీ-2023లో మన స్థానం 111
- దేశంలో ఐదేళ్లలోపు చిన్నారుల్లో మరణాలకు ప్రధాన కారణం పోషకాహార లోపమేనని ఐసీఎంఆర్ హెచ్చరించింది.



- ఆహార వృథాను 2030 నాటికి కనీసం సగానికి తగ్గించాలని ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధిలో కీలక లక్ష్యంగా నిర్దేశించింది. ఈ దిశగా కొన్ని దేశాలు ప్రయత్నిస్తున్నాయి.
- భారత్‌లో అతిథి నియంత్రణ చట్టాలను అస్సాం, దిల్లీ, జమ్మూకశ్మీర్ వంటి రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. మరోవైపు పంటల కోత, రవాణా, నిల్వ, సరఫరా స్థాయిల్లో ఆహార వృథా నియంత్రణ కోసం కేంద్ర ప్రభుత్వం.. ప్రధానమంత్రి కిసాన్ సంపద యోజన, నేషనల్ మిషన్ ఆన్ ఫుడ్ ప్రాసెసింగ్ వంటి కార్యక్రమాలను చేపడుతోంది.
- యూకే దశాబ్ద కాలానికి పైగా డబ్ల్యూఆర్‌ఏపీ (వేస్ట్ అండర్ రిసోర్సెస్ యాక్షన్ ప్రోగ్రామ్) ద్వారా ఆహార పదార్థాల వృథాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటోంది. 'స్వచ్ఛ పళ్లెం' అనే ప్రచార కార్యక్రమాన్ని చైనా పాటిస్తోంది.
- ఆహార వృథాను అరికట్టేందుకు పౌరులను సమాయత్తం చేయడంలో భాగంగా వారికి ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్‌ఏఓ), ఐక్యరాజ్యసమితి ప్రోత్సాహకాలను అందిస్తున్నాయి.



- ఈనాడు, అమరావతి

మనమూ ఓ చేయి వేయాలి..

- దేశాలు, ప్రభుత్వాల స్థాయిలో కార్యక్రమాలతో లక్ష్యసాధన జరగదు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా పూనుకోవాలి.
- వివాహాలు, ఇతర వేడుకలు, భారీ సమావేశాల్లో మిగిలిన ఆహారాన్ని అవసరార్థులకు పంచే స్వచ్ఛంద సంస్థలకు అందజేయవచ్చు.
- తినగలమా లేదా, ఏది ఎంత తినగలమనే ప్రాధాన్యక్రమాన్ని మనం నిర్దేశించుకోవాలి.
- ఆహార వృథా నియమాలను మనం పాటిస్తూ.. భావితరాలకూ నేర్పించాల్సిన ఆవశ్యకతను గుర్తెరగాలి.
- 'కోనసీమ నిధి' సంస్థ ప్రతినిధులు ఆ ప్రాంతంలో మిగులు ఆహారాన్ని సేకరించి అన్నార్తులకు పంచిపెడుతున్నారు. అటు ఆహారవృథా నియంత్రణకు.. ఇటు అవసరార్థుల ఆకలిబాధను తీర్చడానికీ కృషి చేస్తున్నారు. ఇలాంటి ప్రయత్నాన్ని వ్యక్తిగతంగానూ అందరం అలవరచుకోవాలి.

(c) eenadu

ఈనాడు సినిమా

ముంబయిలో 'వార్ 2' సన్నాహాలు


ఎన్టీఆర్

'దేవర' విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు కథానాయకుడు ఎన్టీఆర్. ఇప్పుడీ ఉత్సాహంలోనే 'వార్ 2' కోసం రంగంలోకి దిగేందుకు సమాయత్తమవుతున్నారు. ఆయన.. హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు. యశ్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ సినిమా కోసం తారక్‌పై ఇప్పటికే ఓ షెడ్యూల్‌ను పూర్తి చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడాయన మళ్లీ ఈ చిత్ర సెట్లోకి అడుగు పెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఈ నెల రెండో వారం నుంచి ఈ చిత్ర కొత్త షెడ్యూల్ చిత్రీకరణ మొదలు కానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కాగా, మూడో వారం నుంచి తారక్ రంగంలోకి దిగనున్నట్లు బాలీవుడ్ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. దీనికోసం ముంబయిలోనే ఓ సెట్‌ను సిద్ధం చేస్తున్నారని.. అందులోనే ఎన్టీఆర్ - హృతిక్‌లపై ఓ పాట తెరకెక్కిస్తారని ప్రచారం సాగుతోంది. నవంబరు నుంచి మళ్లీ యాక్షన్ షెడ్యూల్ ప్రారంభించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ యాక్షన్ థ్రిల్లర్ వచ్చే ఏడాది తెరపైకి రానుంది.

'దేవర 2' ఎప్పుడంటే..

'దేవర: పార్ట్ 1'కు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తుండటంతో రెండో భాగంపై అంచనాలు రెట్టింపవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఎన్టీఆర్ 'దేవర: పార్ట్ 2' ఎప్పుడు మొదలవుతుందన్న అంశంపై స్పందించారు. "'దేవర 1' చిత్రీకరణ సమయంలోనే పార్ట్2లోని కొన్ని సన్నివేశాలు షూట్ చేశాం. "'దేవర' తొలి భాగం విజయం సాధించడంతో మాపై బాధ్యత పెరిగింది. ఈ చిత్రం కంటే సీక్వెల్ ఇంకా బాగుంటుంది. అందుకే దీన్ని ప్రేక్షకులకు మరింత నచ్చేలా తీర్చిదిద్దేందుకు కొంత సమయం తీసుకోవాలనుకుంటున్నాం. ఇప్పటికే దీనికి సంబంధించిన కథ సిద్ధమైంది. దానికి మెరుగులు దిద్దాలి. ఈ చిత్రం కోసం కొరటాల శివ ఎంతో కష్టపడ్డారు. అందుకే తనని ఓ నెలన్నర పాటు విశ్రాంతి తీసుకోమని చెప్పా. ఆయన మళ్లీ హాలీడే నుంచి తిరిగొచ్చాక రెండో భాగం పనులు ప్రారంభిస్తాం" అన్నారు ఎన్టీఆర్.

మనిషిలో ఆశ సావనంతవరకూ నా యాపారానికి సావుండదు


కరుణ కుమార్, రజనీ తాళ్లూరి, వరుణ్ తేజ్, విజేందర్ రెడ్డి

"మనకి ఏది అవసరమో అదే ధర్మం" అంటున్నారు వరుణ్ తేజ్. ఇప్పుడాయన హీరోగా కరుణ కుమార్ తెరకెక్కిస్తున్న చిత్రం 'మట్కా'. రజనీ తాళ్లూరి, విజేందర్ రెడ్డి తీగల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి కథానాయికలు. నవీన్ చంద్ర, అజయ్ ఘోష్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా నవంబరు 14న రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం విజయవాడలో ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. ఈ ప్రచార చిత్రంలో వరుణ్ నాలుగు కోణాల్లో సాగే పాత్రలో అలరించారు. "విశాఖపట్నం అంటే ఒకటి సముద్రం గుర్తుకు రావాలి.. లేదా ఈ వాసు గుర్తుకు రావాలి", "మనిషిలో ఆశ సావనంత వరకు నా యాపారానికి సావుండదు" అంటూ టీజర్‌లో వరుణ్ పలికిన సంభాషణలు ఆసక్తి రేకెత్తించేలా ఉన్నాయి. ఈ సందర్భంగా హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ.. "టీజర్ అందరికీ నచ్చిందనే అనుకుంటున్నా. నన్ను చాలా మంది 'గద్దలకొండ గణేష్'లాంటి చిత్రాలు మళ్లీ చేయట్లేదేంటని అడుగుతుంటారు. నా నుంచి అలాంటి సినిమా ఎదురు చూస్తున్న వాళ్ల కోసమే ఈ 'మట్కా'. 1960-80ల మధ్య కాలం నాటి వైజాగ్ నేపథ్యంలో సాగే కథగా ఉంటుంది" అన్నారు. కార్యక్రమంలో రజనీ తాళ్లూరి, కిశోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంగన త్రిపాత్రాభినయం?


కంగన

'తను వెడ్స్ మను'.. బాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అవసరం లేని చిత్రమిది. ఈ రొమాంటిక్ కామెడీ చిత్రంలో కంగనా రనౌత్, ఆర్.మాధవన్ జంటగా కనిపించి తను, మను పాత్రల్లో చేసిన సందడి ప్రేక్షకులను మెప్పించింది. ఆనంద్ ఎల్ రాయ్ తెరకెక్కించిన ఈ చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన 'తను వెడ్స్ మను రిటర్న్స్' మంచి విజయాన్ని అందుకుంది. ఇటీవలే ఈ సిరీస్‌లో 'తను వెడ్స్ మను 3'ను తెరకెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు దర్శకుడు. తాజాగా దీని గురించి ఓ ఆసక్తికర విషయం బయటికొచ్చింది. ఈ రాబోయే చిత్రంలో కంగన త్రిపాత్రాభినయం చేయబోతున్నట్లు సమాచారం. "కంగన తొలిసారి తన కెరీర్‌లో మూడు భిన్నమైన పాత్రల్లో కనిపించడానికి చాలా ఉత్సాహంగా ఉంది. ప్రస్తుతం దర్శకుడు స్క్రిప్ట్‌ను పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ మూడో భాగాన్ని మరింత వినోదాత్మకంగా తీర్చిదిద్దుతున్నారు. త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నార'ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

'ఖడ్గం'లాంటి చిత్రాన్ని మళ్లీ తీయలేం: శ్రీకాంత్


కృష్ణవంశీ, శ్రీకాంత్

"ఎన్ని తరాలు మారినా సరే దేశభక్తి చిత్రాలన్నింటిలో 'ఖడ్గం' గొప్ప చిత్రంగా ఉంటుంద"న్నారు నటుడు శ్రీకాంత్. ఆయన.. రవితేజ, ప్రకాశ్‌రాజ్ ప్రధాన పాత్రల్లో కృష్ణవంశీ తెరకెక్కించిన విజయవంతమైన సినిమా 'ఖడ్గం'. ఇది ఈ నెల 18న రీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నటుడు శ్రీకాంత్ మాట్లాడుతూ.. "ఇన్నేళ్లలో ఈ సినిమాని టీవీల్లో ఎప్పుడు చూసినా ఈ మధ్యే తీశామన్నంత ఫ్రెష్ ఫీలింగ్ కలుగుతుంటుంది. నేను చేసిన చిత్రాల్లో అత్యుత్తమమైన సినిమా ఇది. చాలా మంది నన్ను 'ఖడ్గం'లాంటి చిత్రం చేయమని అడుగుతుంటారు. కానీ, ఇలాంటి సినిమాని ఇప్పుడు మళ్లీ తీయలేం. ఎందుకంటే ఇదొక మాస్టర్‌పీస్. నిజానికి తొలుత ఈ సినిమాలో నిర్మాత మధు మురళీ నన్ను వద్దన్నారు. కానీ, వంశీ పట్టుబట్టి ఆయన్ని ఒప్పించి.. నన్ను ఈ చిత్రంలోకి తీసుకున్నారు. నా జీవితంలో ఈ సినిమాని మర్చిపోలేను. ఇది మళ్లీ ప్రేక్షకుల ముందుకొస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది" అన్నారు. "ఈ చిత్రాన్ని ఒప్పుకున్నందుకు.. విడుదల సమయంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొని మాకు అండగా నిలిచినందుకు నిర్మాత మధు మురళీకి ధన్యవాదాలు. భారతీయ జెండా ఒక 'ఖడ్గం' అనే ఉద్దేశంతో ఈ సినిమాకి ఆ పేరు పెట్టాం" అన్నారు దర్శకుడు కృష్ణవంశీ. ఈ కార్యక్రమంలో శివాజీ రాజా, షఫీ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాతల్ని రక్షించడమే సినిమా లక్ష్యం కాదు!


శ్రీను వైట్ల

పసందైన వినోదంతో పాటుగా అన్ని రకాల మసాలాలు అద్దుకుని పక్కా కమర్షియల్ ప్యాకేజ్‌గా కనిపిస్తుంటాయి దర్శకుడు శ్రీను వైట్ల సినిమాలు. ఒకప్పుడు వరుస విజయాలతో బాక్సాఫీస్ ముందు జోరు చూపించిన ఆయన.. ఆరేళ్ల విరామం తర్వాత 'విశ్వం'తో అలరించేందుకు సిద్ధమయ్యారు. గోపీచంద్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్, వేణు దోనేపూడి సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 11న విడుదలవుతోంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకున్నారు శ్రీను వైట్ల.

'అమర్ అక్బర్ ఆంటోని' పరాజయంపై మీరేమంటారు?

"అప్పుడున్న సమయంలో ఓ కన్ఫ్యూజన్‌తో తీసుకున్న నిర్ణయమది. ఆ సినిమా ద్వారా నిర్మాతలకు లాభాలొచ్చాయి. కానీ, ఈ చిత్ర రిజల్ట్ ప్రభావం నాపై పడింది. కేవలం నిర్మాతల్ని రక్షించడం మాత్రమే సినిమా కాదు.. ప్రేక్షకుల్ని దృష్టిలో పెట్టుకుని కథ విషయంలో రాజీ పడకుండా మూవీ చేయాలని అర్థమైంది. ఏదేమైనా సరే ప్రేక్షకులు మెచ్చే సినిమానే చేయాలని అర్థం చేసుకున్నా".

'ఢీ' సీక్వెల్ ఎప్పుడు చేస్తారు? కొత్త చిత్ర విశేషాలేంటి?

"'ఢీ 2' చేద్దామనుకున్నాం కానీ వర్కవుటవ్వడం లేదు. ఎందుకంటే ఇప్పుడు శ్రీహరి లేరు. ఆయన పాత్రను రీప్లేస్ చేయడం చాలా కష్టం. అందుకే దాన్ని పక్కకు పెట్టేశా. ఇకపై విరామం తీసుకోకుండా సినిమాలు చేస్తా. కొన్ని కథలు సిద్ధం చేసుకున్నా. 'విశ్వం' విడుదల తర్వాత తుది నిర్ణయం తీసుకుంటా".

సినిమాల నుంచి ఇన్నేళ్ల విరామానికి కారణమేంటి?

"నేను సినిమాలు తెరకెక్కించే తీరును.. వాటిలోని వినోదాన్ని ప్రేక్షకులు ఇష్టపడుతున్నారు. కాకపోతే థీమ్‌లు రిపీట్ అవుతున్నాయని వాళ్లు ఫీలవుతున్నారు. అందుకే కాస్త విరామం తీసుకుని దీనిపై పని చేశా. ఈతరం ప్రేక్షకుల అభిరుచులకు తగ్గట్లుగా సరికొత్త థీమ్ సిద్ధం చేసి.. దానికి నాదైన వినోదాన్ని అనుసంధానం చేసి సినిమా చేయాలని నిర్ణయించుకున్నా. కాకపోతే ఇదంత తేలికైన విషయం కాదు. అందుకే కాస్త ఆలస్యమైనా అన్ని జాగ్రత్తలు తీసుకునే 'విశ్వం'ను పట్టాలెక్కించా".

కొవిడ్ తర్వాత ప్రేక్షకులు, చిత్ర పరిశ్రమ చాలా మారింది. మీరెలా అప్‌డేట్ అయ్యారు?

"విరామం తీసుకున్నప్పటికీ నేను సినిమాలతోనే ప్రయాణిస్తున్నా. ఈ గ్యాప్‌లో ఎక్కువ సమయం సినిమాలు చూస్తూనే గడిపా. పరిశ్రమలో వస్తున్న మార్పులు గమనించా. అన్నీ దృష్టిలో పెట్టుకుని.. వాటికి అనుగుణంగా నాదైన శైలి వినోదాన్ని అందించడం కోసం ఎంతో శ్రమించా".

ఈ 'విశ్వం' ప్రయాణం ఎలా మొదలైంది? ఈ సినిమా ఎలా ఉంటుంది?

"గోపీచంద్‌తో సినిమా చేయాలని ఎప్పట్నుంచో అనుకుంటున్నా. తనని దృష్టిలో పెట్టుకునే ఈ కథను సిద్ధం చేశా. తనకూ ఈ స్క్రిప్ట్ నచ్చడంతో వెంటనే చిత్రీకరణ ప్రారంభించాలనుకున్నా. కాకపోతే నా మార్క్ వినోదాన్ని అందిస్తూనే.. గోపీచంద్ శైలి యాక్షన్‌ను అందించడం కోసం దాదాపు 8నెలల సమయం తీసుకుని పని చేశా. అన్నీ పక్కాగా కుదిరాయనుకున్నాక దీన్ని ప్రారంభించా. ప్రస్తుత సమాజంలో ఉన్న ఓ సమస్యను ఆధారం చేసుకుని ఈ కథను సిద్ధం చేసుకున్నాం. దీన్నొక లైన్‌గా చెప్పాలంటే విశ్వం అనే పాత్ర చేసే భావోద్వేగభరిత ప్రయాణంగా ఉంటుంది. గోపీచంద్ పాత్రలో చాలా కోణాలుంటాయి. అవేంటన్నది సినిమా చూస్తే అర్థమవుతుంది. కథకు తగ్గట్లుగానే టైటిల్ పెట్టాం. విశ్వంలో ఎన్నో రహస్యాలు ఉన్నట్లుగానే మా చిత్రంలో ఎన్నో సీక్రెట్స్ ఉంటాయి".

ఈ చిత్రంలో 'వెంకీ' తరహా ట్రైన్ సీక్వెన్స్ పెట్టినట్లున్నారు. అదెలా ఉంటుంది?

"'వెంకీ'లో ట్రైన్ ఎపిసోడ్ హిట్టయ్యిందని దీంట్లో అలాంటి ట్రాక్‌ను బలవంతంగా ఏమీ ఇరికించలేదు. కథలో భాగంగా ఒక ట్రావెల్ ఎపిసోడ్ వస్తుంది. ఈ సీన్ చిత్రీకరిస్తున్నప్పుడే తప్పకుండా దీన్ని 'వెంకీ'తో పోల్చి చూస్తారని అర్థమైంది. కాకపోతే రెండింటికీ సంబంధం ఉండదు. ఇది దాని కన్నా ఇంకా అద్భుతంగా ఉంటుంది. అలాగే ఇందులోని యాక్షన్ సీక్వెన్స్‌ను ఇటలీ, రోమ్, గోవా తదితర ప్రాంతాల్లో చిత్రీకరించాం. అవి చాలా సహజంగా ఉంటాయి. ప్రేక్షకుల్ని అలరిస్తాయి".

ప్రేమతో చేసినంత మాత్రాన తప్పు తప్పుకాకుండా పోదు!


సుధీర్‌బాబు, ఆర్ణ


"నా కోసం చేస్తే తప్పు. కానీ, ఇది నాన్న కోసం. తప్పదు" అంటున్నారు సుధీర్ బాబు. ఆయన హీరోగా అభిలాష్ రెడ్డి కంకర తెరకెక్కించిన చిత్రం 'మా నాన్న సూపర్ హీరో'. సునీల్ బలుసు నిర్మించారు. ఆర్ణ కథానాయిక. సాయిచంద్, సాయాజీ షిండే, రాజు సుందరం ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈనెల 11న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే హీరో మహేశ్ బాబు శనివారం ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. "ఒకప్పుడు ఈ డబ్బు అవసరమే నా కొడుకును నాకు దూరం చేసింది. దాని విలువ పాతిక సంవత్సరాలు" అంటూ సాయిచంద్ చెప్పే డైలాగ్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం భావోద్వేగభరితంగా సాగింది. ఇది తండ్రీకొడుకుల అనుబంధం నేపథ్యంలో సాగే కథ. పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న ఓ తండ్రి డబ్బు కోసం చిన్నతనంలోనే కొడుకును అమ్మేసుకోవడం.. ఆ బిడ్డను మరో తండ్రి పెంచి పెద్ద చేయడం.. పాతికేళ్ల తర్వాత ఆ కుర్రాడి జీవితంలోకి కన్న తండ్రి మళ్లీ ప్రవేశించడం.. ఈ క్రమంలో తలెత్తే సంఘర్షణ కథలో కీలకంగా ఉండనున్నట్లు ప్రచార చిత్రాన్ని బట్టి అర్థమవుతోంది. "కళ్లజోడు పెట్టుకుంటే ప్రపంచం మారిపోదు. ప్రేమతో చేసినంత మాత్రాన తప్పు తప్పు కాకుండా పోదు", "కంటే తండ్రైపోవు. తనతో ఉండాలి. సరిగా పెంచాలి" అంటూ ట్రైలర్‌లో సుధీర్‌బాబు చెప్పిన డైలాగ్స్ మనసుల్ని హత్తుకునేలా ఉన్నాయి. ఈ సినిమాకి సంగీతం: జై క్రిష్, ఛాయాగ్రహణం: సమీర్ కల్యాణి.

ఓ 'అభిమాని' కథ


సురేశ్, కె.రాఘవేంద్రరావు, రాంబాబు, అక్సాఖాన్

'అభిమాని'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు సురేశ్ కొండేటి. ఆయన ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రాంబాబు దోమకొండ తెరకెక్కించారు. ఎస్‌కే రెహ్మాన్, కంద సాంబ శివరావు నిర్మించారు. అక్సాఖాన్ కథానాయిక. ఇది త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే దర్శకుడు కె.రాఘవేంద్రరావు శనివారం ఈ చిత్ర గ్లింప్స్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "గ్లింప్స్ బాగుంది. టైటిల్ ఆరోగ్యకరంగా ఉంది. అభిమాని అంటే ఫస్ట్‌షో చూసి, థియేటర్లలో కాగితాలు ఎగరేయడం కాదు. తన అభిమాన హీరో చేసే మంచి కార్యక్రమాలు, వారిలో ఉన్న మంచి లక్షణాలు, కష్టపడి పైకి ఎదిగిన తీరును స్ఫూర్తిగా తీసుకుని.. అదే బాటలో నడుస్తూ పది మందికీ చెప్పడం. అదే ఈ చిత్ర ముఖ్య ఉద్దేశమని అర్థమవుతోంది. ఇది మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా" అన్నారు. "నేను గతంలో కొన్ని చిత్రాల్లో నటించా. అవన్నీ ఒకెత్తు.. ఈ సినిమా మరొకెత్తు. దీంట్లో నాది ప్రధాన పాత్ర. నటుడిగా నేను మరో స్థాయికి చేరుకోవడానికి ఇది దోహదం చేస్తుందని నమ్ముతున్నా" అన్నారు నటుడు సురేశ్ కొండేటి. ఈ కార్యక్రమంలో రాంబాబు, అక్సాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

దేవుడు రాసిన స్క్రిప్ట్.. త్రికాల



శ్రద్ధాదాస్

శ్రద్ధా దాస్, అజయ్, మహేంద్రన్ ప్రధాన పాత్రల్లో మణి తెల్లగూటి తెరకెక్కిస్తున్న చిత్రం 'త్రికాల'. స్క్రిప్ట్ ఆఫ్ గాడ్.. అన్నది ఉపశీర్షిక. రాధికా శ్రీనివాస్ నిర్మాత. తనికెళ్ల భరణి, ఆమని తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్ర టైటిల్ పోస్టర్‌ను నిర్మాత దిల్‌రాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాతలు మాట్లాడుతూ.. "కుమారి ఖండం నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని ఫాంటసీ హారర్ థ్రిల్లర్‌గా దీన్ని తెరకెక్కిస్తున్నాం. ఇది ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ అనుభూతిని అందిస్తుంది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం" అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, నేపథ్య సంగీతం: షాజిత్ హుమయూన్, ఛాయాగ్రహణం: పవన్ చెన్నా.

కాలంతో ముడిపడిన ప్రయాణం


అమృత , సాయి రోనక్

సాయి రోనక్, అమృత చౌదరి జంటగా కల్యాణ్ చక్రవర్తి స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'రివైండ్'. సురేశ్, అభిషేక్ విశ్వకర్మ, నాగి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 18న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో సాయి రోనక్ మాట్లాడుతూ.. "చిన్న చిత్రమైనా ఒక మంచి లైన్‌తో స్క్రిప్ట్ సిద్ధం చేసుకుని దీన్ని ముస్తాబు చేశాం. ఈ సినిమాని ప్రేక్షకులందరూ చూసి విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం" అన్నారు. "'కాల ప్రయాణంతో ముడిపడి ఉన్న ప్రేమకథతో సైన్స్ ఫిక్షన్ జానర్ చిత్రంగా దీన్ని రూపొందించాం. స్క్రీన్‌ప్లే చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుంది" అన్నారు దర్శక నిర్మాత కల్యాణ్ చక్రవర్తి. ఈ కార్యక్రమంలో అమృత, తుషార పాలా తదితరులు పాల్గొన్నారు.

స్వశక్తిని నమ్ముకున్న 'గులాబి'


హ్యూమా ఖురేషీ

'జాలీ ఎల్ఎల్‌బీ 3'తో బాలీవుడ్‌లో నవ్వులు పూయించేందుకు సిద్ధమైంది కథానాయిక హ్యూమా ఖురేషీ. తాజాగా ఈమె ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'గులాబి'. మహిళలు స్వతంత్రంగా, స్వశక్తితో జీవించాలనే కథాంశంతో విపుల్ మెహతా తెరకెక్కించిన చిత్రమిది. మహిళలు తమ భవిష్యత్తును తామే నిర్దేశించుకుంటామని నిరూపించే ఓ మహిళా ఆటో డ్రైవర్ పాత్రలో కనిపించనుంది హ్యూమా. నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందిన చిత్రమిది. విశాల్ రానా, జ్యోతి దేశ్ పాండే సంయుక్తంగా నిర్మించారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ పూర్తయినట్లు తెలుపుతూ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ ఫొటోను పంచుకుంది చిత్రబృందం. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం 'బయాన్'తో బిజీగా ఉంది హ్యూమా.

ప్రేమ నిజమైనా.. బాధే ఎక్కువ!


షాహీర్, కృతి సనన్

"అతను నా హృదయాన్ని గాయపరచగలడేమో కానీ.. ఎన్నాళ్లయినా ఆయన మీదున్న నా ప్రేమను చంపలేడు" అని తన ప్రియుడి కోసం తాపత్రయపడుతోంది బాలీవుడ్ కథానాయిక కృతి సనన్. మరి వీరిద్దరి మధ్య ప్రేమకథేంటో తెలుసుకోవాలంటే 'దో పత్తీ' చూడాల్సిందే. ఆమె, కాజోల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. శశాంక్ చతుర్వేది దీన్ని తెరకెక్కిస్తున్నారు. షాహీర్ షేక్, తన్వీ అజ్మీ తదితరులు నటిస్తున్నారు. ఇటీవలే విడుదలైన టీజర్, పోస్టర్లకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ సినిమాలోని 'రాంఝన్..' అనే మొదటి పాటను విడుదల చేసింది చిత్రబృందం. ఇందులో 'అతనిపై ఆమెకున్న ప్రేమ నిజమైందే. కానీ.. దాని కోసం ఆమె పడుతున్న బాధే ఎక్కువ' అనే అర్థం వచ్చేలా సాగుతున్న ఈ పాట సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం ఈ నెల 25న విడుదల కానుంది.

మాస్ 'హరుడు'


ప్రవీణ్ రెడ్డి, వెంకట్, రాజ్ తాళ్లూరి

వెంకట్ హీరోగా రాజ్ తాళ్లూరి తెరకెక్కిస్తున్న చిత్రం 'హరుడు'. హెబ్బా పటేల్ కథానాయిక. సలోని కీలక పాత్ర పోషిస్తోంది. ప్రవీణ్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో ఈ చిత్ర గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో వెంకట్ మాట్లాడుతూ.. "ఇది అన్ని రకాల వాణిజ్య హంగులతో మాస్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది. నేను తొలిసారి శక్తిమంతమైన మాస్ పాత్ర చేశాను. నా పాత్రకు దీటుగా హెబ్బా పాత్ర ఉంటుంది. సలోని ప్రత్యేక గీతంలో కనిపిస్తారు. వచ్చే నెలలో సినిమా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం" అన్నారు. "గతంలో లవర్‌బాయ్‌గా చేసిన వెంకట్ ఈ చిత్రంలో మాస్ హీరోగా కనిపిస్తారు. సినిమా బాగా వచ్చింది" అన్నారు దర్శకుడు రాజ్ తాళ్లూరి. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

(c) eenadu



హరియాణాలోని కురుక్షేత్రలో శనివారం ఓటు వేయడానికి గుర్రంపై వచ్చిన భాజపా నాయకుడు నవీన్ జిందాల్

మహిళా నేతకు వేధింపులు.. కాంగ్రెస్‌పై మండిపడిన భాజపా

దిల్లీ: అందరూ చూస్తుండగా ఒక మహిళను లైంగికంగా వేధించారంటూ కాంగ్రెస్‌పై భాజపా తీవ్ర విమర్శలు గుప్పించింది. సంబంధిత దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. కాంగ్రెస్ ఎంపీ, హరియాణా నేత దీపేందర్ హుడ్డా, ఇతర నేతలు వేదికపై ఉన్న సమయంలోనే ఈ ఘటన చోటుచేసుకుందని దుయ్యబట్టింది. "అందరూ చూస్తుండగా కాంగ్రెస్ నేతలున్న వేదికపై ఒక మహిళా నేతకు వేధింపులు ఎదురయ్యాయి. పార్టీ కార్యక్రమంలో, బహిరంగ ప్రదేశాల్లోనే మహిళలకు భద్రత లేకపోతే ఇక రాష్ట్రంలోని మహిళలు ఎలా సురక్షితంగా ఉంటారు? ఇది మహిళా వ్యతిరేక పార్టీ. హుడ్డా మద్దతుదారులపై ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ చర్యలు తీసుకుంటారా..?" అని భాజపా ప్రతినిధి షెహజాద్ పూనావాలా ప్రశ్నించారు. కాంగ్రెస్ సీనియర్ నేత కుమారి సెల్జా ఈ ఘటనను ఖండించారు. రాజకీయాల్లో ఎదిగేందుకు ఎంతో కష్టపడి పనిచేస్తోన్న ఓ మహిళకు ఇలాంటి పరిస్థితి ఎదురుకావడం తీవ్రంగా ఖండించదగినదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

జానీమాస్టర్‌కు జాతీయ పురస్కారం తాత్కాలిక నిలిపివేత

ఈనాడు, హైదరాబాద్: నృత్య దర్శకుడు షేక్ జానీ బాషా అలియాస్ జానీమాస్టర్‌కు ప్రకటించిన జాతీయ అవార్డును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు నేషనల్ ఫిల్మ్ అవార్డు సెల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. 2022 సంవత్సరానికిగాను జాతీయ ఉత్తమ నృత్య దర్శకుడిగా జానీ ఎంపికయ్యారు. ఈ నెల 8న దిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో పురస్కారం అందుకోవాల్సి ఉంది. అయితే తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు ఓ సహాయ నృత్యదర్శకురాలు ఆయనపై ఇటీవల నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోక్సో కేసు నమోదు కావడంతో అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ అభియోగాల నేపథ్యంలో ఆయనకు ప్రకటించిన అవార్డును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు, ఆహ్వానపత్రికను రద్దు చేస్తున్నట్లు సెల్ పేర్కొంది. కాగా పురస్కార కార్యక్రమానికి వెళ్లేందుకు జానీకి న్యాయస్థానం ఈ నెల 6 నుంచి 9 వరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

సింగపూర్‌లో 'నమస్తే భారత్' ప్రదర్శన

సింగపూర్: భారత్, సింగపూర్‌ల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి వచ్చే ఏడాదికి 60 ఏళ్లు పూర్తవుతున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని 2025లో రెండు దేశాలు సంబరాలు జరుపుకొంటాయని, తమ ప్రజల మధ్య సంబంధాల వృద్ధికి ప్రాధాన్యమిస్తాయని సింగపూర్‌లోని భారత హై కమిషనర్ శిల్పాక్ ఆంబులే తెలిపారు. 'నమస్తే భారత్' పేరిట శనివారం ఇక్కడ వాణిజ్య ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. భారత్‌లో తయారైన వస్తువులను ఈ కార్యక్రమంలో ప్రదర్శిస్తున్నారు. మూడు రోజులపాటు జరిగే నమస్తే భారత్ ప్రదర్శనను 25,000 మంది సందర్శిస్తారని అంచనా. చిరుధాన్యాలతో తయారైన ఆహార వస్తువులు ప్రదర్శనలో విశేషంగా నిలుస్తున్నాయి.

నవరాత్రి వేడుకల సందడిలో.. స్నేహితుణ్ని నిర్బంధించి యువతిపై గ్యాంగ్‌రేప్

వడోదర: గుజరాత్‌లోని వడోదర నగర శివారులో ఓ టీనేజీ యువతిపై గుర్తుతెలియని వ్యక్తులు కొందరు సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు శనివారం వెల్లడించారు. ఆమెతోపాటు ఉన్న స్నేహితుణ్ని నిర్బంధించి ఈ అఘాయిత్యం చేశారు. నగరమంతా నవరాత్రి వేడుకల సందడిలో ఉండగా ఈ దారుణం జరిగింది. తన బాల్య స్నేహితుణ్ని కలిసేందుకు రాత్రి 11.00 గంటల ప్రాంతంలో ఆమె లక్ష్మీపుర ప్రాంతానికి వెళ్లినట్లు వడోదర గ్రామీణ ఎస్పీ రోహన్ ఆనంద్ తెలిపారు. అర్ధరాత్రి సమయంలో వీరిద్దరూ నగరంలోకి వచ్చేందుకు స్కూటీపై బయలుదేరగా.. ద్విచక్ర వాహనాలపై వస్తున్న ముగ్గురు వ్యక్తులు నిర్మానుష్య ప్రదేశంలో అటకాయించారన్నారు. ఆ ముగ్గురిలో ఓ వ్యక్తి యువతి స్నేహితుణ్ని నిర్బంధించగా, మిగతా ఇద్దరూ ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు ఎస్పీ తెలిపారు. నిందితులు వెళ్లిపోయాక బాధితులు పోలీసులను ఆశ్రయించడంతో ఘటనాస్థలిలో గాలించి, ఆధారాలు సేకరించామన్నారు. నిందితుల అరెస్టుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

ఇరాన్‌పై భారీస్థాయిలో విరుచుకుపడతాం

- వ్యూహరచన సాగుతోంది
- ఇజ్రాయెల్ సైన్యం ప్రకటన
- అణు, చమురు క్షేత్రాలే లక్ష్యం!
- లెబనాన్‌పై కొనసాగుతున్న దాడులు
- హెజ్‌బొల్లాకు మరో దెబ్బ
- శుక్రవారం నుంచి దొరకని ఛైర్మన్ సఫీద్దీన్ ఆచూకీ



ఇజ్రాయెల్ బాంబు దాడుల అనంతరం దక్షిణ లెబనాన్ నుంచి వెలువడుతున్న పొగ

టెల్ అవీవ్: దాదాపు 200 క్షిపణులతో తమపై దాడి చేసిన ఇరాన్‌పై భీకరస్థాయిలో విరుచుకుపడతామని శుక్రవారం ఇజ్రాయెల్ సైన్యం(ఐడీఎఫ్) ప్రకటించింది. రానున్న ఏడు రోజుల్లో ఈ దాడి జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇందుకోసం వ్యూహరచన జరుగుతోందని ఐడీఎఫ్ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ప్రధాని బెంజమిన్ నెతన్యాహు దగ్గరకు దాడికి సంబంధించిన ప్రతిపాదనలు చేరినట్లు సమాచారం. వీటిని నెతన్యాహుతో పాటు రక్షణమంత్రి యోవ్ గలాంట్ ఆమోదించాల్సి ఉంది. అయితే ఇరాన్ అణుక్షేత్రాలపై దాడులు చేయాలా.. చమురు క్షేత్రాలపై విరుచుకుపడాలా అన్న అంశంపై ఇజ్రాయెల్ భద్రతా క్యాబినెట్‌లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ విషయంలో నెతన్యాహు.. అమెరికా నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ప్రత్యామ్నాయాలను ఆలోచించాలని ఇజ్రాయెల్ ప్రధానికి బైడెన్ యంత్రాంగం నచ్చచెప్పే ప్రయత్నం చేస్తోంది. అగ్రరాజ్యం మాటను ఎంతవరకు నెతన్యాహు పాటిస్తారన్నది అనుమానాస్పదమే. ఇరాన్‌లోని చమురు క్షేత్రాలను లక్ష్యంగా చేసుకుంటే.. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగుతాయని అమెరికా ఆందోళన చెందుతోంది. "నేను నెతన్యాహు స్థానంలో ఉంటే చమురు క్షేత్రాలపై దాడి చేయడం కంటే ఇతర ప్రత్యామ్నాయాలను ఆలోచిస్తాను" అని అమెరికా అధ్యక్షుడు బైడెన్ తెలిపారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాత్రం ఇరాన్ అణుస్థావరాలపైనే ఇజ్రాయెల్ దాడి చేయొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. అయితే అణుస్థావరాలతో పాటు.. చమురు క్షేత్రాలనూ లక్ష్యంగా చేసుకొనే అవకాశం ఉందని ఐడీఎఫ్ వర్గాలు పేర్కొంటున్నాయి.

సఫీద్దీన్ చనిపోయాడా..!

అధినేత నస్రల్లా సహా కీలక కమాండర్లను కోల్పోయిన హెజ్‌బొల్లాకు మరో షాక్. కార్యనిర్వాహకమండలి ఛైర్మన్ హషీమ్ సఫీద్దీన్‌తో ఆ సంస్థకు సంబంధాలు తెగిపోయాయి. ఆయనకు సంబంధించి శుక్రవారం నుంచి తమకు ఎలాంటి సమాచారం లేదని హెజ్‌బొల్లా వర్గాలు తెలిపాయి. సఫీద్దీన్.. నస్రల్లాకు దగ్గరి బంధువు. హెజ్‌బొల్లా పగ్గాలను కూడా ఆయన చేపడతారని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే సఫీద్దీన్ లక్ష్యంగా బీరుట్‌లోని దాహియాపై శుక్రవారం ఉదయం ఐడీఎఫ్ భారీస్థాయిలో విరుచుకుపడింది. ఓ బంకర్‌లో హెజ్‌బొల్లా నేతలతో సఫీద్దీన్ భేటీ కానున్నారన్న పక్కా సమాచారంతోనే దాడులు నిర్వహించింది. చాలా భవనాలు నేలమట్టం చేసింది. ఆ శిథిలాల కిందే సఫీద్దీన్ మృతదేహం ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే దాడులకు ఇజ్రాయెల్ విరామం ఇవ్వకపోవడంతో సహాయక చర్యలు కొనసాగడం లేదు. పరిస్థితి తీవ్రత నేపథ్యంలో ఇజ్రాయెల్ దాడులు ఆపేలా చూడాలని అంతర్జాతీయ సమాజానికి లెబనాన్ ప్రభుత్వం, హెజ్‌బొల్లా విజ్ఞప్తి చేశాయి.

మరో ఇద్దరు హమాస్ నేతలు హతం

హెజ్‌బొల్లా లక్ష్యంగా లెబనాన్‌పై భీకర దాడులు చేస్తున్న ఇజ్రాయెల్... హమాస్ నేతలనూ వదిలిపెట్టడం లేదు. ఇద్దరు కీలక హమాస్ నేతలను (సయీద్ అతల్లా అలీ, మహమ్మద్ హుస్సేన్ అల్-లావిస్) శుక్రవారం హతమార్చింది. వీరి మరణాలను హమాస్ కూడా ధ్రువీకరించింది. ఉత్తర లెబనాన్ ట్రిపోలిలోని పాలస్తీనా శరణార్థుల శిబిరంపై జరిగిన దాడుల్లో అల్ ఖసమ్ బ్రిగేడ్ సాయుధ విభాగ సభ్యుడైన సయీద్ అతల్లా మృతి చెందారని హమాస్ తెలిపింది. దాడిలో అత్లాకు చెందిన ముగ్గురు కుటుంబ సభ్యులూ ప్రాణాలు కోల్పోయారని పేర్కొంది. బెకాలోయపై జరిగిన దాడిలో హుస్సేన్ చనిపోయారు. హుస్సేన్.. లెబనాన్‌లోని హమాస్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో సభ్యుడు. లెబనాన్‌పై శుక్రవారం ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 24 మంది మృతి చెందారు. 127 మందికి గాయాలయ్యాయి. ఈ విషయాన్ని లెబనాన్ ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది. గాజా, లెబనాన్ ప్రజలకు సంఘీభావంగా పారిస్‌లో వేల మంది శుక్రవారం ప్రదర్శనలు నిర్వహించారు. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గాజాలో యుద్ధం ఆపాలని డిమాండ్ చేశారు.



పాలస్తీనియన్లకు మద్దతుగా ఐర్లాండ్‌లోని డబ్లిన్‌లో శనివారం ప్రదర్శన నిర్వహిస్తున్న ప్రజలు

పాలస్తీనియన్లకు మద్దతుగా భారీ ప్రదర్శనలు

- ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నినాదాలు

రోమ్: గాజా యుద్ధానికి సోమవారంతో ఏడాది కావస్తున్న సమయంలో వేల సంఖ్యలో ప్రదర్శనకారులు శనివారం ఐరోపా వ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహించారు. కాల్పుల విరమణ డిమాండ్ చేస్తూ రోమ్, లండన్, పారిస్ సహా పలు నగరాల్లో కదం తొక్కారు. పాలస్తీనియన్లకు సంఘీభావం తెలిపారు. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రోమ్‌లో ప్రదర్శనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు జలఫిరంగులు ప్రయోగించారు. ఆది, సోమవారాల్లో కూడా ప్రపంచవ్యాప్తంగా పలు నగరాల్లో భారీ ప్రదర్శనలు జరగనున్నాయి.

జమిలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం కాదు

- రామ్‌నాథ్ కోవింద్ వ్యాఖ్య

దిల్లీ: జమిలి ఎన్నికల ఆలోచనను రాజ్యాంగ రూపశిల్పులు పరిగణనలోకి తీసుకున్నారని, అందువల్ల దాన్ని రాజ్యాంగ విరుద్ధంగా భావించరాదని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పేర్కొన్నారు. దీన్ని అమలు చేయడానికి అవసరమైన రాజ్యాంగ సవరణలను.. సంబంధిత కమిటీ పరిశీలిస్తుందని చెప్పారు. అంతిమంగా దీనిపై పార్లమెంటుదే తుది నిర్ణయమని తెలిపారు. శనివారం ఆయన ఇక్కడ లాల్ బహదూర్ శాస్త్రి స్మారక ఉపన్యాసం ఇచ్చారు. స్వాతంత్ర్యం తర్వాత మొదటి నాలుగు లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఉమ్మడిగానే జరిగాయని గుర్తుచేశారు. అందువల్ల జమిలి ఎన్నికలను రాజ్యాంగ విరుద్ధంగా ఎలా అభివర్ణిస్తారని విమర్శకులను ప్రశ్నించారు. జమిలి ఎన్నికలపై ఏర్పడ్డ కమిటీకి కోవింద్ నేతృత్వం వహించిన సంగతి తెలిసిందే.

సబర్మతి ఎక్స్‌ప్రెస్ ఇంజిన్‌లో ఇరుక్కుపోయిన సైకిల్

- యూపీలో ఘటన

సంత్ కబీర్ నగర్: ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ రైలు ఇంజిన్‌లో సైకిల్ ఇరుక్కుపోయింది. రైలు పట్టాలపై పడి ఉన్న సైకిల్‌పై రైలు ప్రయాణించడంతో అది కాస్త ఇంజిన్‌లో ఇరుక్కుపోయింది. దీనిని గమనించిన లోకో పైలట్ వెంటనే రైలును ఆపి సైకిల్‌ను తొలగించడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎటువంటి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. శనివారం ఉదయం 6 గంటల సమయంలో ఖలీలాబాద్, మగ్‌హర్ రైల్వే స్టేషన్ల మధ్య ప్రయాణిస్తున్న గోరఖ్‌పుర్-అహ్మదాబాద్ సబర్మతి ఎక్స్‌ప్రెస్‌లో ఈ ఘటన జరిగింది. ఘటన జరిగిన స్థలంలో కొందరు వ్యక్తులు రైల్వే ట్రాక్‌ను దాటుతుంటారని పోలీసులు తెలిపారు. దీనిపై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

మహారాష్ట్రలో పోలీసులపై రాళ్ల దాడి

- 21 మందికి గాయాలు

అమరావతి, జమ్ము: దైవదూషణకు పాల్పడి, మతపరంగా అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని కోరుతూ మహారాష్ట్రలోని అమరావతిలో కొందరు ఆందోళనకారులు పోలీసులపై రాళ్లు రువ్వారు. శుక్రవారం రాత్రి జరిగిన ఈ ఘటనలో 21 మంది పోలీసులు గాయపడగా.. 10 పోలీసు వ్యాన్లు ధ్వంసమైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనల తర్వాత ఆ వ్యాఖ్యలు చేసిన గాజియాబాద్‌కు చెందిన యతి నరసింహానంద్ మహారాజ్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు ప్రకటించడంతో నిరసనకారులు వెనక్కి తగ్గారు. పోలీసులపై దాడికి సంబంధించి 1,200 మందిపై కేసు నమోదు చేశామని, ఇప్పటి వరకూ 26 మందిని గుర్తించినట్లు అమరావతి పోలీస్ కమిషనర్ నవీన్ చంద్రారెడ్డి వెల్లడించారు. జమ్మూ కశ్మీర్‌లోని జమ్మూ, రాజౌరీ జిల్లాల్లోనూ దైవదూషణకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. ఈ నిరసనల్లో ఇతర మతస్థులూ పాల్గొని, మత సామరస్యాన్ని కాపాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడం విశేషం. అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదైనట్లు పోలీసులు వారికి సర్ది చెప్పారు. మరోవైపు నరసింహానందన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ఆయన సహాయకుడు తెలిపారు. దీనిపై పోలీసులు ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు.

నీతీశ్‌కు భారతరత్న ఇవ్వాలని పట్నాలో పోస్టర్లు

పట్నా: బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్‌కు దేశ అత్యున్నత పౌరపురస్కారమైన 'భారతరత్న' ఇవ్వాలని కోరుతూ శనివారం పట్నాలో పలుచోట్ల వెలిశాయి. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి నీతీశ్‌కుమార్ హాజరవుతున్న నేపథ్యంలో జేడీయూ కార్యాలయం వద్ద ఈ పోస్టర్లు కనిపించాయి. దీనిపై జేడీయూ సీనియర్ నేత ఒకరు మాట్లాడుతూ.. భారతరత్న గౌరవానికి నీతీశ్ పూర్తిగా అర్హులని అన్నారు. "నీతీశ్ తన సీఎం కుర్చీని ఖాళీచేయాలని భాజపా ఒత్తిడి పెంచడంతోనే జేడీయూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెలసిన 'భారతరత్న' పోస్టర్లు జేడీయూ అయోమయంలో ఉందనడానికి నిదర్శనం" అని ఆర్జేడీ విమర్శించింది.

ఎల్జీ దగ్గరకు వెళ్లడంలో హైడ్రామా

- దిల్లీలో ఆప్, భాజపా కలిశాయి.. కలహించుకున్నాయి
- కలిసి రావాలని భాజపా ఎమ్మెల్యే కాళ్లు మొక్కిన మంత్రి



ఎల్జీ వద్దకు రావాలంటూ భాజపా శాసనసభ్యుడు విజేందర్ గుప్తా కాళ్లు మొక్కుతున్న మంత్రి సౌరభ్ భరద్వాజ్

దిల్లీ: దేశ రాజధాని దిల్లీలోని బస్సుల్లో మార్షల్స్‌ను పునరుద్ధరించాలని కోరుతూ లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ) దగ్గరకు వెళ్లే విషయంలో శనివారం హైడ్రామా చోటుచేసుకుంది. అధికార ఆప్, భాజపా ఎల్జీ దగ్గరకు కలిసి వెళ్లినా ఆ వెంటనే కలహించుకున్నాయి.

మార్షల్స్ పునరుద్ధరణ కోసం ఎల్జీ సక్సేనా వద్దకు వెళ్లాలని నిర్ణయించిన ఆప్ నేతలు.. తొలుత భాజపా ఎమ్మెల్యే విజేందర్ గుప్తా దగ్గరకు వెళ్లారు. గుప్తా కాళ్లపై పడిన మంత్రి సౌరభ్ భరద్వాజ్ ఎల్జీ వద్దకు రావాలని కోరారు. దీంతో ఆయన అంగీకరించారు. ఆయన బయలుదేరడంతో సీఎం ఆతిశీ తన కారును వదిలి వెళ్లి గుప్తాతో కారులో కూర్చున్నారు. వారంతా కలిసి ఎల్జీ ఇంటికి వెళ్లారు. సీఎంతోపాటు భాజపా ఎమ్మెల్యేలు ఎల్జీ ఇంటి లోపలికి వెళ్లారు. ఈలోగా విజ్ఞాపన పత్రంపై భాజపా ఎమ్మెల్యేలు సంతకాలు చేయలేదని, మార్షల్స్‌ను పునరుద్ధరించాలన్న క్యాబినెట్ నోట్‌ను ఆమోదించాలని ఎల్జీని కోరలేదని ఆప్ నేతలు ఆందోళనకు దిగారు. సీఎం లోపల ఉండగానే వారు ఆందోళన చేపట్టడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఎల్జీతో భేటీ అనంతరం ముఖ్యమంత్రి ఆతిశీ కూడా భాజపా తీరును తప్పుబట్టారు. భాజపా వంచనకు పాల్పడిందని ఆరోపించారు. ఎల్జీ సంతకం చేయకపోవడంతో 10,000 మంది మార్షల్స్ రోడ్డునపడ్డారని ఆప్ నేతలు ఆరోపించారు. బస్సు మార్షల్స్ పునరుద్ధరణపై శనివారం ఉదయం భాజపా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి ఆతిశీని కలిశారు. దీంతో వెంటనే క్యాబినెట్ సమావేశమై పునరుద్ధరణకు ఆమోదం తెలుపుతామని ఆమె తెలిపారు. అన్నట్లుగానే వెంటనే సమావేశం ఏర్పాటు చేసి ఆమోదించారు. ఆ క్యాబినెట్ నోట్‌ను ఎల్జీ చేత ఆమోదింపజేసేందుకు కలిసి రావాలని భాజపా ఎమ్మెల్యేలకు ఆప్ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిని భాజపా ఎమ్మెల్యేలు తోసిపుచ్చారని, బతిమాలాక వచ్చారని, చివరకు వెనకడుగు వేశారని ఆప్ నేతలు ఆరోపించారు.

మహిళపై 72 మంది రేప్ చేసిన కేసు.. వీడియోల వీక్షణకు ప్రజలకు అనుమతి

ఇంటర్నెట్ డెస్క్: ఫ్రాన్స్‌లో ఓ వ్యక్తి తన భార్యకు మత్తుమందు ఇచ్చి.. పలువురితో అత్యాచారం చేయించిన కేసు తాజా విచారణ సందర్భంగా న్యాయమూర్తి సంచలన నిర్ణయం వెలువరించారు. వీడియో ఆధారాలు ప్రదర్శిస్తున్నప్పుడు కోర్టులో ఉన్న సాధారణ పౌరులు కూడా వాటిని చూడొచ్చని వెల్లడించారు. అయితే, సున్నిత మనస్కులతోపాటు మైనర్లు ఆ సమయంలో కోర్టు పరిసరాల్లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాస్తవాలను వెలికితీసే క్రమంలో కచ్చితంగా అవసరమైతేనే ఈ వీడియోలను ప్రదర్శించనున్నారు. ఫ్రాన్సులోని ప్రభుత్వరంగ సంస్థ ఉద్యోగి (71) తన భార్యతో ఏళ్లతరబడి అత్యంత పాశవికంగా వ్యవహరించాడు. రాత్రిపూట ఆమె ఆహారంలో రహస్యంగా డ్రగ్స్ కలిపేవాడు. ఆమె మత్తులోకి జారుకున్నాక కొందరు వ్యక్తుల్ని ఇంటికి రప్పించి, వారు ఆమెపై లైంగికదాడికి పాల్పడుతుంటే రహస్య కెమెరాల్లో రికార్డు చేసేవాడు. ఇలా 2011 నుంచి 2020 మధ్య దాదాపు పదేళ్లపాటు అకృత్యాలు కొనసాగాయి. మొత్తం 72 మందితో 92 సార్లు ఆమెపై అత్యాచారం చేయించినట్లు దర్యాప్తులో తేలింది. అత్యాచారాలకు పాల్పడినవారిలో 51 మందిని గుర్తించగా, మిగిలినవారి ఆచూకీ ఇంకా తెలియరాలేదు.

కేసీ వేణుగోపాల్ వైఖరి రాజ్యాంగవిరుద్ధం : దుబే

- స్పీకర్‌కు లేఖ రాసిన భాజపా ఎంపీ

దిల్లీ: కేంద్ర ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేసేలా, దేశ ఆర్థికవ్యవస్థను దెబ్బతీసేలా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) ఛైర్మన్, కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ లేనిపోని అంశాలను లేవనెత్తుతున్నారని భాజపా ఎంపీ, పీఏసీ సభ్యుడు నిశికాంత్ దుబే మండిపడ్డారు. దీనిపై దుబే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. "వేణుగోపాల్ తన పదవిని, పీఏసీ విధి విధానాలను దుర్వినియోగం చేశారు. 'టూల్ కిట్'లో భాగంగా ఆయన పనిచేస్తున్నారు. అక్టోబరు 24న తమ ముందు హాజరై ఆర్థిక అవకతవకల ఆరోపణలపై వాంగ్మూలం ఇవ్వాలని సెబీ చీఫ్‌ను కమిటీ విచారణ పేరిట ఆదేశించడం అహంకారంతో కూడిన చర్య" అని ఆయన లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున సెబీకి వ్యతిరేకంగా కాగ్ ఎటువంటి నివేదిక ఇవ్వకపోయినా ఇలా ఆదేశించడం పార్లమెంటు నిబంధనలను కూడా ఉల్లంఘించడమేనని తెలిపారు. వేణుగోపాల్‌ను నియంత్రించవలసిందిగా స్పీకర్‌ను దుబే కోరారు.

సర్వీస్ రైఫిల్‌తో కాల్చుకొని సైనికుడి ఆత్మహత్య

జమ్మూ: జమ్మూకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో శనివారం సైనిక సిబ్బంది ఒకరు తన సర్వీస్ రైఫిలుతో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడిని ఉత్తరాఖండ్‌కు చెందిన మనీశ్ బిష్త్‌గా గుర్తించారు. బాలాకోట్ సెక్టారులో సెంట్రీ విధుల్లో ఉండగా ఆత్మహత్య చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకుంటామన్నారు.

బెంగాల్‌లో కొనసాగుతున్న జూడాల నిరసనలు

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో విధుల బహిష్కరణను పూర్తిగా విరమిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ జూనియర్ డాక్టర్ (జూడా)లు శనివారం సైతం నిరసనలు తెలియజేశారు. రాత్రి నుంచి కురిసిన వర్షాన్ని కూడా లెక్కచేయకుండా నిరసనలు కొనసాగించారు. శుక్రవారం ఎస్ఎస్‌కేఎం ఆసుపత్రి నుంచి ఎస్ప్లనేడ్ ప్రాంతం వరకూ నిర్వహించిన ర్యాలీలో కొందరు వైద్యులను పోలీసులు దూషించారని, లాఠీచార్జి జరిపారని ఆరోపించారు. ఈ చర్యలపై పోలీసులు క్షమాపణలు తెలిపేంతవరకూ బైఠాయింపు కొనసాగుతుందని తేల్చిచెప్పారు. కాగా జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనలో తమ డిమాండ్లను 24గంటల్లోగా నెరవేర్చకపోతే నిరాహార దీక్షకు పూనుకుంటామని శుక్రవారం రాత్రి 8.30 గంటల సమయంలో జూడాలు బెంగాల్ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. ఆందోళనల్లో పెద్ద గడియారాన్ని ప్రదర్శించారు. అటు విధులు నిర్వర్తిస్తూనే, ఇటు నిరసన తెలియజేస్తామని, తమ నిరసనలో ప్రతి నిమిషం, ప్రతి గంటను ట్రాక్ చేయడానికి ఈ పెద్ద గడియారం ప్రదర్శిస్తున్నామని ఆందోళనకారుల్లో ఒకరు తెలిపారు.

ఆ ద్రోహులను చేర్చుకునేదే లేదు: ఉద్ధవ్ ఠాక్రే



ముంబయి: మహారాష్ట్రలో అధికారపక్ష నేతలు త్వరలో నిరుద్యోగులుగా మారనున్నారని, వారికి తమ పార్టీలో ప్రవేశం ఉండదని మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే చెప్పారు. 'అసెంబ్లీ ఎన్నికలకు మహారాష్ట్ర సిద్ధమవుతోంది. అధికారం కోల్పోబోతున్న నేతలు ఉద్యోగాల కోసం మళ్లీ మా వద్దకు వస్తారు. అలాంటి దేశద్రోహులకు పార్టీలో చోటు ఉండదు. వారికి ఉద్యోగం ఇవ్వబోను" అని పేర్కొన్నారు. 2022లో రాష్ట్రంలో రాజకీయ అస్థిరత నెలకొందని, ఆ తర్వాత ప్రధాని మోదీ ఎలాంటి భారీ ప్రాజెక్టును మహారాష్ట్రలో ప్రారంభించలేదని విమర్శించారు.

రష్యా యుద్ధ విమానాన్ని కూల్చేసిన ఉక్రెయిన్

కీవ్: రష్యాకు ఎదురుదెబ్బ తగిలింది. ఆ దేశానికి చెందిన యుద్ధ విమానాన్ని శనివారం కూల్చేశామని ఉక్రెయిన్ సైన్యం ప్రకటించింది. కోస్టియాంటినివ్‌కా నగరంలో రష్యా బాంబర్‌ను నేలకూల్చామని వెల్లడించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఉక్రెయిన్ సైన్యం విడుదల చేసింది. అందులో ఓ ఇంటిపై విమానం కూలి మండుతున్న దృశ్యాలున్నాయి. మరోవైపు పాక్షికంగా ఆక్రమించుకున్న దొనెట్స్క్ ప్రాంతంలో జెలానీ గ్రామాన్ని స్వాధీనం చేసుకున్నామని రష్యా ప్రకటించింది.



ఉక్రెయిన్‌లోని దొనెట్స్క్ రీజియన్‌లో శనివారం కూల్చివేసిన రష్యా యుద్ధ విమానం శకలాన్ని పరిశీలిస్తున్న ఉక్రెయిన్ సైనికులు

రాజస్థాన్ డిప్యూటీ సీఎం కుమారుడికి ట్రాఫిక్ జరిమానా

జైపుర్: రాజస్థాన్ ఉప ముఖ్యమంత్రి ప్రేమ్‌చంద్ బైర్వా కుమారుడికి రాష్ట్ర రవాణాశాఖ జరిమానా విధించింది. సెల్‌ఫోను మాట్లాడుతూ, సీట్‌బెల్టు పెట్టుకోకుండా వాహనం నడపడంతోపాటు ఆ జీపు డిజైను నిబంధనలకు విరుద్ధంగా మార్పు చేసి ఉండటంతో ఈ నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ నాయకుడు పుష్పేంద్ర భరద్వాజ్ కుమారుడు పక్కన కూర్చొని ఉండగా బైర్వా తనయుడు జీపు నడుపుతున్న వీడియో ఇటీవల వైరల్ అయింది. వీరి జీపునకు ఓ ప్రభుత్వ వాహనం ఎస్కార్టుగా రావడమూ అందులో కనిపించింది. దీనిపై విమర్శలు చెలరేగడంతో ఎట్టకేలకు రవాణాశాఖ స్పందించి రూ. 7,000 జరిమానా విధించింది. ఆ జీపు కాంగ్రెస్ నాయకుడి కుమారుడి పేరుతో రిజిస్టర్ అయి ఉండటంతో అతడికి నోటీసు జారీ చేసి వివరణ కోరారు. "మరోసారి ఇలాంటి చర్యలు పునరావృతం కాకూడదని మా అబ్బాయిని హెచ్చరించా" అని బైర్వా పేర్కొన్నారు.

(c) eenadu

బల్క్ ఆర్డర్ల కోసం ఎక్స్ఎల్

అందుబాటులోకి తెచ్చిన స్విగ్గీ

ఈనాడు, హైదరాబాద్: త్వరలో పబ్లిక్ ఇష్యూకు రాబోతున్న ఆహార డెలివరీ సేవల సంస్థ స్విగ్గీ బల్క్ ఆర్డర్ల కోసం 'ఎక్స్ఎల్'ను ప్రారంభించింది. దీనివల్ల ఒకేసారి పెద్ద మొత్తంలో డెలివరీలు చేసేందుకు వీలవుతుంది. 10 నిమిషాల్లోనే ఆహారాన్ని డెలివరీ చేసేందుకు బోల్ట్ పేరిట కొత్త సేవలను కొన్ని నగరాల్లో ప్రారంభిస్తున్నామని ప్రకటించింది. ప్రస్తుతానికి గురుగ్రామ్‌లో దీన్ని ఆవిష్కరించి, ప్రయోగాత్మకంగా ప్రారంభించినట్లు స్విగ్గీ ఫుడ్ నేషనల్ బిజినెస్ హెడ్ సిద్ధార్థ్ భాకూ తెలిపారు. స్నేహితులు, బంధువులు కలిసినప్పుడు విందులు, సమావేశాలు తదితర సందర్భాల్లో ఈ సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో దసరా ఆఫర్లు

ఈనాడు, హైదరాబాద్: విజయ దశమి నేపథ్యంలో వినియోగదారులు కొనుగోళ్లపై అధిక సేవింగ్స్ పేరుతో పలు ఆఫర్లను అందిస్తున్నట్లు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ తెలిపింది. దీనికి కొనుగోలుదారుల నుంచి మంచి స్పందన లభిస్తోందని పేర్కొంది. మహిళలు ఎక్కువగా ఇష్టపడే వైవిధ్యమైన పట్టు చీరలు, ఫ్యాన్సీ, పురుషులు, చిన్నారుల దుస్తులపైనా ఆఫర్లు అందిస్తున్నట్లు వెల్లడించింది. హెచ్‌డీఎఫ్‌సీ డెబిట్, క్రెడిట్ కార్డులతో కొన్నపుడు ఈఎంఐతోపాటు, రాయితీని అందిస్తున్నట్లు పేర్కొంది. దసరా-దీపావళి సందర్భంగా ప్రతి రోజూ తక్కువ ధరలే ఉంటాయని వివరించింది.

ఆర్.ఎస్.బ్రదర్స్‌లో తగ్గింపు ధరలు

హైదరాబాద్: దసరా పండగ రోజుల్లో ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తున్నట్లు ఆర్.ఎస్.బ్రదర్స్ వెల్లడించింది. మహిళలు, పురుషులు, చిన్నారులకు సంబంధించిన వివిధ రకాల దుస్తుల శ్రేణిపై రాయితీలు లభిస్తాయని పేర్కొంది. హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్, డెబిట్ కార్డులతో ప్రత్యేక డిస్కౌంట్, ఈఎంఐ వెసులుబాటు ఉందని తెలిపింది.

ప్రీమియం బైక్‌లకే యువత సై

- ధర ఎక్కువైనా తగ్గేది లేదు
- స్పోర్ట్స్, క్రూయిజ్ మోడళ్లకు అధిక గిరాకీ

ఈనాడు - హైదరాబాద్

ఇంట్లో ఒక ద్విచక్ర వాహనం ఉంటే చాలు.. పెద్దలతో పాటు యువత కూడా అవసరమైనప్పుడు వాడుకునేవారు. ముఖ్యంగా మైలేజీకి ప్రాధాన్యం ఇచ్చేవారు. ఇప్పుడు మాత్రం 'చిన్నా చితకా వాహనాలొద్దు.. అధిక సామర్థ్యం కలిగిన బైక్ కావాలి.. ఖరీదు ఎక్కువైనా, అదే సాధించాలి' అన్నది ప్రస్తుత యువతరం ధోరణి. యువత ఆసక్తులే, దేశీయ మోటార్ సైకిళ్ల మార్కెట్లో సరికొత్త ధోరణులకు కారణమవుతున్నాయి. కంపెనీలు కూడా లాభదాయకత ఎక్కువగా ఉండే, ప్రీమియం మోటార్ సైకిల్ మోడళ్లను మరిన్ని ఆవిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. మొత్తం బైకల అమ్మకాల్లో ఖరీదైన మోటార్ సైకిళ్ల వాటా పెరుగుతుండటం ఇందుకు నిదర్శనం.



150-350 సీసీ ఇంజిన్లతో

మోటార్ సైకిళ్లలో 100 సీసీ నుంచి 350 సీసీ వరకు ఇంజిన్ సామర్థ్యం గలవి ఉన్నాయి. మైలేజీ కోసం 100 సీసీ బైక్‌లను సామాన్యులు అధికంగా కొంటారు. 150 సీసీ, అంతకుమించి ఇంజిన్ సామర్థ్యమున్న వాటిని ప్రీమియం/లగ్జరీ మోటార్ సైకిళ్లుగా పరిగణిస్తున్నారు. కొన్నేళ్ల క్రితం ప్రీమియం మోటార్ సైకిళ్లపై వాహన తయారీ కంపెనీలకు పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. వాటి అమ్మకాలు అప్పట్లో బాగా తక్కువగా ఉండటమే ఇందుకు నేపథ్యం. ఇటీవల ప్రీమియం మోటార్ సైకిళ్ల కొనుగోళ్లు పెరగడంతో, ఈ విభాగంపై కంపెనీలు దృష్టి కేంద్రీకరిస్తున్నాయి.

ప్రస్తుతం 19% వాటా

దేశంలో జరుగుతున్న మోటార్ సైకిళ్ల అమ్మకాల్లో ప్రీమియం వాటా ప్రస్తుతం 19%. 2029 నాటికి ఇది 27-28 శాతానికి పెరుగుతుందని అంచనా. వచ్చే 3-5 సంవత్సరాల పాటు దేశంలో మోటార్‌సైకిళ్ల మార్కెట్లో 7- 8% వార్షిక వృద్ధి నమోదవుతుందని ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థ ఇక్రా పేర్కొంది. అదే సమయంలో ప్రీమియం మోటార్ సైకిళ్ల విభాగంలో రెండంకెల వృద్ధికి అవకాశం ఉందని పేర్కొనడం ఆసక్తికర అంశం.

పండగల సీజన్‌పై ఆశాభావం


ప్రస్తుతం దసరా-దీపావళి సీజన్ నడుస్తోంది. పెళ్ళిళ్లు, ఇతర శుభ కార్యాలకు అనువైన ముహూర్తాలు కూడా సమీపంలో ఉన్నాయి. ఇటువంటి తరుణంలో ప్రీమియం మోటార్ సైకిళ్లు, లగ్జరీ వాచీలు, ఖరీదైన పర్సులు, ఆభరణాల అమ్మకాలు బాగా పెరుగుతాయి. స్పోర్ట్స్, క్రూయిజ్ తరగతి మోటార్ సైకిళ్ల అమ్మకాలు అధికంగా జరుగుతాయని కంపెనీలు ఆశిస్తున్నాయి. ఇటువంటి మోడళ్లు మరిన్ని విడుదల కాబోతున్నట్లు డీలర్లు వివరిస్తున్నారు.

మార్పునకు దోహదపడుతున్న అంశాలివీ

- అధిక వార్షిక వృద్ధి సాధిస్తున్న పెద్ద దేశాల్లో మన దేశం అగ్రస్థానంలో ఉంది. దీనివల్ల ప్రజల తలసరి ఆదాయం పెరుగుతోంది. ఫలితంగా కొనుగోలు శక్తి అధికమై, ఖరీదైన - నాణ్యమైన- అధిక సామర్థ్యం కలిగిన వస్తువులు కొనుగోలు చేయడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.
- మధ్యతరగతి ఆదాయ వర్గీయుల సంఖ్య అధికమవ్వడమూ మరో కారణం.
- దేశంలో యువ జనాభా సంఖ్య ఎక్కువగా ఉంది. యువకులు ఇష్టపడే వస్తువుల్లో మోటార్ సైకిల్ అగ్రస్థానంలో ఉంటోంది.
- యువత ఆసక్తికి అనుగుణంగా, విదేశీ సంస్థలతో ఒప్పందం చేసుకుని మరీ, దేశీయ కంపెనీలు ప్రీమియం మోటార్ సైకిళ్లను ఆకర్షణీయ సదుపాయాలతో విడుదల చేస్తున్నాయి. కొత్తగా మార్కెట్లోకి వస్తున్న మోటార్ సైకిల్ మోడళ్లలో 75% ప్రీమియం తరగతివే ఉంటున్నాయి.

కంపెనీల మధ్య పోటా పోటీ

